

శ్రీగురుజ్ఞానవాశిష్టాంతర్గత

శ్రీయజ్ఞవరాహభగవద్గీత

శ్రీ మంత్రి లక్ష్మీనారాయణశాస్త్రిగారి

ఆంధ్ర వివరణసహితము



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

All Rights Reserved]

[Rs 3—0—0

64

LIBA10SB203



శ్రీగురుజ్ఞానవాశిష్ఠాంతర్గత

శ్రీయజ్ఞవరాహ భగవద్గీత

శ్రీ మంత్రి లక్ష్మీనారాయణశాస్త్రిగారి

ఆంధ్ర వివరణ సహితము



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

All Rights Reserved.

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS
AT THE VAVILLA PRESS
Madras.—1951
1st Edition.

పీఠిక

శ్లో. మోహాంధకార మవధూయ వికల్పనిద్రా
మున్మథ్య కోప్యజని బోధతుషారరశ్మిః,
శ్రద్ధావిపేకమతిశాంతియమాదియేన
విశ్వాత్మకం స్ఫురతి విష్ణురహం సపీషః. కృష్ణమిశ్రుడు.

ఆభాసరూపమై సంసారమున క్లేశముల నెన్నిటినో యనుభవించుచు నజ్ఞానముచే నీసంసారమనందే తగులొక్కనియున్న జీవునకు జ్ఞానోదయము కల్గించి "సోహం" మనుతత్వజ్ఞానమును గల్గించునవి శ్రుతిమూర్ధములగు నుప నిషత్తులు. ఆ యుపనిషత్తులు ఋగ్యజుషాది చతుర్వేదములకు సంబంధించిన వై శతాధికము లైయున్నవి. వానియందు తత్వబోధ సూత్రప్రాయమై పండి తైకవేద్యమైయుండును. వానివ్యాఖ్యానములన్నియో శాస్త్రీయవాద ప్రదర్శన ముల జటిలము లైనందున సామాన్యజనులకు గ్రాహ్యము లై కానరావు. అట్టి యుపనిషత్ప్రతిపాద్యము లైన విషయముల సరళమైనభాషను, సులభముగ నెఱుగదగునటుల బోధించునవియై కొన్నిగీత లుత్పన్నమైనవి. అందు కృష్ణ యజుర్వేదీయమయిన వరాహోపనిషత్తునందలి యర్థమును బోధించున దీయజ్ఞ వరాహభగవద్గీత. ఇయ్యది గురుజ్ఞానవాసిష్ఠాంతర్గత మై యజ్ఞవరాహభగవాను నిచే బుభుమహర్షి కుపదేశింపబడినటులు బ్రహ్మకు శంకరు డుపదేశించినటుల లక్షించుచున్నది.

ఇట్టియీ గ్రంథమును బ్రహ్మశ్రీ మంత్రిలక్ష్మీనారాయణశాస్త్రిగారిచే రచింపబడిన ఆంధ్రవివరణముతో ప్రకటించినారము. శ్రీశాస్త్రిగారిచే వ్యాఖ్యాతములుగాక విడువబడినవి 24 శ్లోకములు మూలమునలభించుటచే వానినిగూడ వివరణసహితముగ పరిశిష్టరూపమున చేర్చినారము. ఇయ్యవి గ్రంథమునకు బీజికారూపమున మొదటిభాగముగ నుండదగ్గు. ఇట్టివే మరి కొన్నిగీతలు త్వరలో ప్రకటింపగలము.

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్.

విద్వదభిప్రాయములు

సీ. శ్రీపరమేశకృపాపరివర్ధిత సచ్చిదానందవిజ్ఞానఘనుఁడు
వ్యాసవాల్మీకి పరాశరాద్యాదేశ గోప్యతత్త్వపదార్థకోవిదుండు
గణితశాస్త్రజ్ఞుఁడు మణిబంధయవనదర్శనపరిజ్ఞాతషట్శాస్త్రవేది
మతిబృహస్పతి మనుస్మృతిపురాణేతిహాసముఖరవాస్యవిచక్షణుండు
కాశ్యపసగోత్రజుండు లక్ష్మణసుతుండు
పిచ్చమాంబోధరామృతాబ్ధిహిమకరుఁడు
జపతపోధ్యానయోగనిష్ఠాగరిష్ఠు
డార్యజనమాన్యగుణధుర్యుడైనయట్టి.

క. ఘనషట్శాస్త్రకులకమ, లనఘమిత్రుండు మాత్రిలక్ష్మీనారా
యణవిద్వత్కవియాసౌ, ననిబుధసమాజమెల్ల నానందింపన్.

గీ. యజ్ఞవారాహహరిచే శిష్యరూన కుప,దిష్టమైనట్టిజ్ఞానవాసిష్ఠమనెడు
మోక్షశాస్త్రోపనిషదర్థమునకు టీక, తెలుగునన్నొనర్చె కరతలామలకముగను.

ముక్తినూతులపాటి సీతారామశాస్త్రులు.

ఇహఖలు శ్రీమద్భర్మంత్రి లక్ష్మీనారాయణార్య రవ్యుత్పన్నమందాధి కారిణామన్మదభిశస్తై శ్శ్రీముదాచార్యాదిభిస్వరచితేషు ఉపనిషదాది భాష్యేషు దురవగాహతయా ఋషితి బ్రహ్మసాక్షాత్కారజ్ఞానోదయాభావాత్సర్వానపి తాన్గ్రంథానాలోడ్య మందానుజిఘృక్షతయా అద్వైతసిద్ధాంతానుసారేణ పంచదశీత్యాదిగ్రంథేషు విద్యమానముఖ్యాంశాన్ సంగృహ్యాచ, గురుజ్ఞానవాసిష్ఠాన్తర్గత వరాహోపనిషదర్థప్రతిపాదక శ్రీయజ్ఞవరాహ భగవద్గీతానామాన్ధ్రటీకేయం సమ్యగ్విరచితకర్తవ్యం మయాకార్యలోకి. ఏతదవలోక నేనసర్వేషామాబాలవృద్ధానాంద్రాక్షరబ్రహ్మపరోక్షానుభూతిజన్యపరమానంద మాదధీతేతిమన్యే. తదియం నకేవలం మమసర్వేషాం సహృదయానాం మనఃప్రహర్షయేదితి ప్రత్యేమి.

శ్లో. మంత్రినారాయణాఖ్యేన విదుషారచితాచసా,
జేజీయతాంచిరం విద్వద్గోష్ఠీషు సుఖదాయినీ.

సోమయాజుల వేంకటశివశాస్త్రులు.

శ్రీరస్తు

శ్రీయజ్ఞవరాహభగవద్గీత

ఆంధ్రటీకాతాత్పర్యసహితము

అవతారిక. శ్రీదక్షిణామూర్తిస్వాములవారు బ్రహ్మదేవున కుపదేశము చేయగోరి రెండుశ్లోకంబులచే విష్ణుమహిమను వర్ణింపుచున్నారు:—

శ్రీగురుమూర్తిః—

శ్లో. విష్ణుః కమలపత్రాక్ష స్స్వాత్మవిజ్ఞానసాగరః,
సర్వలోకావనే దక్ష, స్సర్వజ్ఞః కరుణాకరః. ౧

టీక. విష్ణుః = విష్ణుదేవుడు, కమలపత్రాక్షః - కమలపత్ర = తామర ఱేకులవంటి, అక్షః = నేత్రంబులుగలవాడును, స్వాత్మవిజ్ఞానసాగరః - స్వాత్మవిజ్ఞాన = ఆత్మజ్ఞానమునకు, సాగరః = సముద్రునివంటివాడును, సర్వలోకావనే - సర్వలోక = సమస్తలోకంబులను, అవనే = రక్షించుటయందు, దక్షః = సమర్థుడును, సర్వజ్ఞః = సర్వంబు నెరిగినవాడును, కరుణాకరః - కరుణా = కృపకు, ఆకరః = స్థానభూతుడును, భవతి = అగుచున్నాడు.

తాత్పర్యము. విష్ణుదేవుఁడు తామరఱేకులవంటి నేత్రంబులుగల వాడును, ఆత్మజ్ఞానంబునకు సముద్రునివంటివాడును, సర్వంబు నెరిగిన వాడును, కరుణాసముద్రుడును అయియుండున్నాడు.

యత్సమో విద్యతే నాత్ర బ్రహ్మవిద్యావబోధనే,

తేనోపదిష్టమృభవే వక్ష్యే తే శృణు సాదరమ్. 3

టీ. అత్ర = ఈలోకమునందు, బ్రహ్మవిద్యావబోధనే - బ్రహ్మ విద్యా = బ్రహ్మజ్ఞానంబును, అవబోధనే = తెలియజేయుటయందు, యత్నమః = ఏవిష్ణుదేవసముడు, నవిద్యతే = లేడో, తేన = అవిష్ణుదేవునిచేత, ఋభవే = ఋభుమహర్షికొఱకు, ఉపదిష్టం=ఉపదేశింపబడిన బ్రహ్మవిద్యను, తే = నీకు, వక్ష్యే = చెప్పుచున్నాను, సాదరం = లెస్సగాను, శృణు = వినుము.

తా. ఈలోకంబున బ్రహ్మవిద్యను దెలియజేయుటయందు నేవిష్ణు దేవసనూనుము లేడో అట్టివిష్ణుదేవునిచేతను ఋభుమహర్షికొఱకు నుపదేశింపబడిన బ్రహ్మవిద్యను నీకు జెప్పుచున్నాను. సావధానమనస్కుండవై వినుము.

అవ. ఋభుమహర్షి వరాహమూర్తినిగురించి ప్రశ్నచేయుచున్నారు:-

ఋభుర్నామ మహాయోగీ క్రోడరూపం రమాపతిం,
పప్రచ్ఛ బహుభిస్తీవ్రైస్తపోభిస్తోషయన్ హరిమ్. 3

టీ. ఋభుర్నామ = ఋభువనిప్రసిద్ధుడైన, మహాయోగీ = యోగీశ్వరుడు, క్రోడరూపం = వరాహరూపంబుగల, రమాపతిం = శ్రీయఃపతియగు, హరిం = విష్ణుదేవుని, బహుభిః = అనేకంబులగు, తీవ్రైః = కృచ్ఛ్ర చాంద్రాయణాది ఉగ్రంబులైన, తపోభిః = తపస్సులచేతను, తోషయన్ = సంతసింపజేయుచున్నవాడై, పప్రచ్ఛ = అడిగెను.

తా. ఋభువనునామంబుగల యోగీశ్వరుడు వరాహరూపియై దోచుచున్న విష్ణుదేవుని బహువిధంబులగు కృచ్ఛ్రచాంద్రాయణాది ఉగ్రతపస్సుల చేతను సంతసింపజేయుచున్నవాడై అడిగెను.

అవ. ఏమియడిగెనని జెప్పుచున్నారు:—

ఋభుః:—

వరిష్ఠాం బ్రహ్మవిద్యాం త్వ మధీహి భగవన్మమ,

ఏవం స పృష్టో భగవాఁ ప్రాహ భక్తార్తిభంజనః. ౪

టీ. హేభగవఁ = ఓ భగవంతుడవగు వరాహమూర్తీ, త్వం=నీవు, వరిష్ఠాం = మిగులశ్రేష్ఠమగు, బ్రహ్మవిద్యాం = బ్రహ్మజ్ఞానంబును, మను = నాకు, అధీహి = చెప్పుమా, ఏవం = ఈప్రకారముగ, పృష్టః = ప్రశ్నచేయ బడినట్టియం, భక్తార్తిభంజనః - భక్త = వైష్ణవులయొక్క, ఆర్తి = దుఃఖ ములను, భంజనః = భగ్నంబుజేయువాడైన, సభగవాఁ = ఆయజ్ఞవరాహ మూర్తి, ప్రాహ = చెప్పెను.

తా. ఓ భగవంతుడవగు యజ్ఞవరాహస్వామీ! నీవు మిగులశ్రేష్ఠ మగు బ్రహ్మవిద్యను నాకుంజెప్పుమని బుభు వడిగెను. ఈప్రకారంబు ప్రశ్న జేయబడినట్టియం వైష్ణవుల దుఃఖంబులం బోనణచువాడగు నా యజ్ఞవరాహ భగవంతుడు బుభుమహర్షికొఱకు బ్రహ్మజ్ఞానంబు నుపదేశించెను.

శ్రీభగవాఁ:—

స్వవర్ణాశ్రమధర్మేణ తపసా గురుతోషణాత్,
సాధనం ప్రభవే త్పుంసాం వివేకాదిచతుష్టయమ్. ౫

టీ. శ్రీయజ్ఞవరాహభగవానులానతిచ్చుచున్నారు.— స్వవర్ణాశ్రమ ధర్మేణ-స్వ = తమయొక్క, వర్ణ = బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రజాతులయొక్కయం, ఆశ్రమ = బ్రహ్మచర్యగార్హస్థ్య వానప్రస్థాది ఆశ్రమంబులయొక్కయం, ధర్మేణ = ధర్మంబుగల, తపసా = తపస్సుచేతను, గురుతోషణాత్-గురు = ఆచార్యులను, తోషణాత్ = సంతోషింపజేయుటవలన, పుంసాం = పురుష లకు, వివేకాదిచతుష్టయం - వివేక = నిత్యానిత్యవస్తువివేకంబే, ఆది=మొదలు గాగల, చతుష్టయం=చతుష్టయంబగు, సాధనం= మోక్షసాధనంబు, ప్రభవేత్ = ఉదయించును.

తా. తమతమ బ్రహ్మక్షత్రియవైశ్యశూద్ర వర్ణంబులయొక్కయం, బ్రహ్మచర్య గార్హస్థ్యవానప్రస్థాది ఆశ్రమంబులయొక్కయం, ధర్మంబుగలతపస్సుచేతను,

ఆచార్యులను సంతోషింపజేయంటవలనను పురుషులకు నిత్యానిత్యవస్తు వివేకంబు మొదలైన చతుర్విధమోక్షసాధనం బిదయింపును.

అవ. ఆచాతుర్విధ్యసాధనం బెద్ది యనిన బెప్పుచున్నారు:—

నిత్యానిత్యవివేకశ్చ ఇహాముత్రవిరాగతా,
శమాదిషట్కసంపత్తిః ముముక్షుత్వం చ సాధనమ్. ౬

టీ. నిత్యానిత్యవివేకశ్చ - నిత్య = సత్యమగు బ్రహ్మంబుయొక్కయం, అనిత్య = అసత్యమగు ప్రపంచంబుయొక్కయం, వివేకశ్చ = తెలివియం, ఇహాముత్రవిరాగతా - ఇహ = ఈమనుష్యలోకభోగంబులయందును, అముత్ర = పరలోకభోగంబులయందును, విరాగతా = వైరాగ్యంబును, శమాదిషట్కసంపత్తిః-శమాదిషట్క = శమదమోపరతితితిక్షాసమాధానశ్రద్ధలనెడి షడ్విధంబుయొక్క, సంపత్తిః = సంపదయం, ముముక్షుః = ముక్తినొందుటకిచ్ఛయించువాడు, ఇట్లు బెప్పుటచేత ముముక్షుత్వం బిం దంతర్భావంబైయున్నయది. తత్ = ఆసాధనచతుష్టయసంపత్తిని, సమభ్యసేత్ = చక్కగా నభ్యసింపవలయును.

తా. సత్యవస్తువు బ్రహ్మంబు జగమసత్యంబనియెడు నిత్యానిత్యవస్తువివేకంబును, ఇహలోక పరలోకభోగంబులయం దిచ్ఛలేమియనెడి ఇహాముత్రఫలభోగ విరాగంబును, శమము, దమము, ఉపరతి, తితిక్షా, సమాధానము, శ్రద్ధలనియెడు శమాదిషట్కసంపత్తిని, శమమనగా మనంబును, శ్రవణాదివ్యతిరిక్తంబులైన శబ్దస్పర్శాది ఇంద్రియ విషయంబులనుండి త్రిప్పి శ్రవణంబులయందే నిలుపుట, దమంబనగా జ్ఞానేంద్రియ కర్మేంద్రియంబుల శ్రవణాదివ్యతిరిక్తంబులైన ఇంద్రియ విషయంబులవల్లన త్రిప్పి శ్రవణాదులయందే నిలుపుట, ఉపరతి యనగా విహితంబులగు కర్మాదులను, శాస్త్రోక్తంబుగా విడుచుట, ఇదియ సన్యాసంబనియం బెప్పబడును. ఇట్లు సన్యసింపనిపక్షమందు, విహితంబులగుకర్మాదులకు కర్తృత్వాద్యభిమానరహితుడై కర్మఫలంబపేక్షింపక

ఈశ్వరార్పణబుద్ధిచే జేయుట. తితిక్ష యనగా, శీతోష్ణాదుల సహించుట. బాహ్యంబులగు శీతోష్ణాదుల సహింపవలయునని యర్థముగాదు. ప్రారబ్ధకర్మవశంబున కాయ్యే వేళలం దయ్యెయ్యెది సంభవించునో యయ్యయ్యది యనుభవించి తీరవలెనని బుద్ధియందు నిశ్చయంబే తితిక్ష యనంబడును. సమాధానం బనగా ఆత్మప్రసన్నమనస్సును, ఇంద్రియంబులును, వాసనావశంబున విషయంబులయందేపోవును, గనుక వానిని శ్రవణాదివ్యతిరిక్తంబులైన విషయంబులనుండి మళ్ళించి శ్రవణాదులయందే నిలుపుట. శ్రద్ధయనగా గురువుల యందును, వేదాంతశాస్త్రంబునందును, ఈశ్వరునియందుగల విశ్వాసము. ఇవి యాఱును శమాదిషట్కంబనబడును. మోక్షంబునొందుట కిచ్ఛయించుట, ముముక్షుత్వంబు. యీసాధనచతుష్టయంబును ముముక్షువైనవాడు చక్కగా నభ్యసింపవలయును.

అవ. సాధనంబుగలవాడు ఏమిచేయవలెనని జెప్పుచున్నారు:—

ఏవం జితేంద్రియో భూత్వా సర్వత్ర మమతాంవతిం,
నిహాయ సాక్షిచైతన్యే మయి కుర్యాదహంమతిమ్. 7

టీ. ఏవం = ఈప్రకారము, జితేంద్రియోభూత్వా = జయింపంబడిన యింద్రియంబులుగలవాడై, సర్వత్ర = అంతటయు, మమతామతిం = నాదియనుబుద్ధిని, విహాయ = విడచి, సాక్షిచైతన్యే = సాక్షిచేతనంబైన, మయి = ప్రత్యగాత్మరూపవిష్ణువగునాయందు, అహంమతిం = నేననెడి బుద్ధిని, కుర్యాత్ = చేయవలెను. అనగా నుంచవలెననుట.

తా. ఈప్రకారంబుగా జితేంద్రియుండై సర్వవిషయంబులయందును నాది యనెడు మమకారబుద్ధినివిడచి ప్రత్యగాత్మయను విష్ణువగు నాయందు నేను అనుబుద్ధిని నుంచవలెను.

అవ. బ్రహ్మజ్ఞానరహితుని నిందింపుచున్నారు:—

దుర్లభం ప్రాప్య మానుష్యం తత్రాపి నరవిగ్రహం,
బ్రాహ్మణ్యంచ మహావిష్ణో ర్వేదాంతశ్రవణాదినా. 8

అతివర్ణాశ్రమం రూపం సచ్చిదానందలక్షణం,
యోనజానాతి సోఽవిద్వాక్ కదా ముక్తోభవిష్యతి. 4

దుర్లభం = లభ్యంబుగానిదైన, మానుష్యం = మనుష్యదేహంబును, ప్రాప్య=పొందినశక్యం పైన, నరవిగ్రహం = పురుషదేహమును, ప్రాప్యాపి = పొందియుం, తత్రాపి= ఆపురుషదేహమందును, మహావిష్ణోఃపరమాత్మయొక్క, వేదాంతశ్రవణాదినా= వేదాంత = ఆద్వైతప్రతిపాదకశ్రుత్యర్థంబును, శ్రవణాదినా=శ్రవణమనన నిదిధ్యాసములతో విశిష్టమైనదియుం, దుర్లభం=అలభ్యమానంబగు, బ్రాహ్మణ్యం= బ్రాహ్మణదేహమును, ప్రాప్యచ = పొందియుం, అతివర్ణాశ్రమం = వర్ణాశ్రమాది ధర్మంబుల నతిక్రమించిన, సచ్చిదానందలక్షణం = సత్యజ్ఞానానందలక్షణం బగు, రూపం = పరబ్రహ్మస్వరూపమును, యఃి = ఏపురుషుడు, నజానాతి = ఎరుగకుండునో, సఃి అవిద్వాక్=ఆ అవిద్వాంసుడు, కదా = ఎప్పుడు, ముక్తఃి సంసారబంధమునుండి విడువబడినవాడు, భవిష్యతి = కాగలడు, అనగా నెప్పటికి కాడనుట.

తా. మనుష్యదేహంబునొందుట దుర్లభంబు, అందు పురుషదేహప్రాప్తి యధికదుర్లభంబు, అందు పరమాత్మయొక్క వేదాంతశ్రవణమననిది ధ్యాసములతో విశిష్టంబగు బ్రాహ్మణదేహంబునొందుట యతి దుర్లభంబు, యట్టిదుర్లభంబగు బ్రాహ్మణదేహంబునొందియుం వర్ణాశ్రమాది వికారధర్మరహితం బైనట్టియుం సత్యజ్ఞానానందలక్షణంబగు పరమాత్మస్వరూపమును ఎవ్వండెఱుంగ కుండునో అట్టి అవివేకపురుషుం డెప్పటికి ముక్తుడు కాడని సారము. శ్రవణమననిదిధ్యాసస్వరూపంబు జెప్పెదము. శ్రవణంబనగా వేదాంత శ్రుతులకు తాత్పర్యంబు నిరూపించునప్పుడు షడ్విధలింగంబులచే నిరూపింపవల యును. ఎట్టనగా ౧ - ఉపక్రమలింగంబనియుం ౨ - ఉపసంహారలింగంబనియుం 3 - అపూర్వతంబనియును ౪ - ఫలంబనియుం ౫ - అర్థవాదంబనియుం

ఈ - ఉపపత్తియనియం ఆఱువిధంబులు. వీనిలో నుపక్రమోపసంహారంబులు రెండును యొకలింగంబు. ఈ యీఱింటిచేతను వేదాంతశ్రుతులయొక్క తాత్పర్యంబు నిర్ణయింపబడుచున్నది. కనుక వీనికి లింగంబులనిపేరు.

"సదేవసోమ్యేదమగ్రఆసీత్" "ఏకమేవాద్వితీయం" ఇత్యాదిశ్రుతులకు ఉపక్రమంబు. అనగా సృష్టికి పూర్వము యీ జగత్తు నామరూపరహిత మైన సత్తామాత్రమైయుండెనని ప్రతిపాదించుట.

"ఐతదాత్మ్యమిదం సర్వం తత్సత్యం సఆత్మా" ఇత్యాదిశ్రుతులకు ఉపసంహారంబు. అనగా నీతోచునట్టి సమస్తజగత్తును అసత్తుయొక్క స్వరూపంబు. అదే సత్యము. అదే ఆత్మయని ప్రతిపాదించుట యుపసంహారంబు. యీ రెండును అద్వితీయాత్మ స్వరూపంబును ప్రతిపాదింపుచున్నవి గనుక ఈ రెండునుకూడి ప్రథమలింగము.

అభ్యాసంబనగా "తత్త్వమసి" అను శ్రుతిప్రకారము నీవు బ్రహ్మంబని యొమ్మిది ప్రకారంబుల నుపదేశించుట. ఆ యుపదేశము చేతనునియొక్క స్వరూపంబున కయియే అద్వితీయాత్మను బోధింపుచున్నది గనుక యీ యభ్యాసంబు రెండవలింగంబు.

అపూర్వతంబనగా "అత్రవానకిలసతోన్యోనినిధాలస" ఇత్యాదిశ్రుతుల ప్రకారము. అష్టప్రమాణంబులలోపల నుపనిషత్ప్రమాణంబులచేత నాత్మ లక్షణంబు నెరుంగబడుచున్నది. ఇతరప్రమాణంబులచేత నెరుగబడలేదనుట. ఈ యపూర్వతలింగంబు ఈ యద్వితీయాత్మయందే సిద్ధించియున్నది గనుక నిది మూడవలింగంబు.

ఫలంబనగా "తస్యతావదేవయావన్నవిమోక్ష్యేథ సంపత్స్య" ఇత్యాది శ్రుతులప్రకారము.

అద్వితీయాత్మజ్ఞానంబునకు ప్రారబ్ధం బెంతపర్యంతంబు నశింపలేదో అంతపర్యంతంబును దేహేంద్రియాదిప్రపంచంబు మిథ్యారూపంబుగా దోచుట. ఆప్రారబ్ధంబునకు నిశ్శేషనాశనం బెప్పుడు వచ్చుచున్నదో అప్పుడు జగత్తు సర్వాత్మనాతోచక అద్వితీయాత్మస్వరూపంబుగా నుండు నటెడి ప్రతిపాదనంబు ఫలము. ఇది నాల్గవలింగము.

అర్థవాదంబనగా "అసేనజీవేనాత్మనానుప్రవిశ్య" "యేనాశ్రుతంశ్రుతం భవత్యమతంమతమవిజ్ఞాతంవిజ్ఞాతం" ఇత్యాదిశ్రుతులప్రకారము అద్వితీయబ్రహ్మార్థంబు అర్థవాదము. ఎట్టనగా, ఏ వస్తువు విన్నందుచేత వినబడని వస్తువును వినబడుచున్నదో యేవస్తువు మననముచేయుంటచేత మననముచేయబడనివస్తువు మననముచేయబడుచున్నదో యేవస్తువును ఎఱుగుటచేత నెఱుగబడనివస్తువు ఎఱుగబడుచున్నదో యది యర్థవాదంబు. ఈ యర్థంబునకు స్వార్థమందు తాత్పర్యంబులేదు గనుక అద్వితీయాత్మస్వరూపమందే తాత్పర్యము. దీనికి అర్థవాదంబని పేరు. ఇది యైదవ లింగంబు.

ఉపపత్తియనగా "వాచారంభణం వికారోనామధేయం మృత్తికేత్యేవసత్యం" ఇత్యాదిశ్రుతులప్రకారము.

మృత్తువలన బుట్టిన ఘటశరావాదులును, స్వర్ణంబువలనబుట్టిన కటకమకుటాదులును, ఇనుమువలనబుట్టిన ఖడ్గాదులును, కారణంబు కంటె భిన్నంబుగా దోచినప్పటికిని యీకార్యాదులకు ఉచ్చారణంబు వినాగా అర్థంబులేదుగనుక కారణవ్యతిరిక్తంబుగాను కార్యంబులేదనెడియుక్తి ఉపపత్తియనిచెప్పబడును. ప్రసిద్ధంబుగా దోచునట్టి జగత్తును, ప్రత్యగాత్మస్వరూపంబైన బ్రహ్మంబుగాన దృష్టాంతస్వరూపమైన యీజగత్తును ప్రత్యగాత్మకంటె అభిన్నత్వంబు ప్రతిపాదింపుచునుండి ప్రత్యగాత్మకు అద్వితీయత్వంబును సూచింపుచున్నది గనుక నిది యీయవ లింగంబని చెప్పంబడును. ఈప్రకారంబుగా షడ్విధలింగంబులచేతను శ్రుతులకు తాత్పర్యం బెవ్వడు

నిర్ణయించుచున్నాడో వానికి శ్రవణమాత్రంబుచేతను యద్వితీయాత్మజ్ఞానంబు వచ్చును, సందేహంబులేదు. ఇది శ్రవణవిధిగనుక సమస్తమైన వేదాంతంబులకును, పూర్వోక్తషడ్విధలింగంబులచేతను బ్రహ్మస్వరూపమైన ఆత్మయందు తాత్పర్యంబని బుద్ధియొక్క నిశ్చయమే శ్రవణంబనిచెప్పబడును.

మననంబనగా శ్రుత్యర్థంబువిని ఆయర్థంబును యుక్తులచేత నొక వాక్యంబుచేసి చింతించుట. విజాతీయంబులైన కామక్రోధాదులనువిడచి సజాతీయంబైన "అహంబ్రహ్మాస్మి" యనెడి నిరంతరచింతనము నిదిధ్యాసనంబని చెప్పబడును. ఈ శ్రవణమనననిదిధ్యాసనంబులకు ప్రయోజనంబెయ్యదియనిన సర్వదా శ్రవణంబుచేయుంటచేత సకలసంశయంబులు నశించును. సంశయంబనగా వస్తుస్వాయం బొకదానియం దారోపించుట మనమచేత అసంభావనలు నశించును. అసంభావనయనగా వాస్తవమును కాదని చెప్పుట. సర్వదానిదిధ్యాసనము విపరీతభావనంబునుపోగొట్టును. విపరీతభావనయనగా ఒకవస్తువునందుగల నైజమును కాదనుట. ప్రతిబంధబాహుళ్యంబుగలవారలు సర్వదా ఈమాటిని అభ్యసింపవలయును. పూర్వోక్త సంశయాసంభావనావిపరీతభావనలు ఒక్కొక్కటి రెండేసివిధంబులైయున్నవి. ఎట్టనిన ప్రమాణగతసంశయము, ప్రమేయగతసంశయమనియం ప్రమాణగతా సంభావన, ప్రమేయగతాసంభావనయనియం, ప్రమాణగతవిపరీతభావము ప్రమేయగత విపరీతభావమనియం రెండేసివిధంబులైయున్నవి.

అందు ప్రమాణగతసంశయంబెయ్యదియనిన:—శ్రుతికర్మను ప్రతిపాదింపుచున్నదా లేక శిష్టంబైన ప్రత్యగ్బ్రహ్మంబును ప్రతిపాదింపుచున్నదా యని వచ్చెడిసంశయము ప్రమాణగతసంశయంబనంబడును.

ప్రమేయగతసంశయంబనగా జగత్కారణవస్తువు బ్రహ్మమా లేక ప్రధానాదులా యని వచ్చెడిసంశయము ప్రమేయగతసంశయం బనంబడును. ప్రమాణగతాసంభావనమనగా బ్రహ్మము శుద్ధవస్తువగుటవలన అన్యప్రమా

ణముచేత పృథివ్యాదులవలె నెఱుగబడుచున్నది. కనుక శ్రుతులు అశుద్ధ బ్రహ్మము జగత్కారణమని యెటులప్రతిపాదించును. ప్రతిపాదింపనేరవే యనెడి నిశ్చయంబు ప్రమాణగతాసంభావన యనంబడును.

ప్రమేయగతా సంభావనంబనగా జగత్తుకంటె బ్రహ్మము విలక్షణంబై యున్నదిగనుక జగత్తుకు కారణంబని చెప్పకూడదు. ప్రధానాదులే జగత్తుకు కారణంబను నిశ్చయము ప్రమేయగతా సంభావనయనంబడును. ప్రమాణగత విపరీతభావనయనగా బ్రహ్మము శుద్ధవస్తువు గనుక శ్రుతులకు శుద్ధబ్రహ్మమును ప్రతిపాదించుటయందు తాత్పర్యంబులేదు. శ్రుతులు శుద్ధబ్రహ్మంబును ప్రతిపాదించినట్లైన ప్రయోజనకు వ్యత్తినివృత్తులుకానము. కనుక ప్రయోజనంబు లేకపోవును. లోకంబునందు ప్రవృత్తి పూర్వకంబుగానే పురుషార్థంబుకన్నా రము అని తోచుట ప్రమాణగత విపరీతభావనయనంబడును.

ప్రమేయగత విపరీతభావనయనగా అశుద్ధ్యాది వికారంబులతో గూడుకొనియుండెడి జగత్తుకు కారణంబైన బ్రహ్మంబును అశుద్ధ్యాదులతో గూడుకొనియుండవలెను. అటువలెనుండలేదు కాబట్టి ప్రధానాదులే జగత్తుకు కారణంబని బుద్ధియందుదోచుట ప్రమేయగత విపరీతభావన యనంబడును.

ఇటువలెనే ఆశ్చర్యమందును జీవుడుగాను, జగత్తులో నొకడుగాను దోచుచుండెడి తాను జగద్విలక్షణంబైన బ్రహ్మంబగునో కాదో యనెడిది ప్రత్యగాత్మవిషయ సంశయంబనంబడును.

అటువలెనే కర్తృత్వాద్యనేక ధర్మయుక్తుడై పరిచ్ఛిన్నుడై జననమరణంబులతోగూడుకొనియుండెడి తనకు విపరీతలక్షణంబులుగల బ్రహ్మస్వరూపత్వంబెటువలెకూడును. కూడనేరదేయని నిశ్చయించుట ప్రత్యగాత్మవిషయమైన అసంభావనయనంబడును.

ఇటువలె తాను అకర్తయయ్యేనేని తన్నుద్వేషించి యీకర్మనుచేయుమా, యీకర్మనుచేయకుమా, దీనినిమానుమా, దీనినిమానకుమా, దీనినిగ్రహింపుమా,

దీనిని గ్రహింపకుమా, దీనిని భక్షింపుమా, దీనిని భక్షింపకుమా, అను నీలాటి ధర్మంబులు శ్రుతులయందెటుల ప్రవర్తింపనేరును. ప్రవర్తింపనేరవు కాబట్టి నేను కర్తనే సందేహంబులేదు అను కర్తృత్వాదుల కుపయుక్తమైన అభిమానాదులకు సర్వధర్మప్రతీతిలక్షణమైన విపరీతభావన యనంబడును గనుక నిట్టి సంశయాసంభావన విపరీతభావనలను పోద్రోసికొని పూర్వోక్త శ్రవణ మననసిద్ధ్యాసంబుల నెవ్వడు జేయంచున్నాడో వానికి అవశ్యము జ్ఞానం బుదయించునని తెలియవలెను.

అయితే ప్రధానకారణవాదులగు కపిలాదిసాంఖ్యమతస్థులు జగత్కారణము మాయయని చెప్పియుండగా బ్రహ్మంబే జగత్కారణంబని యెట్లు చెప్పవచ్చునన్న: శ్రు. "సదేవసోమ్యేదమగ్ర అసీత్, ఏకమేవాద్వితీయం, ఐతదాత్మ్యమిదంసర్వం, తత్సత్యం, సఆత్మా, తత్త్వమసి శ్వేతకేతో" అను నుపదేశంబునందు చేతనుడైన శ్వేతకేతువును, తత్త్వమసి యను వాక్యంబుచేతను, జగత్కారణంబగునది నీవైతివియని శ్రుతియాజ్ఞాపించి యున్నది, గనుక తత్పదంబునకు జగత్కారణంబు బ్రహ్మంబని యర్థంబు చేయబడెను. ఇట్లుగాక తత్పదంబునకు జగత్కారణంబగు మాయయని యర్థంబుజేసి చేతనుడైన శ్వేతకేతువును నచేతనంబగు మాయ నీవైతివియని శ్రుతిబోధించె ననుపక్షంబునందు నట్టిశ్రుతి అంధగోలాంగూలన్యాయంబు చందంబున తన నాశ్రయించినవానిని బహుదుఃఖంబులంగలుగజేయునది యగును, గనుక నీయర్థంబు యుక్తంబుగాదు. అందువలన జగత్కారణంబు బ్రహ్మంబగుటకు సందియంబులేదు.

బ్రహ్మసూత్రకారుండగు బాదరాయణుండును సూ. "ఈక్షతేర్నాశబ్దం, గౌణశ్చేన్నాత్మశబ్దాత్, తన్నిష్ఠస్యమోక్షోపదేశాత్, హేయత్వావచనాచ్చ" అను నాలుగు సూత్రంబులచేతను, ప్రధానకారణవాదంబగు సాంఖ్యమతమును దూషించి, సూ. "స్వాప్యయాత్, గతిసామాన్యాత్,

శ్రుతత్వాచ్చ" అను మూడుసూత్రంబులచేతను బ్రహ్మకారణవాదంబును సిద్ధాంతంబు జేసియుంన్నాడని తెలియదగినది.

అవ. త్రివిధతత్త్వంబుల నుపదేశంబు జేయుంచున్నారు:—

వరాహరూపీ:—

చతుర్వింశతితత్త్వాని కేచిదిచ్ఛంతి వాదినః,
కేచిత్ షట్త్రింశతత్త్వాని కేచిత్ షణ్ణవతీనిచ. ౧౦

టీ. కేచిత్ = కొందఱగు, వాదినః = బ్రహ్మవాదులు, చతుర్వింశతి తత్త్వాని - చతుర్వింశతి = ఇరువదినాలుగైన, తత్త్వాని = తత్త్వంబులను, ఇచ్ఛంతి = ఇచ్ఛయించుచున్నారు, అనగా చెప్పుదురనుట. కేచిత్ =కొందఱు, షట్త్రింశతత్త్వాని = ముప్పదియాఱు తత్త్వంబులను, కేచిత్ = మరికొందఱు, షణ్ణవతీనిచ = తొంబదియాఱు తత్త్వంబులను, ఇచ్ఛంతి = ఇచ్ఛయించుచున్నారు.

తా. కొందఱు బ్రహ్మవాదులు ఇరువదినాలుగు తత్త్వంబులను, మరికొందఱు ముప్పదియాఱుతత్త్వంబులను, మరికొందఱు తొంబదియాఱుతత్త్వంబులను చెప్పుదురు.

అవ. మూడుశ్లోకంబులచేత చతుర్వింశతితత్త్వంబులుజెప్పుచున్నారు:

తేషాంక్రమాత్ప్రవక్ష్యామి సావధానమనాశ్శృణు,
జ్ఞానేంద్రియాణి పంచైవ శ్రోత్రత్వగ్లోచనాదయః. ౧౧
కర్మేంద్రియాణి పంచైవ వాక్పాణ్యంఘ్ర్యాదయఃక్రమాత్,
ప్రాణాదయస్తు పంచైవ పంచశబ్దాదయస్తథా. ౧౨
మనోబుద్ధిరహంకార శ్చిత్తంచేతిచతుష్టయం,
చతుర్వింశతితత్త్వాని తాని బ్రహ్మవిదోవిదుః. ౧౩

తేషాం = ఆత్రివిధతత్త్వములను, క్రమాత్ = క్రమముగా, ప్రవక్ష్యామి = చెప్పుచున్నాను, సావధానమనాః = సావధానమనస్కుడవై,

శృణుఁ=వినుము, శ్రోత్రత్వగ్ఘ్రోచనాదయఃఁ — శ్రోత్రము-త్వక్కు - నేత్రము-జిహ్వాము - ఘ్రాణంబులను, జ్ఞానేంద్రియాణి = జ్ఞానేంద్రియంబులు, పంచైవ = ఐదును, వాక్పాణ్యంఘ్ర్యాదయఃఁ = వాక్కు - హస్తము-పాదము-పాయంవు - ఉపస్థములను, కర్మేంద్రియాణి = కర్మేంద్రియంబులు, పంచైవ= ఐదును, ప్రాణాదయస్తు = ప్రాణము - అపానము - వ్యానము - ఉదానము - సమానంబులను వాయువులు, పంచైవ = ఐదును, శబ్దాదయఃఁ = శబ్దము - స్పర్శము - రూపము - రసము - గంధంబులను, విషయంబులు, పంచ = ఐదును, మనోబుద్ధి రహంకారశ్చిత్తంచేతి = మనస్సును- బుద్ధియం - అహం కారంబును - చిత్తంబుఁతిను, చతుష్టయం = నాలుగును, తాని = వానిని, చతుర్వింశతితత్త్వాని = ఇరువదినాలుగు తత్త్వంబులనుగా, బ్రహ్మవిదఃఁ = బ్రహ్మజ్ఞానులు, విదుఃఁ = తెలియుదురు.

తా. శ్రోత్రము - త్వక్కు - చక్షువు - జిహ్వాము, - ఘ్రాణంబులను అయిదు జ్ఞానేంద్రియంబును, వాక్పాణిపాదపాయూపస్థలనెడి అయిదు కర్మేంద్రియంబులును, ప్రాణోపాన వ్యానోదాన సమానంబులను ఐదువాయు వులును, శబ్దస్పర్శరూపరసగంధంబులను అయిదువిషయంబులును, మనోబుద్ధి చిత్తాహంకారంబులనెడి యంతఃకరణచతుష్టయంబును ఇవియన్నియంచేరి ఇరువదినాలుగు తత్త్వంబులు.

ఈశ్వరుండు సత్త్వగుణప్రధానంబైన మాయతోడంగూడి తమో గుణ ప్రధానంబైన మాయను వీక్షించెను. తమోగుణప్రధానంబైన మాయ తోడం గూడిన చైతన్యంబువలన సాత్త్విక రాజస తామసంబులనెడి త్రిగు ణాత్మకంబుగల యాకాశంబు పుట్టెను. ఆయాకాశవిశిష్టచైతన్యంబువలన త్రిగుణాత్మకంబగు వాయువు పుట్టెను. ఆవాయువిశిష్టచైతన్యంబువలన త్రిగుణాత్మకంబైన తేజస్సుపుట్టెను. తేజోవిశిష్టచైతన్యంబువలన త్రిగుణా త్మకంబగు జలంబు పుట్టెను. జలవిశిష్టచైతన్యంబువలన త్రిగుణాత్మకంబైన

పృథ్వీపుట్టెను. ఇని అపంచీకృతభూతంబులనియం, సూక్ష్మభూతంబు లనియం, తన్మాత్రలనియం చెప్పంబడును. పూర్వోక్తత్రిగుణాత్మకంబులగుసూక్ష్మభూతం బులయందు సాకాశమునొక్క సాత్వికాంశంబువలన శ్రోత్రేంద్రియంబును, వాయువుయొక్క సాత్వికాంశంబువలన త్వగింద్రియంబును, తేజస్సునొక్క సాత్వి కాంశంబువలన చక్షురింద్రియంబును, జలంబుయొక్క సాత్వికాం శంబువలన జిహ్వేంద్రియంబును, భూమియొక్క సాత్వికాంశంబువలన ఘ్రాణేంద్రియంబును పుట్టెను. యీపంచభూతంబులయొక్క సాత్వికాంశ సమష్టివలన అంతఃకరణంబు పుట్టి యది వృత్తిభేదంబులచేత మనోబుద్ధిచిత్తా హంకారంబులాయెను. ఇందు మనస్సు చిత్తంబునుంగూడి యొక్కటియగును. బుద్ధియు నహంకారంబునుంగూడి యొక్కటియగును.

ఆకాశంబుయొక్క రజోంశంబువలన వాగింద్రియంబును, వాయువు యొక్క రజోంశంబువలన పాణింద్రియంబును, తేజస్సునొక్క రజోంశంబు వలన పాదేంద్రియంబును, జలంబుయొక్క రజోంశంబువలన పాయురింద్రి యంబును, పృథ్వియొక్క రజోంశంబువలన ఉపస్థేంద్రియంబును గలిగెను. యీపంచభూతంబుల రజోంశసమష్టివలన ప్రాణవాయువు పుట్టి యది వ్యాపారభేదంబువలన ప్రాణాపానవ్యానోదానసమానంబు లనుపంచవిధంబు లాయెను. ఇదియంతయం సూక్ష్మసృష్టి యనంబడును.

ఈయింద్రియంబుల స్వరూప వ్యాపారంబు లత్యావశ్యకంబులగుట వలన స్పష్టంబుగా చెప్పంబడును.

జ్ఞానేంద్రియంబులు - ౫.

శ్రోత్రేంద్రియము - ఇది సర్వశబ్దంబుల గ్రహించును, ఆశబ్దంబు లౌకికంబనియం, వైదికంబనియం ద్వివిధంబు. ప్రాకృతరూపంబులగు నష్టాదశ భాషలు లౌకికంబనంబడును. సంస్కృతరూపవేదశాస్త్రాదులు వైదికంబనం బడును. తిరుగ నీలౌకికవైదికంబు లనంతవిధంబులు. ఇన్నిశబ్దంబుల నొద్ది

గ్రహింపుచున్నదో యద్ది శ్రోత్రేంద్రియంబు. ఇది కర్ణంబులోనుండు నడిమి ద్వారంబుచే నవిచ్ఛిన్నంబగు నాకాశప్రదేశంబు నాశ్రయించియున్నది. ఆకర్ణశష్కుల్యవచ్ఛిన్నంబగునాకాశప్రదేశంబే శ్రోత్రేంద్రియంబని చెప్పదగిన సుప్తమూర్ఛిత మృత దేహాంబులయందుండు గర్ణశష్కుల్యవచ్ఛిన్నాకాశ ప్రదేశంబువలన శబ్దాంబులు గ్రహింపబడవలయును. అట్లు గ్రహింపబడలేదు గనుక నాకర్ణశష్కుల్యవచ్ఛిన్నాకాశ ప్రదేశంబునకంటె భిన్నంబై శబ్దగ్రహణశక్తిగలదై సూక్ష్మంబై యుండు నొకవస్తువు శ్రోత్రేంద్రియంబని చెప్పంబడును. దీనికి నధిష్ఠానదేవత దిక్కు. ఈయధిష్ఠానదేవతచేతఁ బ్రేరేపింపబడిన యాశ్రోత్రేంద్రియంబు పూర్వోక్త శబ్దాంబులనన్నియుం గ్రహింపుచుండును. ఇట్లు సర్వేంద్రియాంబులకు నూహింపదగినది.

త్వగింద్రియము- ఇది స్పర్శంబులను గ్రహించునది. ఆస్పర్శంబు శీతంబనియుం, నుష్ణంబనియుం, శీతోష్ణంబనియుం, మృదువనియుం, కఠినంబనియుం నైదువిధంబులు. ఇం దొక్కొకటి యనంతవిధంబులు. ఇది స్థూలదేహమును సర్వత్ర వ్యాపించియుండును. ఇది స్పర్శగ్రహణశక్తిగలదై సూక్ష్మంబై యుండువస్తువు. దీనికి వాయం వధిష్ఠానదేవత.

చక్షురింద్రియము-ఇది సర్వరూపంబుల గ్రహించును. ఆరూపంబు తెలుపు - నలుపు - యెరుపు - పసుపు - ఆకుపచ్చ - శబలము - (అనగా - మిశ్రవర్ణము) హ్రస్వము - దీర్ఘము - స్థూలము - సూక్ష్మంబని దశవిధంబులు. ఇం దొక్కొక్కటి యనంతవిధంబు. ఇది కంటిగ్రుడ్డు నాశ్రయించుకొనియున్నది. ఆనల్లగ్రుడ్డుకు వేరై రూపగ్రహణశక్తిగలదై సూక్ష్మంబైక యొకవస్తువు చక్షురింద్రియంబనంబడును. దీనికి సూర్యం డధిష్ఠానదేవత.

రసనేంద్రియము - ఇది ఉప్పు - పులుసు - కారము - తీపు - వగరు- అనుసీయాఱు రసంబుల నెఱుంగునది ఇది కొననాలుక నాశ్రయించుకొని

యున్నది గనుక నిది ఆకొనసాలుకకు వ్యతిరిక్తంబై రసగ్రహణశక్తిని గలదై సూక్ష్మంబై యుండునొకవస్తువు. దీనికి వరుణుం డధిష్ఠానదేవత.

ఘ్రాణేంద్రియము - ఇది సుగంధము - దుర్గంధము-మిశ్రగంధము అను నీమూటినెఱుంగునది. ఇది నాసికాగ్రంబు నాశ్రయించియున్నది. గనుక నానాసికాగ్రవ్యతిరిక్తంబై గంధగ్రహణశక్తినిగలదై సూక్ష్మంబైన దొకవస్తువు. దీనికధిష్ఠానదేవత లశ్వినీదేవతలు. జ్ఞానేంద్రియంబుల స్వరూప వ్యాపారాదు లిట్టివని తెలియవలెను. ఈయింద్రియంబు లుండుటయందు ప్రమాణంబేమియనిన - అపంచీకృత పంచభూతకార్యంబు లగుటవలన సూక్ష్మంబులైనవిగనుక గనబడవు. అయినను ఛేదనక్రియాదులవలె క్రియాత్వంబువలన నీ యింద్రియంబు లుండవచ్చునని యుక్తిచేతను శ్రు. "అన్నమయంహిసోమ్యమనఆపఃప్రాణస్తేజోమయీవాక్" అను ఇత్యాది శాస్త్రముచేతను నెఱుంగదగినవేగాని ప్రత్యక్షప్రమాణంబువలన గోచరంబులుగావు. వీని స్వభావంబేమియనిన సాధారణంబుగా బహిర్ముఖంబు నొందుచున్నవి. ఇట్లు శ్రు. "పరాంచి ఖానివ్యతృణత్స్వయంభూస్తస్మాత్పరాఙ్పశ్యతినాంతరాత్మన్" అను శ్రుతి చెప్పియున్నది.

కర్మేంద్రియంబులు - ౫.

వాగింద్రియము-లౌకికవైదికశబ్దంబులన్నియుం దేనిచేనుచ్చరింపఁబడుచున్నవో యదివాగింద్రియం బనంబడును. ఇది నాలుక-తాలుమూలంబులు-ఉత్తరోష్ఠాధరోష్ఠములు-కంఠహృదయంబులు-బ్రహ్మరంధ్రంబులను నీయెనిమిదిస్థానంబుల నాశ్రయించియున్నది. ఈయష్టస్థానంబులే వాగింద్రియంబని చెప్పుదమనిన సుప్తి మృతి మూర్ఛాదులయందుండు నాస్థానంబులచే శబ్దాలు లుచ్చరింపబడవలయునుు. అట్లుచ్చరింపబడుటలేదు. కనుక నాయష్టస్థానవ్యతిరిక్తంబై వచనగ్రహణశక్తిగలదై సూక్ష్మంబైయుండు నొకవస్తువు వాగిం

యం బనంబడును. దీని కధిష్ఠానదేవత చతుర్ముఖుండు. ఆయధిష్ఠానదేవతచేత ప్రేరేపింపబడిన వాగింద్రియంబు సమస్తశబ్దంబుల నుచ్చరించుచుండును. ఇట్లు సర్వేంద్రియంబులకు నూహింప దగినది.

పాణీంద్రియము:—ఇది విడుచుట-గ్రహించుట-యనుక్రియలు సేయునది. అరచేతి నాశ్రయించుకొని యున్నది. అది ఆయరచేతికి వ్యతిరిక్తంబై హానోపాదానక్రియాశక్తినిగలదైన సూక్ష్మమైన యొకదాని వస్తువు. కధిష్ఠానదేవత ఇంద్రుడు.

పాదేంద్రియము:—ఇది గమనాగమనాదిక్రియలు సేయునది. అది యరకాలి నాశ్రయించియుండును. ఆయరకాలికి వ్యతిరిక్తంబై గమనాగమనాది క్రియాశక్తినిగలదైన సూక్ష్మంబైనయొకవస్తువు. దీని కధిష్ఠానదేవత ఉపేంద్రుడు.

పాయురింద్రియము:—ఇది పురీషవిసర్జనము మొదలైన క్రియలు సేయునది. అది గుదము నాశ్రయించి యున్నది. ఆగుదవ్యతిరిక్తమై పురీషవిస ర్జనాదిక్రియాశక్తినిగలదైన సూక్ష్మంబైనయొకవస్తువు. దాని కధిష్ఠానదేవత మృత్యువు.

ఉపస్థేంద్రియము:—ఇది శుక్రమూత్రంబుల విసర్జనంబు సేయునది. అది యోనిలింగంబుల నాశ్రయించి యున్నది. ఆయోని లింగవ్యతిరిక్తంబై శుక్లమూత్రవిసర్జనాదిక్రియాశక్తినిగలదైన సూక్ష్మంబైన యొకవస్తువు. దాని కధిష్ఠానదేవత ప్రజాపతి. ఇట్లు కర్మేంద్రియస్వరూప వ్యాపారాదికంబు తెలియవలెను.—

పంచవాయువులలక్షణము

ప్రాణవాయువనగా:—ఊర్ధ్వశ్వాసము దేనివలన జేయబడు చున్నదో యది ప్రాణవాయువు. దానికి స్థానము హృదయము. విశిష్టకుం

ధిష్ఠానదేవత. ఆయధిష్ఠానదేవతవలన ప్రేరేపింపబడిన ప్రాణవాయువు ఉచ్ఛ్వాసమును జేయించుండును.

అపానవాయువనగా:—నిశ్వాసము దేనిచేత జేయబడు చున్నదో యది. దానికి స్థానము గుదము, విశ్వకర్తయధిష్ఠానదేవత. ఆ యధిష్ఠానదేవతచేత ప్రేరేపింపబడిన యపానవాయువు నిశ్వాసమును జేయించుండును.

వ్యానవాయువనగా:—శరీరంబు నుద్ధరించుకొని యింద్రియాదులకు బలంబిచ్చుచు నేదియున్నదో యది దీనికి స్థానంబు శరీరమాద్యంతంబు. విశ్వయోని యధిష్ఠానదేవత, ఆ యధిష్ఠానదేవతచేత ప్రేరేపింపబడిన వ్యానవాయువు విందియాదులకు బలంబిచ్చుచు శరీరంబు నుద్ధరించుచుండును.

ఉదానవాయువనగా:— సుషుప్త్యవస్థయందు సకలేంద్రియంబుల నుపసంహరించుకొని తనకు కారణంబైన యజ్ఞానంబునందు లయింపుచు జాగ్రదవస్థయందు నాయా యింద్రియంబుల నాయాగోళకంబుల యందు నిలుపుచు ఉత్క్రమణకాలంబునందు సకలేంద్రియంబులను గ్రహించుకొని లోకాంతరంబునకు బోవునది దీనికి స్థానంబు కంఠంబు. అజుండధిష్ఠానదేవత. ఆయధిష్ఠానదేవతచేత ప్రేరేపింపబడిన యుదానవాయువు, పైనజెప్పిన వ్యాపారంబులనెల్ల జేయించుండును.

సమానవాయువనగా:—భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్యంబులనెడి నాలుగువిధంబులైన యాహారంబులను జఠరాగ్నితో గూడుకొని పచనంబుజేసి శరీరాంబునకు పుష్టిని యొద్దికలుగజేయించున్నదో యద్ది సమానవాయువనంబడును. దీనికిస్థానంబు నాభిప్రదేశంబు, జయం దధిష్ఠానదేవత, ఆయధిష్ఠానదేవతచేత ప్రేరేపింపబడిన సమానవాయువు జఠరాగ్నితో గూడుకొని భక్ష్య.

భోజ్యాదులనుపక్వంబుజేసి శరీరంబునకు బుష్టినికలుగ జేయుచుండును ఇవిగాక నాగము, కూర్మము, కృకరము, దేవదత్తము, ధనంజయంబులనెడి బంచ ఉప వాయువులు గలవు. ఇందు నాగవాయువు వాంతిజేయించును, కూర్మవాయువు కంటిరెప్పలు మూయుటకును తెరచుటకును కారణంబైయుండును, కృకర వాయువు తుమ్ముగట్టుచేయును, దేవదత్తవాయువు వావలించునటుల జేయును, ధనంజయవాయువు శరీరమును పోషింపజేయును. ఈవాయువ్రకైదును పూర్వోక్తవాయువులలో నంతర్భూతంబులుగనుక నావాయువులకు స్థానం బులును దేవతలును ఎవ్వి చెప్పబడెనో వీనికిని యవియేయని తెలియవలెను.

అంతఃకరణచతుష్టయము

మనస్సనగా:—సంకల్పవికల్పంబులు దేనిచే జేయబడుచున్నవో యది దానికి స్థానము కంఠాంతిమము, చంద్రుడధిదేవత, ఆయధిష్ఠానదేవతచేత ప్రేరేపింపబడిన మనస్సు సంకల్ప వికల్పంబుల జేయుచుండును.

బుద్ధియనగా:— నిశ్చయంబు దేనిచేత జేయబడుచున్నదో యది. దానికి స్థానంబు ముఖంబు, చతుర్ముఖుం డధిష్ఠానదేవత, ఆయధిష్ఠాన దేవతచే ప్రేరేపింపబడిన బుద్ధి నిశ్చయమును జేయుచుండును.

అహంకారమనగా:—నభిమానంబు దేనిచేత గలుగుచున్నదో యది. దీనికి స్థానంబు హృదయంబు, రుద్రుం డధిష్ఠానదేవత, ఆయధిష్ఠాన దేవతవలన ప్రేరేపింపబడిన యహంకారం బభిమానంబు జేయుచుండును.

చిత్తంబనగా:—ధారణము దేనిచేత జేయబడుచున్నదో యది. దానికి స్థానంబు నాభి, క్షేత్రజ్ఞుండగు జీవుం డధిష్ఠానదేవత. ఆయధిష్ఠాన దేవతవల్ల ప్రేరేపింపబడిన చిత్తంబు ధారణమును జేయుచుండును.

ఇవియన్నియుంగూడి లింగదేహం బనంబడును. ఇవియన్నియుం గలు గుటకు గారణంబైన యవిద్యాలక్షణంబగు ప్రకృతి కారణదేహం బని చెప్పం

బడును. మాతాపితరులవలన జన్మంబై స్థూలమువలె దోచునట్టిదేహము స్థూల దేహంబని చెప్పంబడును. ఈస్థూలదేహంబు అన్నమయకోశంబనిగాను, కర్మేంద్రియంబులను పంచవాయువులనుజేర్చి ప్రాణమయకోశంబనియను, జ్ఞానేంద్రియంబు లైదును మనస్సునుజేర్చి మనోమయకోశంబనియు, నిరుగ జ్ఞానేంద్రియంబు లైదును బుద్ధిజేర్చి విజ్ఞానమయకోశంబనియు, కారణ దేహమును ఆనందమయకోశంబనియు జెప్పబడును.

పంచీకరణక్రమము

ఈశ్వరుసివీక్షణముచేతను పూర్వోక్త తమోగుణప్రధానంబులగు పంచీకృతభూతంబు లొక్కొకటి రెండేసిభాగంబులై తిరుగ బ్రథమ ప్రథమ భాగంబులు ప్రత్యేకంబుగా నాలుగుభాగంబులై తనతనకంటె నితరంబులగు నాలుగు నాలుగు భూతంబులయొక్క యేయే ద్వితీయస్థూలభాగంబు గలదో దానిదానితోగూడ ప్రథమప్రథమభాగాంశంబులగు నాలుగునాలుగు యొక్క మధ్యంబునందు నొక్కొకటి యొక్క కూడికవలన నాయాకాశాది పంచభూతంబు లొక్కొకటి యయిదైదింటి స్వరూపంబు గలదియగుచున్నది. ఇదియే పంచీకరణం బనంబడును.

ఈప్రకారమే విద్యారణ్యస్వాములు పంచదశీప్రకరణంబునందు:—

శ్లో. ద్విధా విధాయ చైకైకం చతుర్ధా ప్రథమంపునః, స్వస్వేతరద్వితీయాంశైః యోజనాత్పంచపంచ తే. అని చెప్పియున్నారు. ఈపంచీకరణభూతంబులవలన నీశ్వరుని వీక్షణముచేత బ్రహ్మాండంబును, ఆ బ్రహ్మాండంబునందు - అతల, వితల, సుతల, రసాతల, తలాతల, మహాతల, పాతాళంబులనెడి యేడైన యధో లోకంబులును, భూర్లోక, భువర్లోక సువర్లోక, జనలోక, మహర్లోక, తపో లోక, సత్యలోకంబులనెడి మీది యేడులోకంబులను, యాయాలోకంబుల కుచి తంబులైన ఉద్భిజ్జ, స్వేదజ, అండజ, జరాయుజంబు లనెడిచతుర్విధ భూతగ్రామా దులును పుట్టెను. ఇదియంతయు సత్యజ్ఞానానందలక్షణంబగు నిర్గుణపరబ్రహ్మం

బునందు గల్పింపబడెను గనుక నిది యధ్యారోపంబని చెప్పంబడును. కారణ
వ్యతిరిక్తంబుగా కార్యంబు లేదనియెఱుగుట అపవాదమని చెప్పంబడును గనుక
కారణంబులగు పంచీకృతభూతంబులవలన బుట్టిన యండాదులు కారణంబున
కంటె నన్యంబుగా నుండవు. అపంచీకృతభూతంబులును స్వకారణంబులగు
నపంచీకృతభూతంబులకంటె నన్యంబుగానుండవు. జలంబువలనబుట్టినభూమి
జలంబునకంటె నన్యంబుగానుండదు. తేజస్సువలన బుట్టినజలంబు తేజోవ్యతిరి
క్తంబుగానుండదు. వాయువువలన బుట్టినతేజస్సు వాయువునకంటె నన్యంబుగా
నుండదు. ఆకాశమువలన బుట్టినవాయు వాకాశమునకంటె నన్యంబుగా
నుండదు. మాయవలన బుట్టినయాకాశము మాయకంటెనన్యంబుగాలేదు.మాయ
యనగ నగ్నియందుండు సోఫ్టాదికార్యశక్తివలె నాత్మయందుండుశక్తిమాయ
యనంబడును. తేజోరూపంబగు నగ్నియందుండుశక్తి తేజోరూపంబునకంటె
భిన్నంబుగ స్వరూపంబు గనబడలేదు. మంత్రాదులవలన శక్తికి ప్రతిబంధంబు
గానవచ్చుచున్నది గనుక తేజోరూపంబగు నగ్నియే శక్తియనియం జెప్ప
గూడదు గనుక శక్తికి నియతరూపము గనబడలేదు. అందువలన నాత్మయం
దుండుశక్తియం నీప్రకారమే నియతరూపములేనిదే. ఎట్టి రూపమునులేకనే
యున్నట్టి తోచి జ్ఞానంబుచే బాధింపబడునది మిథ్యయని చెప్పంబడును.
కనుక సజాతీయవిజాతీయస్వగతభేద రహితంబగు బ్రహ్మంబునకంటె నన్య
వస్తువులేదు. గనుకనే, శ్రు. 'సదేవసోమ్యేదమగ్రఆసీత్" "ఏకమేవాద్వితీ
యం" అని శ్రుతియం జెప్పియున్నది.

అవ. మూడుశ్లోకంబులచేత షట్త్రింశత్తత్త్వంబులం జెప్పుచున్నారు.—

ఏతైస్తత్త్వైస్సమం పంచీకృతభూతాని పంచచ,
పృథివ్యాప స్తథాతేజో వాయు గాకాశమేవచ. ౧౪

టీ. ఏతైస్తత్త్వైః = ఈ యిరువదిరెండగు తత్త్వంబులతోడ, సమం =
సమముగాను, పంచీకృతభూతాని = పంచీకృతమహాభూతంబులగు, పృథివీ =

భూమియం, ఆపః = జలంబును, తథా = ఆప్రకారమే, తేజః = అగ్నియం, వాయంః = వాయువును, ఆకాశమేవచ = ఆకాశంబునను, పంచచ = అయిదును.

దేహాత్రయం స్థూలసూక్ష్మకారణాని విదుర్బుధాః,
అవస్థాత్రితయంచైవ జాగ్రత్స్వప్నసుషుప్తయుః. ౧౫

టీ. స్థూలసూక్ష్మ కారణాని = స్థూలసూక్ష్మ కారణశరీరములను. దేహాత్రయం = దేహత్రయమని, బుధాః = పండితులు, విదుః = తెలియంరును, ఈ మూడుదేహంబులును = "జాగ్రత్స్వప్నసుషుప్తయుః" మెలపున స్వప్నము, సుషుప్తులనెడు "అవస్థాత్రితయంచైవ" మూడవస్థలును.

ఆహత్య తత్వజాతానాం షట్త్రింశస్తనయోా విదుః,
పూర్వోక్తైస్తత్వజాతైస్తు సమం తత్వాని యోాజయేత్. ౧౬

టీ. పూర్వోక్తైః = ముందుచెప్పబడిన, తత్వైస్సమం = తత్వంబులతో గూడ, తత్వాని = ఈ తత్వంబులను, వీనికి కారణంబగు నజ్ఞానంబును, యోాజయేత్ = కూర్చవలెను. మునయుః = మునులు, "తత్వజాతానాం" = ఈతత్వసమూహంబులయొక్క, షట్త్రింశత్ = ముప్పదియాఱింటిని, ఆహత్య = చేర్చి, విదుః = తెలిసికొనిరి, అనగా ముప్పదియాఱు తత్వములను దెలిసికొనిరనుట.

తా. ముందుచెప్పిన యిరువదిరాలుగుతత్వంబులును, పంచీకృత స్థూలభూతంబులును, స్థూలసూక్ష్మకారణంబులును మూడుదేహంబులును, జాగ్రత్స్వప్నసుషుప్తులనెడిమూడవస్థలును, వీనికి గారణంబగు నజ్ఞానంబును, నివియన్నియంజేరి ముప్పదియాఱుతత్వంబులగును.

అవ. సప్తశ్లోకంబులచే షణ్ణవతితత్వంబులం జెప్పుచున్నారు.—

షడ్భావవికృతిశ్చాస్తి జాయతే వర్ధతేపిచ,
పరిణామం క్షయ న్నాశం షడ్భావవికృతిం విదుః. ౧౭

టీ. అస్తి=కన్నది, (ఉండుట) జాయతే = పుట్టుచున్నది, (పుట్టుట) వర్ధతే=వృద్ధినొందుచున్నది, (వృద్ధిపొందుట) పరిణామం = పరిణమించుటను, క్షయం = క్షయించుటను, నాశం=నాశంబగుటను, షడ్భావవికృతిం = వీనిని షడ్భావ వికారంబులనుగా, విదుః=తెలిసినొనిరి, షడ్భావవికృతిశ్చ=ఈషడ్భావ వికారంబును.

అశనాచ పిపాసాచ శోకమోహౌ జరామృతీ,
ఏతే షడూర్మయః ప్రోక్తా షట్కోశాంశ్చ వదామ్యథ. 19

టీ. అశనాచ = ఆకలియును, పిపాసాచ = దప్పియును, శోకమోహౌ= దుఃఖమోహంబులును, జరామృతీ=ముదిమిచావులును, ఏతే = ఇవియాఱిటిను, షడూర్మయః = షడూర్ములని, ప్రోక్తాః = చెప్పబడినవి, అథ = అనంతరమున, షట్కోశాంశ్చ = షట్కోశంబులను, వదామి = చెప్పుచున్నాను.

త్వక్చ రక్తం మాంసమేదో మజ్జాస్థిని నిబోధచ,
కామక్రోధౌ లోభమోహౌ మదో మాత్సర్యమేవచ. 20

టీ. త్వక్చ=చర్మంబును, రక్తం = నెత్తురును, మాంసమేదోమజ్జాస్థిని-మాంస=కండయును, మేదః=క్రొవ్వును, మజ్జా=యొకటియందుండు చమురును, లేక క్రొవ్వు, అస్థిని=యొమ్మునియందును నీయాఱిటిను షట్కోశంబులని, నిబోధ=యెఱుగుము. కామక్రోధౌ - కామక్రోధంబులును, లోభమోహౌ = లోభ మోహంబులను, మదః = మదంబును, మాత్సర్యమేవచ = మాత్సర్యంబును.

ఏతే షడరయో విశ్వస్తైజసః ప్రాజ్ఞఏవచ,
జీవత్రయం సత్త్వరజస్తమాంసిచ గుణత్రయమ్. 21

టీ. ఏతే = పూర్వోక్తంబులాఱిను, షడరయః = అరిషడ్వర్గంబులని, నిబోధ = తెలియుము, విశ్వస్తైజసఃప్రాజ్ఞఏవచ = విశ్వతైజసప్రాజ్ఞులనెడి, జీవత్రయం=ముగ్గురుజీవులును, సత్త్వరజస్తమాంసిచ=సాత్విక రాజసతామసం బులనెడి, గుణత్రయం = మూడుగుణంబులును.

ప్రారబ్ధాగామ్యార్జితాని కర్మత్రయ మితీరితం,
వచనాదానగమన విసర్గానందపంచకమ్. 21

టీ. ప్రారబ్ధాగామ్యార్జితాని = ప్రారబ్ధము, ఆగామి, సంచితంబులు, కర్మత్రయమితి=మూడుకర్మంబులని, ఈరితం=చెప్పబడెను, వచనాదానగమన విసర్గానందపంచకం = వచించుట, గ్రహించుట, పోవుట, పురీషవిసర్జనము జేయుట, ఆనందించుట యను కర్మేంద్రియవ్యాపారపంచకంబును.

సంకల్పోధ్యవసాయశ్చాప్యభిమానోవధారణా,
ముదితా కరుణా మైత్రీ హ్యుపేక్షాచ చతుష్టయమ్. 22

టీ. సంకల్పః = సంకల్పించుటయం, అధ్యవసాయశ్చ = నిశ్చయించుటయం, అభిమాన = అభిమానించుటయం, అవధారణా = ధారణముజేయుటయను నివినాలుగును, ముదితా = సంతోషంబును, కరుణా = కరుణయం, మైత్రీ = స్నేహంబును, ఉపేక్షా = ఉపేక్షయం, ననునీ, చతుష్టయం = నాలుగును.

దిగ్వాతార్కప్రచేతోశ్వి వహ్నింద్రోపేంద్రమృత్యుకాః,
తథాచంద్రశ్చతుర్వక్త్రో రుద్రః క్షేత్రజ్ఞ ఈశ్వరః. 23

టీ. దిగ్వాతార్కప్రచేతోశ్వివహ్నింద్రోపేంద్రమృత్యుకాః = దిక్కు - వాయువు - సూర్యుడు - వరుణుడు - అశ్వినీదేవతలు, అగ్ని = ఇంద్రుడు - ఉపేంద్రుడు - మృత్యువులను, చంద్రః = చంద్రుడును, చతుర్వక్త్రః= బ్రహ్మయం, రుద్రః = రుద్రుండును, క్షేత్రజ్ఞః = జీవుండును, ఈశ్వరః= ఈశ్వరుండును, ఈపదునలుగు రధిదేవతలును.

ఆహత్య తత్త్వజాతానాం ప్రోక్తాష్టణ్ణవతీ బుభో!,
పూర్వోక్తతత్త్వజాతానాం విలక్షణమనాయయమ్. 24

టీ. హే బుభో = ఓయి బుభుమహర్షీ, తత్త్వజాతానాం = ఈ తత్త్వసమూహంబులయొక్క, షణ్ణవతీ = తొంబదియాఱు, ఆహత్య = చేర్చి,

ప్రోక్తాః = చెప్పబడినవి, అనగా తొంబదియారుతత్త్వంబులు జెప్పబడినవి యనుట. పూర్వోక్తతత్త్వజాతానాం-పూర్వోక్త = ముందుచెప్పబడిన, తత్త్వ జాతానాం=తత్త్వసమూహంబులకు, విలక్షణం = వేరైనటువంటియదు, అసామయం = ఉపద్రవరహితంబైనటువంటియదు.

తా. ఉన్నది - పుట్టుచున్నది - వృద్ధికొందుచున్నది - పరిణమించుచున్నది - క్షయించుచున్నది - నశించుచున్నది యనుషడ్భావవికారంబులును, ఆకలి - దప్పి - శోకము - మోహము - ముదిమి చావులనెడి షడూర్ములును, చర్మము - రక్తము - మాంసము - మేదస్సు - మజ్జ - అస్థులనెడు షట్కోశంబులును, కామక్రోధలోభమోహమదమాత్సర్యంబు లనెడియరిషడ్వర్గంబులును, విశ్వతైజసప్రాజ్ఞు లనెడిమూర్గురు జీవులను, సాత్త్విక రాజస తామసంబులనెడి మూడుగుణంబులును, సంచిత ప్రారబ్ధాగాము లనుమూడుకర్మంబులును, వచనము-ఆదానము-గమనము - విసర్జనము - ఆనందంబులనెడి కర్మేంద్రియవ్యాపారంబు లైదును, సంకల్పము- అధ్యవసాయము-అభిమానము-ధారణంబులనెడి నాలుగును, సంతోషము - దయ - స్నేహము-ఉపేక్ష లనెడినాలుగును, దిక్కు - వాయువు - సూర్యుడు - వరుణుడు-అశ్వినీదేవతలు, అగ్ని-ఇంద్రుడు - ఉపేంద్రుడు - మృత్యువు - చంద్రుడు - బ్రహ్మదేవుడు - రుద్రుడు - జీవుడు - ఈశ్వరు డనుపదునలుగు రధిదేవతలును, ముందుజెప్పిన మువ్వదియారును తత్త్వంబులును జేరి తొంబదియారును తత్త్వంబులగుచున్నవి యని తాత్పర్యము.

అవ. పూర్వోక్తతత్త్వవిలక్షణ బ్రహ్మజ్ఞానఫలంబు జెప్పుచున్నారు.—

వారాహరూపిణం మాం యే భజంతి మయి భక్తితః,
విముక్తాజ్ఞానతత్కార్యా జీవన్ముక్తాభవంతితే. 43

టీ వారాహరూపిణం = వరాహరూపినైయుండు, మాం = ప్రత్యగాత్మయగు నన్ను, మయి = నాయందు, భక్తితః = భక్తివలన యే =

పురుషులు, భజంతి = సేవింపుచున్నారో, తే = వారలు, విముక్తాజ్ఞాన తత్కార్యాః - విముక్త = విడువబడిన, అజ్ఞాన - అవిద్యాలక్షణంబునున్న, తత్కార్యాః = ఆయజ్ఞానకార్యంబులనున్న గలవారలై, అనగా నజ్ఞాన తత్కార్యంబులు లేనివారనుట. జీవన్ముక్తాః = జీవించియుండియే ముక్తి నొందినవారలు, భవంతి = అగుచున్నారు.

తా. ఈ తొంబదిమూఁటితత్త్వంబులకు వేరైనటువంటియును, నుపద్రవ రహితంబైనట్టి వరాహమూర్తిపలెనుండు ప్రత్యగ్బ్రహ్మస్వరూపంబగునన్ను, ఏపురుషులు నాయందు భక్తివలన భజింపుచున్నారో వార లజ్ఞానతత్కార్యంబులు లేనివారలై జీవించియుండియే ముక్తులగుచున్నారు.

అవ. తత్త్వజ్ఞానఫలంబు జెప్పుచున్నారు.—

యే షణ్ణవతితత్త్వజ్ఞా యత్రకుత్రాశ్రమే రతాః,
జటీముండీశిఖీవాపి ముచ్యతే నాత్రసంశయః ౩౬

టీ. యే = ఏపురుషులు, షణ్ణవతితత్త్వజ్ఞాః-షణ్ణవతి = తొంబదియాఱైన, తత్త్వ = తత్త్వంబులను, జ్ఞాః = తెలిసినవారలో, తే=వారు, యత్ర = ఎక్కడను, కుత్రాశ్రమే = ఏయాశ్రమమునందు, రతాః = ఆసక్తులైనను, జటీ = మునియైనను, ముండీ = సన్యాసియైనను, శిఖీవాపి=గృహస్థినైనను, ముచ్యతే = సంసారబంధమునుండి విడువబడుచున్నాడు. అత్ర = ఈవిషయంబున. సంశయః=సందేహము, న=లేదు.

తా. ఏ పురుషులు పూర్వోక్తంబులగు తొంబదియాఱు తత్త్వంబులను దెలియుచున్నారో వారలెక్కడ నే యాశ్రమంబునం దాసక్తులైనను, మునియైనను, సన్యాసియైనను, గృహస్థినైనను. సంసారబంధంబునుండి విడువబడుచున్నారు. ఈవిషయంబునందు సందేహంబు లేదు.

అవ. బ్రహ్మజ్ఞే సుఖస్వరూపంబనియుం నితరంబుగాదనియుంను జెప్పుచున్నారు—

. అహమేవ సుఖస్వాన్య దన్యచ్చేన్నైవతత్సుఖం,
అయదర్థం నహిప్రేమో మదర్థం నస్వతఃప్రియమ్. 32

టీ. అహమేవ = కూటస్థరూపుఁజగునేనే, సుఖం = సుఖస్వరూపము, అన్యత్ = జీవుడనెడి సాభాసాంతఃకరణము, న = సుఖరూపంబుగలదిగాదు, తత్ = ఆసాభాసాంతఃకరణము, అన్యచ్చేత్ = దేహేంద్రియా ద్యధ్యాస తాదాత్మ్యాభిమానంబుగలది యగుచుండ, సుఖం = సౌఖ్యస్వరూప మైనది, నైవ = కానేకాదు, అమదర్థం = భోక్తయగు నాకొరకు భోగ్యంబుగాని ద్రవ్యము, ప్రేయః = ప్రియవిషయ మైనది, నహి = కాదుగదా, మదర్థం= నాకొఱకు భోగ్యంబగు ద్రవ్యము, స్వతఃప్రియం = తానేప్రియంబగునదియును, న = కాదు.

తా. కూటస్థరూపంబగు నేనే సుఖస్వరూపుఁబు, అన్యంబగు జీవుడనే సాభాసాంతఃకరణము సుఖరూప మైనదికాదు. ఆసాభాసాంతఃకరణంబు దేహేంద్రియాద్యధ్యాసతాదాత్మ్యాభిమానంబు గలదియగుచుండగా సుఖ రూపమైనది కానేకాదు. ఈయర్థంబు లోకప్రసిద్ధియని దెలుపుచున్నారు, లోకంబునందును భోక్తయగు నాకొఱకు భోగ్యంబుగాని పదార్థంబు ప్రియంబైనది గాదుగదా. నాకొఱకు భోగ్యంబగు పదార్థము తానే ప్రియ మైనదియయిం గాదని తాత్పర్యము. ఇక్కడ పరమార్థంబు నపేక్షించి కూటస్థ రూపంబే సుఖస్వరూపంబని చెప్పంబడెను. లోకవ్యవహారంబు నపేక్షించి యంతఃకరణోపాధ్యాత్మకభోక్తృత్వంబుచే భోక్తకు సుఖస్వరూపుఁబు జెప్పంబడెను. ఈప్రకారమే శ్రు. "ఆత్మానంచేద్విజానీయాదయమస్మీతిపూరుషః, కిమిచ్ఛన్ కస్యకామాయశరీర మనుసంజ్వరేత్" అనుమంత్రమునందు విద్యారణ్యస్వామిలు వ్యాఖ్యానంబు జేసియున్నారు.

ఆవ. ఈయర్థంబునే లోకానుభవంబుచే స్పష్టీకరింపుచు నాత్మయే బ్రహ్మంబనియుం జెప్పుచున్నారు.—

పరప్రేమాస్పదతయా మానభూవ మహంసదా,
భూయాస మితిమోదృష్టో సోహం విష్ణుర్మునీశ్వర. 13

టీ. మోమునీశ్వర = ఓయిబుభుమహర్షీ, సదా = యెల్లప్పుడును, అహం = నేను, మానుభూవం = లేనివాడనుగాను, అనగా నాకెప్పటికి నస్త్వంబు లేకపోవు గాకయనుట. భూయాసం = ఉన్నవాడను, అనగా నాకెప్పుడును సత్వంబే యగుగాకయనుట. ఇతి = ఇట్లని, పరప్రేమాస్పదతయా - పరప్రేమ = పరమానందమునకు, ఆస్పదతయా = హేతుభూతముగా, యః= ఏయాత్మ, దృష్టః=దేహమందు దెలియబడుచున్నాడో, సః = ఆయాత్మ, విష్ణురహమేవ = విష్ణువగునేను.

తా. ఓయిబుభుమహర్షీ! ప్రతిదేహమందును, నాకెన్నటికి మోసి కలుగగూడదనియు, నే నెప్పటికి నుండకలెననియు, నేయాత్మ పరమానందమునకు నాస్పదముచేత దెలియబడుచున్నాడో ఆయాత్మయగు క్షేత్రజ్ఞుండు "తత్సృష్ట్వాతదే వానుప్రావిశత్" ఇత్యాది. "క్షేత్రజ్ఞంచాపిమాంవిద్ధి సర్వక్షేత్రేషు భారత" ఇత్యాది శ్రుతిస్మృతుల ప్రకారము పరమేశ్వరుండనగు నేనే యనితాత్పర్యము. అయితే క్షేత్రజ్ఞుండు పరమేశ్వరుం డైనపక్షమందు కించిజ్ఞత్వాదిధర్మంబు లెట్లుగలిగె ననిన పరమేశ్వరసంబంధినియగు మాయకు జగన్నిర్మాణశక్తియుండినట్లు, "తదేతజ్జడం మోహాత్మకం" అను శ్రుతిప్రకారము అవిద్య యనెడు మోహానశక్తియుండంగలదు. అట్టి యవిద్య క్షేత్రజ్ఞుని యందుజేరి చిదానందాదిస్వరూపధర్మంబులం దిరోధానంబుజేసి కించిజ్ఞత్వాది ధర్మంబుల నారోపింపజేసి బహువిధంబుల మోహింపజేయుచున్నది. ఈప్రకారమే, "సమానేవృక్షేపురుషోనిమగ్నో ఽనీశయాశోచతిముహ్యమానః" అను శ్రుతియం చెప్పియుండన్నది గనుక విద్యచేత నవిద్య పలాయితంబగుచుండ క్షేత్రజ్ఞుండు పరమేశ్వరుండగుటకు సందియంబులేదని తెలియవలెను.

అవ. బ్రహ్మాదే యాత్మయైఁపఱుంబున నాత్మకు నజ్ఞానస్పర్శంబు కలిగి యంన్నదేయని శంకింపగా నేదని చెప్పుచున్నారు.

నప్రకాశోఽమిత్యుక్తి ర్యత్పక్షికాశ్రైకబంధనా,
స్వప్రకాశం తమాత్మాన మప్రకాశఃకథం స్పృశేత్. 28

టీ. అహం = నేను, ప్రకాశః = ప్రకాశింపుచున్నవాడను, న = కాను, ఇతి = ఇట్టని, ఉక్తిః = చెప్పబడుచున్న యజ్ఞానవాక్యం బెద్దిగలదో యది, యత్పక్షికాశ్రైకబంధనా - యత్పక్షికాశ్రైక = ఏస్వప్రకాశాద్వితీయ జ్ఞానంబుగలదో దానిచేతనే, బంధనా = కట్టబడినది, స్వప్రకాశం = స్వయంప్రజ్ఞాన ప్రకాశకుండగు, తం = ఆ, ఆత్మానం = తనను, అప్రకాశః = అజ్ఞానరూపంబగు నప్రకాశంబు, కథం = ఎట్లు, స్పృశేత్ = అంటును, అనగా నంటదనుట.

తా. నేను ప్రకాశింపుచున్నవాడనుగానని చెప్పబడెడి యజ్ఞానవాక్యం బెద్దిగలదో యద్ది. ఏస్వప్రకాశాద్వితీయప్రజ్ఞానంబుగలదో దాని చేతనే కట్టబడినది. అట్టి ప్రజ్ఞానప్రకాశకుండగు నాత్మయగు తనను అప్రకాశంబనెడి యజ్ఞానం బెట్లు స్పృశింపగలదు. అనగా స్పృశింపజాలదనుట.

అవ. ఈచెప్పినయాత్మవేత్తను స్తుతింపుచున్నారు:—

స్వయంభాత న్నిరాధారం యేజానంతి సునిశ్చితం,
తేహివిజ్ఞానసంపన్నా ఇతిమేనిశ్చయా మతిఃం. 29

టీ. స్వయంభాతం = స్వప్రకాశమానుండైనట్టియం, నిరాధారం = ఆధారశూన్యుండైనట్టియం, సునిశ్చితం = శ్రుతులచే లెస్సగా నిర్ణయింపబడిన యీపరమాత్మను, యే = ఏపురుషులు, జానంతి = ఎరుగుచున్నారో, తేహి = వారలే, విజ్ఞాన సంపన్నాఃవిజ్ఞాన = అపరోక్షజ్ఞానంబనెడి, సంపన్నాఃసంపదగలవారలు, ఇతి = ఇట్టని, మే=పరమేశ్వరుండగునాకు, నిశ్చయా = నిర్ణయంబైన, మతిఃఅభిప్రాయము.

తా. స్వప్రకాశమానుండైనట్టియు, నాధారశూన్యుండైనట్టియు, శ్రుతిసమ్మతుండగు నీపరమాత్మను సాక్షాత్తుగా స్వాత్మభావంబుచే నెవ్వరెఱుంగుచున్నారో వారలే విజ్ఞానసంపదగలవారలని పరమేశ్వరుండగునాతు నిర్ణయంబగు నభిప్రాయంబు.

అవ. ఆత్మకంటె నన్యంబుగా జీవేశ్వరాదులు లేరని చెప్పుచున్నాడు:—

స్వపూర్ణాత్మాతిరేకేణ జగజ్జీవేశ్వరాదయః,
నసంతి నాస్తిమాయాచ తేభ్యశ్చాహం విలక్షణః. 30

టీ. స్వపూర్ణాత్మాతిరేకేణ - స్వ = తనయొక్క, పూర్ణ = పరిపూర్ణంబగు, ఆత్మ = స్వరూపంబుకంటెను, అతిరేకేణ = అన్యంబుగాను, జగజ్జీవేశ్వరాదయః - జగత్ = ప్రపంచంబును, జీవ = జీవుడును, ఈశ్వరాదయః = ఈశ్వరాదులును, నసంతి = లేరు. మాయాచ = మాయయును, నాస్తి = లేదు. తేభ్యశ్చ = వానియన్నిటికంటె, అహం = నేను, విలక్షణః = పరిశుద్ధుండను.

తా. తనయొక్కపరిపూర్ణంబగు స్వరూపంబుకంటె నన్యంబుగాను మాయాకార్యంబులగు జగజ్జీవేశ్వరాదికంబులేదు. వీనికి కారణంబగు మాయయంలేదు. ఆయన్నిటికంటె నేను పరిశుద్ధుండను. ఇట్టు చెప్పుటచేత జ్ఞానియే పరమేశ్వరుండని పలము.

అవ. అట్టిబ్రహ్మదర్శనము కర్మసాధనముచేత నగు గాబోలునని శంకింపగా చెప్పుచున్నారు:—

అజ్ఞానాంధతమోరూపం కర్మధర్మాదిలక్షణం,
స్వయంప్రకాశ మాత్మానం నైవ మాం ద్రష్టు మర్హతి. 31

టీ. అజ్ఞానాంధతమోరూపం - అజ్ఞాన = అజ్ఞానంబనెడు, అంధత మోరూపం = గాఢాంధకారస్వరూపంబుగలదియు, ధర్మాదిలక్షణం-ధర్మాది= ధర్మాధర్మంబులే, లక్షణం = లక్షణంబుగాగల, కర్మ = క్రియారూపంబు,

స్వయంప్రకాశం = స్వప్రకాశమానుండగు, మాం ఆత్మానం = ప్రత్యగాత్మ యగుననున్ను, ద్రష్టుం = చూచుటకు, నైవార్హతి = యోగ్యంబైనది కానేకాదు.

కా. అజ్ఞానంబనెడి గాఢాంధకారస్వరూపంబుగలదియుం, ధర్మా ధర్మ లక్షణంబగు క్రియారూపంబైనకర్మము, స్వప్రకాశమానుండగు ప్రత్యగాత్మయైన ననున్ను జూచుటకు దగదని తాత్పర్యము. రజ్జువునందు సర్ప భ్రాంతిగలకాలంబున దేహ ప్రకంపాదికంబువంటి యజ్ఞానకార్యంబగు వర్ణా శ్రమాది కర్తృతంత్రంబైన కర్మంబుచేత బ్రహ్మజ్ఞానంబురాదని యభిప్రా యము. అయిన, "కుర్వన్నేవేహకర్మాణి జిజీవిషేచ్ఛతగ్ంసమాః, ఏవం త్వయినాన్యథేతోఽస్తి నకర్మలిప్యతే నరే, విద్యాంచా విద్యాంచ యస్తద్వేదోభయంగ్ం సహ అవిద్యయా మృత్యుంతీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే" ఇత్యాదిశ్రుతులును శ్లో. కర్మణైవహి సంసిద్ధి మాస్థితా జనకాదయః, యథాన్నం మధుసంయుక్తం మధుచాన్నేన సంయుతం, ఏవం తపశ్చ విద్యాచ సంయుక్తం భేషజం మహత్. ఇత్యాదిస్మృతులును కర్మసహితం బగు జ్ఞానంబునకు బ్రహ్మప్రాప్తిలక్షణంబగు ముక్తిహేతుత్వంబు జెప్పుచుం డగా కర్మంబులవలన బ్రహ్మప్రాప్తియుం తత్సాధనంబగు జ్ఞానంబును లభ్య మానంబుగావని యెట్లుచెప్పవచ్చు ననిన:—నై జెప్పబడిన స్మృతియందుండు భేషజశబ్దంబునకు పాపనివృత్తి పరత్వంబుగా నర్థంబు జేయబడుటవలనను, సంసిద్ధిశబ్దంబుచేత జ్ఞానసాధనచిత్తశుద్ధి యని విధింపబడినందువలనను, విద్యాశబ్దముచేత బ్రహ్మోపాసనంబు విధింపబడినందువలనను ఋణ్యకర్మం బువలన పాపనివృత్తి చిత్తశుద్ధి పుణ్యదేహప్రాప్తి మొదలగునవి గలుగునే గాని బ్రహ్మప్రాప్తియుం తత్సాధనంబగు జ్ఞానప్రాప్తియుంను గలుగదు. కర్మము కర్తృతంత్రంబుగలదియగును. జ్ఞానంబు వస్తుతంత్రంబుగలదియ గును. కనుక బ్రహ్మ వస్తువిచారణంబువల్ల బ్రహ్మజ్ఞానంబుపయించును, బ్రహ్మజ్ఞానంబువల్లనే బ్రహ్మప్రాప్తి కలుగును. బ్రహ్మప్రాప్తియే ముక్తియనం

బడును. ఈప్రకారమే శ్రు. "తమేవం విదిత్వాతి మృత్యుమేతినాన్యఃపంథా విద్యతేయు నాయ" అను శ్వేతాశ్వతరమంత్రంబునుం జెప్పియున్నది. బ్రహ్మ ప్రాప్తిలక్షణంబగు ముక్తియుంను సాంసారిక సుఖదుఃఖసంబంధంబులేదు, కట్లు జ్ఞాత్వాదేవం సర్వపాశాపహానిః క్షీణైక్లేశైర్జన్మమృత్యుప్రహాణిః" అను శ్రుతిజెప్పియుండ్డది గనుకను మోక్షాపేక్షగలవాడు వేదాంతశాస్త్ర విధిప్రకారము బ్రహ్మవిచారణంబే జేయదగినది, యీ యభిప్రాయంబునే జెప్పబోవుచున్నాడు.

సర్వసాక్షిణ మాత్మానం వర్ణాశ్రమవివర్జితం,
బ్రహ్మరూపతయా పశ్యన్ బ్రహ్మైవ భవతి స్వయమ్. 33

టీ. సర్వసాక్షిణం - సర్వ = స్థూలసూక్ష్మాది సర్వప్రపంచంబునకు, సాక్షిణం = సాక్షియైనట్టియం, వర్ణాశ్రమవివర్జితం = వర్ణాశ్రమాదిధర్మంబులులేనట్టి, ఆత్మానం = ప్రత్యగాత్మయగుతనను, బ్రహ్మరూపతయా = బ్రహ్మస్వరూపభావంబుచేత, పశ్యన్ = చూచుచున్నవాడై, స్వయం=తాను, బ్రహ్మైవ = సత్యజ్ఞానానంద లక్షణ పరబ్రహ్మంబే, భవతి = అగుచున్నాడు.

తా. స్థూలసూక్ష్మాది సర్వప్రపంచంబునకు సాక్షియైనట్టియం, వర్ణాశ్రమధర్మంబులు లేనట్టియం, ప్రత్యగాత్మయగుతనను, పరబ్రహ్మంబునుగా జూచుచున్నవాడై తానే సత్యజ్ఞానానందలక్షణ పరబ్రహ్మంబగుచున్నాడు.

అవ. ప్రపంచవ్యవహారంబుండగా జ్ఞానోదయం బెట్టగుననిన జెప్పుచున్నారు:—

భాసమాన మిదం సర్వం భా(స)నరూపం పరంపదం,
పశ్యన్ వేదాంతమానేన సద్యఏవ విముచ్యతే. 34

టీ. భాసమానం = తోచుచుండెడి, ఇదంసర్వం = ఈసకలప్రపంచంబును, వేదాంతమానేన = ఉపనిషత్ప్రమాణంబుచేతను, భాసరూపం = స్వప్రకాశస్వరూపంబగు, పరంపదం = పరబ్రహ్మంబునుగా, పశ్యన్ =

చూచుచున్నవాడై, సద్య ఏవ = తక్షణమందే, విముచ్యతే = సంసార బంధంబునుండి విడువబడుచున్నాడు.

తా. తోచుచుండెడు నీసకలజగత్తును, శ్రు, "ఇదం సర్వం యదయ మాత్మా ఆత్మైవేదం సర్వం బ్రహ్మైవేద మమృతం పురస్తాత్సర్వం ఖల్విదం బ్రహ్మ" అను ఉపనిషత్ప్రమాణంబుచేత స్వప్రకాశంబగు అఖండసచ్చిదానందలక్షణపర బ్రహ్మంబునుగా జూచుచున్నవాడై, అప్పుడే ముక్తుండగుచున్నాడనుట.

అవ. తాముజెప్పినవాక్యంబులవలన నాకు ఆత్మయిట్టిదియను, జ్ఞానంబు వచ్చినదేగాని, నేను ముక్తుండనైతినను నిశ్చయబుద్ధి కలుగలేదేయని శంకింప, జ్ఞానంబునకు అవధిని జెప్పుచున్నారు.—

దేహాత్మజ్ఞానవజ్జ్ఞానం దేహాత్మజ్ఞానబాధకమ్,
ఆత్మన్యేవ భవేదస్య సనేచ్ఛన్నపి ముచ్యతే. 3½

టీ. దేహాత్మజ్ఞానవత్-దేహ = శరీరమే, ఆత్మ=నేననెడి, జ్ఞానవత్ = మనుష్యజ్ఞానంబువలె, దేహాత్మజ్ఞానబాధకం-దేహ = దేహమును, ఆత్మ = నేననెడి, జ్ఞాన = మనుష్యజ్ఞానంబునకు, బాధకం = బాధకంబైనట్టి, జ్ఞానం= బ్రహ్మజ్ఞానము, ఆత్మన్యేవ = ప్రత్యగాత్మయైనతనయందే, యస్య = ఏపురుషునకు, భవేత్ = ఉదయించునో, సః = ఆపురుషుడు, అనేచ్ఛన్నపి =మోక్షం బిచ్ఛయించనివాడైనను, ముచ్యతే = బంధంబునుండి విడువబడుచున్నాడు, అనగా = మోక్షంబునొందుచున్నాడనుట.

తా. దేహంబే నేనను మనుష్యజ్ఞానంబువలె, దేహజ్ఞానంబునకు బాధకంబగు నేను బ్రహ్మంబనెడు బ్రహ్మజ్ఞానంబు ఏపురుషునకు గలుగుచున్నదో, ఆపురుషుడు మోక్షం బపేక్షింపకపోయినను మోక్షంబు బొందుచున్నాడనుట.

అవ. జ్ఞానోదయంబైనను, జ్ఞాని దేహవంతుడు గనుక, కర్మంబులం జేయుచున్నందున కర్మబద్ధుండగును. కనుక, ముక్తుడుగాడని శంకింప, కర్మం

బనగా అజ్ఞాన కార్యంబు, కారణంబగు అజ్ఞానంబు నశింప, కార్యంబగు కర్మం బుచే బద్ధుడుకాడను నభిప్రాయంబుతో జెప్పుచున్నారు.—

సత్యజ్ఞానానందపూర్ణలక్షణం తమసః పరమ్,
బ్రహ్మానందం సదాపశ్యన్ కథం బధ్యేత కర్మణా. 3౬

టీ. సత్యజ్ఞానానందపూర్ణలక్షణం-సత్యం=ఉండునది; జ్ఞానం=చిద్రూపము, ఆనందం = నిరతిశయసుఖము ఇట్టిదియే, పూర్ణ = అఖండంబైన, లక్షణం = గురుతుగాగలదియం, తమసః=అజ్ఞానాంధకారంబునకంటె, పరం= విలక్షణంబైనట్టి, బ్రహ్మానందం-బ్రహ్మ=బ్రహ్మంబనెడు, ఆనందం=ఆనందంబును, సదా = ఎల్లప్పుడును, పశ్యన్ = జూచుచున్నవాడై, అనగా నేనే బ్రహ్మానందంబనెడి అనుభవంబు గలవాడనుట, కర్మణా = ధర్మాధర్మాదిలక్షణంబు గల కర్మంబుచేతను, కథం = ఎట్లు, బధ్యేత = బంధింపబడుదును, అనగా బంధింపబడడనుట.

తా. అఖండసచ్చిదానందలక్షణంబైనట్టియం అజ్ఞానంబనెడు అంధకారంబునకంటె విలక్షణంబైనట్టి బ్రహ్మంబనెడు ఆనందంబును, సర్వదా అనుభవింపుచున్నవాడై పుణ్యపాపకర్మంబులచేత నెట్లుబంధింపబడును. అనగా బంధింపబడడనుట.

అజ్ఞానజన్యంబులైన కర్తృత్వాద్యభిమానకార్యంబు కర్మమనంబడును. ఇట్టికర్మంబుచేత, రజ్జువునందు సర్పభ్రాంతిగలకాలంబున, దేహప్రకంపమూర్ఛాదులచేత బద్ధుడైనవాడు, రజ్జుజ్ఞానంబుగల్గినతోడనే, సర్పభ్రాంతిని విడనాడి, దేహ కంపనాదులచే నెట్లు బద్ధుడుగాడో, ఆప్రకారమే, నేనే బ్రహ్మంబని, బ్రహ్మానందంబు ననుభవించువాడు, కర్తృత్వాద్యభిమానజీవభ్రాంతిని విడనాడి, అజ్ఞానకార్యంబులగుకర్మంబులచే బద్ధుడుగాడని యభిప్రాయము.

బ్రహ్మానందమాహాత్మ్యము

బ్రహ్మమనెడి ఆనందంబు నిశ్శేషంబుగ నెఱుగబడుచుండ, ఇహపర

దుఃఖంబులంబాసి సుఖరూపంబగు బ్రహ్మంబేయగుననియం, సారంబగు బ్రహ్మ రసంబునుపొంది ఆనందియగుననియం, జననమరణలక్షణసంసారభయంబులేనివా డగుననియం, శ్రు. "బ్రహ్మవిదాప్నోతి పరం శ్రుతంహ్యేవమేవభగవద్దృశేభ్యస్త రతిశోకమాత్మవిత్, యదాహ్యేవైష ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనేఽభయం ప్రతిష్ఠాం విందతే, అథసోఽభయంగతో భవతి" ఇత్యాదిశ్రుతులు జెప్పుచున్నవి.

మఱియం, జీవబ్రహ్మంబులను భేదంబుగా జూచువానికి, శ్రు."యదా హ్యేవైష ఏతస్మిన్నుదర మంతరం కురుతే, అథతస్యభయంభవతి, భయాదస్యాగ్నిస్తపతి భయాత్తపతి సూర్యః భయాదింద్రశ్చ వాయంశ్చ మృత్యుర్ధావతి పంచమః" ఇత్యాదిశ్రుతులు సంసారభయంబు గలుగుననియం, వాయంవు, సూర్యుడు, అగ్ని, ఇంద్రుడు, మృత్యువనెడి యీపంచదేవతలును, పూర్వజన్మంబున వేదోక్తధర్మానుష్ఠానవంతులైనను, ప్రత్యగ్బ్రహ్మంబులను భేదంబుగా జూచినందున, ఇపుడు వాయ్వాదిరూపంబున చరింపుచున్నారనియం నిందింపుచున్నవి.

మఱియం, భృగువనెడి పుత్రుడు, తండ్రియైనవరుణునివలన శ్రు. "యతోవా ఇమానిభూతానిజాయంతే యేనజాతానిజీవంతి, యత్ప్రయంత్యభిసంవిశంతి, తద్విజిజ్ఞాసస్వ, తద్బ్రహ్మ" అని యిట్లు, ఏ ఆనందంబువలన భూతంబులు పుట్టుచున్నవో, యేఆనందంబుచే జీవింపుచున్నవో, యేఆనందంబునందు లయింపుచున్నవో, దానిని తెలిసికొనుము. అదే బ్రహ్మమనివిని, అన్నమయాదికోశంబులందు అట్టిలక్షణంబు సంభవింపనందున, వానికి అబ్రహ్మత్వంబు నిశ్చయించి, ఆనందమయకోశమనెడి ఆనందప్రతిబింబమునకు కారణంబగు ఆనంద బింబమును బ్రహ్మంబునుగా నెఱింగి శ్రు. "ఆనందాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే, ఆనందేన జాతాని జీవంతి, ఆనందం ప్రయంత్యభిసంవిశంతి" అని యిట్లు గ్రామ్యధర్మనిమిత్తకంబగు ఆ ఆనందంబువల్లనే భూతంబులుపుట్టుచున్నవనియం, విషయభోగాదినిమిత్తకమైన ఆ ఆనందంబుచేతనే జీవింపుచున్న

వనియం, సుషుప్తికాలంబునందు, స్వరూపభూతఆనందంబునందే లయింపుచున్నవనియం, తైత్తిరీయశ్రుతియందు వినబడుచున్నది. మఱియం, ఛాందోగ్యశ్రుతియందును, నారదుడు పంచవేదసహితంబులగు పురాణంబులను, తర్కవ్యాకరణాది వివిధశాస్త్రంబులనుజదివి, అభ్యాస * విస్తారభంగగర్వంబుల చేత, బహుదుఃఖితుడై బ్రహ్మసుఖంబునొందక, గురువైన సనత్కుమారుని చొంది, శ్రు. "సోహం భగవన్శోచామి తం మా భగవాన్ శోకస్య పారం తారయతు" అని దుఃఖనివృత్త్యుపాయం బడుగగా, సనత్కుమారుండు శ్రు. "యత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి సభూమా" అని భూమశబ్దముచే జెప్పదగిన బ్రహ్మంబునందు, జ్ఞాతృజ్ఞానజ్ఞేయంబులు లేనందున, అద్వితీయంబగు అదియే, మహాసుఖంబనియం, అదియే దుఃఖనివృత్తికంబనియం, జెప్పినట్లు వినబడుచున్నది. పరమాత్మవలనబుట్టిన బుద్ధ్యుపాధికుండగు చిదాభాసుడనెడి విజ్ఞానమయకోశము ఇక్కడ జ్ఞాతయనబడును, మనోమయకోశము జ్ఞానమనబడును, శబ్దస్పర్శాదివిషయంబులు జ్ఞేయము లనబడును. మఱియం,అహంకారము సమాధ్యభ్యాసయోగంబువలన శ్రు."యచ్ఛేద్వాఙ్మనసీ ప్రాజ్ఞస్తద్యచ్ఛేజ్ జ్ఞానఆత్మని,జ్ఞానమాత్మనియచ్ఛేత్తద్య చ్ఛేచ్ఛాంత ఆత్మని" అను శ్రుతిచొప్పున నిరోధింపబడినకొలది, నిజానందంబనుభవింపబడుచున్నది. ఎట్లనిన, శ్రోత్రాదీంద్రియంబులను శబ్దాదివిషయంబులనుండి త్రిప్పి, మనస్సునందుంచవలెను. ఆయింద్రియసహితమనస్సును బుద్ధియందుంచవలెను. ఆమనోసహిత బుద్ధిని మహత్తత్త్వమందుంచవలెను. ఆబుద్ధిసహితమహత్తత్త్వమును ప్రత్యగాత్మయందుంచవలెను. ఇట్లు నేనను అహంకారంబు బొత్తుగా మరుగగుచు, లయింపనందున నిద్రయంగాక, దేహంబు భూమియందు బడనికాలంబున ఏసుఖంబీదోచునో,అది బ్రహ్మానందమని దెలియవలెను. మఱియంను, శ్రీకృష్ణభగవానులు గీతాశాస్త్రంబున షష్ఠాధ్యాయములో ఈప్రకారమే శ్లో. "శనైశ్శనైరుపరమే ద్బుద్ధ్యాధృతిగృహీతయా, ఆత్మసంస్థంమనఃకృత్వానకించి

---

* విస్తారభంగములు = మరచుటయం, ఓడుటయం.

దపిచింతయేత్" ఇత్యాదిశ్లోకంబులచే జెప్పియుండ్నారు.మఱియుం, బృహద్రథు డనెడి కాబర్షికి శాకాయన్యుడనెడి ఋషి, మైత్రాయణీయశాఖయందు, దగ్ధ కాష్ఠంబులుగలఅగ్ని, జ్వాలారూపంబైన విశేషాకారమునుపరిత్యజించి,స్వకీయ తేజోమాత్రస్వరూపంబునం దెట్లుశమింపుచున్నదో అటువలెనేచిత్తము, నిరోధ సమాధ్యభ్యాసయోగముచే రాజసాదిసకలవృత్తులనువిడచి తనకుకారణం బగు ఆనందమాత్రశేషంబు గలదిగాయగుచున్నదియని యీ బ్రహ్మానందంబును జెప్పియుండ్నాడు. మఱియుం "సమాధినిర్ధూతమలస్య చేతసో నివేశితస్యాత్మని యత్సుఖం భవేత్, నశక్యతే వర్ణయితుం గిరా తదా స్వయం తదంతఃకరణేన గృహ్యతే" అనుశ్రుతి, సమాధిచేమలరహితమైన చిత్తముగలవానికి, ఏసుఖము గలుగుచున్నదో, అది స్వయముగా అంతఃకరణంబుచే గ్రహింపదగినదిగాని వాక్కుచే జెప్పుటకు అలవిగాదని జెప్పియుండ్నది. చిరకాలం బీసమాధియందుం దుట దుర్లభంబైనను, అభ్యాసవశంబున, ఒకానొకక్షణంబునందు అట్టి సమాధి స్థితుడై పూర్వోక్తబ్రహ్మానందంబనుభవించి, బాహ్యాముఖుడైనను, ఘరపురుషా పేక్షగల నారి, పరసంగరసాయనంబు నెట్లు స్మరించునో, అట్లు, ముఖ్యంబైన బ్రహ్మానందమును,కర్మవశసుఖదుఃఖకాలంబులందును, స్మరింపుచుండును. కనుక, అట్టిసమాధి దుర్లభంబని శంకింపదగదు. మఱియుం, ఇట్టి సమాధిని అభ్యసింప లేనివారలు, ఆత్మానాత్మవిచారణంబువలన బ్రహ్మానందంబు ననుభవింపవచ్చును. ఇట్లు శ్లో. "యత్సాంఖ్యైఃప్రాప్యతేస్థానంతద్యోగైరపిగమ్యతే, ఏకంసాంఖ్యంచ యోగంచయఃపశ్యతిసపశ్యతి" అని శ్రీభగవంతుండుచెప్పినట్లు;నిద్యారణ్యావా మని శ్లో. అసాధ్యఃకస్యచిద్యోగఃకస్యచిజ్జ్ఞాననిశ్చయః, ఇత్థం విచార్యసూర్ధా ద్వా జగాదపరమేశ్వరః. అని చెప్పియుండ్నాడు. అట్టి బ్రహ్మానందంబునొందిన వాడు, భారమునువహించియుండు పురుషుడు భారమును భూమిపై పడవైచి, యెట్లు విశ్రాంతిని బొందుచున్నాడో, అట్లు సంసారవ్యాపారము విడచి విశ్ర మించుచున్నాడు. ప్ర. జానిబుద్ధికి బాహ్యవ్యాపారంబు గలుగుచుండ, బ్రహ్మానందంబుచుండి, భేదింపబడుగదా? ఉ. దృఢముగా స్థాపింపబడిన

మహాశిలయందు నదీప్రవాహంబు ప్రవహించినను, ఆశిల యెట్లు భేదింప బడదో, అట్లు, జ్ఞానబుద్ధియందు, సంసారవ్యాపారప్రవాహంబు ప్రవహించినను, అతనిబుద్ధి బ్రహ్మానందంబునుండి భేదింపబడదు. మఱియు, అగ్నిప్రవేశ విషయచిత్తంబుగలవానికి ఎట్లు శృంగారంబునందు బుద్ధిపుట్టదో, అట్లు బ్రహ్మానందంబు నొందినవానికి బ్రహ్మానందవిరోధినియగు విషయసుఖబుద్ధిగలుగదు. ప్ర. జ్ఞానికి అప్రయత్నవిషయసుఖమంటైనను, బుద్ధిగలుగదా? ఉ. అప్రయత్న విషయసుఖంబుగల్గినయెడల పీనిబుద్ధి, కాకినేత్రంబుచందంబున క్రమంబుగ బ్రహ్మానందంబునందును, విషయసుఖమందును, దిరుగుచుండును. ప్ర. అవిషయ సుఖంబుండగా బ్రహ్మసుఖం బనుభవింపం దగునా? ఉ. లౌకికం బగువిషయ సుఖం బనుభవింపుచున్నను, వైదికంబగు బ్రహ్మసుఖంబును, ద్వి భాషావేదివలె, అనుభవింపుచున్నాడు. మఱియు, జాగ్రతయందు బ్రహ్మానందంబు ననుభవింపుచు, జాగ్రద్వాసనాజన్యంబగు స్వప్నావస్థయందును, బ్రహ్మసుఖంబు నొందుచున్నాడు. ప్ర. ఆత్మ, జ్ఞానానంద స్వరూపుండైనయెడల, జ్ఞానంబు తోచినట్లు, ఆనందంబు తోచలేదేమి? ఉ. దీపంబునకు ఉష్ణప్రకాశంబులు స్వభావంబులైనను, అందు, ప్రకాశంబే గృహమందువ్యాపించి, ఉష్ణం బెట్లు వ్యాపించలేదో, అట్లు, ఆత్మ చిదానందస్వరూపుండైనను, రజోవృత్తిగల బుద్ధియందు చైతన్యవ్యాప్తియే, కల్గియున్నదిగాని, ఆనందవ్యాప్తి కలుగలేదు. ప్ర. అట్టిబుద్ధికి ఆనందానుభవం బెప్పటికినిలేదుగదా? ఉ. బ్రహ్మోపాసనా సమాధులవలన, రజోగుణంబు నశింపుచుండగా, ఆనందంబు స్వయముగా స్ఫురింపుచున్నది. ప్ర. అదృశ్యమైన బ్రహ్మంబునందు, తద్విపరీతమైన ప్రపంచం బెట్లుదోచునో? ఉ. రంధ్రములేని అద్దమును ఎదుటబెట్టుకొని, అందు, ప్రపంచమును గర్భమందుగల ఆకాశం బెట్లుదోచుచున్నదో, అట్లు, సచ్చిదానందఘన మనెడి బ్రహ్మమును ముందుబెట్టుకొని, నామరూపప్రపంచంబు దోచుచున్నది. మఱియు, అద్దంబు దోచకనే, అందు ప్రపంచం బెట్లు దోచబడదో, అట్లు, సచ్చిదానంద స్వరూపపూర్వకముగానే, జగంబుదోచు

చున్నది. ప్ర. జగత్ప్రతీతియుండగా, సచ్చిదానందబ్రహ్మమును బొంద, శక్యంబు గాదుగదా? ఉ. ఆనందప్రాప్తిని గోరువాడు మొదట, సచ్చిదానంద మందు బుద్ధినిస్థాపించి, వెనుక, నామరూపప్రపంచమును స్మరింపక ఉండ వలయుం. ఇట్లు అభ్యాసంబు దృఢంబగుచుండగా, బ్రహ్మమనెడి ఆనందంబు బొంద, శక్యంబగును. ప్ర. బ్రహ్మజ్ఞాని, బ్రహ్మమందు ప్రపంచంబు నెట్లు జూచునో? ఉ. సముద్రమునందు, నీటిబుగ్గలనువలె, బ్రహ్మమనెడి, అఖండా నంద మహాసముద్రంబునందు, నామరూపప్రపంచంబును జూచుచున్నాడు. ఇట్లుచూచుచురాగా, నీటిబుగ్గలుమిథ్యయై, తత్కారణంబగు, జలంబెట్లు సత్య మగునో, అట్లు, నామరూపప్రపంచంబు మిథ్యయై, తత్కారణంబగు, బ్రహ్మ మనెడి ఆనందమే సత్యమై తేజరిల్లుచున్నది. ప్ర. అట్టి బ్రహ్మానందమును బొందినందున ప్రయోజనం బేమి? ఉ. అట్లు, అభ్యసించుటచే, ప్రపంచంబు మిథ్యయై, ఆనందవిద్య, స్థిరీభూతం బగుచుండగా, నీబ్రహ్మానందవేది, నిరతి శయబ్రహ్మసుఖ స్వరూపుండును, జీవన్ముక్తుండును నగును. మఱియు, అట్టి బ్రహ్మజ్ఞాని, నేను దుఃఖంబు లేనివాడననియు, సర్వకామ ప్రాప్తుడననియు, కృతకృత్యుండడననియు, ప్రాప్తప్రాప్యుండడననియు, ఇట్లు ఆనందింపుచున్నాడు. ప్ర. అదియెట్లు? ఉ. అందు, దుఃఖంబు, ఐహికమనియు, ఆముష్మికమనియు, ద్వివిధంబైయున్నది. అందు, వ్యాధిమొదలైన ప్రారబ్ధకర్మపీడ, ఐహికదుఃఖ మనబడును. * బ్రహ్మాహమనియెడు, నిత్య అపరోక్ష జ్ఞానికి మాయాకల్పి తంబులగు కర్తృత్వ భోక్తృత్వాదులు లేనందున, ఈ దుఃఖంబులేదు. ఇట్లు, "ఆత్మానం చే ద్విజానీయా దయమస్మీతి పూరుషః, కిమిచ్ఛన్ కస్య కామాయ శరీర మనుసంజ్వరేత్" అనెడి, బృహదారణ్యకశ్రుతి చెప్పు చున్నది. మఱియు, చేయబడినపాపభయంబును, చేయనిపుణ్యభయంబును, ఆముష్మికదుఃఖమనబడును. ఇది జ్ఞానికిలేదని "ఏతగ్ంహవావ, నతపతి, కిమ హగ్ం సాధు నాకరవం, కిమహం పాపమకరవం" ఇత్యాది శ్రుతులం చెప్పు

---

* బ్రహ్మాహం - బ్రహ్మము నేను.

చున్నవి. మఱియం, తామరాకును, ఉదక బెట్టు స్పృశింపజాలదో, అట్టు జ్ఞానిని ఆగామికర్మము స్పృశింపజాలదని "యథాపుష్కరపలాశ ఆపో నశ్లిష్యంతే, ఏవమేవం విద్ధి పాపం కర్మనశ్లిష్యతే" ఇత్యాది శ్రుతులుచెప్పు చున్నవి. మఱియం, నెండుగడ్డి పరకలును, దూదియం, అగ్నిచే, ఎట్లుభస్మంబు చేయబడుచున్నవో, అట్లు, జ్ఞానాగ్నివలన, సంచితకర్మంబులన్నియం దహింప బడుచున్నందున జ్ఞానికి సంచితకర్మభయంబులేదని, శ్రు. "తద్యథైషీకాతూలమగ్నౌ ప్రోతంప్రదూయేతైవం హాస్యసర్వేపాప్మానః ప్రదూయంతే" ఇత్యాది శ్రుతులును, స్మృ. యథైధాంసి సమిద్ధోగ్నిర్భస్మసాత్కురుతేర్జున, జ్ఞానాగ్ని స్సర్వకర్మాణిభస్మ సాత్కురుతే తథా. అను గీతావాక్యంబులును జెప్పుచున్నవి. మఱియం, నిశ్చలాపరోక్ష జ్ఞానియొక్కదేహము, ప్రారబ్ధకర్మానుసారముగా దధీచి ప్రహ్లాదాదులవలె, ఛేదనాదులచే బాధింపబడినను, అతనిబుద్ధికి బాధలేదనియం అతను బ్రహ్మానందమునుండి భేదింపబడడనియం గీతాశాస్త్రము చెప్పుచున్నది. మఱియం, జ్ఞాని ప్రారబ్ధకర్మవశంబున, పరశురామాదులవలె, మాతృవధయం, పితృవధయం, దొంగతనంబును, శిశువధ మొదలైన మహాత్తరపాపంబు లాచరించినను, అందుచే, ముక్తిభంగంబు గాదనియం, ముఖకాంతి నశింపదనియం, అట్టి కర్మబద్ధుండుకాడనియం ఇట్లు "నమాతృవధేననపితృవధేనన స్తేయేననభ్రూణహత్యయానాస్య పాపనచనుతు షోముఖాన్ముసీలంవా" ఇత్యాదిశ్రుతులును, స్మృ. యస్య నాహంకృతోభావో బుద్ధిర్యస్య నలిప్యతే, హత్వాపిసఇమాఁల్లోకాన్ నహంతి ననిబధ్యతే. అనెడి గీతావాక్యములును జెప్పుచున్నవి. గనుక, జ్ఞానికి దుఃఖములేనరుగది శ్రుత్యాది ప్రమాణసిద్ధంబై యున్నది. మఱియం, జ్ఞానికి దుఃఖములేనని చెప్పిన చొప్పుననే, సర్వకామములం బొందుచున్నాడనియం, శ్రీకృష్ణజనక ప్రహ్లాదాదులవలె, స్త్రీబాలాదులతోగూడ క్రీడింపుచున్నను, భక్షింపుచున్నను, దేహమును స్మరింపడనియం, "గుహాయాం నిహితం బ్రహ్మాయో వేద-

పోశ్నుతే సర్వాన్ కామాన్. జక్షత్ క్రీడన్ రమమాణః స్త్రీభిర్వాయాభి ర్వాజ్ఞానిభిర్వాఽజ్ఞానిభిర్వా వయస్యైర్వా నోపజనం స్మరన్నిదం శరీరం." ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి. మఱియుం, యౌవనవంతుడును, రూపవంతుడును, విద్వాంసుడును, వ్యాధిలేనివాడును, ధృఢచిత్తుడును, నైన్యోపేతుడైన సార్వభౌముడు మొదలుగొని గంధర్వ దేవ పితృదేవత అగ్ని బృహస్పతి ఇంద్రమను బ్రహ్మదేవాదులు ఏకామ్యసుఖములం బొందుదురో, అట్టి కామ్య సుఖములన్నిటిని వైదికసుఖియగు జ్ఞాని బొందుచున్నాడని తైత్తిరీయ బృహదారణ్యక శ్రుతులు మిగుల ఘోషింపుచున్నవి. ఎట్లనగా లౌక్యసుఖియైనసార్వభౌముడు సర్వమానుష్యభోగముల గలిగియుండ్నందున కామములేమిచే తృప్తుండైయున్నాడు. ఈ ప్రకారమే శ్రోత్రియసుఖియైనజ్ఞానియుం నిష్కామత్వముచే అట్టి తృప్తిని బొందియుండ్నాడు. కనుక కామములేమియే తృప్తి యనంబరగు. మఱియుం లౌక్యసుఖియైన సార్వభౌమునకు భవిష్యత్కాల మందు శత్రువులవలన తనసుఖము నశించునేమో అనెడిదుఃఖమును, గంధర్వ సుఖమందాశయుం గలదు. శ్రోత్రియసుఖియైన జ్ఞానికో అట్టి ఆశాదుఃఖములు లేవు. కనుక లౌకికసుఖియైన సార్వభౌముని సుఖముకంటె వైదికసుఖియైన జ్ఞానియొక్కసుఖము అధికమైనది. మఱియుం గంధర్వత్వము ద్వివిధంబై యుండ్నది. అందీ కల్పమున మనుష్యుండగుచు పుణ్యకర్మపరిపాకవిశేషము చేత గంధర్వదేహమును బొందినవాడు మర్త్యగంధర్వుడని జెప్పుంబడును. మఱియుం పూర్వకల్పమునందు మనుష్యుండగుచు పుణ్యకర్మపరిపాకమువలన నీకల్పాదియందే గంధర్వత్వమును బొందినవాడు దేవగంధర్వుండని జెప్పుం బడును. ఈ ప్రకారమే కర్మోపాసనావిశేషమువలన ఆయాలోకములయందు ఆయాశరీరప్రాప్తియగునని తెలియవలెను. మఱియుం చిరకాలనివాసులగు అగ్ని ష్వాత్తాదిపితృదేవతలుంగలరు. మఱియుం నీకల్పాదియందే దేవత్వమునుబొందిన వారలు ఆజానదేవతలని చెప్పబడుదురు. మఱియుం నీ కల్పమునందు అశ్వ మేధాదియజ్ఞకర్మములంజేసి మహాపదమునుబొంది ఆజానదేవతలచేత బూజింప

బదువారలు కర్మదేవత లనంబడుదురు. మఱియం యముండును, అగ్నిహో త్రుండును, బృహస్పతియం, ఇంద్రుండును మనువు మొదలైన బ్రహ్మవిష్ణుమహే శ్వరాదిదేవత లందఱును ప్రసిద్ధులైయుండ్నారు. మఱియం సార్వభౌమాది బ్రహ్మపదపర్యంతముగలవారలకు, ఉత్తరోత్తరక్రమముగా శతశతభాగములధిక సుఖమున్నదని "సఏకోమానుషఆనంద స్తతశ్శతగుణోగంధర్వాదీనాం" ఇత్యాది శ్రుతులు జెప్పుచున్నవి. గనుక వీరందఱును ఉత్తరోత్తరపదసుఖములందు ఆశ గలవారలై సుఖవంతులై యుండ్నారు. ఈ బ్రహ్మాదిదేవతలకు గలసుఖము దేహేంద్రియాదిక్రియాజన్యంబైనందున, లౌక్యసుఖమనబడును. మఱియం ఈబ్రహ్మాదిదేవతలకుగల సుఖము లెవ్విగలవో వానియన్నిటికంటె వైదిక సుఖ మైన జ్ఞానికిగల అవాఙ్మానసగమ్యమగు నే ఆత్మానందముగలదో అది మిక్కిలి శ్రేష్ఠమైనదియని అనేకశ్రుతిసహస్రములు ఘోషింపుచున్నవి. మఱియం నిట్లు విద్వారణ్యమహాముని శ్లో. సార్వభౌమాదిసూత్రాంతా ఉత్తరోత్తరకా మినః, అవాఙ్మానసగమ్యా య ఆత్మానంద స్తతఃపరః, అని చెప్పియండ్నాడు. మఱియం జ్ఞానికి ఈబ్రహ్మాదిశరీరములయం దు ఏకారణమువలననిస్పృహగలదో ఆకారణమున, జ్ఞానిసుఖమధికమైనదియని దెలియవలయంను. ఈచెప్పిన చొప్పునజ్ఞాని దుఃఖము లేనివాడును, సర్వకామప్రాప్తుండుసైయుండ్నాడు. గనుక తన*కృతకృత్యత్వముచేతను †ప్రాప్తప్రాప్యత్వముచేతను ఆనందింపుచున్నాడు. ఎట్లనగా ఇహపరలోకసౌఖ్యసిద్ధికొఱకును మోక్షసిద్ధికొఱకును నాచేతపూర్వము ఏయేకర్మోపాసనాబ్రహ్మవిచారణములం దేయందగినవో అవియన్నియం ఇపుడు చేయంబడెననియం ఆజ్ఞలు పుత్రాద్యపేక్షచే దుఃఖితులైనను పరమానందపూ ర్ణుండనగునేను ఏఅపేక్షచేనైనను నెవ్వితమగనైనను నెప్పటికిని దుఃఖితుండ గాననియం పరలోకాపేక్షగలవారలు యజ్ఞాదికర్మములంజేసినను సర్వలోక స్వరూపుండనగునేను ఆట్టి అపేక్షలేమిచే ఏకర్మంబులం జేయననియం అధి

---

* కృతకృత్యత్వము = చేయదగినకార్యము చేయబడుట.

† ప్రాప్తప్రాప్యత్వము = పొందదగినఫలము పొందబడుట.

కారులైనవారలు వేదాశాస్త్రములం జదివినను నిర్వికారుండనైనసేను జదువ
ననియం నిద్రాభిక్షస్నానశౌచాదులను నేనుచేయంటలేదనియం పీనినాయందు
అజ్ఞులు కల్పించిరనియం అందుచే నాకులాభనష్టములులేవనియం అజ్ఞులు జ్ఞాన
సిద్ధికొఱకు వేదాంతార్థము వినినను బ్రహ్మజ్ఞానినగునేను వినబనిలేదనియం,
బ్రహ్మవిషయమై సంశయవంతులు మననము జేసినను నిస్సంశయండనగు నేను
మననముజేయననియం దేహమందు ఆత్మబుద్ధిగలవారలు "అహంబ్రహ్మాస్మి"
అని నిదిధ్యాసముచేసినను అట్టిబుద్ధిలేని నేను నిదిధ్యాసనముం జేయననియం
నాకు వాసనావశమువలన మనుష్యుండ ననెడి వ్యవహారమున్నను ప్రారబ్ధ కర్మ
నిమిత్తకమైన దేహమునశింపగానె అది నశించుననియం నాకులోకవ్యవహార
మున్నను అందుచే బాధకము లేదనియం నాకు ‡ విక్షేపములేనందున సమా
ధితో బనిలేదనియం విక్షేపసమాధులు వికారియైన మనమునకే ననియం
నిత్యానుభవస్వరూపుండ నగు నాకంటె అన్యముగా సమాధి ఫలాను
భవములేదని లౌకిక శాస్త్రీయ అశాస్త్రీయాది వ్యవహారము లన్నియం ప్రారబ్ధ
కర్మనిమిత్తకదేహమునకేగాని అకర్తనగు నాకు లేదనియం మఱియొక
పక్షమున లోకానుగ్రహాపేక్షచే శాస్త్రీయమార్గమందు ప్రవర్తించి
నను దేవార్చనస్నానశౌచాదులయందు దేహము ప్రవర్తించుననియం
ప్రణవోచ్చారణ వేదాంతశాస్త్రములను వాక్కు జపపఠనములంజేయం
ననియం బుద్ధి విష్ణుధ్యానమందైనను బ్రహ్మానందమందైనను లయించుననియం
ఈ విషయమున నేను సాక్షిననియం, ఏమియం జేసినవాడను, జేయించిన
వాడనుంగాననియం, నాస్వరూపమును, నేను నిస్సంశయముగా నెఱింగినం
దున, నేను ధన్యుండ ధన్యుండననియం, నాకు బ్రహ్మానందము, అతిస్పష్టతర
ముగా స్ఫురింపుచున్నందున, నేను ధన్యుండ ధన్యుండననియం, నాకిపుడు సం
సారదుఃఖము దోచనందున, నేనే ధన్యుండ ధన్యుండననియం, పూర్వము

---

‡ విక్షేపము = స్థూలసూక్ష్మ దేహాభిమానియగు చిదాభాసుడు.

నాయందుండు అజ్ఞానంబెక్కడనో పలాయితంబైనందున, నేనే ధన్యుండ ధన్యుండననియు, నాకు చేయదగినకార్యము కొంచెమైనను లేనందున, నేనే, ధన్యుండ ధన్యుండననియు, పొందదగినసర్వమును నాచే నిపుము పొందబడి నందున, నేనే, ధన్యుండ ధన్యుండననియు, నాకుగల తృప్తికి సమమైనతృప్తి లోకమం దెక్కడను లేనందున, నేనే, ధన్యుండ ధన్యుండననియు, మాటి మాటికి నేనే, ధన్యుండ ధన్యుండననియు, (పునఃపునః) నేనే ధన్యుండ ధన్యుండననియు, (అహో) మాపుణ్యమే పుణ్యమనియు, (అహో) మా పుణ్యము దృఢముగా ఫలించినది ఫలించినదనియు, (అహో) ఈ పుణ్యసం పదవలన, మేమే మేమనియు, (అహో) మా అద్వైతశాస్త్రమే శాస్త్ర మనియు, (అహో) మా గురువే గురువనియు, (అహో) మా అద్వైతబ్రహ్మ జ్ఞానమే జ్ఞానమనియు, (అహో) మాకుగల సుఖమే సుఖమనియు, ఇట్లు ఆనందింపుచున్నాడు. ఈ చెప్పినవిషయములన్నియు శ్రీవిద్యారణ్యులచే పంచదశియందు శ్లో. ధన్యోహం ధన్యోహం నిత్యం స్వాత్మాన మంజసా వేద్మి, ధన్యోహం ధన్యోహం బ్రహ్మానందో విభాతిమేస్పష్టం, ధన్యోహం ధన్యోహం దుఃఖంసాంసారికంనవీక్షేద్య, ధన్యోహం ధన్యోహం స్వస్యాజ్ఞానంపలాయితం క్వాపి, ధన్యోహం ధన్యోహం కర్తవ్యం మే నవిద్యతే కించిత్, ధన్యోహం ధన్యోహం ప్రాప్తవ్యం సర్వమద్య సంపన్నం, ధన్యోహం ధన్యోహం తృప్తేర్లేశోపమా భవేల్లోకే, ధన్యోహం ధన్యోహం ధన్యోధన్యః పునః పునర్ధన్యః, అహోపు ణ్యంపుణ్యంపుణ్యందృఢం, అస్యపుణ్యస్యసంపత్తే రహో వయ మహోవయం, అహోశాస్త్ర మహోశాస్త్ర మహోగురు రహోగురుః, అహోజ్ఞానమహోజ్ఞాన మహోసుఖ మహోసుఖం. అని చెప్పబడి యున్నది. గను ఇట్టి ఆనందము బుద్ధియం దుదయించుపర్యంతము పూర్వోక్తసమాధ్య భ్యాస-మైనను ఆత్మవిచారణయైనను చేయదగినది. ఇట్టి ఆనందమును జ్ఞాని అనుభవింపుచున్నాడు. గనుకనే, అవిద్యానిమిత్తకములగు కర్మములచేత జ్ఞాని బద్ధుడుగాడని వరాహభగవంతుండు చెప్పెనని తెలియవలెను.

అవ. ఆత్మజ్ఞానము సంపాదించుట దుర్లభంబని శంకింప, ఆత్మప్రసిద్ధముగా నున్నాడని చెప్పుచున్నారు:—

త్రిధామసాక్షిణం సత్యజ్ఞానానందాదిలక్షణమ్,
త్వమహం శబ్దలక్ష్యార్థ మసక్తం సర్వదోషతః 32
సర్వగంసచ్చిదాత్మానం జ్ఞానచక్షుర్నిరీక్షతే,
అజ్ఞానచక్షుర్నేక్షేత భాస్వంతం భానుమందవత్. 33

టీ. త్రిధామసాక్షిణం - త్రిధామ = మూడైనస్థూలసూక్ష్మకారణశరీరములనెడు పురములకు, సాక్షిణం = సాక్షియైనట్టియు, సత్యజ్ఞానానందాదిలక్షణం - సత్యజ్ఞానానందాది = సచ్చిదానందనిత్యశుద్ధబుద్ధముక్తస్వభావములే, లక్షణం = గురుతుగా గల్గినట్టియు, త్వమహంశబ్దలక్ష్యార్థం-త్వమహం శబ్ద=నీవు నేననెడి శబ్దములయొక్క, లక్ష్యార్థం = లక్ష్యార్థమైనట్టియు, సర్వదోషతః = అవిద్యాదోషములచేత, అసక్తం = స్పృశింపబడనట్టియు, సర్వగం = సర్వవ్యాపియైనట్టియు, సచ్చిదాత్మానాం - సచ్చిత్ = సత్తైనబోధయే, ఆత్మానం = స్వరూపంబైనట్టితనను, జ్ఞానచక్షుః - జ్ఞాన = జ్ఞానమే, చక్షుః = నేత్రముగాగలవాడు, నిరీక్షతే = చూచుచున్నాడు. అజ్ఞానచక్షుః - అజ్ఞాన = అజ్ఞానమే, చక్షుః = నేత్రముగాగలవాడు, భాస్వంతం = ప్రకాశవంతుడైన, భానుం=సూర్యుని, అంధవత్ =గుడ్డివానివలె, నేక్షతే = చూచుటలేదు.

తా. మూడైనస్థూలసూక్ష్మకారణశరీరములనెడుపట్టణములకుసాక్షియైనట్టియు, అఖండసచ్చిదానందనిత్యశుద్ధబుద్ధముక్తస్వభావములే లక్షణంబైనట్టియు, నీవు నేనను శబ్దములయొక్క * లక్ష్యార్థమైనట్టియు, అవిద్యాతత్కార్యగుణదోషములచేత, స్పృశింపబడనట్టియు, ఆకాశమువలె సర్వవ్యాపియైనట్టియు, సద్బోధ స్వరూపుండగుతనను, జ్ఞానమునే నేత్రముగాగలవాడు చూచుచున్నాడు. అజ్ఞానమును నేత్రముగాగలవాడు ప్రకాశవంతుడగు సూర్యుని గుడ్డివా డెటుల చూడజాలడో అటువలె చూడజాలడనుట.

---

* లక్ష్యార్థము = లక్షణావృత్తిచేత దెలియదగినయర్థము.

ఆవ. ఆత్మ, బుద్ధీంద్రియాదులకుసాక్షియై, ప్రత్యక్షముగా జ్ఞానస్వరూపుడై యుండున్నందున ఆత్మజ్ఞానము రావచ్చును. బ్రహ్మంబిట్టుకాదుగనుక, బ్రహ్మజ్ఞానము దుర్లభమనిశంకింప, ఆత్మయే బ్రహ్మమని చెప్పుచున్నారు:—

ప్రజ్ఞానమేవ తద్బ్రహ్మ సత్యప్రజ్ఞానలక్షణమ్,
ఏవం బ్రహ్మపరిజ్ఞానా దేవమర్త్యోఽమృతోభవేత్. 3౬

టీ. ప్రజ్ఞానమేవ = బుద్ధికిసాక్షీభూతంబైనయాప్రజ్ఞానంబే, సత్యప్రజ్ఞానలక్షణం = సత్యజ్ఞానలక్షణమైన, తద్బ్రహ్మ = ఆబ్రహ్మస్వరూపము; అనగా నీబుద్ధికిసాక్షిరూపమైన ప్రజ్ఞానలక్షణమే ఆ బ్రహ్మలక్షణమనియు; ఆ సత్యజ్ఞానానంత బ్రహ్మలక్షణమే యాప్రజ్ఞానలక్షణమనియర్థము. ఏవం = ఈప్రకారము, బ్రహ్మ = బ్రహ్మమును, పరిజ్ఞానాదేవ = ఎఱుగుటవల్లనే, మర్త్యః = మృతధర్మముగల మనుష్యుండు, అమృతః = అమృతధర్మ బ్రహ్మస్వరూపుడు, భవేత్ = అగును.

తా. బుద్ధికిసాక్షిభూతమైన యాప్రజ్ఞానలక్షణమే సత్యజ్ఞానంత స్వరూపమగు ఆ బ్రహ్మలక్షణమనియు, ఆ సత్యజ్ఞానానంత స్వరూప బ్రహ్మలక్షణమే యీ బుద్ధికి సాక్షిభూతమైన ప్రజ్ఞానలక్షణమనియు, ఈ ప్రకారము నేనే బ్రహ్మమని యెరుంగుటవల్లనే మృతధర్మముగలమనుష్యుడు అమృతధర్మమగు బ్రహ్మస్వరూపుడు అగుచున్నాడనుట.

ప్ర. బుద్ధీంద్రియములకు సాక్షిరూపమగు నీ ప్రజ్ఞానలక్షణమే ఆ సత్యజ్ఞానానందబ్రహ్మలక్షణమగునా? ఉ. అగును. ప్ర. ఎట్లు? ఉ. వా. సత్యమబాధ్యం బాధ్యం మిథ్యా. అని పూర్వాచార్యులు చెప్పినట్లు బాధింపబడక భూతభవిష్య ద్వర్తమాన కాలములయం దేకరూపమై యుండుట సత్యలక్షణమనబడును. ఇట్టి సత్యలక్షణ మాత్మయందున్నది. ప్ర. అదియెట్లు? ఉ. స్థూలసూక్ష్మాదిలక్షణముగల ప్రపంచము సుప్తిమూర్ఛా సమాధులయందు

బాధింపబడినట్లు సాక్షియగు ఆత్మచేత అనుభవింపబడు చున్నది. ఇట్టి ఆత్మ, యేయవస్థయందును బాధింపబడినట్లు మఱి దేనిచేతను అనుభవింపబడలేదు. మఱియం, తన అభావమునకు తానే సాక్షిగానుండెనని చెప్పుట విరోధము; గనుక, ఆత్మబాధకు ఆత్మయే సాక్షియనియుం జెప్పందగదు, మఱియు, ఆత్మయొక్క అభావమునకు సాక్షిరూపమగు నన్యమెద్దియుం లేనందున నిస్సాక్షిక మగు ఆత్మబాధ నంగీకరించుట అధికప్రసంగమగును, గనుక, ఆత్మయందు బ్రహ్మస్వరూప సత్యలక్షణమున్నది ప్ర. ఈ జన్మమునకంటె పూర్వమందును, మరణమునకంటె ఊర్ధ్వమందును, ఆత్మయండినట్లెట్లు దెలియవచ్చును? ఉ. యోచించినయెడల ఉండినట్లు దెలియవచ్చును. ప్ర. ఆ యోచనమెయ్యది? ఉ. ఆత్మయనగా ఘటపటాది నామరూప మనోవృత్తికి సాక్షిస్వరూపమగు బోధయే ఆత్మయని జెప్పంబడును. ఇట్టి జ్ఞానస్వరూపమైన ఆత్మ, పంచ భూతములవలన దేహమువలె దేహముతోగూడ బుట్టి, దేహము మరణమొందగా, ఆత్మయం మరణమునొందునెడి పక్షమున, ఆత్మయం దేహమువలె వివిధస్వభావముగా దోచవలయును. అట్లు తోచక ప్రతిదేహమునందుండు జ్ఞానస్వరూపుండైన ఆత్మ, యేకరూపుండై దోచుచున్నాడు. ప్ర. ఎట్లు? ఉ. శ్రోత్రాదిప్రతీంద్రియ విషయప్రయోజనము లెవ్వగలవో, వానినెఱింగెడు జ్ఞానము ఆయా యింద్రియవిషయప్రయోజనములకంటె భిన్నమై యేక రూపమైయున్నది. మఱియం, ఆయాయింద్రియ విషయప్రయోజనములును, పూర్వోక్తజ్ఞానమునకంటె భిన్నములయియేయున్నవి. ఇట్లు యోచింపగా, సూర్యప్రకాశమువలన దెలియబడెడు ఘటపటాదులు ఆ సూర్యప్రకాశమున కంటె నెట్లు భిన్నములై, విచిత్రస్వభావమువలన, నానావిధములైనవో, మఱియం, ఆయా ఘటపటాదులకంటె సూర్యప్రకాశమెట్లు భిన్నమై, ఘట మునుదెలిపెడి సూర్యప్రకాశము, పటాదులందెలిపెడి సూర్యప్రకాశమున కంటె నెట్లు అభిన్నమొ అట్లును, మఱియం ఘటపటాదులయందుండు ఆకా

శము, ఆయాఘటాదులకంటె నెట్లు భిన్నమై, ఘటమందుండెడి ఆకాశము, ఘటాదులయందుండు ఆకాశమునకంటె నెట్లు అభిన్నమో, మఱియు, ఆయా ఘటపటాదులును, ఆయాఆకాశమునకంటె నెట్లు భిన్నమఁలై విచిత్రస్వభావమువలన నానావిధములైనవో, యట్లు, జాగ్రదవస్థయందుండు శ్రోత్రాదీంద్రియములును, శబ్దస్పర్శాదివిషయములును, ఆయాప్రయోజనములును, ఆయజ్ఞానమునకంటె అన్యములై, విచిత్రస్వభావమువలన నానావిధములై యున్నవి. ఆయాజ్ఞానంబో, శ్రోత్రాదీంద్రియములకంటెను, శబ్దస్పర్శాది విషయములకంటెను, ఆయాప్రయోజనములకంటెను భిన్నమై, శబ్దాదిజ్ఞానము స్పర్శాదిజ్ఞానమునకంటె అభిన్నమై (జ్ఞానమజ్ఞానము) అని యిట్లు ఏకాకారమై యున్నది. ఈప్రకారమే జాగ్రత్ సంస్కారజనితమైన స్వప్నావస్థయందును, ఆయావిషయప్రయోజనములు, ఆయాజ్ఞానమునకంటె భిన్నములై, విచిత్రస్వభావమువలన నానావిధములైయున్నవి. ఆయా జ్ఞానమో, ఆయాస్వప్నవిషయప్రయోజనములకంటె భిన్నమై, జాగ్రదవస్థా జ్ఞానమువలె (జ్ఞానమజ్ఞానము) అని యిట్లు ఏకాకారమై యున్నది.

ఈప్రకారమే సుషుప్తినుండి లేవగానే, కొంచమైన నెద్దియుం నెఱుంగక నిద్రబోతిని అని స్మరింపుచున్నాడు. ఈస్మరణమువలన, సుషుప్తియందుండు అజ్ఞానమునకు, జ్ఞానస్వరూపుండగుతాను సాక్షియై యున్నట్లు స్పష్టమై యున్నది. ఘటజ్ఞానమునకంటె ఘటంబెట్లు భిన్నమో, అట్లు సుషుప్తియొక్క అజ్ఞాన అనుభవ జ్ఞానమునకంటె, సుషుప్తియందుండు అజ్ఞానము భిన్నమై యున్నది. సుషుప్తియందుండు అజ్ఞాన అనుభవ జ్ఞానమో, ఘటమునకంటె భిన్నమగు ఘటజ్ఞానమువలె, సుషుప్తియందుండు అజ్ఞానమునకంటె భిన్నంబై, స్వప్నజ్ఞానమువలె ఇతర జ్ఞానమునకంటె అభిన్నంబై యున్నది. ఈ చెప్పినచొప్పు సీమూడవస్థలయందుండు జ్ఞానము, (జ్ఞానమజ్ఞానము) అని యిట్లు ఏకాకారంబై పిపీలికాది బ్రహ్మపర్యంతము (నేను నేను) అనుశబ్దార్థము గలది యగును. ఆకాశమువలె పరిపూర్ణంబై, సజాతీయ విజా

తీయ స్వగత భేదరహితంబై యున్నది. గనుక, ఇట్టి ఆత్మకు పుట్టుకయుం చావును లేదు.ఇట్లు పంచదశియందు, శ్లో. శబ్ద స్పర్శాదయో వేద్యా వైచిత్ర్యా జ్జాగరే ప్యృథక్, తతోవిభక్తా తత్సంవిద్వైకరూప్యా న్నభిద్యతే, తథా స్వప్నే త్రవేద్యం తు సస్థిరంజాగరేస్థిరం; తద్భేదోత్తస్తయోస్సం విదేకరూపాన భిద్యతే,సుప్తోత్థితస్యసాషుప్త తమో బోధో భవేత్సన్నిభ, సాచావబుద్ధ విషయా ఽవబుద్ధం తత్తదాతతః, సబోధో విషయాద్భిన్నో నబోధాత్స్వప్న బోధవత్, ఏవం స్థాన త్రయే ప్యేకా సంవిత్తద్వద్విశాంతరే, మాసాబ్దయుంగళ ల్పేషు గతాగమ్యేష్వనేకధా, నోదేతినాస్తమేత్యేకా సంవిందేషాస్వయం ప్రభా. అని చెప్పబడియున్నది. సంవిత్ = అనగా జ్ఞానము. ఇట్లు యోచిం పగా నీ నేననుశబ్దార్థంబే శివవిష్ణుబ్రహ్మదేవాది చరాచర ప్రపంచమునకు సాక్షియై ఆధారంబైయుండు పరబ్రహ్మమగునని చెప్పుటకుగొంచెమైనను సంది యము లేదు. గనుకనే ఇట్టి అద్వితీయుండై సర్వాత్మకుండగు ఆత్మయే బ్రహ్మ మని శ్రుతిస్మృతీతిహాసపురాణాదులన్నియుం ఘోషింపుచున్నవి. మఱియుం ఋభుగీతయందు, శ్లో. అనందోసిపరోసిత్వ మేకఏవాద్వితీయకః, చిద్ఘనానంద రూపోసి పరిపూర్ణస్వరూపకః. అనియుం శ్లో. బ్రహ్మైవసర్వంనాన్యోస్మి తదహం తదహంతథా, తదేవాహంతదేవాహం బ్రహ్మైవాహంసనాతనం,బ్రహ్మైవాహంన సంసారీబ్రహ్మైవాహంనమేమనః,బ్రహ్మైవాహంనమే సిద్ధిర్బ్రహ్మైవాహంనచేం ద్రియం,బ్రహ్మైవాహం నదేహోహం బ్రహ్మైవాహంన గోచరః,బ్రహ్మైవాహం న జీవోహం బ్రహ్మైవాహం న భేదభూః, బ్రహ్మైవాహంజడోనాహం అహం బ్రహ్మ నమే మృతిః బ్రహ్మైవాహం నచప్రాణో బ్రహ్మైనాహం పరాత్పరః. అని యిట్లు ఆత్మయే బ్రహ్మంబని ఖండితముగా జెప్పబడియున్నది. ఇట్టి ఆత్మ, దేహంబు బుట్టినప్పుడే పుట్టి దేహము మృతిజెందినపుడు మృతుండగు ననెడి వాక్యంబు విని పండితులు నవ్వుదురు.

మఱియుం, పూర్వోక్తసూత్రాది ప్రపంచ బాధకు సాక్షీస్వరూ పుండగు నీయాత్మ "పిపీలికాది బ్రహ్మపర్యంతం బేకరూపుండై" ఆకాశంబు

చందమున సర్వవ్యాపియై అవయవరహితుడై యున్నట్లు స్పష్టార్థంబైయున్నది గదా? ఇట్టి ఆత్మకు, మరణము గలుగునని చెప్పినయెడల ఒకదేహి మరణము నొందుచుండగా, సమస్తదేహులును మరణంబు నొందవలయును. అట్లు మరణంబు నొందుటలేదు. గనుక, సూక్ష్మకారణశరీరోపాధికుండగు ఆత్మ, చిదాభాసయుక్తకర్మవశమున స్థూలదేహమును విడిచి, లోకాంతరంబునకు ఘటాకాశమువలె పోవుటయే దేహమునకు మరణమని వ్యవహరింపబడుచున్నది. ఇట్లు యోచింపగా మరణమునకంటె ఊర్ధ్వకాలమందు ఆత్మస్వరూపుల మగుమనము ఉన్నట్లు తోచుచున్నది. మఱియు, ఈవిచారణమువలన, దేహంబునకంటె జ్ఞానరూపుండగు, ఆత్మ అన్యుండని తెలియవచ్చెను. కనుక, ఈదేహోత్పత్తికి పూర్వమందును ఆత్మయున్నట్లు, వివేకియైనవానికి స్పష్టమైయున్నది.

కనుక, ఆత్మస్వరూపులగు మనము, అతీత అనాగతంబులగు చైత్రాది మాసంబులయందును, ప్రభవాదివర్షంబులయందును, కృతాదియుగంబులయందును, బ్రాహ్మాదికల్పంబులయందును, అద్వితీయులమై పరమానందస్వరూపులమై, నిస్సంగులమై, నిత్యముక్తులమై, బ్రహ్మరుద్రాదిచరాచరసర్వప్రపంచంబునకు హేతుభూతులమై యున్నాము. ఇట్టి *స్వయంశబ్దార్థమైన ఆత్మస్వరూపుల మగుమనయందు, అవిద్యాభ్రాంతిచేత †శుక్తిక యందు ‡రజత భ్రాంతిచందంబున అహం మనెడి చిదాభాసుండు గల్పింపబడి, పరమాత్మస్వరూపులమగు మన సత్యత్వంబు తనయుదారోపించుకొని, తాను స్థూల సూక్ష్మదేహద్వయయుక్తుడై, తనయందుండు, విక్షేపవికార సుఖదుఃఖాద్యభిమానధర్మంబులను, కూటస్థస్వరూపుల మగు మనయం దారోపింపజేసి, మనను సర్వసంసారధర్మవంతులనుగా భ్రమింపజేయించున్నాడు. కనుక, మనము మన స్వరూపుండగు స్వయంశబ్దార్థకూటస్థుని ఎఱిగి యీచిదాభాసుని విడిచి స్వస్థులమై సుఖస్వరూపులమై యుండుటయే, ముక్తి యనియుం కైవల్య మనియుం

---

* స్వయం = తాను. † శుక్తిక = ముత్యపుచిప్ప. ‡ రజతము=వెండి.

బెప్పబడును. ఇట్లు బుభుగీతయందు శ్లో. అస్మత్ప్రత్యయినం సాక్షీ చైతన్యా
త్మక మద్వయం, కూటస్థం ప్రత్యగాత్మానం సాక్షాద్విష్ణుం పరం, జ్ఞాత్వా
జహి తదన్యంత్వ మహాప్రత్యయినం బహిఃి, సాక్ష్యం జీవం చిదాభాసం
పరాం చం విషయం స్వతఃll అని చెప్పబడియున్నది.

అందువలన, భూతభవిష్యద్వర్తమానకాలంబులయందును, సర్వావస్థల
యందును, ఏకరూపత్వంబు గల్గియుండుట యనెడి సత్యలక్షణం బాత్మయం
దున్నదే. కనుక, గృహాదిగతంబులగు, ఘటపటాది పదార్థంబులు, గృహాం
బులనుండి నివారింపబడుచుండగా, నివారించుటకు అసాధ్యంబగు తద్గృహాది
కంబునం దుండును, ఆకాశంబు ఎట్లు శేషింపుచున్నదో ఆప్రకారమే, "సవిష
నేతి నేత్యాత్మా" అను శ్రుతి, బాధించుటకు యోగ్యంబగు, సూక్ష్మసూక్ష్మాది
ప్రపంచంబును, ఇది ఆత్మగా దిదిఆత్మగా దని నిరాకరించి, నిరాకరించుటకు
అసాధ్యంబైన సాక్షియగు ఆత్మను శేషింపజేయుంచున్నది. కనుక, బ్రహ్మాబు
నం దుండు సత్యలక్షణం బాత్మయం దున్న దని తెలియవగినది. ప్ర. సరి,
జ్ఞానలక్షణం బెట్లు? ఉ. సూక్ష్మనివలె తనంతటతానే తోచుచు తనయం
దారోపింపబడిన పదార్థంబులం దోపింపజేయుంచుండుటయే జ్ఞానలక్షణం
బనబడును. ఇట్టి ప్రజ్ఞానలక్షణం బాత్మయం దున్నది. ప్ర. ఎట్లు? ఉ. తన
యందు ఆరోపింపబడిన స్థూలసూక్ష్మాదిప్రపంచంబును ఇది అన్నమయ
కోశం బనియం, ఇది ప్రాణమయకోశంబనియం, ఇది మనోమయకోశంబనియం,
ఇది విజ్ఞానమయకోశం బనియం, ఇది ఆనందమయకోశం బనియం, వ్యవహా
రింపుచున్నాడు. కనుక, యీపంచకోశంబులకు విలక్షణం డై తనంతట దానే
దోచుచు, తనయం దారోపింపబడిన పంచకోశంబులం దోపింపజేయుం
చున్నాడు. గనుక, ఇదియే ప్రజ్ఞానలక్షణం బనంబడును. ప్ర. ఈపంచ
కోశములును, ఆత్మగానివిధం బెట్లు? ఉ. మాతాపితలచే భుజింపబడిన,
యవవ్రీహ్యాదిరూపం బగు నే యన్నము గలకో, దానివలన బుట్టిన

యేవీర్యము గలదో, దానివలన ఐట్టిన యేదేహముగలదో, ఆయాదేహము జన్మమునకంటె పూర్వమందును, మరణమునకంటె ఊర్ధ్వమందును లేదు. కనుక, ఉత్పత్తి వినాశాదిషడ్భావ వికారములంగల అన్నమయ కోశము ఆత్మ గాదు. ఈ అన్నమయ కోశంబే ఆత్మ యని చెప్పినపక్షమందు, ఈదేహ రూపం బగు ఆత్మ, యీ జన్మముకంటె పూర్వము లేనందున, పూర్వము చేయబడని కర్మఫలము లగు సుఖదుఃఖాదులను ఇపు డనుభవింపుచున్నా డని చెప్పవలసి వచ్చును. ఇట్లు చెప్పుట, అకృతాభ్యాగమదోషం బనబడును. మఱియు, నీదేహరూపంబైన ఆత్మ, మరణమునకంటె ఊర్ధ్వమందు లేనందున, ఈ జన్మమునందు జేయబడిన పుణ్యపాపములు, భుజింపబడకనే క్షయింపబడవలయును. ఇట్లు చెప్పుట కృతవిప్రణాశదోషం బనబడును. ఈ రెండు దోషముల నంగీకరించుట శాస్త్రజ్ఞులకు సమ్మతము గాదు. కనుక అన్నమయ కోశం బాత్మయని జెప్పుట యుచితము గాదు. మఱియు, ఏ వాయువు దేహమునకంటె అంతరంబై పాదాదిమస్తక పర్యంతము వ్యాపించి నదై, చక్షురాదీంద్రియములకు వ్యానరూపముచే బలం బిచ్చుచు, ఇంద్రియ ములం బ్రేరేపించునదియై యుంటున్నదో, ఆ ప్రాణమయ కోశము, ఘటాది కము వలెనే జడస్వరూపము గలది. గనుక, ఇదియును ఆత్మగాదు. మఱియు, దేహమునందు నే ననెడి అభిమానమును, గృహాదులయందు నాది యనెడి స్వభావమును, గలుగజేయం మనోమయ కోశం బెద్దిగలదో అది ప్రాణమయ మునకంటె అంతరంబై కామక్రోధాది వ్యాపారమును గలిగి నియత స్వరూ పము లేక, దేహాదికమువలె వికారి యైనందున ఇదియు ఆత్మగాదు. మఱియు, మనస్సునకంటె అంతరంబగు కర్తృశబ్దవాచ్యంబైన విజ్ఞానమయకోశం బనెడి చిదాభాసునితో గూడియుండు బుద్ధి, సుషుప్తి కాలమునందు తనకు కారణంబగు, అజ్ఞానమునందు లీనంబగుచు, జాగరణకాలమందు *నఖపర్యం తము వ్యాపించి, విలయాద్యవస్థలను గల్గియున్నందున ఇదియును ఆత్మగాదు.

---

* నఖము = గోరు.

మఱియుం, ఆనందమయకోశం బనగా, పుణ్యకర్మఫలానుభవకాలమా నందు, ఒకానొకప్పుడును, సుషుప్తికి పూర్వక్షణమందును, బుద్ధివృత్తి అంతర్ముఖము గలదియగుచు, ఆత్మస్వరూపమైన ఆనందబింబమునొక్కి, ప్రతిబింబమును బొందుచు పుణ్యకర్మ ఫలము ననుభవింపుచుండగా, ఎద్ది నిద్రారూపముచేత, అజ్ఞానమునందు ప్రతిబింబసహితముగా లయింపుచున్నదో అట్టివృత్తి ఆనందమయం బనబడును. ఈ ప్రకారమే విద్యారణ్యులు శ్లో. కాచిదంతర్ముఖావృత్తి రానందప్రతిబింబభాక్, పుణ్యభోగే భోగకాంతే నిద్రారూపేణలీయతే, సుప్తిపూర్వక్షణే బుద్ధివృత్తిర్యా సుఖబింబితా, సైవ తద్బింబసహితా లీనానందమయస్తతః. అని చెప్పి యున్నారు. ఈ భోక్తయగు ఆనందమయకోశమును, ఒకానొక పదార్థంబైనందున, ఆకాశాదుల వలె ఆత్మ గాదని తెలియవలెను. ప్ర. ఆత్మ యెయ్యది? ఉ. బుద్ధ్యాదులయందు ప్రతిబింబ రూపమై *ప్రియమోద ప్రమోదశబ్దవాచ్యమై, ఆనందమయ మనెడి యే ఆత్మ స్వరూపానంద బింబమునొక్కి ప్రతిబింబము జెప్పుం బడెనో, అట్టి ప్రతిబింబమునకు గారణంబగు నే ఆనందస్వరూపబింబమా గలదో అద్ది, సర్వకాల సర్వావస్థలయందును, ఏకరూపంబై, నిత్యంబై, నిర్వికారంబై, స్వయంజ్యోతియై, ప్రజ్ఞానంబై, పరమానంద స్వరూపంబై, పరిపూర్ణంబై, అమృతంబై యున్నందున, ఇట్టి అదియే ఆత్మ యని తెలియవలెను. ప్ర. అన్నమయాది ఆనందమయ పర్యంత ముండు ప్రపంచం బాత్మ గాక పోయినను, ఈ పంచ కోశములవలె, ఆత్మ యగువాడు, అనుభవింపబడలేదేమి? ఉ. ఇది యీ కోశంబని పంచకోశము లనుభవింప బడినట్లు, ఇది ఆత్మ యని అనుభవింప బడక పోయినను, ఏ అనుభవబలముచేత నీ పంచకోశము లాత్మ గా దని అనుభవింపబడుచున్నవో, అట్టి అనుభవం బే ఆత్మయని తెలియవలెను. పంచకోశములకును, ఆత్మ, జ్ఞాతయై యున్నందున ఇది యీకోశంబని

---

* ప్రియమోద ప్రమోదములు = ఇష్టవస్తు దర్శనాదులచే గలుగు సంతోషాతిశయములు.

ఆత్మచేత అనుభవింపబడుచున్నవి. ఇట్లు ఆత్మకు అన్యములగు జ్ఞాజ్ఞాన ములు లేవు. గనుక, ఇది ఆత్మ యని శోశములవలె అనుభవింపబడ లేదు. ఆ హేతువుచేత ఆత్మ, అనుభవ స్వరూపుండే యగుగాని అనుభవింప బడెడి స్వరూపము గలవాడు గా డని దెలియదగినది. ఇట్టి అనుభవరూపంబగు బోధ యగుడి ఆత్మ, నా కింకయం దోచలే దనెడి వాక్యము, నాకు నాలుక యున్నదో లేదో యనెడి ప్రశ్నమువలె పరిహసింప దగినది యగును. మఱియం, ఇట్టిబోధ, శూన్యవిషయమైన బుద్ధి గలది గానందున శూన్యం బనియం జెప్పం దగదు.

ప్ర. ఇట్టి బోధ యనెడి ఆత్మ, యెట్టిరూపము గలవాడో? ఉ. ఇట్టిది అట్టిది అనెడి స్వరూపము లేనిది యెట్టిదియో అట్టిస్వరూపము గలవా డాత్మ యనబడును. ప్ర. అదియెట్లు? ఉ. ఇంద్రియములకు గోచరములగు ప్రత్యక్ష ములైన ఘటాదులు, ఇట్టివి యని చెప్పం బడుచున్నవి. ఇంద్రియములకు పరోక్షములైన తద్ఘట ధర్మములగు శబ్దస్పర్శాదులు అట్టివి యని చెప్పం బడును. ద్రష్టయైన ఆత్మయో, ఇంద్రియములకు విషయుండు గానందున ఇట్టి వా డనియం, తనచేతనే దనకు పరోక్షత్వము లేనందున, అట్టివా డనియం జెప్పంబడదు. ఇంద్రియ జన్యజ్ఞాన విషయుండు గాక పోయినను, అపరోక్ష ముగ నుండుటచేత స్వప్రకాశుడైనందున శూన్యస్వభావుం డనియం జెప్పం దగును. గనుక, ఆత్మ చైతన్య స్వరూపుండై యున్నాడు. ఆత్మకంటె అన్యం బగు సర్వంబును, జాడ్యరూపంబై యున్నది. ఈ కారణమువలన జడపదా ర్థముచేత జ్ఞానవస్తువు అనుభవింపబడదు. ఈ ప్రకారమే "యేనేదం సర్వం విజానాతి తంకేనవిజానీ యాద్విజ్ఞాతారమరే కేనవిజానీయాత్. సవేత్తివేద్యం నచతస్యాస్తివేత్తా. నైవ వాచా నమనసా" ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి మఱియం, పూర్వోక్త బోధరూపుండగు ఆత్మనెఱింగెడు మఱియొక ఆత్మ యుండు ననునెడల దానికి మఱియొకటి దానికి మఱియొకటి యని యిట్లు. అనవస్థాదోషంబు సంప్రాప్త మగును. మఱియం, చేతనం బొక్కటియే

యని "ఏకోదేవస్సర్వభూతేషు గూఢ: సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా, కర్మాధ్యక్ష స్సర్వభూతాధివాసస్సాక్షీచేతా కేవలో నిర్గుణశ్చ" ఇత్యాది శ్రుతులు చెప్పుచున్నవి. మఱియుం, బ్రహ్మంబుకంటె, అన్యంబుగా, చూచుచునదియుం, వినునదియుం యోజించునదియుం, ఎఱుంగునదియుం లే దని శ్రు. "నాన్యదతోస్తి ద్రష్టృనాన్యదతోస్తి శ్రోతృనాన్యదతోస్తి మంతృనాన్యదతోస్తి విజ్ఞాతృ" ఇత్యాది శ్రుతులు చెప్పుచున్నవి. మఱియుం, పూర్వోక్త బోధ స్వరూపుం డగు పురుషునికంటె, పరంబుగా వస్తువు లే దని "ఇంద్రియేభ్యః పరాహ్యర్థా అర్థేభ్యశ్చ పరం మనః, మనసస్తుపరాబుద్ధి ర్బుద్ధేరాత్మా మహాన్ పరః, మహతః పరమవ్యక్త మవ్యక్తాత్పురుషః పరః, పురుషాన్న పరం కించి త్సా కాష్ఠా సాఽరాగతిః. ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి. గనుక, ఇట్టి శాస్త్రదృష్టి చేత పరమేశ్వరునికంటె, అన్యంబుగ, కర్తయుం భోక్తయుం, లేనందున ఆత్మకు సంసారంబు భ్రాంతిమాత్రనిమిత్తకంబే గాని పరమార్థ మందు లేదు.

మఱియుం, "యోవేదనిహితం గుహాయాం పరమేవ్యోమన్, సయోహ వైతత్పరమం బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి, బ్రహ్మవిదాప్నోతి పరం, సజాయతే మ్రియతేవా విపశ్చిత్" ఇత్యాది శ్రుతులు, పూర్వోక్త పంచకోశంబులను, గుహాశబ్దముచేత వ్యవహరించి, ఆగుహాయం దుండు, పూర్వోక్త ఆత్మయే బ్రహ్మంబనియుం, ఇట్టి బ్రహ్మంబును ఎవ్వడు తనకంటె అనన్యంబుగా సాక్షాత్కరించుకొనుచున్నాడో, వాడే బ్రహ్మం బగునని యుం, అట్టి బ్రహ్మజ్ఞానికి సంసారధర్మంబు లగు జననమరణాదులు గలుగవనియుం, పరమానందమును బొందుచున్నా డనియుం, ఘోషించుచున్నవి. కనుక, మోక్షకాములైన వాడు, బ్రహ్మ స్వరూపుం డైనతనను, పూర్వోక్త ప్రకారంబుగ నెఱుంగ వలయుం. ఆత్మ బ్రహ్మంబులకు శబ్దమాత్రభేదంబే గాని వస్తుస్వరూపభేదంబు లేశమైనను ఎంతమాత్రమైనను ఎప్పటి కైనను సత్యంబుగ లేదు. ఈ పూర్వోక్త ప్రకారము, ఆత్మ, తనంతటతానే

ప్రకాశింపుచు, తన యందు * ఆరోపింపబడిన చరాచర ప్రపంచమును దోపింప జేయుచున్నందున, బ్రహ్మాండ నందుండు జ్ఞానలక్షణంబు అత్యయం దున్నది. ఈ ప్రకారమే "తమేవ భాంత మనుభాతి సర్వం తస్యభాసా సర్వమిదం విభాతి" ఇయ్యది శ్రుతులును, ఆత్మ స్వప్రకాశత్వంబును జెప్పుచున్నవి. ప్ర. సరి, అనంత స్వరూపంబెట్లు? ఉ. దేశకాలవస్తువుల చేతను పరిచ్ఛిన్నత్వంబు లేమియే, అనంతత్వం బని చెప్పంబడును. ప్ర. ఇది బ్రహ్మాండనం దుండునా? ఉ. బ్రహ్మాండ సర్వవ్యాపకమై యున్నందున దేశముచేతను, నిత్యంబై యున్నందున కాలముచేతను, సర్వస్వరూపంబై యున్నందున వస్తువుచేతను, బ్రహ్మమునకు పరిచ్ఛేదము లేదు. ఈ ప్రకారమే "నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం ఆకాశవత్సర్వగతనిత్యం నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానాం ఇదం సర్వం యదయమాత్మా సర్వం ఖల్విదం బ్రహ్మ బ్రహ్మ వేదం సర్వం" ఇత్యాది శ్రుతులు బ్రహ్మమునకు, వ్యాపిత్వనిత్యత్వ సర్వాత్మకత్వములను ప్రతిపాదింపు చున్నవి. కనుక, బ్రహ్మమునకు దేశకాల వస్తుకృత త్రివిధపరిచ్ఛేదకము లే దని తెలియవలెను.

మఱియు, దేశకాల అన్యవస్తువులు, మాయచేత కల్పించబడినవి. కనుక, ఐంద్రజాలికమాయాకల్పితములగు గంధర్వ నగరాదుల చేత, ఆకాశమునకు పరిచ్ఛేదంబెట్లు లేదో ఆప్రకారమే, మాయాకార్యములగు దేశకాల అన్యవస్తువులచేత సత్యంబగు బ్రహ్మమునకు పరిచ్ఛేదము లే దని యంక్తిచేతను స్పష్టంబయియే యున్నది. అట్టి బ్రహ్మంబే ఆత్మ యని, "సవాఏష మహానజ ఆత్మాఽజరోఽమరోఽమృతోఽభయో బ్రహ్మ, తదోవాఽసో ఽసావోఽసోసోఽహం, ప్రజ్ఞానం బ్రహ్మ, అహం బ్రహ్మాస్మి, తత్త్వమసి అయమాత్మా బ్రహ్మ" ఇత్యాది శ్రుతిసహస్రములు చెప్పుచున్నందున, బ్రహ్మమునందుండు అనంత స్వభావము ఆత్మయందున్నదే. ప్ర. అయితే,

---

* ఆరోపింపబడిన = కల్పింపబడిన.

ఆత్మకు, అనంతత్వము లేనియెడల, దోషంబేమి? ఉ. అనంత స్వభావము లేని ఘటమునకు సత్యత్వం బెట్లు సిద్ధింపదో, అనంతత్వములేని ఆత్మకు సత్యత్వము సాధించుటకొఱకు శ్రుతిశతము లేకీభవించి బహుప్రయాస పడినను, అట్టి ఆత్మకు ప్రమాణసిద్ధమైన న్యాయ్య మగు సత్యత్వము సిద్ధింప నేరదు. కనుక, ఆత్మ, అనంతస్వభావుం డనుటకు లేశమైనను సందియము లేదు. కనుకనే, అద్వైతవాదియగు మా వరాహభగవంతుండు, బుద్ధికి సాక్షి యగు నీప్రజ్ఞానమే, సత్యజ్ఞానానంతలక్షణం బైన యా బ్రహ్మ మని, బ్రహ్మైక్యజ్ఞాన ముపదేశించెను.

ప్ర. ఇట్టి పరమాత్మయందు మాయాకార్యము లుండువిధం బెట్లు? ఉ. చిత్రవస్త్రమందు అవస్థాచతుష్టయం బెట్లుకనబడుచున్నదో, అట్లు పరమాత్మయందును అవస్థాచతుష్టయము నెఱుంగవలయు. ప్ర. చిత్రవస్త్ర మం దుండు అవస్థాచతుష్టయం బెద్ది? ఉ. ఇతరద్రవ్య సంబంధము లేకనే (స్వతః) శుభ్రమైన వస్త్రము ధౌత మనియుఁ, గంజి మొదలైన వానితో ఖాయబడిన వస్త్రము ఘట్టిత మనియుఁ, మసి మొదలైన ఆకారవిశేషము లతో జేరిన వస్త్రము లాంఛిత మనియుం, యోగ్యములైన వర్ణములతో నిండింప బడినవస్త్రము రంజిత మనియుం జెప్పంబడును. ప్ర. ఈ దృష్టాంత మంచుండు నాలుగవస్థలును పరమాత్మయం దుండువిధం బెట్లు? ఉ. మాయా తత్కార్య సంబంధము లేని పరమాత్మ చిత్తు అనియు, మాయ తోగూడిన పరమాత్మ, అంతర్యామి యనియుం, అపంచీకృత భూతకార్య * సమష్టిసూక్ష్మ శరీరసంబం ధము వలన (సూత్రాత్మ = హిరణ్యగర్భుడు) అనియు, పంచీకృత భూత కార్యసమష్టిస్థూల శరీరోపాధివలన విరాట్టు అనియుం జెప్పబడును. మఱియు, చిత్రవస్త్రము నాశ్రయించిన మనుష్య పర్వతాది చిత్తరువుల వలె, పరమాత్మయందును, బ్రహ్మాది స్తంబపర్యంత ముండు చేతన అచేతన

* సమష్టిసూక్ష్మశరీరములు = సమస్తలింగదేహాములు.

రూపంబగునది యంతయుం చిత్తరువువలె నున్నది. మఱియుం, చిత్రవస్త్రమందు పర్వతమనుష్యాదులు లిఖింపబడినను, అందు మనుష్యాదులకే నానావర్ణములతోగూడిన ఆభాసవస్త్రములను లిఖించి, పర్వతాదుల కెట్లు లిఖించరో, అట్లు పరమాత్మయందు కల్పింపబడిన, దేవమనుష్యాది శరీరములకే, జీవనామములుగల చిదాభాసులు ప్రత్యేకముగ కల్పించబడునుగాని, పర్వతాదులకు జీవనామములుగల చిదాభాసులు కల్పించబడరు. ప్ర. ఆదేవమనుష్యాదులకు జీవనామము లుంచవలసిన కారణం బేమి! ఉ. ఈ జీవులు, దేవతిర్యఙ్మనుష్యాది శరీరప్రాప్తిచేత బహువిధముల సంసారమును బొందుచున్నారు. ఆకారణముచేత, వీరికే జీవనామములు కల్పించబడినవి. ప్ర. సకలవాదులును, లౌకికులును, ఆత్మకే సంసారం బని చెప్పుటకు గారణం బేమి? ఉ. చిత్రవస్త్రమందు లిఖింపబడిన యే మనుష్యాదులు గలరో, వారియందు లిఖింపబడిన ఆభాసవస్త్ర వర్ణములను, వానికి ఆధారంబగు వస్త్రమును పొందినవానినిగా, అజ్ఞులెట్లు చెప్పుదురో, అట్లు అజ్ఞానముచేత, జీవసంసారమును, ఆత్మకని చెప్పుదురు, కనుక అజ్ఞానమే కారణము. మఱియుం, ఈ సంసారముపరమార్థమనియుం, స్వాత్మవస్తువునం దున్న దనియుం చెప్పెడి భ్రాంతియే అవిద్య యనియుంం చెప్పబడును. ఈ అవిద్య, విద్యచేత నివర్తించుచున్నది.

ప్ర. విద్యాస్వరూపం బెయ్యది? ఉ. ఆత్మయొక్క ప్రతిబింబరూప చిదాభాసుడైన జీవునకే సంసారం బనియుం, ఆత్మ వస్తువునకు లేదనెడి యిట్టి బోధయే, విద్య యనంబడును. ఈవిద్య విచారణమువలన వచ్చుచున్నది. కనుక, జగజ్జీవ పరమాత్మ స్వరూపములను, సర్వదా విచారించవలయుం. అట్టి విచారణమువలన, జీవజగద్భావములు మిథ్య యని బాధింపబడుచుండగా, స్వాత్మయే సత్యమై శేషించుచున్నది. మఱియుం, విచారణమువలన బుట్టిన విద్య పరోక్ష మనియుం, అపరోక్ష మనియుం, ద్వివిధంబై యుంన్నది. అందు బ్రహ్మ మున్న దని యెఱుంగుట పరోక్షవిద్య యనంబరగు. ఆబ్రహ్మము నేనే

యని యొఱుంగుట, అపరోక్షవిద్యయనంబరగు. గనుక, ఏ బ్రహ్మసాక్షాత్కారము చేత తక్షణమే సంసార విముక్తి కలుగునో, అట్టి బ్రహ్మసాక్షాత్కార సిద్ధికొఱకు ఆత్మతత్త్వమును విచారించవలయుం. ప్ర. ఆవిచారణస్వరూపం బెయ్యది? ఉ. † చిత్తు, చతుర్విధమై యుండ్రు దని విచారింపవలయుం. ప్ర. ఆచతుర్విధం బెట్లు? ఉ. ఘటాకాశమువలె ఆత్మ (= కూటస్థుండును) మహాకాశము వలె బ్రహ్మమును, జలాకాశమువలె జీవుండు, మేఘాకాశమువలె నీశ్వరుండును, ఇట్లు చిత్తు, చతుర్విధమై యున్నది. ప్ర. అందు ఘటాకాశ మహాకాశములు ప్రసిద్ధములై యున్నవియే. జలాకాశం బనునదియొద్ది? ఉ. ఘటము చేత పరిచ్ఛిన్నమైన ఘటాకాశమందు ఏజలముగలదో, దానియందు ప్రతిబింబించిన మేఘసత్త్రసహిత ఆకాశము జలాకాశం బనబడును. ప్ర. సరి, మేఘాకాశం బెయ్యది? ఉ. మహాకాశమధ్యమందునే మేఘమండలముగలదో, దానియం దుండు నే సూక్ష్మరూపజలముగలదో, ఆ జలమునందు ప్రతిబింబించిన ఆకాశము మేఘాకాశమనబడును. ప్ర. దృష్టాంతము సరి, కూటస్థ స్వరూపం బెద్ది? ఉ. అవిద్యచేత కల్పితమైన స్థూలసూక్ష్మదేహద్వయమునకు; [1] అధిష్ఠానముగా వర్తింపుచున్నందున, ఆ స్థూలసూక్ష్మదేహద్వయమాచేత పరిచ్ఛిన్నమైన, ఆత్మ యెద్దిగలదో, అది [2] కూటమువలె, నిర్వికారమై యుండ్రు దని చెప్పబడును. ప్ర. సరి, జీవరూపం బెద్ది? ఉ. కూటస్థునియందు కల్పింపబడిన యేబుద్ధిగలదో, ఆబుద్ధియందు ప్రతిబింబించిన కూటస్థప్రతిబింబమే, చిదాభాసుం డని చెప్పబడును. మఱియు, ఇతడు ప్రాణధారకుడై యుండ్రు దని చెప్పబడును. గనుక, ఇతడే, సంసార యుక్తుం డగుచున్నాడు. ప్ర. జీవునికంటె విలక్షణుండైన కూటస్థు డుండిన యెడల దోచలే దేమి? ఉ. జలాకాశముచేత ఘటాకాశం బెట్లు తిరోహిత

---

† చిత్తు=పరమాత్మ. 1. అధిష్ఠానము = ఆశ్రయము, ఆధారము.

2. కూటము = పర్వతశిఖరము.

మాయెనో, అట్లు జీవునిచేత కూటస్థుండు తిరోహితుండాయెను. గనుక దోచ లేదు. ప్ర. ఈతిరోధానము శాస్త్రమం దెక్కడనైనం గలదా? ఉ. ఈతిరోధానమునే, భాష్యాదులయందు, * అన్యోన్య అధ్యాస మనెడినామముచేత జెప్పియున్నారు.

ప్ర. ఇదే అధ్యాసమైనయెడల దీనికి కారణమైన అవిద్య యెద్ది? ఉ. నేననెడి జీవుడైన యీచిదాభాసుడు ఇంతవరకు తననిజరూప మగుకూటస్థుని ఎఱుంగమియే, అవిద్య యనంబరగు. మఱియుం, ఈ అవిద్య, ఆవరణ మనియుం, విక్షేప మనియుం, ద్వివిధంబైయున్నది. ప్ర. అయితే, అందు, ఆవరణం బెద్ది? ఉ. కూటస్థుడు లే డనియుం, తోచ లేదనియుం జెప్పుటకు గారణంబెద్దియో, అదియే ఆవరణ మనబడును. ప్ర. అవిద్యయుం, దాని కార్యంబగు ఆవరణ మును, ఈ రెండుండుటయందు ప్రమాణం బేమి? ఉ. కూటస్థుని యెఱుంగు దువా యేమి? అని విద్వాంసునిచేత అజ్ఞాని ప్రశ్న చేయబడినవాడై, నేను కూటస్థుని ఎఱుంగ నని అజ్ఞానమును అనుభవించి జెప్పు చున్నాడు. ఇదియే, అవిద్యానుభవము. కనుక, వీరిరువురకు గల, అనుభవమే ప్రమాణ మని తెలియవలెను. ప్ర. మీమతమందు, (ఆత్మా = కూటస్థుడు) స్వప్రకాశుడైయుండగా, అతనియందు అంధకారమువంటి అవిద్య యెట్లుం డును? మఱియుం, అవిద్య లేనపుడు, దాని కార్యం బగు ఆవరణం బెక్కడిది? మఱియున్, ఆవరణము లేమిచేత ఆ వెనుకనుండు విక్షేపంబెక్కడిది? మఱియుం, విక్షేపము లేనపుడు జ్ఞానముచేత నివర్తింపదగిన సంసారదుఃఖం బెద్ది? గనుక, జ్ఞానసంపాదనము వ్యర్థంబగుచుండ దానిని దెలిపెడి శాస్త్రము అప్రమాణము గాదా? యేమి? ఉ. వాక్యము. నహిదృష్టేఽనుపపన్నంనామ. అనున్యాయము చొప్పున, అవిద్య ప్రత్యక్షముగా అనుభవింపబడుచున్నందున లేదని

---

* అన్యోన్య అధ్యాసము – దానిస్వరూపధర్మములు దీనియందును, దీనిస్వరూపధర్మములు దానియందును ఆరోపించుట.

తర్కింపం దగదు. గనుక, నీ తర్కంబంతయు పూర్వోక్త స్వానుభవముచేత బాధింపబడిన దని తెలియవలయుం. ప్ర. నా తర్కమునకు, పూర్వోక్త అనుభవముచే విరోధం బగుటవలన, నా తర్కముచేత ఆ అనుభవము బాధింపబడదా? ఉ. స్వానుభవమును నీవు నమ్మనపుడు, నీ తర్కము మఱియొక తర్కముచేత బాధింపబడుచుండగా, కేవలతార్కికుడ వగు నీకు తత్త్వనిశ్చయం బెప్పటికిని గలుగనేరదు. మఱియుం, న్యాయమైన తర్కముచేత సిద్ధాంతమయినదే అనుభవము. గనుక, అనుభవమునకు రాని విషయమునుగుఱించి తర్కింపవలయుంనుగాని అనుభవమైన విషయమునుగురించి తర్కింపం దగదు. ప్ర. అనుభవింపబడునది, బుద్ధికి దృఢమగుటకొఱకైనను తర్కింపం దగదా? ఉ. సరి, అట్లైన యెడల, అనుభవమును అనుసరించి తర్కింప వలయుం గాని, అనుభవ విరోధముగా కుతర్కములం తర్కింపం దగదు. ప్ర. సరి, అనుభవ విరోధముగాని ఆ తర్కం బెట్లు? ఉ. పూర్వము అవిద్యావరణముల విషయమయి స్వానుభవము జూపబడెనుగదా! కనుక, అవిద్యకు కూటస్థచైతన్యము విరోధి గా దనియుం, విరోధియైనయెడల అవిద్యావరణములు అనుభవింప బడగూడని వనియుం, (అనగా అవిద్యావరణ వ్యవహారమే ఉండగూడ దనుట) ఇట్లు తర్కింప వలయుఁను. ప్ర. అవిద్యకు విరోధియెద్ది? ఉ. ఉపనిషద్విచారజనితమయిన జ్ఞానము విరోధి యగును. ప్ర. అయిలే, అవిద్యకు విరోధి వివేకమని యెట్లు తెలిసెనో? ఉ. తత్త్వజ్ఞానియందు కనబడుచున్నదికనుక. ప్ర. సరి, విక్షేపస్వరూపం బెద్ది? ఉ. పూర్వోక్త అవిద్యావరణవంతుడైన కూటస్థుని యందు ఆరోపించబడిన స్థూలసూక్ష్మశరీర సహితుడైన చిదాభాసుడే, విక్షేప అధ్యాస మనంబడును. ప్ర. ఈ విక్షేపమునకు, అధ్యాసభావము సిద్ధించుట కొఱకు, సరియైన దృష్టాంతం బెద్ది? ఉ. *శుక్తికయందు † రజత అధ్యాసము

---

* శుక్తిక - ముత్యపుచిప్ప. † రజతము - వెండి.

వలె కూటస్థునియందు, విక్షేపము అధ్యాసం బగును. ప్ర. అది యెట్లు? ఉ. ఎదుటనుండు శుక్తికయొక్క ఇది యనెడు సామాన్యాంశము. ఇది రజత మని ఆరోపము పెట్టు తోచుచున్నదో అట్లు కూటస్థునియొక్క సామాన్యభావం బగు [1]స్వయం శబ్దమును వస్తుత్వమును [2] అహం మనెడి ఆరోపిత విక్షేపరూప చిదాభాసునియందు దోచుచున్నది. మఱియు, శుక్తికయందుండు, [3]నీల [4] పృష్ఠ [5] త్రికోణత్వము లెట్లు తిరోహితమూ లాయెనో, అట్లు కూటస్థుని యందును, అసంగ ఆనంద పరిపూర్ణాది స్వభావములు తిరోహితము లాయెను. మఱియు, దృష్టాంతమందు, ఆరోపితమైన పదార్థమునకు, [6] రూప్యమనెడు సామా. పెట్టుకలిగెనో, అట్లు కూటస్థునియందు కల్పించబడిన పూర్వోక్త చిదాభాసరూప విక్షేపమునకు, అహమనెడి సామము గలిగెను. ప్ర. దృష్టాంత మైన శుక్తికయందు, ఇంద్రియదృష్టి పడుచుండగా, అన్యంబగు రూప్యమనెడి అభిమానము భ్రాంతిచేత గల్గినది. ఇట్లు, దార్ష్టాంతికమందు ఆత్మకంటె, అన్య వస్తు అభిమానం బెద్ది? ఉ. ఇదియనెడు శుక్తికాంశమును (స్వతః) చూచుచు రూప్య మని, భ్రాంతిచేత యెట్లు అభిమానించుచున్నాడో, అట్లు, తనను (స్వతః) చూచుచు, నే ననని, అవిద్యాభ్రాంతిచేత అభిమానించుచున్నాడు. గనుక, కూటస్థుడు స్వప్రకాశముచేత సర్వదా ప్రకాశించుచున్నను, భ్రాంతి చేత అహమనెడి అభిమానమున్నదే. ప్ర. (స్వయం అహం) అనెడి శబ్ద ములకు ఏకార్థంబైనపుడు దృష్టాంత దార్ష్టాంతికములకు సామ్యంబెట్లు? ఉ. (ఇదిరూప్యము) అనెడి రెండు శబ్దార్థములకును (స్వయం అహం) అనెడి రెండు శబ్దార్థములకును, క్రమముగ, సామాన్య విశేషార్థములు సామ్యములై యున్నం దున, దృష్టాంత దార్ష్టాంతికములకును, సామ్యమున్నదే. ప్ర. ఈ అర్థము

---

1. స్వయం - తాను 2. అహం-నేను. 3. నీలము-నలుపు. 4. పృష్ఠ ము-వెనుకప్రక్క. 5. త్రికోణము-ముక్కోణమువలె నుండునది. 6. రూప్య ము - వెండి.

లోకప్రసిద్ధమయి యుండవలదా? ఉ. ఓయి దేవదత్తుడా, స్వయముగా నీవు వెళ్లు మనియుం, స్వయముగా నీవు చూడు మనియుం, స్వయముగా నేను శక్తుండ గా ననియుం, ఇట్లు లౌకికప్రయోగము లున్నవి. ప్ర. ఇంతమాత్రము చేత, స్వయం శబ్దార్థమునకు సామాన్యరూపత్వం బెట్లు? ఉ. ఇది యూహ్యము, ఇది వస్త్రము, అనియిట్లు సర్వత్ర ప్రయోగింపబడుటవలన (ఇదం = ఇది) అను శబ్దార్థమునకు సామాన్యరూపత్వం బెటులనో, అటువలెనే నీవు నేననెడి శబ్దాదులయందంతట ప్రయోగింపబడుచున్నందున స్వయంశబ్దార్థమున కును సామాన్యరూపత్వ మున్నదే. ప్ర. అయితే, స్వయం అహం అనెడి శబ్దములకు లోకమందు భేద మున్నను, అందుచేత, కూటస్థాత్మయందు మీకు లాభం బేమి? ఉ. సామాన్యరూపం బైన స్వయంశబ్దార్థమే, కూటస్థుండనెడి లాభము మాకు సిద్ధించెను. ప్ర. స్వయంశబ్దభావ రూపధర్మము, అన్యత్వ మును నివారించునేగాని, కూటస్థుని బోధించునా? ఉ. స్వయం శబ్దార్థ మయినకూటస్థునకే, ఆత్మత్వము. గనుక, స్వయంశబ్ద భావమ్మచేత, అన్యత్వము నివారింపబడుట మాకు సమ్మతమే. ప్ర. ఎడతెగని భిన్ననిమిత్తకములైన గోవు అశ్వము మొదలగు శబ్దములకువలె (స్వయం, ఆత్మా) అనెడి శబ్దము లకు ఏకార్థత్వము లేనపుడు స్వయంశబ్దార్థ మయిన కూటస్థునకు ఆత్మత్వం బెట్లు? ఉ. (స్వయం, ఆత్మా) అనెడి శబ్దములు (హస్తము, కరము, పాణి) అనెడి శబ్దాదులవలె నేకార్థము గలవి. గనుకనే, లోకమందు నీ రెంటిని * సహప్రయోగములేదు. ఈ హేతువుచేత స్వయంశబ్దార్థమైన కూటస్థుడే ఆత్మయగును ప్ర. (స్వయముగా ఘటు బెఱుగజాలదు.) అని అచేతనమ్ము లైన ఘటాదులందును స్వయంశబ్దము ప్రయోగింపబడుటచేత వానికి ఆత్మ త్వమును జెప్పవచ్చునా? ఉ. అచేతనములగు ఘటాదులయందును స్ఫురణ

---

* సహప్రయోగము = ఒకవాక్యమునందు ఒకటేసారి రెంటిని ప్రయోగించుట.

రూపముగా ఆత్మచైతన్య ముండుటవలన అందు స్వయంశబ్దము ప్రయోగింప బడుట విరుద్ధముగాదు. ప్ర. అచేతనములైన ఘటాదులందును ఆత్మచైతన్య ముండినయెడల అపుడు మనుష్యాదులకు చేతనవిభాగము వ్యర్థంబే యగు గదా? ఉ. చేతన అచేతనవిభాగము చిదాభాసునియొక్క ఊనికిలేములచేత గలుగుచున్నదేగాని కూటస్థాత్మ నిమిత్తక మైనదిగాదు. ప్ర. చేతన అచేతన విభాగము చిదాభాసునియొక్క ఊనికిలేములచేత గల్గినయెడల అచేతనము లందు ఆత్మచైతన్య మున్నదియని చెప్పినయర్థము వ్యర్థంబేగదా? ఉ. చేతను డైన చిదాభాసుడు భ్రాంతిచేత కూటస్థునియందు నెట్టుకల్పింపబడెనో అట్లు కూటస్థాత్మయందే అచేతనములైన ఘటాదులును కల్పించబడినవి. గనుక, సర్వకల్పనములకు ఆధారుడైన కూటస్థునియొక్క జ్ఞానంబువల్లనే సంసార భయము పాయంచున్నది, గనుక వ్యర్థము గానేరదు. ప్ర. సర్వత్ర ప్రయోగింపబడుటవలన సామాన్యరూపముచేత స్వయంశబ్దార్థమునకు ఆత్మత్వము చెప్పినట్లు (అది, ఇది) అనెడు శబ్దములును సర్వత్ర ప్రయోగింపబడుటవలన సామాన్యరూపత్వముచేత వీనికిని ఆత్మత్వము చెప్పందగదా? ఉ. అది, ఇని అనెడిశబ్దములు సర్వత్ర ప్రయోగింపబడుటవలన స్వయంశబ్దార్థమువలె సామాన్యరూపత్వముగలవియైనను అధికవృత్తి గల్గియున్నందున వానికి ఆత్మత్వము చెప్పందగదు. ప్ర. అధికవృత్తి యననెద్ది? ఉ. ఆ, ఆత్మత్వంబనియం ఈ, ఆత్మత్వంబనియం ఇట్లు వ్యవహారము గలుగుటయే అధికవృత్తి యనంబరగు. ప్ర. అగుగాక? ఉ. అధికప్రసంగము శంకింపందగదు. ప్ర. సరి ఇట్లు చెప్పుటచేత ఫలం బేమి? ఉ. స్వయంశబ్దార్థము అన్యత్వవిరోధి యని లోక ప్రసిద్ధమై యున్నది. ఈ స్వయంశబ్దార్థమయిన కూటస్థునియందు నీవనెడి శబ్దభావమునకు విరోధియగు అహం మనెడి చిదాభాసుడు భ్రాంతిచేత కల్పింపబడెను. ప్ర. ఈ పూర్వోక్తప్రకారము జీవకూటస్థులకు భేదము సిద్ధించి యుండగా, వాడు లందఱు ఇట్లు తెలిసికొనలేదేమి? ఉ. బుద్ధికి సాక్షీయగు

కూటస్థాత్మను బుద్ధిచేత ప్రత్యక్షము చేసుకొనుట అశక్యం బైనందున అట్లా
మని ప్రకాశింపుచున్న జీవకూటస్థులవిషయ మయి భ్రాంతిచేత నేకత్వమును
బొందిరి. ప్ర. జీవకూటస్థులయొక్క యేకత్వభ్రమకు కారణం బేమి? ఉ.
అనాదిగా నుండు అవివేక మనెడి అవిద్యయే కారణ మగును. ప్ర- కూటస్థ
బ్రహ్మైక్యజ్ఞానమువలన కారణంబగు అవిద్య నశింపగా దానికార్యం బగు
దేహ ముండవచ్చునా? ఉ. * విద్యచేత అవిద్యయు దానికార్యము లగు
ఆవరణ † తాదాత్మ్యములును నివర్తింపబడినను అవిద్యాజన్యం బగు ప్రారబ్ధ
కర్మ సహితమయిన విక్షేప స్వరూపదేహము కర్మము క్షీయించుపర్యంత ముం
డును. ప్ర. కారణము నశింపగా కార్య ముండునా? ఉ. ‡ కులాల
చక్రభ్రమవువలె సంసార భ్రమకు కారణంబగు అవిద్య నశించినను,
కార్యము కించిత్కాల ముండును. మఱియు, ఇది న్యాయశాస్త్ర సమ్మత
మయి యున్నది. మఱియు, కారణంబగు అగ్నినశించినను కార్యంబగుధూమా
దికము కించిత్కాల ముంటున్నది. మఱియు, "తస్యతావదేవ యావన్న
విమోక్ష్యేఽథ సంపత్స్యే" ఇత్యాది శ్రుతులు చొప్పున, జ్ఞానోదయంబైన
పిమ్మట, ప్రారబ్ధకర్మక్షయపర్యంతము దేహ ముండవచ్చును. మఱియు, ఇట్లు
విద్వదనుభవ మున్నది. గనుక, నీ విషయమున శంకింపం దగదు. ప్ర. జీవకూ
టస్థులయొక్క యేకత్వము భ్రాంతిసిద్ధ మయిన యెడల, ఇది భ్రాంత మని,
వాదు లెవరును ఎఱుంగ రేమి? ఉ. శ్రుతితాత్పర్యము తెలియనందున
నెఱుంగరు. ప్ర. శ్రుతితాత్పర్యవక్త లైనను ఎఱుంగ రేమి? ఉ. వారలకును,
శ్రుతితాత్పర్యము సాకల్యముగా దెలియనందున నెఱుంగరు. ప్ర. ఇట్లు
చెప్పవచ్చునా? ఉ. ఇట్లు పంచ దశియందు శ్రీవిద్యారణ్యమహాముని
చెప్పియున్నందున జెప్పవచ్చును.

---

* విద్య = జ్ఞానము. † తాదాత్మ్యము = అది నే నని భావించుట.
‡ కులాలుడు = కుమ్మరివాడు.

మరియుం, వాడు లందఱును, శ్రుతితాత్పర్యము దెలియనేరక మూఢులై, తమకేమునతాభిమానముచేత, లజ్జ విడచి, బాధింపబడెడి వాక్యయుక్తులను ఆశ్రయించి ముముక్షువులకు మోసపుచ్చుచు, పీఠిక యందు జెప్పిన చొప్పున, మాయకు లగుజీవేశ్వరుల విషయమును బహు కలహాములం జెందుచున్నారని, * శ్రీభారతీతీర్థ విద్యారణ్యగురువులే చెప్పియున్నారు. మఱియుం, వాడు లందఱు భ్రమించి యున్నా రని, మా వరాహ భగవంతుండును శ్లో. తృణార్చకాది యోగాంతా ఈశ్వరే భ్రాంతి మాశ్రితాః, లోకాయ తాది సాంఖ్యాంతా జీవే విభ్రాంతి మాశ్రితాః. అని జెప్పబోధించుచున్నాడు. ప్ర. దేహము దుఃఖ కూటస్థ చిదాభాసుల స్వరూపము లెఱింగెడి క్రమం బెట్లు? ఉ. ప్రసిద్ధమైన సూర్య ప్రకాశముచేత సామాన్యముగా ప్రకాశింపబడినగోడ, మరల, అద్దమందు పడిన సూర్య ప్రకాశముచేత విశేషముగా నెట్లు ప్రకాశింపబడుచున్నదో, అట్లు, అవికారిచైతన్యమయిన కూటస్థచిచేత ప్రకాశింపబడిన దేహము, మరల, బుద్ధియందు పడిన కూటస్థ ప్రతిబింబమయిన, చిదాభాసునిచేత విశేషముగా ప్రకాశింపబడుచున్నది. ప్ర. అద్దమందు పడిన సూర్యప్రకాశముకంటె, ఇతర మయిన సూర్యప్రకాశము గోడయం దెద్ది? ఉ. చాలాఅద్దములవలన బుట్టిన గుంద్రముగనుండు విశేషప్రభలు, గోడయందు అక్కడక్కడ కనబడు చున్నను, ఒకానొక హేతువుచేత కనబడకున్నను, వానినడుమను, ఇతర సామాన్య రూపమయిన సూర్యప్రభ, స్వయముగా నెట్లు ప్రకాశించు చున్నదో, అటువలెనే, జాగ్రదాదులయందు చిదాభాసునితోగూడిన అనేక బుద్ధివృత్తులయొక్క (ఘటజ్ఞానాది శబ్దవాచ్యములయొక్క) † సంధులను ప్రకాశింపజేయుచును, మఱియుం, సుషుప్త్యాదులయందు ఆ బుద్ధివృత్తుల యొక్క ఆభావమును ప్రకాశింప జేయుచునుండు వాడైన, కూటస్థుని, ఆ

---

* భారతీతీర్థులు = శంకరాచార్యులు. † సంధులు = రెండువృత్తుల యొక్క నడుమ నుండుకాలము.

బుద్ధివృత్తులకంటె భిన్నముగా నెఱుంగవలయుం. మఱియుం, ఘటముపంటి జాడ్యరూపముగలది బుద్ధియగును. అట్టి బుద్ధియు దుండు చిదాభాసుడు ఘట మను సూత్రమే, ఇది ఘటమని ప్రకాశింప జేయంచున్నాడు. ఘటం బెఱుంగ బడెనఁజెడి వ్యవహారహేతు వొద్దిగలదో, అద్ది, ఘటకల్పనాధిష్ఠాన భూతబ్రహ్మ చైతన్యమయిన కూటస్థునిచేత ప్రకాశింపబడుచున్నది. ప్ర. బుద్ధివృత్తివల్లనే, ఘటజ్ఞానము వచ్చుచుండగా చిదాభాసునితో బని యేమి? ఉ. లోహమును కొనయుండుగల ఈటెవలెనుండు, చిదాభాసునితోగూడిన బుద్ధిప్రదేశమే, జ్ఞాన మని చెప్పబడును. చిదాభాసునితోగూడని బుద్ధియొక్క, ఇతరభాగము అజ్ఞాన రూపమయి యుండున్నది. ఇట్టి కేవల జాడ్యరూపమయిన బుద్ధికి, ఘట జ్ఞానాది స్ఫురణము లేదు. గనుక, చిదాభాస విశిష్టమయిన బుద్ధివల్లనే ఘటాది స్ఫురణము గలుగుచున్నది. ప్ర. కూటస్థచిదాభాసుల తెఱంగు నెఱింగెదము మఱియొకవిధము గలదా? ఉ. చిదాభాస బుద్ధివృత్తి ఘటములయొక్క సమా నబంధము, నేకకాలమందు స్ఫురింపబడుట యెద్దిగలదో, అద్ది, బ్రహ్మ చైతన్యమయిన కూటస్థునివలన గలుగుచున్నది. ఇది ఘట మని, ఘటమొకటియే స్ఫురింపబడుట, చిదాభాసునివలన గలుగుచున్నది. ప్ర. ఘటము, పూర్వోక్త ద్విగుణ చైతన్యముచేత ప్రకాశింపబడుచున్న దనుటయందు ప్రమాణం బేమి? ఉ. ఈ పూర్వోక్త బ్రహ్మచైతన్యమైన కూటస్థునకు, తార్కికులు, అనువ్యవసాయ మనెడి, నామం బిడుకొని, జ్ఞానానంతర మున్నదని చెప్పుదురు. మఱియుం, చిదాభాసుడు, అహం మనెడి బుద్ధివృత్తి యందును, కామక్రోధాది బుద్ధివృత్తులయందును మాత్రమే, మిగుల వ్యాపించి యుండున్నాడు. గనుక, అగ్ని తప్తమయిన లోహము, స్వమాత్రమునే ప్రకాశింప జేసికొనుచు, ఇతర భాగము నెట్లు ప్రకాశింప జేయజాలదో, అట్లు, చిదాభాస సహితములైన బుద్ధివృత్తులకే ప్రకాశత్వము గల్గి యుండున్నదిగాని, ఇతరవృత్తులకు లేదు. (అనగా, అహమాదివృత్తులయందే చిదాభాసుడు ప్రకాశింపు చున్నాడయుట.) మఱియుం, బుద్ధివృత్తులన్నియుం క్రమముగ, భిన్నములై భిన్నములై,

పుట్టచున్నవి. ఇట్లు ఒకవృత్తి పుట్టి, అది ఱయించి, మరియొక వృత్తిపుట్టుటకు మధ్యనుండు వృత్త్యభావమును దెలిపెడి ఇత డేకూటస్థుండని తెలియవలయుం. మఱియు, బుద్ధివృత్తులన్నియు, సుషుప్తి మూర్ఛాసమాధులయందు లయింపు చున్నవి. అట్లు లయించిన వని, యే నిర్వికారసాక్షిచైతన్యముచేత ఇపుడు తెలియబడుచున్నవో, ఆ యితడే, కూటస్థుం డని తెలియవలయుం. ప్ర. ఇట్లు దేహమందు రెండు చైతన్యము లుండినయెడల, ఒకదానికి కూటస్థత్వం బెట్లు? మఱియొకదానికి, చిదాభాసత్వం బెట్లు? ఉ. చిదాభాసునియం దుండు జన్మనాశములు ప్రత్యక్షములై యున్నందున, వికారియైన అతనికి, చిదాభాసత్వంబే గాని కూటస్థత్వము చెప్పందగదు. ఇతరుడైన నిర్వికారకూటస్థునకు, వికారిత్వ ముండుటయందు ప్రమాణము లేనందున అతనికి కూటస్థత్వంబే గాని, చిదాభాసత్వము చెప్పందగదు. ప్ర. ఈకూటస్థ చిదాభాసు లుండుటయందు ప్రమాణం బేమి? కూటస్థుండు, అంతఃకరణమునకును, దానివృత్తులకును, సాక్షి యనియుం, చైతన్యస్వరూపు డనియుం, ఆనందరూపు డనియుం, సత్యు డనియుం, ఇట్లు, శ్రీశంకరాచార్యులు శ్లో. అంతఃకరణతద్వృత్తి సాక్షీచైతన్య విగ్రహః, ఆనందరూపస్సత్యస్సన్నిత్యాత్మానంప్రపద్యనే అని చెప్పియుంన్నారు.

మఱియుం, కూటస్థచిదాభాస అంతఃకరణములుమూఁడును, క్రమముగ ముఖమువలెను, దాని ప్రతిబింబమువలెను, అద్దమువలెను, యుంన్న వని, శ్రీ శంకచార్యులే శ్లో. ఆత్మాభాసాశ్రయాశ్చైవముఖాభాసాశ్రయా యథా. అనువాక్యమందు చిదాభాసుని చెప్పియుంన్నారు. మరియుం, కూటస్థుండు మనస్సునకును, బుద్ధికిని సాక్షియైయుంన్నా డని "మనసస్సాక్షీ బుద్ధేస్సాక్షీ" ఇత్యాది శ్రుతులు చెప్పుచున్నవి. మఱియుం, చిదాభాసుండు న్నా డని, "రూపంరూపం ప్రతిరూపో బభూవ" ఇత్యాది శ్రుతులు చెప్పు చున్నవి.

కనుక, ఇదియంతయుం, శ్రు. (తత్త్వమసి = అది నీ వైతివి) అనెడు మహావాక్యమం దుండు (త్వం = నీవు) అనెడిపదమునకు వాచ్యార్థ మని తెలియవలెను. ప్ర. సరి, శ్రు. (తత్త్వమసి) అనెడు మహావాక్యమం దుండు (తత్ = అది) అనుపదమునకు వాచ్యార్థంబెద్ది ? ఉ. మాయయందు ప్రతిబింబించి మాయోపాధికమై, జగత్కారణమైన సత్యజ్ఞానానంద స్వరూపలక్షణపరబ్రహ్మంబే తత్పదవాచ్యార్థ మని, తెలియవలెను. మఱియుం, పూర్వోక్త శ్రుతియం దుండు (అసి = అయితివి) అను పదము, నీవు బ్రహ్మంబైతివని, కూటస్థ బ్రహ్మైక్యజ్ఞానమును బోధింపుచున్నది. కనుక, లక్షణావృత్తిచేత కూటస్థ బ్రహ్మములయొక్క ఉపాధులైనఅవిద్యామాయలను విడచి కేవల చైతన్యసూత్రమునకు, వాక్యార్థమైన ఐక్యము నెఱుంగవలయుం. ప్ర. లక్షణము లెన్నివిధములు ? ఉ. (జహల్లక్షణము = విడచినలక్షణము) అనియుం, (అజహల్లక్షణము = విడువనిలక్షణము) అనియుం, (జహదజహల్లక్షణము = విడిచియుంవిడువనిలక్షణము) అనియుం, ఇట్లు, లక్షణావృత్తి త్రివిధం బైయుండున్నది. ప్ర. అందు, (జహల్లక్షణము = విడిచినలక్షణము) అనునదియెద్ది ? ఉ. (గంగాయాం ఘోషః = గంగయందుగొల్లపల్లెయుండున్నది) అనువాక్యమందుండు, గంగయనెడి పదమునకు, ప్రవాహమనిఅర్థము కనుక, యీ అర్థమువిరుద్ధమైనందున, యీఅర్థమును బొత్తుగావిడచి, ఆగంగయొడ్డున గొల్లపల్లెయుండున్నదనెడు అర్థమును గ్రహించుట, జహల్లక్షణమనబడును. ఇట్లు, (తత్త్వమసి) అనెడివాక్యమందుండు (త్వం = నీవు) అనెడి పదార్థమైన కూటస్థ స్వరూపమును బొత్తుగావిడిచినయెడల, ముముక్షువుల స్వరూపమే లేకపోవును. కనుక, జహల్లక్షణము మహావాక్యార్థమందు గ్రహింపందగదు. ప్ర. సరి, (అజహల్లక్షణము = విడువనిలక్షణము) అనునది యెద్ది ? ఉ. (మంచాఃక్రోశంతి = మంచములుకూయించున్నవి) అనెడి వాక్యార్థము ప్రత్యక్షవిరుద్ధము గనుక, (మంచాః = మంచములు) అనెడిపదమును విడువకయే, మంచములమీదనుండు పురుషులు కూయుచున్నారనెడు అర్థమును

గ్రహించుట (అజహల్లక్షణమనబడును) ఇది విడువనిలక్షణముగనుక, మహా వాక్యార్థమందునిది యంతమ కానేకాదు. ప్ర. సరి, (జహదజహల్లక్షణముఁ= విడచియిడువనిలక్షణముఁ) అనునదియెద్ది ? ఉ. (సోయందేవదత్తఃఁ) అనెడివాక్య మునకు, ఆకాలమం దక్కడజూచినదేవదత్తుడే, వీడు, అని అర్థము గనుక, ఈ అర్థమందు విరుద్ధములగు ఆదేశము ఈ దేశము, ఆకాలము ఈ కాలము, ఆవయస్సు ఈవయస్సు మొదలైన విరుద్ధాంశముల నన్నిటిని విడిచి, కేవల లక్ష్యార్థభూతుడైన దేవదత్తుడే, వాక్యార్థమని గ్రహించినట్లు, (తత్త్వమసి) అనెడి మహావాక్యమందును, తత్త్వంఁపదార్థములైన బ్రహ్మకూటస్థులకు ఉపాధులగు మాయాఽవిద్యలను, వానికార్యములగు సర్వజ్ఞత్వ కించిద్జ్ఞత్వాది సకలధర్మములను విడిచి కేవలచైతన్యమాత్రమునకు, ఐక్యము కెయుంగట లక్ష్యార్థ మనబడును. ఇట్లు, శ్రీవిద్యారణ్య స్వాములు శ్లో. సోయమిత్యాది వాక్యేషువిరోధాత్తదిదంతయోఃఁ, త్యాగేనభాగయో రేకఆశ్రయో లక్ష్యతే యథా. మాయాఽవిద్యోపహాయైవముపాధీపరజీవయోఃఁ, అఖండం సచ్చి దానందం మహావాక్యేన లక్ష్యతే.” అని చెప్పియున్నారు. ఈ ప్రకారమే శ్రు. (ప్రజ్ఞానంబ్రహ్మ = ఋగ్వేదాదులకు సాటియగుప్రజ్ఞానమే బ్రహ్మము) (అహం బ్రహ్మాస్మి = నేనసెడిశబ్దార్థంబే బ్రహ్మము) (అయమాత్మా బ్రహ్మ) ఈ ఆత్మయేబ్రహ్మము అనెడి వాక్యములకు లక్ష్యార్థమును గ్రహింప వలయును.

ప్ర. సరి; యాశ్వరస్వరూపం బెద్ది ? ఉ. మాయను, జగమునకు * ఉపాదాన కారణమైన ప్రకృతిగా నెయుంగవలెననియు, మాయోపాధికు డైన అంతర్యామిని, మాయాధిష్ఠాతయగు నిమిత్తకారణభూతమహేశ్వరునిగా నెయుంగవలెననియు, ఈ మాయయగు మహేశ్వరునియొక్క అంశరూపములు

* ఉపాదానకారణము = కార్యముయొక్క స్థితిలయములకు ఆధారమైనది.

చేత నీ చరాచరజగంబంతయు వ్యాపింపబడె ననియం జెప్పెడి, "మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినం తు మహేశ్వరమ్, అస్యావయవభూతైస్తు వ్యాప్తం సర్వమిదం జగత్." అను నీ శ్రుతిప్రకారము ఈశ్వరనిర్ణయంబు చేయంట యుక్తమగును ప్ర. ఎందుచేత నిది యుక్తమో? ఉ. ఈ శ్రుతిప్రకారము సర్వము సేశ్వర స్వరూపం బేయైనందున, స్థావరపర్యంతము ఈశ్వరత్వబుద్ధిచేత పూజించువారల కెవరికిని, విరోధంబు లేదు. కనుక, ఈ యీశ్వరనిర్ణయంబే సర్వమత సమ్మతమైనది. ప్ర. సరి, జగత్సృష్టికృతిభూతమైన మాయకు రూప మేమి? ఉ. మాయ, తమోరూప మని "మాయాచ తమోరూపా" ఇత్యాదిశ్రుతులు, లోకానుభవమునే స్పష్టీకరించియున్నవి. ప్ర. ఆయితే, మాయ, తమోరూప మనుటయందు లోకానుభవం బేమి? ఉ. మాయ, జడరూప మనియం, మోహ రూప మనియం, సర్వానుభవసిద్ధమైయున్నది. ఈ అనుభవమునే, "తదేత జ్జడం మోహాత్మకం" ఇత్యాది తాపనీయశ్రుతి స్పష్టీకరించియున్నది. మఱియు, "అనంతం" అనెడి శ్రుతిచొప్పున, జడంబును మోహంబును, ప్రకృతియొక్క కార్యమని పిల్లకాయ మొదలుకొని గొల్లవానిపర్యంతమును సర్వానుభవసిద్ధంబై యున్నది. ప్ర. జడమోహశబ్దములకు అర్థం బేమి? ఉ. అచేతనమైన ఘటాదులకు, ఏస్వరూపమగలదో, అదియే జడశబ్దార్థం బగును. మరియు, బుద్ధియే విషయమందు *కుంఠీభూతమగునో, అది మోహమని లౌక్యులుచెప్పుకొందురు. కనుక, లోకదృష్టిచేత మాయయొక్క అనంతత్వమును సర్వానుభవసిద్ధమైయున్నది. ప్ర. ఆయితే, మాయ, అనంతమైనయెడల జ్ఞానముచేత ఘటాలదువలె నివర్తింప బడదుగదా? ఉ. మాయ, "నాసదాసీత్" అనెడి శ్రుతిచొప్పున స్పష్టముగా దోచుచున్నందున, † అసత్తుఅని జెప్పందగదు. మరియు, "నేహనానాస్తికిం చన" అనెడి శ్రుతిచేత, మాయ, నిషేధింపబడినందున, ‡సత్తుఅనియం జెప్పం దగదు. మరియు, సత్తునుఅసత్తుంగాని రూపముగలది విరుద్ధము గనుక, "అయం

---

* కుంఠీభూతము=పొరపాటుగలది. † అసత్తు = అసత్యము-ఉండనిది.

‡ సత్తు = సత్యము ఉండునది.

క్తం" అనెడి శ్రుతిచేత ఉపేక్షింపబడినది. ఇట్టు యుక్తిచేత,మాయ,(అనిర్వచనీయమూ=నోటబెప్ప నశక్యమైనది) అయియున్నది. మఱియుం, విద్యచేత నిశ్శేషముగా నివర్తింపబడుచున్నందున, విద్వాంసుల అనుభవమువలన, ఆమాయ, తుచ్ఛమైయున్నదని "తుచ్ఛమిదంరూపస్య" అనెడి శ్రుతి చెప్పుచున్నది. కనుక, మాయ, విద్యాదృష్టిచేత తుచ్ఛమనియుం, యుక్తిచేత అనిర్వచనీయ మనియుం, లోకదృష్టిచేత వాస్తవమనియుం ఇట్టు త్రివిధంబై యున్నది. ప్ర. దీనికార్యం బేమి? ఉ. తెఱచుటవల్లను మడియంటవల్లను చిత్రవస్త్రమువలెనే, యీమాయ జగత్తుయొక్క ఊనికి లేములను జూపుచున్నది, మఱియుం, మాయ, చిత్తును విడిచి దోచనందున, అస్వతంత్రము గలదియనియుం, అసంగుడైన ఆత్మను అన్యవిధముగ జేయుంటవలన, స్వతంత్రముగలదియనియుం, "స్వతంత్రాస్వతంత్రత్వేన" ఇత్యాదిశ్రుతి జెప్పుచున్నది. ప్ర. ఆత్మను, అన్యవిధముగ జేయుంటెట్లు? ఉ. మాయ, అసంగుడైన కూటస్థాత్మను జగత్తుగలవానినిగా జేసెను. మఱియుం, "జీవేశాభాసేనకరోతి" అనెడి శ్రుతిచొప్పున చిదాభాస స్వరూపముచేత జీవేశ్వరులను నిర్మించినది. ప్ర. అయిన మాయ కూటస్థుని జగత్తుగలవానినిగా జేసినపుడు, అందుచేత మన కూటస్థరూపమునకు హానికలిగెనా యేమి? ఉ. కూటస్థాత్మకు, ఉపద్రవములేనటులనే, అకనియుండు జగజ్జీవేశ్వరాదికమును సృష్టించినది. ప్ర. ఆహా, కూటస్థునకు హానిలేనటుల, అతనియందు జగదాదికము సృజించుట * దుర్ఘటము కాదా యేమి? ఉ. ముఖ్యమైన దుర్ఘటమును విధించెడిదే మాయ యగుటవలన దానియందు ఆశ్చర్యకారణము లేదు. మఱియుం, మాయ, దుర్ఘటమును ఘటింపజేయజాలనివియైన యెడల, మాయాశబ్దార్థమే భగ్నమగును. మఱియుం, ఉదకమందు ద్రవత్వమును, అగ్నియందు ఉష్ణత్వమును, రాతియందు కాఠిన్యమును, ఎట్టు స్వాభావికములైయున్నవో, అట్టు, మాయయందు దుర్ఘటమును ఘటింపజేయుంశక్తి స్వాభావికంబైయున్నది. కనుక, ఇది ఆశ్చర్యకారణము గాదు. ప్ర. అయిన,

---

* దుర్ఘటము = ఒనగూర్పలేమి.

లోకమందు నింద్రజాలాదిమాయకు చమత్కారహేతుత్వము కనబడుచుం డగా, మాయయొక్క దుర్ఘటకారిత్వము ఆశ్చర్యకారణము గానివిధం బెట్లు? ఉ. మాయాప్రయోగకర్తను ప్రత్యక్షముగా నెంత పర్యంతము జూడరో, అంతపర్యంతము నిది బహుచమత్కారహేతువని దలంతురు. అటువెనుకనో, ఇది మాయ యని యంచేక్షం జేయందురు. కనుక, మాయ, ఆశ్చర్య కారణము గాదు.

మఱియం, మాయాకార్యమగు జగము వస్తు వనిజెప్పెడి తార్కికాది వాదులయందు చోద్యములు ప్రసరించుచున్నవిగాని, చోద్యమే ముఖ్య స్వరూపముగాగల మాయను, మాయ యని చెప్పెడు మాయావాదిని గురించి చోద్యము చేయందగదు. అట్లు చోద్యము చేసితివేని, నీచోద్యమందు మరి యొక చోద్యము మాచేత జేయబడును. ప్ర. అయిన, చేయదగినది యేమి? ఉ. † విస్మయంబొకటియే శరీరముగాగల మాయకు, చోద్యమే ముఖ్యరూపం బగుటవలన, దానిపరిహారమునే బుద్ధిమంతులచేత స్వప్రయత్నమున వెనుక దగినదిగాని, ప్రతిచోద్యము చేయందగదు. ప్ర. అయిన, జగమునకు, మాయాలక్షణ స్వభావము సిద్ధించనపుడు, దానిపరిహారము వెనుకవలసినపని యేమి? ఉ. సరి, లోకప్రసిద్ధమైన మాయయందునేలక్షణమున్నదో, అట్టి లక్షణము జగత్తునందును జూచుకొనుము. ప్ర. అయిన, ఆలోకప్రసిద్ధమైన మాయకైనను లక్షణంబేమి? ఉ. ఇంద్రజాలాదులయందు నిరూపించుటకు శక్యముగానిదై యెద్ది విస్పష్టముగా దోచుచున్నదో, అద్ది మాయ యని లోకులు గ్రహించిరి. అటువలెనే, స్పష్టముగా దోచుచున్న యీ జగత్తు యొక్క నిరూపణము అశక్యమైయున్నది. కనుక, నీమతాభిమానమును విడిచి, నిష్పక్షపాతమున జగత్తు మాయామయ మని చూడుము. ప్ర. అయిన, జగన్నిరూపణము చేయంట అశక్యంబేమి? ఉ. మహర్షులందరును జగన్నిరూపణము చేయవలె నని ఆరంభించినవారలై వెనుక శక్యముగాదని మానుకొనిరి. ప్ర.

† విస్మయము = ఆశ్చర్యము - వింత.

అయిన, జగన్నిరూపణము జేయుట అశక్యమనుటయందు దృష్టాంతం బెద్దియైనం గలదా? ఉ. దేహేంద్రియాదులు వీర్యముచేత నెట్లు కలిగెను? మఱియుం, అందు చైతన్యం బెక్కడిది? ఇందుకు ఉత్తరం బేమి? ఉ. ఇదియంతయుం, వీర్యమునకు స్వభావముగాగూడదా? ఉ. ఆదియంతయం, వీర్యమునకు స్వభావంబని నీకెట్లు దెలిసెను? ప్ర. యెక్కడెక్కడ వీర్యమున్నదో అక్కడక్కడ దేహాదులుండునని దెలిసికొనంగూడదా? ఉ. అట్లైనను వంధ్యాస్త్రీయందు వీర్యము వ్యర్థంబగుచున్నది. కనుక అదియంతయం, వీర్యమునకు స్వభావం బనియుం జెప్పందగదు.

ప్ర. అయిన, వ్యాధ్యాదినిమిత్తమువలన వంధ్యాస్త్రీయందు వీర్యము వ్యర్థమైనను ఔషధప్రయోగాద్యుపాయములవలన ఆ వీర్యము ఫలింపగూడదా? ఉ. అట్లు, ఫలించినయెడల వంధ్య యనెడు శబ్దార్థవ్యవహారము భగ్నమగును. కనుక, అట్లు వంధ్యగాని ఇతరస్త్రీలయందు వీర్యము ఫలించునే గాని, వంధ్యాస్త్రీయందు వీర్యము ఫలింపదు. మఱియుం, స్వభావ మనగా స్వరూపంబగును. గనుక, దేహేంద్రియాదులను పుట్టించెడి స్వభావముగల వీర్యము, వంధ్యాదులయందు స్వల్ప కారణములచేత ఫలింప దనుట యుక్తము గాదు. కనుక, ఇట్లు మాటిమాటికి ప్రశ్నముచేయగా, అంతమందు, నాకేమి యుం దెలియదు, మీకుశరణంబని యుత్తరంబివ్వగలవు. కనుకనే, ఋషులందరును, ఇదియంతయుం, యింద్రజాలమువంటి దని చెప్పిరి. ప్ర. అయిన, వారు చెప్పిన తెఱంగెట్లు? ఉ. గర్భవాసమందు నీవీర్యముగలదో, అది, కాళ్ళు చేతులు శిరము మొదలగు నానావిధములుగా అంకురించినదై, వెనుక, బాల్య యౌవనవార్ధక్యాది వేషములతో గూడినదై, చూచుచును, తినుచును, వినుచును, ఆఘ్రాణింపుచు నున్నదై, యెట్లు వచ్చెనో అట్లు పోవుచున్నదనియుం, అంతకంటె ఇతరమైన యింద్రజాలం బేటువంటి దనియుం, శ్లో. ఏతస్మాత్కిమి హేంద్రజాలమసరం యద్గర్భవాసేస్థితం, రేతశ్శ్వేత లితాస్తముస్తక పదప్రోద్భూత నానాకృతిమ్, పర్యాయేణ శిశుత్వయౌవన జరాపేషైరనేకైర్వృతం, పశ్య

త్యేతి శృణోతి జిఘ్రతి యథా గచ్ఛత్తథాగచ్ఛతి. ఇత్యాది వాక్యములచేత దేహేంద్రియాది జగత్తు (అనిర్వచనీయము = నోట జెప్ప శక్యము గానిది) అని ఋషులు చెప్పియున్నారు. మరియూ, మట్టినిత్తనం బెంత దియో, మట్టిచెట్టు ఎంతదియో, ఇట్లు జగంబంతయుం జక్కగా విచారించి మాయ యని నిశ్చయించుకొనుము. ప్ర. ఆహా, పూర్వికులగు ఉదయనాది తార్కికాచార్యు లీపు దుండినయెడల, మీకు తగిన యుత్తరం బిడుదురు గద? ఉ. అప్పటి ఉదయనాది తార్కికులును, మా అద్వైతాచార్యులగు హర్షమిశ్రాదులచేత ఖండనాదికమందు లెస్సగా శిక్షింపబడిరి. మఱియు, ఏపదార్థములు, చింతింప నశక్యములైనవో, వానిని తర్కములయందు యో జింపగూడ దనియూ, మనంబుచేనైనను, జగంబు * అచింత్యరచనా రూపమే యనియూ, నిట్లు వృద్ధులు శ్లో. అచింత్యాఖలు యేభావాతాంస్తర్కేషు యోజయేత్, అచింత్యరచనారూపం మనసాపిజగత్ఖలు. అని చెప్పుదురు. ప్ర. సరి, జగత్తు, అచింత్యరచనా రూపంబే యగుగాక, అందుచేత మాయ యం దేమి? ఉ. అచింత్యరచనా శక్తిగల యే † బీజంబుగలదో, అదియే మాయ యని నిశ్చయించుకొనుము. ప్ర. అయిన, ఈ విధమైన కారణంబెక్క డనైనం దెలియబడుచున్నదా? ఉ. ఆ ఒకటియగు మాయ యనెడు జగద్బీ జమే సుషుప్తియందు అనుభవింపబడుచున్నది. ప్ర. అయిన, ఆసుషుప్తియం దుండు మాయకు, జగద్బీజత్వంబెట్లు? ఉ. బీజమందు వృక్షంబెట్లు లీనమై యున్నదో, అట్లు సుషుప్తిరూపమైన మాయయందు, జాగ్రత్స్వప్నరూపము గల జగంబంతయుం లీనమైయున్నది. ప్ర. అట్లన నేమి? ఉ. ఎందువలన జగ త్కారణము మాయయో, అందువలన సర్వజగద్వాసనలును, ఆసుషుప్తిరూప మైన మాయయం దుంటున్నవి. ప్ర. ఉండిననుండవనిండు, అందుచేతనేమి? ఉ. ఆసుషుప్తి రూపమాయయందు నే బుద్ధి ‡ వాసనలుగలవో, వానియందు

---

* అచింత్యరచనారూపము=చింతింపనశక్యమైన కల్పనాస్వరూపంబు గలది. † బీజము = కారణము. ‡ వాసనలు = ప్రాచీనములగు బుద్ధిసృష్టి నంస్కారములు.

చైతన్యము ప్రతిబింబింపుచున్నది. ప్ర. అయితే, సుషుప్తిరూప మాయయందు గల బుద్ధివాసనలయందు ప్రతిబింబం బున్నయెడల అనుభవింపబడలేదేమి? ఉ. మేఘమందుగల సూక్ష్మరూపమైన జలమందు, ప్రతిబింబించిన ఆకాశమువలె, అస్పష్టంబై యుండుటందున అనుభవింపబడలేదు. ప్ర. అయిన ఆ ప్రతిబింబ సిద్ధి, మన కెట్లు కలుగును? ఉ. మేఘమందు జలమందు ఆకాశప్రతిబింబ ముండు నని అనుమానించి తెలిసికొనినట్లు, సుషుప్తిరూపమైన మాయయందు గల బుద్ధివాసనలయందును ప్రతిబింబమైన చిదాభాసుడు ఉన్నా డని అనుమాన ప్రమాణమువల్లనే తెలిసికొనవలయును.

కనుక, ఈ ఆనందమయకోశ మనెడి సౌషుప్తమాయయందు ప్రతిబింబించిన చిదాభాసుడే, యీశ్వరుం డగును. మఱియం, నీ చిదాభాసునితో గూడిన సౌషుప్తాజ్ఞాన మనెడి ఆ మాయాబీజమే, బుద్ధిరూపముగా పరిణమించుచున్నది. కనుకనే, బుద్ధియందు జీవుడైన చిదాభాసుడు విస్పష్టముగా దోచుచున్నాడు. ఈ చెప్పిన చొప్పున జీవేశ్వరులు మాయికులని "జీవేశావా భాసేనకరోతి" అనెడి శ్రుతి చెప్పుచున్న దని తెలియవలెను. ప్ర. అయిన, జీవేశ్వరులకు మాయికత్వము సమానమైయుండగా, వా రిరువురకును భేదం బెట్లు? ఉ. స్పష్టాస్పష్ట ఉపాధులచేత, జలాకాశ మేఘాకాశములకు భేదం బెట్లు సిద్ధించియున్నదో, అటువలెనే, మాయోపాధులచేత జీవేశ్వరులకును భేదంబు కలిగియున్నది. మఱియం నీ పూర్వోక్తమైనమాయ, మేఘమువలె నున్నది. ఆ మేఘమందుండు సూక్ష్మమైన నీటితుంపరలవలె మాయయందు బుద్ధివాసనలున్నవి. ఆ మేఘమునొక్క నీటితుంపరలయందు ప్రతిబింబించిన ఆకాశప్రతిబింబమువలె ఆ మాయయందుండు బుద్ధివాసనలయందు కూటస్థ బ్రహ్మమునొక్క ప్రతిబింబమైన చిదాభాసరూపుడైన ఈశ్వరుండున్నాడు. ప్ర. అయిన, మాయాప్రతిబింబమునకు, ఈశ్వరత్వమందు ప్రమాణం బేమి? ఉ. మాయాధీనుడైన చిదాభాసుడు, (మాయీ, మహేశ్వరుడు = ఈశ్వరుండు అనియం, అంతర్యామి యనియం, సర్వజ్ఞు డనియం, జగద్యోని

యనియం శ్రుతి చెప్పుచున్నది ప్ర. అయిన, సౌషుప్తరూపాజ్ఞానమనెడి మాయాబీజమందుండు బుద్ధివాసనలయందుగల ప్రతిబింబమువ కీశ్వరత్వాది ధర్మములు, శ్రుతిసిద్ధం బగు టెట్లు? ఉ. బుద్ధివాసనాప్రతిబింబరూప మైన ఆనందమయమునకు సర్వేశ్వరత్వాది ధర్మము లున్న వని "సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞానఘనఏవ" ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి. గనుక, ఇక్కడే వేదోక్తు డగు నీశ్వరుం డని తెలియవలెను. ప్ర. అయిన, ఆనందమయము నకు సర్వజ్ఞత్వాది ధర్మములం చెప్పుట అనుభవవిరుద్ధంబు గాదా? ఉ. ఆ ఆనందమయమునకు సర్వజ్ఞత్వాది ధర్మములం జెప్పెడి విషయమై వాదింప కుము. ప్ర. అది యేని? ఉ. శ్రుతిచే జెప్పబడిన అర్థంబగునో కాదో యని తర్కించుట పాపహేతు వగును. మఱియేం, మాయయందు సర్వము సంభవింపవచ్చును. కనుక, ఈ విషయంబున తర్కించుట నీకుచితంబుగాదు. ప్ర. అయితే, అనుకూలమైన యంత్తి లేనపుడు శ్రుతి చెప్పిన మాత్రమునచే, అంగీకరింపందగునా? కనుక, శ్రుతిప్రమాణము తో రితి రేని ఆనందమయమునకుం గల సర్వేశ్వరత్వాది ధర్మములం దెలుపుము? ఉ. ఈ ఆనందమయము, ఏ జాగ్రత్స్వప్నాది ప్రపంచమును సృజించుచున్నదో, ఆ ప్రపంచమును అన్యవిధంబగునట్లు చేయంటకు దేవఋషిమనుష్యాదు లెవ్వ రైనను సమర్థులుగారు. కనుక, నీఆనందమయమే సర్వేశ్వరుండగును. ప్ర. సరి, ఈ ఆనందమయమునకు సర్వజ్ఞత్వంబెట్లు? ఉ. కారణభూతమైన సౌషుప్తాజ్ఞాన మనెడి ఆమాయాబీజమందు కార్యభూతము లైన సర్వప్రాణిబుద్ధుల యొక్కవాసనలున్నవి. ఆవాసనలచేత సర్వజగత్తు, విషయీకరింపబడి యున్నం దున సర్వబుద్ధి వాసనావంతమైన అజ్ఞాన మనెడి మాయాబీజమును, ఉపాధిగా గలిగియుండుట వలన సర్వజ్ఞు డని చెప్పబడును. ప్ర. అయిన, అక్కడ సర్వ జ్ఞత్వ మున్నయెడల అనుభవింప బడలే దేమి? ఉ. దానియంపాధు లగు బుద్ధి వాసనలకు అపుడు పరోక్షత్వము గల్గియున్నందున అనుభవింపబడ లేదు. ప్ర. అయిన, అట్టి సర్వజ్ఞత్వం బపు డున్న దని, మన మిపు డెట్లు గ్రహింప

వచ్చును? ఉ. కార్యములగు సర్వఋద్ధులయం దుండు సర్వజ్ఞత్వము స్వకారణ భూతవాసనాగత సర్వజ్ఞత్వపూర్వకముగా నగు నని అనుమానముచేత మన మిపుడు తెలిసికొనవలెను.

ప్ర. సరి, యీ ఆనందమయముకకు అంతర్యామిత్వం బెట్లు? ఉ. ఈ అంతర్యామి, విజ్ఞానమయము మొదలగు కోశములందును, పృథివ్యాదులయం దును, లోన నున్నవాడై ప్రేరేపించుచున్నా డనియు, మఱికం, బుద్ధియం దున్నవాడై ఆ బుద్ధిని శరీరముగా గల్గియుండికం బుద్ధిచేత జూడబడక బుద్ధినిప్రేరేపించుచున్నాడనియంనిట్లు అంతర్యామి బ్రాహ్మణంబంతయం మిగుల ఘోషించుచున్నది. మఱియం, వస్త్రమందుండునూలు, ఆ వస్త్రమునకు ఉపా దానకారణం బెట్లగునో, అటువలెనే, యీ అంతర్యామియం, అంతటనుండుట వలన సర్వప్రపంచమునకు ఉపాదానకారణంబై యున్నాడు. ప్ర. అంతట అంతర్యామి ఉండిసయెడల అంతట కనబడలే దేమి? ఉ. సర్వమునకు * అం తరమం దున్నందున కనబడలేదు. కనుక, యం్తక్రిశ్రుతులవల్లనే నిర్ణయించుకొన వలెను. ప్ర. అయం్తక్రిశ్రుతు లెవ్వి? ఉ. అచేతనమునకు చేతనాధారము లేకయే † ప్రవృత్తి కూడ దనెడి యం్తక్రిచేతను, "యస్సర్వేషు భూతేషు తిష్ఠ" ఇత్యాది శ్రుతిచేతను, ఈశ్వరుని నిర్ణయించుకొనవలెను. మఱియం, వస్త్రరూపమున నుండునూలికి, వస్త్రం బెట్లు శరీరమో, అట్లు సర్వరూప మునందుండు అంతర్యామికి సర్వమూ శరీరమని "యస్యసర్వాణి భూతానిశరీరం" ఇత్యాది శ్రుతులు చెప్పుచున్నవి. మఱియం, నూలికి చలనాదులు కలుగు చుండగా వస్త్రమును తద్విధముగలది యెట్లగుచున్నదో, అటువలెనే, పృథి వ్యాదులయందు ఉపాదానకారణముగ నుండెడి అంతర్యామియం, ఎప్పు డెప్పుడు, ఎక్కడెక్కడ, ఏయేవాసనచేత, ఎట్టెట్లు ఘటాదికార్యరూప ముగా, వికారమును బొందుచున్నాడో, అప్పుడప్పుడు, అక్కడక్కడ

---

* అంతరము = లోపల. † ప్రవృత్తి = ప్రవర్తనము.

ఆకూఁధమున, ఆకూకార్యవర్గంబవశ్యం బగు నని "యస్సర్వాణి భూతా న్యాత్మ్యే యమయతి" ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి. మఱియుం, నేను ధర్మా ఽధర్మముల నెఱింగినవాడనైనను, అందు ప్రవృత్తినివృత్తులు నాకు కలుగ వనియుం, హృదయమందుండు ఒకానొకదేవునిచేత నెట్లు నియమింపబడుదునో అట్లు, ధర్మాధర్మములం జేసెద ననియుం, ఇట్లు సర్వము ఈశ్వరాధీనమై యున్న దని ప్ర్నో. జానామిధర్మంనచమే ప్రవృత్తిఃజానామ్యధర్మం నచమేని వృత్తిఃకేనాపిదేవేనహృదిస్థితేన యథానియుంక్తోస్మి తథాకరోమి. అని, వాక్యాంతరము చెప్పుచున్నది. ప్ర. ధర్మాఽధర్మరూప ప్రవృత్తి నివృత్తు లన్నియుం నీశ్వరాధీనమైన యెడల అపుడు పురుషప్రయత్నము వ్యర్థంబే యగుగదా? ఉ. పురుషప్రయత్నమును ఈశ్వరస్వరూపంబే యైనందున పురుషప్రయత్నము వ్యర్థము కానేరదు. ప్ర. పురుషప్రయత్నమును ఈశ్వర స్వరూపంబే యైనయెడల అపుడు అంతర్యామి ప్రేరేపించుచున్నా డని చెప్పి నది వ్యర్థంబే యగుగదా? ఉ. అంతర్యామి ప్రేరేపించుచున్నా డని చెప్పిన, ఈశ్వరబోధచేత స్వాత్మ, అసంగుడనెడి జ్ఞానముపయించును. కనుక, అదియుం వ్యర్థముగానేరదు. ప్ర. స్వాత్మ, అసంగుడనెడి జ్ఞానముపలన ఫలం బేమి? ఉ. అట్టి జ్ఞానముచేతనే ముక్తికలుగునని శ్రుతిస్మృతులన్నియుం జెప్పుచున్నవి. ప్ర. శ్రుతిస్మృతులు చెప్పినమాత్రమునచే, ముక్తి కలుగునా? ఉ. శ్రుతిస్మృ తులు ఈశ్వరశాసనములని ప్ర్నో. శ్రుతిస్మృతీ మమైవాజ్ఞే ఇట్టి గీతాశాస్త్ర మందు ఈశ్వరుండే చెప్పియుంన్నాడు. కనుక, శ్రుతిస్మృతులలో జెప్పబడిన అర్థము నతిక్రమింపదగదు. మఱియుం, "భీషాస్మాత్" ఇత్యాదిశ్రుతులచేత నీశ్వరునకు భీతిహేతుత్వము చెప్పబడినది. ప్ర. అట్లు చెప్పుటకు గారణం బేమి? ఉ. సర్వేశ్వరత్వమునకు అంతర్యామిభావముకంటె భేదముసిద్ధించుటకొఱకు జెప్పెను. మఱియుం, బాహ్యమందును, ఆంతరమందును, ఈశ్వరుండే నియా మకు డని "ఏతస్యవా అక్షరస్యప్రశాసనే, అంతఃప్రవిష్టశ్శాస్తాయం జనా నాం" ఇత్యాది శ్రుతులు చెప్పుచున్నవి. ప్ర. సరి, యీశ్వరునకు జగద్యో

నిత్వంబెట్లు? ఉ. (తెఱవబడిన చిత్రవస్త్రమువలె) తనయందు లీనమైనజగత్తును ప్రాణికర్మవశమున సృజించుచును మఱియుం, (మూడియబడిన చిత్రవస్త్రమువలె) తనయందే అఖిలజగత్తును ప్రాణికర్మవశమున లయింపుకొను చున్నాడు. ప్ర. జగత్తుయొక్క సృష్టిలయము లెట్టివి? ఉ. రాత్రింబగట్లును సుప్తిజాగరములును * తూష్ణీంభావమనోరాజ్యములును, వీనివలె, జగత్సృష్టిలయము లంటున్నవి. ప్ర. ఈశ్వరునకు జగదుత్పత్తిత్వము, ఆరంభకత్వము చేతనా? లేక, తదాకారముగా పరిణమించుటచేతనా? ప్రథమపక్షము అద్వితీయమనకు యుక్తముగాదు. మఱియుం, ద్వితీయపక్షము, నిరవయవునకు సంభవింపదుగదా? ఉ. ఈశ్వరుడు జగత్తుయొక్క ఆవిర్భావతిరోభావశక్తి మంతు డనెడి హేతువుచేత, ఇట్టిచోద్యములం జేయందగదు. (ఈశ్వరుని యందు జగత్తువివర్తవాద రూపమున నున్నది) ఈ ఆరంభ పరిమాణ వివర్తవాదస్వరూపములను (౧౧3) శ్లోకమందు చెప్పెదము. ప్ర. ఒకడైన ఈశ్వరుడు చేతనాచేతనరూప మగు జగత్తునకు ఉపాదానకారణం చెట్లగును? ఉ. (సాలెపురుగువలె) ఒకడైన ఈశ్వరుడు అచిద్భాగాధాన్యముచేత అచేతన ఉపాదాన కారణమును, చిదాభాసరూపముచేత చేతనఉపాదానకారణ మును అయి ఉన్నాడు. మఱియుం, జీవకూటస్థులకువలెనే యీశ్వర బ్రహ్మ స్వరూపములకును (అన్నలిప్తవస్త్రమువలె) అన్యోన్య అధ్యాసముచేత నేకత్వము భ్రాంతిసిద్ధమై యున్నట్లు శ్రుతులవలన దెలియబడుచున్నది. కనుక, షడ్విధలింగ విచారణము చేసినయెడల యీశ్వర బ్రహ్మస్వరూపభేదము (జీవకూటస్థులస్వరూప భేదమువలె) ఎఱుంగవచ్చును. మఱియుం, ఈ యీశ్వరుడైన ఆనందమయమువలన జగత్తుపుట్టినక్రమము (౭౮-వ) శ్లోకమందు చెప్పబడును.

---

* తూష్ణీంభావము = మనస్సంకల్పములేమి.

అవ. పూర్వశ్లోకార్థమునే మరల రెండుశ్లోకములచే బెప్పుచున్నారు-

తద్బ్రహ్మానందమద్వంద్వ నిర్గుణం సత్యచిద్ఘనమ్,
విదిత్వాహ్యాత్మనోరూపం న బిభేతి కుతశ్చన. ౦౪

టీ. అద్వంద్వం = శీతోష్ణసుఖదుఃఖరహితంబైనట్టిదియు, నిర్గుణం = గుణరహితమైనట్టిదియు, సత్యచిద్ఘనం = సత్యజ్ఞానపరిపూర్ణత్వముగలదియు నగు, ఆత్మనః = తనయొక్క, రూపం = స్వరూపమగు, తద్బ్రహ్మానందం= ఆబ్రహ్మమనెడి ఆనందమును, విదిత్వా=ఎఱిగి, కుతశ్చన = దేనివల్లనైనను, న బిభేతిహ=భయపడడుగదా.

తా. శీతోష్ణసుఖదుఃఖములు లేనిది గనుకనే, గుణము లేనిదియు, (హాని వృద్ధులు లేనిదియు) సత్యజ్ఞానపరిపూర్ణత్వముగలదియు నగు, తనస్వరూపమైన ఆబ్రహ్మానందము నెఱింగి, దేనివల్లనైనను భయపడ డనుట.

చిన్మాత్రం సర్వగన్నిత్యం సంపూర్ణం సుఖమవ్యయమ్,
సాక్షాద్బ్రహ్మావనాన్యోస్మీత్యేవం బ్రహ్మవిదాం స్థితిః. ౦౫

టీ. చిన్మాత్రం = బోధస్వరూపంబైనట్టియు, సర్వగం = సర్వవ్యాపకమైనట్టియు, నిత్యం = సత్యంబైనట్టియు, సంపూర్ణం=అఖండమైనట్టియు, అవ్యయం=నాశరహితమైనట్టియు, సాక్షాత్ = ప్రత్యక్షముగా, బ్రహ్మైవ = బ్రహ్మమే, (అహం = నేను) నాన్యోస్మి=అన్యుండ గా నని, ఏవం=ఈప్రకారము, బ్రహ్మవిదాం= బ్రహ్మజ్ఞానులయొక్క, స్థితిః = సిద్ధాంతము.

తా. సత్యజ్ఞానానందలక్షణపరబ్రహ్మంబే, సాక్షాత్తుగా, నే ననియు అన్యుండ గా ననియు, నిట్లు, వసిష్ఠాదిబ్రహ్మజ్ఞానులయొక్క సిద్ధాంతంబనుట.

అవ. జ్ఞానికి, ప్రపంచవ్యవహార మండగా, ఆత్మసుఖం బెట్లు కలుగు నని శంకింప బెప్పుచున్నారు.—

అజ్ఞస్యదుఃఖౌఘమయం జ్ఞస్యానందమయం జగత్,
అంధం భువనమంధస్య ప్రకాశంతు సుచక్షుషః. ౦౬

టీ. అజ్ఞస్య = మూఢునకు, జగత్ = ప్రపంచము, దుఃఖౌఘమయం - దుఃఖౌఘ = దుఃఖసంఘమే, మయం = స్వరూపముగా గలది, (భవతి = అగు చున్నది) జ్ఞస్య = పండితునకు, జగత్ = ప్రపంచము, ఆనందమయం - ఆనంద = ఆనందమే, మయం = స్వరూపముగాగలది, (భవతి = అగు చున్నది) ఇందుకుదృష్టాంతముచెప్పుచున్నారు. అంధస్య = గ్రుడ్డివానికి, భువనం = లోకము, అంధం = చీకటివంటిదియగును, సుచక్షుషః = మంచి నేత్రముగలవానికి, భువనం = లోకము, ప్రకాశంతు = ప్రకాశమే, (భవతి = అగుచున్నది.)

తా. లోకము, గ్రుడ్డివానికి, చీకటినంటిదియెట్లగునో, మఱియుం ఆలోకమే, మంచినేత్రముగలవానికి ప్రకాశస్వరూపము గలది యెట్లగునో, అటువలెనే, "సర్వమ్ బ్రహ్మ"మనెడిజ్ఞానములేమిచేత మూఢునకు జగత్తు మహోదుఃఖమయం బగు ననియుం, "సర్వమ్ బ్రహ్మ"మనెడిజ్ఞానముచేత ఆజగత్తే, విద్వాంసునకు ఆనందమయ బగు ననియుం ననుట.

అవ. ఆత్మకు, బంధావస్థనుండి, మొక్షావస్థాప్రాప్తి గలుగుచుండగా, మోక్షమునకు ఉత్పత్తిప్రసంగంబగుటవలన, తద్ద్వారా, మోక్షవినాశప్రసంగమునుగలుగును. కనుక, జ్ఞానసంపాదనము నిష్ప్రయోజకంబగు ననిశంకింపగా. ఆత్మకు బంధమోక్షావస్థలు మాయాకల్పితములేగాని పారమార్థికములు గావనెడి అభిప్రాయముతో జెప్పుచున్నారు.

అనంతే చిద్ఘనానందే మయి వారాహరూపిణి,
స్థితేఽద్వితీయభావస్మిన్ తోఽబద్ధఃకశ్చముచ్యతే. ౮౩

టీ. అనంతే = అంతములేనట్టియుం, చిద్ఘనానందే-చిద్ఘన = ప్రజ్ఞాన ఘన మనెడు, ఆనందే = నిరతిశయసుఖస్వరూపంబైనట్టియుం, వారాహ రూపిణి = వరాహ దేహధారివలె దోచుచున్న, మయి = పరమేశ్వరుండనగు నాయందు, స్థితేసతి = ఉండుచుండగా, అద్వితీయభావః = అద్వైతలక్షణ

స్వభావముగలవాడు, స్యాత్=అగును. (ఇట్టగుచుండగా) కః=ఎవడు, బద్ధః=బద్ధుడు ?, కః=ఎవడు, ముచ్యతే = బంధ విముక్తుడు అగును ?, అనగా బద్ధుడును ముక్తుడును లే రనుట.

తా. సత్యజ్ఞానానంద అనంతలక్షణుండ నగు వరావారూపివలె దోచుచున్న అద్వితీయ నుహావిష్ణువగు నాయం దుండు పురుషుడు (ఘటాకాశము మహాకాశంబైనట్లు) అద్వితీయుండ నగు నేనే అగుచున్నాడు. ఇట్టగుచుండగా బద్ధుడును ముక్తుడును లేనే లే డనుట. అనగా, నిత్యముక్తుడైని ఆత్మకు, బంధమోక్షావస్థలు అవిద్యాకల్పితము లేగాని పరమార్థమును లే వని అభిప్రాయము.

అవ. ఇపుడు, సర్వదేహులస్వరూపము చిద్రూపంబగు బ్రహ్మంబే యన చెప్పుచున్నారు.—

స్వస్వరూపం చ చిన్మాత్రం సర్వదా సర్వదేహినామ్,
నైవదేహాదిసంఘాతో ఘటవద్దృశిగోచరః. ౫౫

టీ. సర్వదా = సర్వకాలసర్వావస్థలయందును, సర్వదేహినాం = సమస్త దేహధారులయొక్క, స్వస్వరూపం = తమతమస్వరూపము, చిన్మాత్రం = చిద్రూపము గలది(భవతి=అగుచున్నది) ఘటవత్=ఘటమువలె, దృశిగోచరః=కనబడెడు, దేహాదిసంఘాతః = దేహేంద్రియాదిసమూహము, నైవ=తమతమస్వరూపము కానేకాదు.

తా. సర్వకాల సర్వావస్థలయందును సర్వదేహధారులయొక్క స్వరూపము, చిద్రూపం బగు బ్రహ్మంబే యగుగాని, ఘటమువలె కనబడు చుండెడి దేహేంద్రియాదికము తమతమస్వరూము కానేకాదు. ఇట్లు తమ స్వరూపము బ్రహ్మంబై యుండగా, అందఱును అవిద్యాకార్య మగు అధ్యాసముచేత దేహేంద్రియాదిసంఘాతమే తమస్వరూపముగా భ్రమించి యున్నారని అభిప్రాయము.

అవ. ఋష్యాడు, ప్రపంచంబాతయం, నీస్వరూపంబైన బ్రహ్మంబనియే దెలిసి, స్మరింపు మని చెప్పుచున్నాడు.

స్వాత్మనోఽన్యతయాభాతం చరాచరమిదం జగత్,
స్వాత్మమాత్రతయా బుధ్వా తదస్మీతి విభావయ. ౫౫

టీ. స్వాత్మనః = ఆత్మయగునీకంటె, అన్యతయా = అన్యముగాను, భాతం=తోచుచున్న, చరాచరం=జంగమస్థావరరూపంబగు, ఇదం జగత్ = ఈప్రపంచమును, స్వాత్మమాత్రయా=ఆత్మ యగు నీస్వరూపమాత్రముగా, బుధ్వా = తెలిసి, తదస్మీతి = ఆజీవుగంతయు ఆత్మ యగు నేనే యైతి నని, విభావయ = భావింపుము.

తా. సర్వజగమును ఆత్మ యగు నీవే యని తెలిసి స్మరింపు మనుట.

అవ. ఇపుడు, సర్వము బ్రహ్మంబే యని చెప్పుచున్నారు.

స్వస్వరూపం స్వయం భుక్తే నాస్తిభోజ్యంపృథక్కృతః,
అస్తిచేదస్తితారూపం బ్రహ్మైవాస్తిత్వలక్షణమ్. ౫౬

టీ. పృథక్కృతః=తనస్వరూపముకంటెఅన్యముగా, భోజ్యం=భుజింప దగిన పదార్థము, నాస్తి = లేదు, (అతః = అందువలన) స్వస్వరూపం = తనస్వరూపమును, స్వయం = తాను, భుక్తే = భక్షింపుచున్నాడు, అస్తిచేత్ = తనకంటె అన్యముగా ఆభోజనపదార్థమున్నదగుటిచేని, అస్తితా రూపం = ఉన్నది యనెడు సచ్ఛబ్దార్థంబైన ఆభోజ్యపదార్థస్వరూపము, అస్తిత్వలక్షణం = సచ్ఛబ్దార్థలక్షణముగల, బ్రహ్మైవ = బ్రహ్మంబే, (భవతి= అగుచున్నది.)

తా. సర్వజగములును ఆత్మస్వరూపంబే గనుక, తనకంటె అన్యముగ, భుజింపదగినపదార్థము లేనందున, తనస్వరూపమును తానే భక్షింపుచున్నాడు. మఱియు, తనస్వరూపముకంటె అన్యముగా, ఆభోజనద్రవ్యమున్నదంటి వేని, ఉన్నదనెడు సచ్ఛబ్దార్థముగల ఆద్రవ్యము, సల్లక్షణముగల బ్రహ్మంబే యగు ననుట.

అవ. ఇప్పుడు, బ్రహ్మజ్ఞాని, ప్రపంచమునుజూచెడి తెఱం గెఱిఁగించు చున్నారు.—

బ్రహ్మవిజ్ఞానసంపన్నః ప్రతీతమఖిలం జగత్,
పశ్యన్నపిసదాన్యైవ పశ్యతిస్వాత్మనః పృథక్. 82

టీ. బ్రహ్మవిజ్ఞానసంపన్నః - బ్రహ్మ విజ్ఞాన = బ్రహ్మానుభవజ్ఞాన మనెడు, సంపన్నః = సంపదగలవాడు, ప్రతీతం=తోచుచుండెడి, అఖిలం = సకలమైన, జగత్ = ప్రపంచమును, సదా = ఎల్లపుడు, పశ్యన్నపి = చూచుచున్నవాడైనను, స్వాత్మనః=తనస్వరూపముకంటె, పృథక్ =అన్యముగాను, నైవపశ్యతి= చూడనేచూడడు.

తా. బ్రహ్మవిజ్ఞాన మనెడి సంపదగలవాడు, ఈతోచుచుండెడు జగత్తును సర్వదాచూచుచున్నను, తనస్వరూపముకంటె అన్యముగా చూడనే చూడడనుట. అనగా, సముద్రమందుండు నీటిబుగ్గలను తత్కారణమగుజల మునుగా జూచునని యభిప్రాయము.

అవ. ఈ పైజెప్పబడిన ఆత్మబ్రహ్మైక్యజ్ఞానఫలమును జెప్పుచున్నారు.—

మత్స్వరూపపరిజ్ఞానా త్కర్మభిర్నసబధ్యతే,
యశ్శరీరేంద్రియాదిభ్యో విహీనం సర్వసాక్షిణమ్. 83

టీ. యః = ఏపురుషుడు, శరీరేంద్రియాదిభ్యః = దేహేంద్రియాదులవలన, విహీనం = విడువబడినట్టియు, అనగా దేహేంద్రియాదులు లేని వాడనుట. సర్వసాక్షిణం=సకలప్రపంచమునకుసాక్షియైనట్టి ప్రత్యగాత్మయైనను (జానాతి=ఎఱుంగుచున్నాడో) సః = వాడు, మత్స్వరూపపరిజ్ఞానాత్ . మత్స్వరూప = నాస్వరూపమును, పరిజ్ఞానాత్ = ఎఱింగినందువలన, కర్మాభిః = పుణ్యపాపకర్మములచేత, నబధ్యతే = బంధింపబడడు.

తా. దేహేంద్రియాదులు లేనట్టి ప్రత్యగాత్మయైనతనను ఏపురుషుడెఱుగుచున్నాడో, వాడు, నాస్వరూపము నెఱిఁగినవాడగుటవలన పుణ్య

పాపకర్మములచేత బద్ధుడుగాడనుట. అనగా, ప్రత్యగాత్మయే బ్రహ్మంబని యభిప్రాయము.

అవ. ఇపుడు జ్ఞానిని రెండుశ్లోకములచేత స్తుతించుచున్నారు.

పరమార్థైకవిజ్ఞానం సుఖాత్మానం స్వయం ప్రభమ్,
స్వస్వరూపతయాసర్వం వేదస్వానుభవేన యః. ౨౯

టీ. యః = ఏపురుషుడు, పరమార్థైకవిజ్ఞానం = సత్యమై యొక్కటియై విజ్ఞానరూపుండైన, సుఖాత్మానం = ఆనందస్వరూపుడై, స్వయంప్రభం = తనంతటతానే ప్రకాశించుచున్నట్టి, సర్వం = విశ్వరూపుండగు పరమేశ్వరుని, స్వానుభవేన = తనఅనుభవముచేత, స్వస్వరూపతయా = తనస్వరూపముగా, వేద = ఎఱుంగుచున్నాడో.

తా. ఏపురుషుడు, పూర్వోక్తపరమేశ్వరుని తనస్వరూపముగా నెఱుగుచున్నాడో,

సధీరస్స తు విజ్ఞేయః సవీవ పురుషోత్తమః,
సవీవ హేతుస్సర్వేషాం సోఽహం తత్త్వం బుభో భవ.

టీ. హేబుభో, ఓయిబుభుమహర్షి, సః = వాడు, ధీరః = విద్వాంసుడును, సతు = వాడే, విజ్ఞేయః = ముముక్షువులచే నెఱుగదగిన పరమేశ్వరుడును, సవీవ = వాడే, పురుషోత్తమః = పరమపురుషుడును, సవీవ = వాడే, సర్వేషాం = బ్రహ్మరుద్రాది దేవతలకు, హేతుః = మూలకారణుండును, సోఽహం = వాడే నేను, తత్ =ఆపరబ్రహ్మమే, త్వం = నీవు, భవ= అగుము.

తా. ఓయిబుభుమహర్షి, వాడే విద్వాంసుండును, వాడే పరమేశ్వరుడును, వాడే పురుషోత్తమడును, వాడే పరబ్రహ్మమును, వాడే నేను, కనుక, నీవు ఆ బ్రహ్మం బగు మనుట.

అవ. ఇపుడు, జ్ఞానికి ప్రపంచానుభవము లే దని చెప్పుచున్నారు.

అతఃప్రపంచానుభవస్యదానహి స్వరూపబోధానుభవస్యదాఖలు,
ఇతిప్రపళ్యక పరిపూర్ణవేదనో నబంధముక్తో నచబద్ధవీవతు. 118

టీ. అతఃశ = అట్టి బ్రహ్మానుభవముగల కారణముచేత, ప్రపంచానుభవఃశ ప్రపంచమునొక్కయనుభవము, నదా = ఎల్లపుడును, నహిశ లేదేను, స్వరూప బోధానుభవఃశ-స్వరూపబోధశ బ్రహ్మబోధయొక్క, అనుభవఃశ అపరోక్షత్వము, నదాఖలుశ ఎల్లపుడు నున్నది. ఇతిశ ఈపైచెప్పిన ప్రకారము, పళ్యక్‌శ సర్వము బ్రహ్మమే యని చూచుచున్న, పరిపూర్ణవేదనఃశ అఖండబోధగలవాడు, బంధ ముక్తఃశ బంధమువలన విడువబడినవాడును, నశ కాదు, బద్ధవీవతు = బంధింప బడినవాడును, న = కాదు.

తా. అట్టి బ్రహ్మానుభవంబుగల్గిన హేతువుచేత జ్ఞానికి, నదా బ్రహ్మను భవబోధయే యుండుగాని ప్రపంచానుభవంబు లేదు. ఈ పైచెప్పిన చొప్పున సర్వము బ్రహ్మం బని చూచుచున్నవాడు బంధముననుండి విడువబడినవాడును కాడు; మఱియు, బంధింపబడినవాడునుం గా డనుట. అనగా, ఆత్మకు బంధ మోక్షావస్థలు, అవిద్యాకల్పితంబులేగాని పరమార్థమందు లేవనియభిప్రాయము, ప్ర. ఆత్మకు బంధమోక్షావస్థలులేవా? ఉ. యోచించినయెడలలేవు. ప్ర. ఆయోచనంబెద్ది? ఉ. ఆత్మకు, * అవస్థావత్త్వంబు † నిర్నిమిత్తమువలన వచ్చెనా? లేక, ‡ సనిమిత్తంబువలన వచ్చెనా? అని యోచించవలెను. ప్ర. నిర్నిమిత్తమువలన వచ్చె నని చెప్పదమా? ఉ. అట్లు చెప్పందగదు. ప్ర. ఏమి? ఉ. ఇపుడు నీవు వేదాంతశ్రవణాదులచేత జ్ఞానము సంపాదించుకొని, మోక్ష ప్రాప్తుండవైనను, పూర్వము నిర్నిమిత్తమువలన నీకెట్లు బంధము సంప్రాప్త మాయెనో అట్టువలెనే, యిపుడును, మరల నీకు నిర్నిమిత్తమువల్లనే బంధము,

---

* అవస్థావత్త్వంబు = అవస్థలంగల్గియుండుట. † నిర్నిమిత్తము = కారణములేమి. ‡ సనిమిత్తము = నిమిత్తముతో గూడుకొనుట.

సంప్రాప్త మగును. కనుక ఈ అర్థంబు మోక్షవినాశ ప్రసంగమగుటవలన అట్లు చెప్పందగదు. ప్ర. ఆత్మకు, సనిమిత్తమువల్లనే బంధమువచ్చెనని యైనం జెప్పం దగదా? ఉ. తగదు. ప్ర. అది యేమి? ఉ. ఆత్మను, అవస్థావంతునిగా, జేసిన ఆ నిమిత్తము (కలువకు * నీలాదిస్వరూపమువలె) ఆత్మకు స్వరూపమైయుండ వలెను. అట్లున్నయెడల, అట్టిబంధనిమిత్తము నశించునట్లు ప్రయత్నము జేయగా ఆత్మయగు తానే అభావమగుచున్నాడు. గనుక, అట్లును చెప్పందగదు. ప్ర. ఆత్మకు బంధమును కలుగజేసెడి నిమిత్తము, ఆత్మకంటె అన్యముగనుండునదియై బ్రహ్మజ్ఞానముచేత నివర్తింపబడునదిగాని కాగూడదా? ఉ. సరి, అసంగుడైన ఆత్మను అవస్థావంతునిగా భ్రమింపజేసి జ్ఞానముచేత నివర్తింపబడునదియే (అవిద్య) అనంబరగు. కనుక, మిథ్యారూపమైన అట్టి అవిద్యయొక్క కార్యము లగు నేయవస్థలచేతను ఆత్మకు లేశమైనను సంబంధము లేదు. ఇదియే అద్వైత వాదియగు మా వరాహభగవంతునియొక్క సిద్ధాంతమై యున్నది. మఱియం, నీ అర్థంబంతయం ఉత్తరమీమాంసా శాస్త్రారంభమందు వేదవ్యాసులచేత సూ. "అథాఽతో బ్రహ్మజిజ్ఞాసా" అనెడిసూత్రమందు దెలుపబడియున్నది. మఱియం, నిత్యముక్తస్వరూపుడైన ఆత్మకు బంధాద్యవస్థలను జెప్పి, ఆత్మబ్రహ్మైక్యజ్ఞాన మును విఘ్ననుచేసెడివారలు, ఆత్మహత్యాదోషమును బొందుదురనియం, అట్టి వారలు, సర్వశాస్త్రజ్ఞులైనను మూర్ఖులవలెనే విదువదగిన వార లనియం, ఇట్లు శ్రీశంకర భగవత్పాదాచార్యులవారిచేత, శ్రీ భగవద్గీతాశాస్త్రమాయొక్క (13) వ అధ్యాయములో, శ్లో. క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత. అనెడి శ్లోకమందు పై జెప్పిన అర్థంబంతయం జెప్పబడియున్నది. మరియం, ఆత్మకు, బంధమోక్షావస్థలు రెండును నేకకాలమందు వచ్చెనా? లేక భిన్నకాలములందు వచ్చెనా? అనియం యోచించవలెను. ప్ర. ఏకకాల మందు వచ్చె నని చెప్పదగదా? ఉ. (స్థితిగతివలె) విరుద్ధములగు రెండైన బంధమోక్షావస్థలు, ఏకకాలమందు వచ్చి నని చెప్పదగదు. ప్ర. అయితే,

---

* నీలాదులు = నలుపు మొదలగు ఆకారములు.

భిన్నకాలములయందు వచ్చె నని యైనం జెప్పదగదా? ఉ. ఇట్లు చెప్పనేరదు; బంధావస్థయు పూర్వము కల్పించవలెను. మరియం, నీ బంధావస్థ, [1](అనాది) అనియం, [2] (అంత్యవతి) అవియం గల్పింపబడవలెను. ఇట్లు కల్పింపబడుట సర్వప్రమాణ విరుద్ధమగుచున్నది. మఱియం, మోక్షావస్థ, రెండవదిగా, వెనుక కల్పింపబడినదై, అదియం [3] (ఆదిమతి) అనియం, 8 (అనంత) అనియం గల్పింపబడవలెను. ఇట్లు కల్పించుటయు, సర్వప్రమాణ విరుద్ధమగును. ప్ర. అట్లు కల్పించుట ప్రమాణవిరోధం బేమి? ఉ. ఆద్యంతములలో నొకటి కల్గియండి మఱియొకటి లేకపోవుట సర్వప్రమాణవిరుద్ధ మగును. మఱియం, అట్టి పదార్థము లోకమం దెక్కడను గానము. కనుక, ఆత్మ, అపర్యవసానమనునది, యుక్తిసిద్ధమైన న్యాయముచేతను నిరూపించుటకు శక్యము గాదు. మఱియం, నొకయవస్థయండి మఱియొకయవస్థను బొందెడి ఆత్మకు, నిత్యత్వము సంపాదించుటకు, శ్రుతిశతములకైనను శక్యము గాదు. మఱియు, (ఆత్మ) ఆకాశమువలెనే, 5 నిరవయవుడై యుండునాడు. ఇట్టి ఆత్మకు ఏ యవస్థనుం జెప్పుట యుంచితముగాదు. కనుక, నీవైచెప్పిన చొప్పున మూఢులైన ద్వైతవాదులకు బహువిధదోషములు సంప్రాప్తము లగును. అద్వైతవాది యగు మా వరాహభగవంతునిచేత పరిహరింపబడిన అట్టిదోషం బొకటియుండలేదు. కనుకనే, నిత్యముక్తుడైన ఆత్మకు బంధమోక్షావస్థలు మాయాకల్పితము లని చెప్పెను. మఱియం, ఆత్మకు, బంధాద్యవస్థలం జెప్పెడివిషయమై "నని రోధా నచోత్పత్తిర్న బద్ధో న చ సాధకః, నముముక్షుర్నవైముక్త ఇత్యేషా పరమార్థతా" ఇత్యాదిశ్రుతులు మిగులకోపించుకొనుచున్నవి. కనుక, అద్వైతము, శ్రుతిప్రమాణ న్యాయసిద్ధాంతమై విద్వదనుభవసిద్ధమై వసిష్ఠాది

---

1 అనాది = మొదలులేనిది. 2 అంత్యవతి = అంత్యము గలది. 3 ఆదిమతి = మొదలు గలది. 4 అనంత = అంత్యము లేనిది. 5 నిరవయవుడు = అవయవములు లేనివాడు.

ఋషిచుతమై యున్నది. ఇట్లుండగా, అద్వైతవాదమందు బంధమోక్షము లెవరికనియం, సుఖదుఃఖాదిదేహధర్మములంగల ఆత్మకు బ్రహ్మత్వం బెట్లుక్ లుగు ననియం గిట్లు చెప్పుచు శ్రేయోమార్గ విఘ్నకర్తలై నిందించువారలకు స్వయం కృతాపరాధ మహాదోషమువలన రౌరవాది మహానరకములును పశ్వాది హీనజన్మప్రాప్తియం గలుగునని తెలియవలెను. ఇట్లు శాస్త్రము చెప్పుచున్నది.

అవ. బ్రహ్మదేవుండు దక్షిణామూర్తిస్వాములవారిని అడుగుచున్నాడు.

అథ కిం ప్రోక్తవాన్ స్వామిన్ భగవాన్ బుధవే విభో,
తదూబ్రూహియేనతత్త్వార్థనిశ్చయో మే భవిష్యతి. ౫౭

టీ. హేవిభో = వ్యాపకస్వరూపుడవైన, హేస్వామిన్ = ఓదక్షిణామూర్తిస్వామీ, అథ = అనంతరమందు, భగవాన్ = వరాహమూర్తివలె దోచెను విష్ణుదేవుడు, బుధవే = బుధుమహర్షికొఱకు, కింప్రోక్తవాన్ = ఏమి చెప్పెనో, తత్ = ఆయభిప్రాయమును, బ్రూహి = చెప్పుము, యేన = ఏజ్ఞానముచేతను, మే=నాకు, తత్త్వార్థనిశ్చయః - తత్త్వార్థ = బ్రహ్మస్వరూప భావమునొక్క, నిశ్చయః = నమ్మకము, భవిష్యతి = కాగలదో.

తా. ఓసర్వవ్యాపకుడవగు దక్షిణామూర్తిస్వామీ! అనంతరమున, భగవంతుండగు వరాహమూర్తి, బుధుమహర్షికొఱకు నేమిచెప్పెనో, ఆ యభిప్రాయమును నాకు జెప్పుము. ఏజ్ఞానముచేత నాకు బ్రహ్మస్వరూప నిశ్చయము గాగలదో, అని బ్రహ్మదేవునిప్రశ్నము.

శ్రీగురుమూర్తిః—

యథాపునశ్చప్రోవాచ పితా తే పద్మసంభవ,
తథా బ్రవీమి తత్త్వార్థం భవమోక్షైకకారణమ్. ౫౩

టీ. హేపద్మసంభవ = ఓయిబ్రహ్మదేవుడా, తే=నీయొక్క, పితా = తండ్రియగు వరాహమూర్తివలె నుండు భగవంతుండగు విష్ణుదేవుడు, పున:

తిరుగా, యథా=ఏప్రకారము, ప్రోవాచ = చెప్పెనో, తథా = ఆప్రకారము, భవమోక్షైకకారణం - భవ = సంసారమును, మోక్ష = విడుచుటకు, ఏక = ముఖ్యమైన, కారణం = హేతువగు, తత్త్వార్థం=బ్రహ్మజ్ఞానమును, బ్రవీమి = చెప్పుచున్నాను.

తా. ఓయి బ్రహ్మదేవుడా! వరాహమూర్తివలె కనబడుచున్న నీతండ్రి యగు విష్ణుదేవుడు, తిరుగా, ఏప్రకారము బుభువుకొఱకు చెప్పెనో, ఆ ప్రకారమే, సంసారమోక్షమునకు ముఖ్యకారణం బగు బ్రహ్మరూపమును జెప్పుచున్నా నని దక్షిణామూర్తిగురువు లానతిచ్చిరి.

అవ. ముఖ్యాధికారికి వేదాంతశ్రవణమాత్రముచేత, జ్ఞానముద్వారా బ్రహ్మప్రాప్తి యగు నని చెప్పి, మందమధ్యమాధికారులకు నిర్గుణ బ్రహ్మోపాసనచేత బ్రహ్మప్రాప్తి యగు నని అయిదుశ్లోకములచే జెప్పుచున్నారు.

శ్రీభగవాన్.—

స్వస్వరూపానుసంధానాన్నృత్యంతం సర్వసాక్షిణమ్,
మహూర్తంచింతయే న్మాంయస్సర్వబంధైఃప్రముచ్యతే.

టీ. స్వస్వరూపానుసంధానాత్-స్వస్వరూప=తనస్వరూపమునెుక్క, అనుసంధానాత్ = అనుసంధానమువలన, నృత్యంతం=క్రీడించుచున్నట్టియు, సర్వసాక్షిణం- సర్వ = సమస్తమునకు, సాక్షిణం = సాక్షిభూతుడయినట్టియు, మాం = పరమేశ్వరుండగు నన్ను, మహూర్తం = రెండుగడియలకాలము; యఃస = ఏమనుష్యుడు, చింతయేత్ = ధ్యానించునో, సః = వాడు, సర్వ బంధైఃస, సర్వ = సకలంబులైన, బంధైఃస = అవిద్యోపాధులచేతను, ప్రముచ్యతే = విడువబడుచున్నాడు.

తా. తనస్వరూపానుసంధానమువలన క్రీడించుచున్నట్టియు, సర్వసాక్షియైనట్టియు పరమేశ్వరుండ నగునన్ను, ఏమనుష్యుడు రెండుగడియల కాలము ధ్యానము చేయించున్నాడో, వాడు, సమస్తములగు అవిద్యోపాధుల చేతను, నిశ్శేషముగా విడువబడుచున్నా డనుట.

అవ. ధ్యానించుక్రమమును జెప్పుచున్నారు.

సర్వభూతాంతరస్థాయ నిత్యముక్తచిదాత్మనే,
ప్రత్యక్చైతన్యరూపాయ మహ్యమేవ నమోనమః.౫౫

టీ. సర్వభూతాంతరస్థాయ - సర్వభూత = బ్రహ్మాదిస్తంబపర్యంతం బుండు సకలభూతములయొక్క, అంతరస్థాయ = లోగానున్నట్టియుం, నిత్యముక్తచిదాత్మనే-నిత్య = సర్వకాల సర్వావస్థలయందును, ముక్త = విడువబడిన (అవిద్యాసంబంధములేని) చిదాత్మనే = చిద్రూపుండైనట్టిచుం, ప్రత్యక్చైతన్యరూపాయ = ప్రత్యగాత్మ స్వరూపుండ నగు, మహ్యమేవ = నాకొఱకే, నమోనమః = నమస్కారము నమస్కారమగుగాక.

తా. బ్రహ్మాదిస్తంబపర్యంత మందు భూతములయొక్క యంతరమందునట్టియు, నిత్యముక్తప్రజ్ఞాస్వరూపుం డైనట్టియుం ప్రత్యగ్భ్రహ్మంబగు నాకొఱకే నమస్కారు బగుగాక యనుట.

త్వంవాహమస్మి భగవో దేవతేహంత్వమస్యపి,
తుభ్యం మహ్యంసనంతాయ మహ్యంతుభ్యంచిదాత్మనే.౫౬

టీ. హేభగవోదేవతే = ఓభగవత్స్వరూపుండవగు పరమేశ్వరుడా, త్వంవా = నీవే, అహం=నేను, అస్మి = అయితిని, అహమసి=నేనును, త్వమసి= నీవైతిని, (అతః) = ఇందువలన, అనంతాయ = పరిపూర్ణుండవగు, తుభ్యం మహ్యం = నీవైననాకొఱకును, చిదాత్మనే = చిన్మాత్రస్వరూపుండనగు, మహ్యంతుభ్యం = నేనైన నీకొఱకును, నమోనమః = నమస్కారము నమస్కారమగుగాక.

తా. ఓపరమేశ్వరుడా, నీవే నేనైతిని. నేనును నీవే అయితిని. కనుక, పరిపూర్ణుండవగు, నీవైన నాకొఱకును, చిన్మాత్ర స్వరూపుండనగు, నేనైన నీకొఱకును, నమస్కారము నమస్కారమగుగాక యనుట.

నమోమహ్యం పరేశాయనమస్తుభ్యం శివాయచ,
కింకరోమి క్వగచ్ఛామి కిం గృహ్ణామి త్యజామి కిమ్. ౫౭

యన్మయావూరితం విశ్వం మహాకల్పాంబునాయథా,
అంతస్సంగంబహిస్సంగమాత్మసంగం చ యస్త్యజేత్. 8౫-

టీ. పరేశాయ = పరమేశ్వరుండనగు, మహ్యం = నాకొఱకు, నమః= నమస్కారము, అస్తు = అగుగాక, శివాయచ = శోభాయమానస్వరూపుండ వగు, తుభ్యంచ = నీకొఱకును, నమః = నమస్కారము, అస్తు = అగుగాక, యన్మయా = యేపరబ్రహ్మంబగు నాచేతను, మహాకల్పాంబునాయథా-మహా కల్ప = ప్రళయకాలమునందు, అంబునా యథా=సముద్రోదకముచేతవలెను, విశ్వం = జగంబంతయు, పూరితం = నిండింపబడెనో, సోహం = ఆ నేను, కింక రోమి = ఏమిచేసెదను. క్వగచ్ఛామి = ఎక్కడికి పోయెదను, కింగృహ్ణామి = ఏమిగ్రహించెదను, కింత్యజామి = ఏమివిడిచెదను, ఇతి = అని ఈప్రకారము తనస్వరూపధ్యానమువలన, యః=ఏపురుషుడు, అంతస్సంగం = అంతరములగు కామక్రోధాదిసంగమును, బహిస్సంగం = బాహ్యములగు పుత్రభార్యాదిసంగ మును,ఆత్మసంగంచ = నేను మనుష్యుండ ననెడి ఆత్మసంగమునున్ను, త్యజేత్ = విడుచునో.

తా. పరమేశ్వరుండనగు నాకొఱకు నమస్కారంబుగాక. శివస్వరూ పుండవగు నీకొఱకును, నమస్కారంబగుగాక. ఏపరబ్రహ్మంబగు నాచేతను ప్రళయకాల మహాసముద్రోదకముచేతనువలె నీసకలజగత్తు నిండింపబడెనో, అట్టినేను, దేనిని చేసెదను, ఎక్కడికి పోయెదను, దేనిని గ్రహించెదను, దేనిని విడిచెదను. అని యీప్రకారముగా తన స్వరూపధ్యానమువలన, ఏపురుషుడు, అంతరములగు కామక్రోధాదులనున్నూ బాహ్యములగు భార్యాపుత్రాదుల యందు ప్రీతినిన్ని, నేను మనుష్యుండ ననెడి లోకవ్యవహారమును, విడుచునో.

అవ. ధ్యానఫలము చెప్పుచున్నారు.—

సర్వసంగనివృత్తాత్మా సమామేతి న సంశయః,
యత్సర్వసంగనిర్ముక్తః పరిపూర్ణోభవేత్స్వయమ్. 8౬-

టీ. సర్వసంగనివృత్తాత్మా, సర్వసంగ = అన్నిసంగములచేతను, నివృత్త= విడువబడిన, ఆత్మా = మనస్సుగల, సః = వాడు, మాం = పరమేశ్వరుండనగు నన్ను, ఏతి = పొందుచున్నాడు, సంశయః = సందేహము, న = లేదు, యత్సర్వసంగనిర్ముక్తః, యత్సర్వసంగ = ఏసర్వసంగములచేతను, నిర్ముక్తః= విడువబడినవాడు, యః = ఎవడో, సః = వాడు, స్వయం = తానే, పరిపూర్ణః = అఖండసచ్చిదానంద స్వరూపుడు, భవేత్ = అగును.

తా. పూర్వోక్తబ్రహ్మధ్యానమువలన సర్వసంగములచేత విడువబడిన మనస్సుగలవాడు, క్రమముగ జ్ఞానముద్వారా, పరమేశ్వరుండ నగునన్ను, పొందుచున్నాడు. ఎవ్వడు, సర్వసంగములచేతను విడువబడుచున్నాడో, వాడు తానే, అఖండసచ్చిదానంద స్వరూపు డగుచున్నాడు.

ప్రశ్న. అయితే, భ్రమనిమిత్తంబగు మనోచింతనరూపమైన బ్రహ్మధ్యానమువలన బ్రహ్మప్రాప్తి గలుగునా? ఉత్తరము. సంవాదిభ్రమ యనియు, విసంవాదిభ్రమ యనియు, భ్రమ ద్వివిధంబై యున్నది. ఈ ద్వివిధస్వారూపమును జెప్పెదను. ఒక అంతర్గృహమునందుండు దీపముయొక్కకాంతి, బహిర్ద్వారమందు బడినదై, దూరముననుండి జూచువానికి రత్నమువలెనే దోచుచుండును. మరియొక అంతర్గృహమందుండు రత్నముయొక్కకాంతి, బహిర్ద్వారమందుబడి, దూరమునసుండి జూచువానికి, అదియుం రత్నమువలెనే దోచుచుండెను. రత్నముగాని ప్రభలయందు రత్నంబనెడి జ్ఞానోదయము ఇరువురకును భ్రాంతి నిమిత్తమేయగును. అయినను, రత్నప్రభను రత్నమని భ్రమించిన ఋద్ధిగలవానిచేత, తత్ప్రభద్వారా, రత్నముపొందబడుచున్నది. కనుక, నిది సంవాదిభ్రమయనియు, దీపప్రభద్వారా అట్టు రత్నము లభ్యపడనందున, అది, విసంవాదిభ్రమ యనియు జెప్పంబడును.

మఱియు, గోదావరీతీర్థము విశుద్ధిహేతువని, ఆగమసిద్ధమై యున్నది. అట్టి గోదావరీతీర్థమును గంగాతీర్థం బని తలచి, ప్రోక్షించుకొని, గంగాతీర్థ

ప్రోక్షణఫలం బగు విశుద్ధిని బొందుచున్నాడు. మఱియు, జ్వరముచే నన్ని పాత ప్రాప్తుడైనపురుషుఁడు, నారాయణస్మరణము తనకు, స్వర్గసాధనమనెడి జ్ఞానములేనివాడైనను, సాధారణపురుషునిగా వైద్యాదులనువలె, స్మరించుచు మృతుఁడై, శ్లో. "హరిర్హరతిపాపాని దుష్టచిత్తైరపి స్మృతః, అనిచ్ఛయాపి సంస్పృష్టో దహత్యేవ హిపావకః" అను పురాణముచొప్పున స్వర్గమునుబొందుచున్నాఁడు. మఱియు, అజామిళుఁడు తన పుత్రుని "నారాయణ" యని బిలుచుచు, మృతుఁడై వైష్ణవదేహియై, క్రమమున, ముక్తినిబొందినట్లు. శ్లో. "ఆక్రుశ్యపుత్ర మమఘవాన్యదజామిళోపి నారాయణేతి మ్రియమాణ ఉవైతి ముక్తిమ్." అను పురాణవచనములచే వినబడుచున్నది. ఇట్లు సంవాదిభ్రమలు ప్రత్యక్ష అనుమానశాస్త్రములచేత లక్షోపలక్షలున్నవి. కనుక, సంవాదిభ్రమ, ఫలకారి యని తెలియతగినది. ఇట్లుగాని పక్షమున, పంచాగ్నివిద్యయందు, శ్రు. "యోషావావ గౌతమాగ్నిః-పురుషోవావ గౌతమాగ్నిః-పృథివీవావ గౌతమాగ్నిః, పర్జన్యోవావ గౌతమాగ్ని రసోవావలోకో గౌతమాగ్నిః" ఇత్యాది వాక్యములచేత, స్త్రీపురుష పృథివీపర్జన్యద్యులోకములను అగ్నిత్వముగా, ఉపాసించుట, బ్రహ్మలోకప్రాప్తి ఫలకం బని చెప్పబడినది వ్యర్థమగును.

మఱియు శ్రు. మనో బ్రహ్మోత్యుపాసీత-ఆదిత్యోబ్రహ్మోత్యుపాసీత. ఇత్యాదివాక్యములచే మనస్సును, సూర్యుని బ్రహ్మ మని యుపాసింపు మని చెప్పబడిన అర్థము వ్యర్థమగును. కనుక, సంవాదిభ్రమ, యథార్థవస్తు విషయిక జ్ఞానముగలది గాకపోయినను, యథార్థవస్తు విషయఫలము నెట్టిచ్చుచున్నదో, అట్లు, బ్రహ్మస్వరూపంబగు నుపాసనయు, ముక్తిఫలము నిచ్చును. బ్రహ్మము నే నని", * అపరోక్షముగా నెఱుంగనందున, వేదాంతములవలన మొదట నప రోక్షముగా అఖండైక రసస్వరూపంబైన, బ్రహ్మతత్వము నెఱింగి, "అదినే నైతిని" అని, ఉపాసించుచున్నాఁడు. కనుక, బ్రహ్మము నెఱిగిన పక్షమున

* అపరోక్షము = ప్రత్యక్షమైనది.

ఉపాసనతో పని లే దనియం, ఎఱుగనిపక్షమున ఉపాసన, లభింపబడ దనియం, శంకింపందగదు. ప్ర. పరోక్షబ్రహ్మజ్ఞానం బెట్టిది? ఉ. బుద్ధ్యాదిసాక్షియైన ఆనందాత్మను, విషయీకరింపక, సత్యజ్ఞానానందాది వాక్యములవలన సామాన్యముగా, చతుర్భుజత్వాది విష్ణుస్వరూపమును, వైష్ణవ శాస్త్రమువలన నెఱింగి నట్లు, బ్రహ్మంబు సచ్చిదానంద స్వరూప మని యెఱుంగుటయే ఈ ఉపాసన యందు పరోక్షజ్ఞాన మని చెప్పబడును. ప్ర. విష్ణ్వాదిమూర్తులయొక్క చతుర్భుజత్వాది ప్రతీతికి, పరోక్షజ్ఞానత్వం బెట్లు? ఉ. చతుర్భుజత్వాదిప్రతీతి కల్పితమన్నను పురుషుడు ఉపాసనాకాలమున ఉపాసింపబడెడి విష్ణువును, నేత్రములచే విషయీకరింపనందున, పరోక్షజ్ఞాని అనియే చెప్పఁబడును. ప్ర. ఉపాసకుఁడు విష్ణ్వాదిమూర్తిని నేత్రములచే విషయీకరింపనందున, చతుర్భుజత్వాదిజ్ఞానము భ్రాంతి యగునా? ఉ. లోకమందు పరోక్షజ్ఞానము, విపరీతమగు అసత్యత్వముగలదిమాత్రమే యగునుగాని, భ్రాంతిజ్ఞానత్వమందు కారణముగాదు. ఇక్కడనో, ప్రమాణభూతశాస్త్రముచేతనే, యథార్థభూతమైన విష్ణ్వాదిమూర్తిస్వరూపము తెలియబడుచున్నందున, భ్రాంతిగాదు. ప్ర. శాస్త్రజన్యంబగు సచ్చిదానందభావముచే విషయీకరింపబడిన బ్రహ్మస్వరూపజ్ఞానమునకు పరోక్షత్వం బెట్లు? ఉ. శ్రు. సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ నిత్యశుద్ధో బుద్ధస్వతోవ్యక్తో నిరంజనస్సర్వదం సర్వంసత్సదితి, చిద్ఘనం సర్వం ప్రకాశతే. ఇత్యాదిశాస్త్రమువలన, బ్రహ్మము సచ్చిదానందస్వరూప మని తెలియబడినను, అట్టిబ్రహ్మము బుద్ధ్యాదులకు సాక్షి యగు, ప్రత్యగాత్మయైన నేనని, ప్రత్యక్షముగా నెఱుంగనందున, పరోక్షజ్ఞానియేగాని, అపరోక్షజ్ఞాని గాదు. ప్ర. దేహేంద్రియాద్యపరోక్షద్వైతభ్రాంతి యుండగా, * పరోక్ష బ్రహ్మజ్ఞాన ముదయింపదే? ఉ. అపరోక్షమున నుండు, శిలాప్రతిమాదిద్వైతబుద్ధి, పరోక్షమున నుండు శివవిష్ణ్వాది దేవతాబుద్ధిని, పోగొట్టుటలేనందున,

* పరోక్షము=ప్రత్యక్షముగానిది.

అపరోక్షంబైన దేహేంద్రియాది ద్వైతభ్రమము, పరోక్ష బ్రహ్మజ్ఞానమునకు విరోధిగాదు. కనుక, శ్రద్ధావంతునకు, ఒకానొక గురూపదేశమాత్రముచేతనే, పరోక్ష బ్రహ్మజ్ఞాన ముదయించును. ప్ర. ఉపదేశమాత్రమున, అపరోక్ష బ్రహ్మజ్ఞాన ముదయింపదా? ఉ. అశ్రద్ధనే, ప్రతిబంధకముగా గల్గి పరోక్ష జ్ఞానము, శ్రద్ధచే ఉదయించినట్లు, ఆవిచారణనే, ప్రతిబంధముగాగల అపరోక్ష బ్రహ్మవిజ్ఞానము, విచారణనువిడచి ఉదయింపదు. కనుక, బ్రహ్మవిచారణము అవశ్యము చేయతగినది. ✓

ప్ర. తత్త్వపదార్థములైన, బ్రహ్మకూటస్థులను, లెస్సగా విచారించినను, వాక్యార్థంబైన బ్రహ్మైక్యత్వంబగు, ఆపరోక్షజ్ఞాన ముదయించని పక్షమున, నేమిచేయదగినదో? ఉ. మాటిమాటికి విచారణంబే చేయవగినదిగాని, అపరోక్ష బ్రహ్మజ్ఞాన హేతువు అన్యంబగు నెద్దియుం లేదు. ప్ర. మాటిమాటికి విచారించినను, ఈ జన్మమున బ్రహ్మసాక్షాత్కారముగానియెడల, విచారణము వ్యర్థంబగునా! ప్ర. ప్రతిబంధమువలన నీ జన్మమున, బ్రహ్మసాక్షాత్కారము గాకపోయినను, జన్మాంతరమందు, ఆప్రతిబంధము క్షయించుచుండగా, బ్రహ్మసాక్షాత్కారంబగునని, సూ. ఐహికమప్యప్రస్తుతప్రతిబంధే తద్దర్శనాత్." అని, బ్రహ్మసూత్రకారుడు చెప్పియుండ్నాడు. కనుక విచారణము వ్యర్థముగాదు. మఱియుం, ప్రతిబంధముండగా, బ్రహ్మము సాక్షాత్కరింపదని "శ్రుణ్వంతోప్యబహవోయన్నవిద్యుః." అను, శ్రుతియుండ్ చెప్పియుండ్నది. మఱియుం, వామదేవుడు, బ్రహ్మవిచారణము జేసియుం, ప్రతిబంధమువలన, బ్రహ్మమును సాక్షాత్కరింపుకొనజాలక, జన్మాంతరమందు ప్రతిబంధము క్షయించుచుండగా, గర్భమందుండగానే, ఆతనికి బ్రహ్మసాక్షాత్కారంబైనట్లు, శ్రుతులయందు వినబడుచున్నది. మఱియును, నేడుచదువబడిన వేదాధ్యయనము, మఱుదినమున సెట్లు స్మరింపబడునో, అట్లును, మఱియుం, కృషిగర్మాదులు యోగ్యకాలములయందు సెట్లు ఫలించుచున్నవో, ఆప్రకారమే ఆత్మవిచారణయుం, మెల్లమెల్లగాయోగ్యకాల

మందే పరిపక్వమగును. కనుక, విచారణ వ్యర్థముగాదు. ప్రతిబంధము, భూత మనియు, వర్తమానమనియు, ఆగామియనియు, త్రివిధంబైయున్నది. వీనిస్వరూపము చెప్పెదను. ఒకానొకయతి, పూర్వము గృహస్థాశ్రమమున ఒకానొక యెడమునందు, స్నేహముగల్గియుండి, సన్న్యాసానంతరమందు, వేదాంత శ్రవణము జేసినను; ఆయెడమునందుగల స్నేహప్రతిబంధ వశమున, గురువుచే ఉపదేశింప బడిన తత్త్వము నెఱుగకపోవుట జూచి గురువు ఆయెడమునే, ఉపాధిగాగల బ్రహ్మమునుబోధింపగా, ప్రతిబంధము క్షయించినతోడనే, జ్ఞాన ముదయించినట్లు, పురాణాదులయందు జెప్పబడినది. ఇది భూత ప్రతి బంధమనబడును. వర్తమానప్రతిబంధమనగా, విషయాసక్తియనియు, బుద్ధిమాద్యమనియు, శుష్కతర్కములచే శ్రుత్యర్థమును అన్యముగా యోచించుటయు, ఆత్మకు కర్తృత్వాదులను యుక్తిరహితముగా అంగీకరించుటయు అని. ఇది చతుర్విధం బైయున్నది. దీనికి శమదమాదులచేతను, శ్రవణమననాదులచేతను క్షయమగలుగుచుండగా జ్ఞానప్రాప్తికలుగును.

ఆగామిప్రతిబంధము వామదేవజడభరతాదులయందు ఉండినట్లు వినబడుచున్నది. ఇది వామదేవునకు ఒకజన్మమునే క్షయించినట్లును, జడ భరతునకుమూడు జన్మములచే క్షయించినట్లును, వినబడుచున్నది. కనుక ఇదియింతకాలమునకు క్షయించునని చెప్పందగదు. మఱియు, గీతాశాస్త్ర మందు, యోగభ్రష్టునకు (బ్రహ్మసాక్షాత్కారపర్యంతమునిచారణలేనివానికి) బహుజన్మములకు ఆగామిప్రతిబంధక్షయం బగుచుండగా, జ్ఞానప్రాప్తియగు ననియు, పరలోకభోగాభిలాషియైన పశుమున, అశ్వమేధాదియాజులు పొందులోకముల బొందుననియు శ్లో. ప్రాప్య పుణ్యాకృతాం లోకానుషిత్వా శాశ్వతీస్సమాః, శుచీనాంశ్రీమతాంగేహే యోగభ్రష్టోభిజాయతే. అథవా యోగినామేన కులేభవతిధీమతాం, ఏతద్ధిదుర్లభతరం లోకేజన్మయదీదృశమ్. అనిచెప్పబడియున్నది. కనుక, బ్రహ్మవిచారణము వ్యర్థముకానేరదు. మఱియు, బ్రహ్మలోకప్రాప్తినికోస్సగా నిచ్ఛయించువాడు. అట్టివాంఛను నిగ్రహించి

ఆత్మవిచారణముచేసినను వానికిబ్రహ్మసాక్షాత్కారము కానేరదు. అట్టివాడు శ్రు. వేదాంతవిజ్ఞానసునిశ్చితార్థాః సన్న్యాసయోగాద్యతయశ్శుద్ధసత్త్వాః, తేబ్రహ్మలోకేతు పరాంతకాలే పరామృతాత్పరిముచ్యంతిసర్వే, బ్రహ్మణా సహ తే సర్వే సంప్రాప్తే ప్రతిసంచరే, పరస్యాంతే కృతాత్మానః ప్రవిశంతి పరంపదమ్. అనుశాస్త్రము చొప్పున బ్రహ్మలోకమును పొందినపిమ్మట, అచ్చట, తత్త్వనిచారణజేసి బ్రహ్మమును సాక్షాత్కరించుకొని, బ్రహ్మదేవునితోగూడ, ముక్తుండగునని తెలియవలెను. మఱియు, తీవ్రపాపులకు ఆబ్రహ్మనిచారణయం దుర్లభంబని "శ్రవణాయాపిబహుభిర్యో నలభ్యః" అనుశ్రుతి జెప్పుచున్నది. కనుక, బ్రహ్మమును విచారింప, సమర్థతలేనివాడై, పురుషార్థమును గోరువాడు, సర్వదా, నిర్గుణబ్రహ్మమును ఉపాసింపవలెనని "యఃపున రేతం త్రిమాత్రేణౌమిత్యనేనై వాక్షరేణపరంపురుష మభిధ్యాయీత. ఏతద్ధ్యేవాక్షరం బ్రహ్మ ఏతదాల బనంశ్రేష్ఠమ్. ఓమిత్యేతదక్షర మిదంసర్వమ్." అనుశ్రుత్యాదికమాండూక్యాద్యుపనిషత్తులన్నియం జెప్పుచున్నవి.

ఈనిర్గుణోపాసనము సర్వవేదాంతములయందును, ఏకవిధంబగుటవలన ఆయాశాఖలయందు, వినబడు నుపాస్యగుణములన్నియం,విధేయములనియంషే ధ్యములనియం, ద్వివిధములైయంన్నవి. అందు "ఆనందోబ్రహ్మవిజ్ఞానమా నందంబ్రహ్మనిత్యశ్శుద్ధో బుద్ధస్వతోన్యముక్తోనిరంజనోవిభు రద్వయ ఆనందః పరః ప్రత్యగేకరసః" అని యిట్లు, ఆత్మ ఆనందమనియం, బ్రహ్మమనియం, విజ్ఞానమనియం, నిత్యమనియం, పరిశుద్ధమనియం, బోధఅనియం, సత్యమనియం, నిర్మలమనియం, వ్యాపకమనియం, అద్వయమనియం, శ్రేష్ఠమనియం ఏకరసమనునివి, విధేయగుణము లనబడును. ఈప్రకారమే బ్రహ్మసూత్రకారుడు, సూ. "ఆనందాదయః ప్రధానస్య." అను సూత్రమందు దెలిపియంన్నాడు. మఱియం, "అస్థూలమనణ్వహ్రస్వం యత్తదనిర్దేశ్యమగ్రాహ్యం, అశబ్దమస్పర్శ మరూపమవ్యయమ్" అని యిట్లు, ఆత్మ, స్థూలమగాదనియం, అణువుగాదనియం, హ్రస్వముగాదనియం, అనిర్దేశ్యమనియం అగ్రా

వ్యామనియంఅశబ్దమనియం, అస్పర్శమనియం, అరూపమనియం, అవ్యయమను నివి నిషేధ్యగుణములనబడును. ఈప్రకారమే బ్రహ్మసూత్రకారుఁడు చెప్పి యుంన్నాడుకనుక ఆనందాదివిధేయగుణములచేతను, ఆ స్థూలాదినిషేధ్యగుణములచేతను, లక్షితమైన అఖండైకరసంబగు ప్రత్యగ్బ్రహ్మము నేనైతినని, ఉపాసింప వలయును. ఈప్రకారమే పంచదశియందు శ్లో. ఆనందాదిభిరస్థూలాదిభి శ్చాత్మాత్రలక్షితః, అఖండైకరసస్నేహా మస్మి త్యేవముపాసతే. అని చెప్పబడియున్నది. ఇట్లు గురుశాస్త్రవాక్యములు నమ్మి, పూర్వోక్తసజాతీయములైన, ఆనందాదిగుణములు చిత్తమందు తైలధారాసంతతివలె, అవిచ్ఛిన్నములై ప్రవహించుచుండగా, విజాతీయములైన, ఘటపటాదివృత్తులను, స్మరింపక యుండుటయే, ధ్యానమనబడును.

ప్ర. ఇట్లు, ఎంతపర్యంతము ధ్యానింపవలెనో? ఉ. ధ్యానింపబడెడి, అఖండ సచ్చిదానందైకరసంబగు, ప్రత్యగ్బ్రహ్మస్వరూపము నేననెడి, అభిమానము కలుగు పర్యంతము ధ్యానించిన పిమ్మట, "బ్రహ్మాహ" మనెడి, జ్ఞానోదయముగాని యెడల, మృతి పర్యంతము అట్టి అభిమానమును చిత్తమందు ధరించియే, యుండవలెను. ప్ర. ఇట్లుండుట సాధ్యంబగునా? ఉ. సంపర్ణవిద్యావంతుడైన, (ప్రాణోపాసకుడైన) ఒకానొక బ్రహ్మచారి, ప్రాణస్వరూపమును తనచిత్తమందు ధరించుకొని, భిక్షాహరణార్థమై, అభిప్రతారి అనెడి, రాజుదగ్గరకుబోయి, తనచిత్తమందు ధరింపబడిన స్వరూపాభిమానమును ప్రకటీకరించినట్లు, ఛాందోగ్యశ్రుతియందు వినబడుచున్నది. కనుక, ఇట్లు, బ్రహ్మస్వరూపాభిమానమును చిత్తమందు, మృతిపర్యంతము ధరించి యుండుట, సాధ్యంబే.

మఱియు, ఇట్టి ఉపాసనము జేయుంటకును, చేయకుండుటకును, అన్యవిధముగ జేయుంటకును, పురుషునకు శక్యము గనుక, స్వప్నావస్థయందును, వాసనావేశముగలుగునట్లుగా, నిరంతరమ్ముధ్యానింపవలయును. ప్ర. ప్రారబ్ధకర్మబలమున విషయసుఖదుఃఖములు కలుగుచుండగా, నిరంతరధ్యానము

సిద్ధించునా? ఉ. ప్రారబ్ధసుఖదుఃఖానుభవము గల్గినను, ఆస్థాతిశయమువలన పరపురుషాపేక్షగల నారివల్లె, ధ్యానించుటకు శక్యంబగును. ప్ర. ఉపాసకుండును, జ్ఞానియుం, లౌకికవ్యవహారంబెట్లు జేయందుర్గో? ఉ. ఇట్టి ధ్యాననిష్ఠునకు లౌకికవ్యవహారము విరుద్ధము, కనుక, స్వల్పముగజేయంను. జ్ఞానికి, అవిరోధము, గనుక, లోకవ్యవహారము విశేషముగ జేయును. ప్ర. జ్ఞానికి లోకవ్యవహారము విరోధముగాదా? ఉ. జ్ఞానికి ప్రపంచము మాయామయమనియు, వస్తువుగాదనియు, ఆత్మచైతన్యస్వరూపుడనియెడి బోధ, దృఢముగానున్నది. మఱియు, ఇతనిబుద్ధికి జాడ్యములేదు. మఱియుం, ఇతడు, మనోవాగ్దేహగృహక్షేత్రాదులను ఉపమర్దించలేదు. గనుక, ఇతనికి వ్యవహారము, విరుద్ధముగాదు. ప్ర. జ్ఞాని, చిత్తమును ఏకాగ్రమగునట్లు జేయవలదా? ఉ. ఘటజ్ఞాత, బుద్ధిని ఏకాగ్రమగునట్లు జేసి, ఘటమును జూచుటలేదు. కనుక, అట్లు, బుద్ధిని ఏకాగ్రముగజేయంవాడు ధ్యాతయే యగుగాని, జ్ఞాని గాడు. ప్ర. ఘటముస్థూలంబగుటచే, స్పష్టంబైనది. కనుక, ఘటజ్ఞాతకు ఏకాగ్ర్యబుద్ధితోబనియేమి? ఉ. ఘటమునకంటె, నీఆత్మ, స్వప్రకాశముచే అతిస్పష్టతరుండైనందున, జ్ఞానికిని చిత్తైకాగ్ర్యముతో బనిలేదు. ప్ర. ఆత్మ స్వప్రకాశుండైనను, అట్టి ఆత్మనుజూచు బుద్ధికే, తత్త్వజ్ఞానత్వంబైనందునను, ఆ బుద్ధి, క్షణికస్వభావంబైనందునను, అట్టి బుద్ధిని, మాటిమాటికి ఆత్మయందుంచుట యనెడు క్రియ, జ్ఞానిచే, అపేక్షింపదుగదా? ఉ. ఇట్టి చోద్యములన్నియుం, ఘటజ్ఞాతకును సమానములేను. ప్ర. ఘటజ్ఞానము క్షణికంబైనను, ఘటంబిట్టిదియని, ఒకసారి నిశ్చయింపబడుచుండ, సర్వదా, వ్యవహరించుటకు శక్యంబగును. కనుక, ఘటజ్ఞానికిఈచిత్తైకాగ్ర్యసంపాదనము అప్రయోజకముగాదా? ఉ. జ్ఞానియుం, ఒకానొకప్పుడు ఆత్మయిట్టివాడని దెలిసి, ఇష్టపడినపుడు, యథార్థముగాఁ జెప్పుటకును, యథార్థముగా నెఱుగుటకును, యథార్థముగా ధ్యానించుటకును, శక్తుండగును. ప్ర. జ్ఞానియుం ఉపాసకునివలె, ఆత్మానుసంధాన వశమున, ప్రపంచానుసంధాన రహితుడై యుండ

వలదా? ఉ. ఆ ప్రపంచస్మరణ రహితత్వమును, ఉపాసకునకేగాని, జ్ఞానికి లేదు. ప్ర. జ్ఞానియం మోక్షసిద్ధికై ఆత్మధ్యానము జేయదగినదేగదా? ఉ. జ్ఞానమువల్లనే, ముక్తిసిద్ధించునని "జ్ఞానాదేవతు కైవల్యం ప్రాప్యతే యేన ముచ్యతే, తమేవంవిదిత్వాతిమృత్యు మేతి నాన్యఃపంథా విద్యతేయనాయ, జ్ఞాత్వాదేవంముచ్యతేసర్వపాశైః. ఇత్యాది శాస్త్రము జెప్పుచున్నందున, ము క్తికొఱకు ధ్యానము జేయందగదుగాని, జ్ఞానముకొఱకు ధ్యానము జేయం దగును ప్ర. జ్ఞాని ధ్యానయం క్తుడుగాని యెడల, అతను, సదాబాహ్యవ్యాపార వంతుండుగాడా? ఉ. జ్ఞానికి, బాహ్యవ్యాపారము చే, బాధకము లేనందున, అతను సుఖముగ బాహ్యప్రవృత్తిగల్గి, యుండవచ్చును. ప్ర. ఇట్లుచెప్పుట * అతి ప్రసంగముగాదా? ఉ. ప్రసంగం బెద్దియో జెప్పము. ప్ర. విధి నిషేధ శాస్త్రములు ప్రసంగశబ్దార్థముగావా? ఉ. వర్ణాశ్రమాద్యభిమానవంతు నకే సకల విధులున్నవిగాని, జ్ఞానికి లేవు. ప్ర. జ్ఞానియు, దేహవంతుడైనం దున వర్ణాశ్రమాద్యభిమానమున్నదిగదా? ఉ. వర్ణాశ్రమాద్యభిమానధర్మ ములు మాయచే దేహమందు గల్పింపబడినవనియు, బోధరూపుడగు ఆత్మ యైనతనకు లేవనియు, జ్ఞాని నిశ్చయించుకొని యున్నాడు. కనుక, అతనికి, విధినిషేధశాస్త్రములు లేవు. ప్ర. జ్ఞానినిశ్చయం బెట్లున్నను, అతను చేయ దగినదిదియని, శాస్త్రము విధించుచుండలేదా? ఉ. ఆ శాస్త్రమే, † వాసనా రహితుడైనజ్ఞాని, చేయదగినదెద్దియు లేదనియు, కర్మములను జేయంచున్నను, సన్న్యసించినను, అందుచే అతనికి ప్రయోజనము లేదనియు, ఇట్లు శ్లో. సమాధిమథ కర్తాణి మా కరోతు కరోతువా, హృదయేనాస్త సర్వాస్థోముక్తఏవోత్తమా శయః సైష్కర్మ్యేణనతస్యార్థస్త స్యార్థోస్తినకర్మభిః, నసమాధానజప్యాభ్యాం యస్యనిర్వాసనం మనః." అనెడి శాస్త్రము చెప్పుచున్నది. ప్ర. జ్ఞాని వాసనా

---

* అతిప్రసంగము = ప్రసంగమును అతిక్రమించుట. † వాసనా = పూర్వమందుండెడి అభిమానము.

నివృత్తికొఱకైనను, ధ్యానముచేయవలదా? ఉ. ఆత్మ, అసంగుడనియు, ఆత్మకంటె అన్యంబైన దేహేంద్రియాదిసర్వప్రపంచము మాయారూప మనియు, నిశ్చలనిర్ణయబుద్ధిగల జ్ఞానికి వాసన లేనేలేదు. ప్ర. సరి, ఇట్లు చెప్పుటచే నీకేమిలాభము గలిగెనో? ఉ. జ్ఞానికి విధినిషేధశాస్త్రములు లేనందున, శాస్త్రాతిక్రమణదోషములేదు. ప్ర. బాలునకుశాస్త్రవిధి లేనందున, శాస్త్రాతిక్రమణదోషమును లేదు. ప్ర. బాలునకు శాస్త్రవిధిలేనందుకు ప్రయోజకంబగు అజ్ఞత్వములేదా? ఉ. జ్ఞానికిని, అజ్ఞత్వము లేకపోయినను, శాస్త్రవిధిలేనందుకు ప్రయోజకంబగు సర్వజ్ఞత్వమున్నది. ప్ర. అయిలే, శాస్త్రాధికారంబెవనికో? ఉ. అల్పజ్ఞునకే శాస్త్రవిధులున్నవిగాని, అజ్ఞసర్వజ్ఞులకులేవు. ప్ర. వ్యాసాదులవలె శాపానుగ్రహసామర్థ్యముగలవాడే, జ్ఞానియగుగదా? ఉ. శాపానుగ్రహసార్థ్యము తపఃఫలంబేగాని, జ్ఞానఫలముగాదు. కనుక, శాపానుగ్రహసామర్థ్యము లేకయే, జ్ఞానముండవచ్చును. ప్ర. జ్ఞాని, శాస్త్రవిధిలేనివాడై, శాపానుగ్రహ సామర్థ్యహీనుడగుచుండగా, కర్మానుష్ఠాతలగు, యతులచేత నిందింప బడడా? ఉ. ఆయతులును, విషయ *లంపటులగు పామరుల చేతను నిందింప బడుదురు. ప్ర. పామరులు చేయునిందవలన, పెద్దలగు, యతులకు లోపమేమి? ఉ. దేహాభిమానవంతులగు యతులు చేయు నిందవలన, పరమేశ్వరుండగు జ్ఞానికిని, లోపము లేదు. ప్ర. సరి, ఇట్లుచెప్పుట చేత లాభమెద్ది? ఉ. అకారణముచే, పైబెప్పిన చొప్పున, బ్రహ్మజ్ఞానముండగా, లౌకికవ్యవహార సాధనములగు మనస్సు మొదలైనవానిని, ఉపమర్దించ నందున జ్ఞానిచే రాజ్యపరిపాలనాది లౌకిక వ్యవహారము చక్కగా, జేయంటకు శక్యం బగును. ప్ర. తత్త్వవేత్తకు ప్రపంచమిథ్యాజ్ఞానముండగా, ఆప్రపంచ మందు ఇచ్ఛ, యేదయించునా? ఉ. ప్రపంచ మిథ్యాజ్ఞానమున్నను, ప్రారబ్ధకర్మను

* లంపట = స్త్రీచందనాది భోగాపేక్ష.

సారముగా, జ్ఞాని, వర్తించుచుండును. ఉపాసకుడో సర్వదా, ధ్యానించుచునే యుండును. మఱియుం, ధ్యానముచే సంపాదింపబడిన, తనయందుగల విష్ణుత్వము, పారమార్థికంబెట్లుగాదో, అటువలెనే, ధ్యానముచే సంపాదింప బడిన, తనయందుగల బ్రహ్మత్వమును, పారమార్థికముగాదు. ప్ర. బ్రహ్మత్వము, ధ్యానముచే సంపాదింపబడినను, పారమార్థికంబెందుకుగాదో! ఉ. తనయందుగల బ్రహ్మత్వమునకు, ధ్యానమే ముఖ్యకారణమైనది. కనుక, ధ్యానములేకపోవుచుండ, తన బ్రహ్మత్వము, లయించుచున్నది. జ్ఞానికో, బ్రహ్మత్వము సత్యంబగుటవలన, ఒకానొకపుడు తన బ్రహ్మత్వమందు, జ్ఞాన కము లేనివాడైనను, బ్రహ్మత్వము లయింపదు. ప్ర. అందుకుఁ గారణంబేమి? ఉ. జ్ఞానికి బ్రహ్మత్వము సత్యంబేగాని, జ్ఞానజన్యముగాదు, కనుక, జ్ఞానము లేనపుడు సత్యంబగు బ్రహ్మత్వము, ఉపాసకునకువలె లయింపదు. ప్ర. జ్ఞానికివలె ఉపాసకునకును, బ్రహ్మత్వము సత్యంబుగాదా? ఉ. పామరపశు పక్షి మృగాదులకును, బ్రహ్మత్వము సత్యంబే. ప్ర. పామరాదులకు, బ్రహ్మత్వము సత్యంబైనను, ఎఱుగనందున ముక్తిప్రదముగానేరదు? ఉ. ఆ ఎఱుగకపోవుట ఉపాసకునకును, సమంబయ్యేయుండున్నది. ప్ర. ఇట్టి ధ్యానంబెందుకు విధింపబడెనో? ఉ. కేవలపామరవ్యవహారముకంటె, యజ్ఞదాన జప తపాది పుణ్యకర్మానుష్ఠానంబు శ్రేష్ఠంబైనది. దానికంటె సగుణోపాసనము శ్రేష్ఠమైనది. దానికంటె నిర్గుణోపాసనము శ్రేష్ఠమైనది. కనుక, విధింప బడెను. ప్ర. ఇని ఉత్తరోత్తరముగా, శ్రేష్ఠంబగుటకు గారణంబేమి. ఉ. ఏది, యేది, కేవల విజ్ఞానసామీప్యమందున్నదో, అది, అది, శ్రేష్ఠంబగు చున్నది. కనుక, నిర్గుణబ్రహ్మోపాసనము, ఇతరానుష్ఠానముకంటె, శీఘ్రముగ, అపరోక్ష బ్రహ్మజ్ఞానంబు నిచ్చుచున్నది. మఱియుం, సంవాదిభక్తు, ఫల కాలమునందెట్లు ప్రమాణంబగునో, అట్లు బ్రహ్మోపాసనయు, పరిపక్వమై, ముక్తికాలమందు, విజ్ఞానముద్వారా, ప్రమాణంబగును. ప్ర. ఇట్లు, విష్ణ్వాది మూర్తిధ్యానంబుయొక్క చిత్తైకాగ్ర్యద్వారా, అపరోక్షబ్రహ్మవిజ్ఞానంబు

రాదా, యేమి? ఉ. విష్ణ్వాదిమూర్తిద్వారా, చిత్తైకాగ్య్రమును సంపాదించి, పిమ్మట బ్రహ్మోపాసనముచేత, బ్రహ్మవిజ్ఞానము సంపాదించుటకంటె, మొదటనే బ్రహ్మోపాసనద్వారా, చిత్తైకాగ్య్రమును, తద్ద్వారా, బ్రహ్మవిజ్ఞానమును, సంపాదించుకొనుట సులభమైనది. ప్ర. అది యెట్లు? ఉ. ఈ నిర్గుణోపాసనము, ఎప్పుడు పరిపక్వమగునో, అప్పుడు సవికల్పక సమాధియగును. దానిని నిరోధించగా, నిరోధమనెడి సమాధియగును. దానిని నిరోధించగా నిర్బీజమనెడి నిర్వికల్పక సమాధి అనాయాసముగా లభించుచున్నది. ఇట్టి నిర్వికల్పకసమాధివలన, నీ సంసారమంను, అనాదిగా సంపాదింపబడిన అపరిమిత కర్మములన్నియం నశించును, అవిద్యానివర్తకమైన, బ్రహ్మసాక్షాత్కార సాధనభూతధర్మము, వర్ధిల్లుచున్నది. మఱియం, బ్రహ్మజ్ఞానశిఖామణి లీ సమాధిని, ధర్మమేఘుఁబనియం, మేఘుంచెట్టు ఉదకబిందువులను వర్షించునో, అట్లు ఇది ధర్మలక్షణములైన అమృతధారాసహస్రములను "క్షణమేకం క్రతుశతస్యాపి" అనెడి శ్రుతిప్రకారము, వర్షించుచున్నదనియం జెప్పుదురు. మఱియం, దీనిచే * వాసనాసమూహపుణ్యపాపకర్మములన్నియం నశింపబడుచుండ, "తత్త్వమస్యా"దివాక్యము కర్మవాసనా ప్రతిబంధము లేనిదగుచు, పూర్వము పరోక్షముగా ప్రకాశించుచున్న బ్రహ్మతత్త్వమును, హస్తమందుండు ఉసిరికపండువలె, "అహం బ్రహ్మాస్మి" యనెడి, ఆకారముగల విజ్ఞానమును బుట్టించుచున్నది. ఇట్టి జ్ఞానోదయంబైనతోడనే, శాస్త్రోక్తములగు నిర్వికార అసంగనిత్య స్వప్రకాశ అద్వితీయ పరిపూర్ణ ఆనందాదులు, బుద్ధియందు తత్క్షణమే అవివాదముగా నెక్కుచున్నవి. ప్ర. అయితే, నిర్వికల్పకసమాధివలన, అపరోక్షజ్ఞాన ముదయించుననుటయందు ప్రమాణంబేమి? ఉ. అమృతబిందూపనిషత్ శ్రుతులన్నియం, ప్రమాణములైయున్నవి. కనుక, ఇతరములైన కర్మోపాసనలకంటె, నిర్గుణ బ్రహ్మోపాసనము

---

* వాసనా = దేహేంద్రియాదులయందు, నేను, నాది యనెడుబుద్ధి.

శ్రేష్ఠమైనది. ఇట్టి బ్రహ్మోపాసనమువలన, అపరోక్షజ్ఞానము సిద్ధించుచుండగా, దీనినివిడచి, తీర్థయాత్ర కర్మమంత్రజపతపాదులను జేయువాడు, తుద్యాధను పొగొట్టుకొనుటకై, తనచేతియందున్న అన్నపుముద్దను విడచి, మోచేతిని నాకినవాని చందంబగును. మఱియు, వ్యాకులములేని చిత్తము గలవారలకు సాంఖ్యశబ్దవాచ్యమైన తత్త్వవిచారణము శీఘ్రముగ ఫలించుచున్నది. బహువ్యాకులచిత్తముగలవారలకు, యోగపదవలన బుద్ధివేగము అణుగును. కనుక, వారలకు ఉపాసనాయోగంబే ముఖ్యమైనది. వీరిరువురకును, జ్ఞానముద్వారా, ముక్తియేకంబేనని. శ్లో. యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపిగమ్యతే, ఏకం సాంఖ్యంచ యోగంచ యఃపశ్యతి సపశ్యతి. అనెడు గీతావాక్యమును "తత్కారణం సాంఖ్య యోగాభిపన్నం." అనెడి కర్మాల భూతశ్రుతియందు జెప్పచున్నవి. ప్ర. సాంఖ్యయోగశాస్త్రములు రెండును, ప్రమాణముగా అంగీకరింపబడినవిగదా? ఉ. శ్రుతికివిరుద్ధమైన వాడెవడో వాడే సాంఖ్యయోగములయందు బాధింపబడువాడు, కనుక, సాంఖ్యయోగశాస్త్రములు, బ్రహ్మవిద్యాహేతువులుగావు. ప్ర. నిర్గుణబ్రహ్మోపాసకుడు, విజ్ఞాన ప్రాప్తికంటె పూర్వమే మృతినొందినచొ, ముక్తిని బొందడుగదా!. ఉ. శ్రు. యచ్చిత్తస్తే నైవప్రాణమాయాతి ప్రాణస్తేజసాయుక్తఃసహాత్మనాయథా సంకల్పితలోకంనయతి. శ్లో. యంయంవాపిస్మరన్భావంత్యజత్యంతేకళేబరమ్, తంతమేవైతి కౌంతేయ సదాతద్భావభావితః. అనెడి, శ్రుతిస్మృతులు, దేహియేయేదేవతను స్మరింపుచు మృతుడగునో, ఆయాదేవతను బొందుచున్నాడని జెప్పినందున, నిర్గుణబ్రహ్మోపాసనము ఇక్కడ పరిపక్వముగాక యుండగా, నిష్కాముడై, ఉపాసింపుచు, మృతుడైనవాడు, అప్పుడే జ్ఞానియై, బ్రహ్మప్రాప్తి లక్షణమైన మోక్షమును బొందుచున్నాడు. మఱియు సకాముడై బ్రహ్మము నుపాసించువాడు, బ్రహ్మలోకమునుపొంది, అక్కడ విజ్ఞానమును సంపాదించుకొని, ముక్తుడగును. ప్ర. నిర్గుణబ్రహ్మోపాసనమునకు, మోక్షము ఫలంబనుటయందు ప్రమాణంబేమి? ఉ. "సోకామో నిష్కామ ఆప్తకామ

ఆత్మకామోనతస్యప్రాణా ఉత్క్రామంత్యత్రైవ సమవలీయంతే, బ్రహ్మైవ సన్ బ్రహ్మాప్యేతి, అశరీరోనిరింద్రియో ప్రాణో హ్యమనాస్సచ్చిదానంద మాత్ర స్సస్వరాడ్భవతి, యఏవం వేదచిన్మయోహ్యా యమోంకారశ్చిన్మయ మిదంసర్వం తస్తాత్పరమేశ్వర ఏవైక మేవ తదభవత్యేతదమృత మభయమేత ద్బ్రహ్మాభయంవై బ్రహ్మభవతి, యఏవం వేదేతిరహస్యం" ఇత్యాదివాక్యము లచే తాపసీయోపనిషత్తుయందు, నిర్గుణోపాసనమునకు మోక్షము ఫలంబని జెప్పబడినది.

మఱియు, "యఃపునరేకంత్రిమాత్రేణౌమిత్యనేనైవాక్షరేణ వరం పురుషమభిధ్యాయీత, సతేజసి సూర్యేసంపన్నోయథా పాదోదరస్త్వచా వినిర్ముచ్యత ఏవఁహవైసపాప్మనా వినిర్ముక్తస్స సామభిరున్నీయతే, బ్రహ్మ లోకం సఏతస్మా జ్జీవఘనాత్పరాత్పరం పురిశయఁపురుషమీక్షతే". ఇత్యాది వాక్యములచే శైబ్యప్రశ్నోపనిషత్తునందు, సకామునకు బ్రహ్మలోకప్రాప్తి యగుననియు, అక్కడ బ్రహ్మవిజ్ఞాన ప్రాప్తిగలుగుననియు, జెప్పబడియఁన్నది. గనుక, ఇక్కడ మరణమునకంటె పూర్వమందైనను, మరణావసరమందైనను, బ్రహ్మోపాసకునకు, బ్రహ్మము సాక్షాత్కరించునని, తెలియవలెను. మఱియు, ఆత్మగీతలయందు బ్రహ్మవిజ్ఞానములేనివాడు, పూర్వోక్తప్రకారమే, బ్రహ్మ మును ధ్యానింపవలెననియఁ, పూర్వము తనకులేని దేవత్వాదులను, ధ్యానము వలన బొందుచుండగా స్వస్వరూపమైన బ్రహ్మమును, ధ్యానమున బొందు ననునది, జెప్పనక్కరలేదనియఁ, శ్లో. సాక్షాత్కర్తుమశక్తోపి చింతయేన్నామశం కితఃకిం పునఃకాలేనానుభవారూఢో భవేదాఫలితోధ్రువమ్, అనుభూతేరభావేపి బ్రహ్మాస్మీత్యే వచింత్యతామ్, అప్యసత్వాప్యతే ధ్యానాన్నిత్యాప్తం బ్రహ్మ కింపునఃకిం పునఃకి. ఇట్లు చెప్పబడియఁన్నది. మఱియుం, ప్రగాదినమందును, ధ్యానము వలన అనాత్మబుద్ధిశైథిల్యరూపంబగు ఫలము గలుగునని దెలిసియుం, ఎవడు బ్రహ్మధ్యానముచేయడో, వానికంటె, పశువు మఱియొకటిలేదని, శ్లో. అనాత్మ

ఋద్ధిశైథిల్యం ఫలంధ్యానాద్ధినేదినే, పశ్యన్నపి నచేద్ధ్యాయేత్తో ఽ పరోస్తా శ్వశుర్వద. ఇట్లు విద్యారణ్యగురుండు చెప్పియుండ్నాడు. కనుక, బ్రహ్మ ధ్యానము అవశ్యము చేయతగినది.

అవ. పూర్వోక్తసర్వసంగసన్న్యాసిని స్తుతించుచున్నారు.—

అహిరివజనయోగం సర్వదా, వర్జయేద్యః కుణపమివసునా
రీంత్యక్తకామోవిరాగీ, విషమివవిషయాదీక్ష మున్యస్తూనో
దురంతాక్, జగతిపరమహంసో వాసుదేవోహమేవ. ౬౨

టీ. త్యక్తకామః. త్యక్త = విడువబడిన, కామః = కోరికలుగల వాడును, విరాగీ = రాగములేనివాడైన, యః = ఏపురుషుడు, జనయోగం = జనసంగమును, అహిరివ = సర్పమువలె, సర్వదా = ఎల్లపుడును, వర్జయేత్ = విడుచునో, సునారీం = సుందరమైన యౌవనస్త్రీని, కుణపమివ = శవమువలె (జూచునో) దురంతాక్ = దుఃఖములే అంతమందుగల, విషమూదీక్ = ఇంద్రియసౌఖ్యములను, విషమివ = విషమువలె, మన్యమానః = తలంచుచున్నాడో, (సః) = వాడు, జగతి = లోకమందు, పరమహంసః = పరమశ్రేష్ఠుండును, వాసుదేవః = సర్వేశ్వరుండునగు, అహమేవ = నేనే, (భవతి) = అగుచున్నాడు.

తా. కామశూన్యుడైనట్టియు, విరాగియైన యేపురుషుడు, జనసంగమును, సర్వమువలెవర్జించునో, సొగసుకత్తెయగు యౌవనస్త్రీని శవమువలె జూచునో, దుఃఖరూపములగు విషయసౌఖ్యాదులను విషమువలె దలంచునో, వాడు, లోకమందు పరమహంసుండును, వాసుదేవుండనగు, నేనే, అగుచున్నాడనుట.

అవ. పూర్వోక్తసర్వసంగసన్న్యాసి, ప్రపంచమునుజూచు, తెఱంగెఱింగించుచున్నారు.

ఇదంసత్యమిదంసత్యం సత్యమేతదిహోచ్యతే,

అహంసత్యం పరంబ్రహ్మ మత్తఃకించి న్నవిద్యతే. ౬౧

టీ. సత్యమేతత్ = సత్యంబగునీపరబ్రహ్మము, ఇహ = ఈలోకమందు, ఇదంసత్యమిదంసత్యం = ఇదిసత్యంబిదిసత్యంబని, ఉచ్యతే=చెప్పబడుచున్నది, అహం = నేను, సత్యం = సత్యమైన, పరంబ్రహ్మ = పరబ్రహ్మము, మత్తః = నాకంటె, కించిత్ = అన్యమైనది కొంచెమైనను, నవిద్యతే = లేదు.

తా. సత్యంబగు నీపరబ్రహ్మంబే యీలోకమందు, ఘటపటాది ప్రపంచరూపమున, ఇదిసత్యంబిదిసత్యంబని, చెప్పబడుచున్నది; నేనే సత్యంబగు పరబ్రహ్మము, నాకంటె, ఇతరమైన ప్రపంచము, కొంచెమైనను, ఘటమునకు గారణంబగు, మృత్తికకంటె, * పృథుబుధ్నోదరాకారంబైన, ఘటం బెట్లు అన్యముగాలేదో అటువలెనే, లేదని పూర్వోక్తసర్వసంగసన్న్యాసి, తలంచుచున్నాడనుట.

అవ. ప్రసంగమార్గమున, ఉపవాసశబ్దమునకు నిశ్చయార్థము చెప్పుచు జ్ఞానమును స్తుతించుచున్నారు.—

ఉపసమీపే యోవాసో జీవాత్మపరమాత్మనోః,
ఉపవాసస్సవిజ్ఞేయః నతుకాయస్యశోషణమ్. ౬౨

టీ. జీవాత్మపరమాత్మనోః = జీవబ్రహ్మములకు, ఉపసమీపే = మిగుల సమీపమునందు, యోవాసః = యేస్థితిగలదో, సః = అది, ఉపవాసః = ఉపవాసమని, విజ్ఞేయః = తెలియదగినది, కాయస్య = శరీరమునొక్క, శోషణంతు = శుష్కత్వమో, న = కాదు.

తా. జీవాత్మపరమాత్మలకు మిక్కిలి సమీపస్థితిరూపమైన, "అహంబ్రహ్మాస్మి" అనియెడు చింతనంబెద్దిగలదో, ఆదియే, ఉపవాసశబ్దార్థంబని తెలియవలయంగాని, ఆహారము భక్షింపక, దేహమును శుష్కింపజేయంట, ఉపవాస శబ్దార్థముగాదనుట.

---

* పృథుబుధ్నములు = స్థూలవర్తులములు.

అవ. ఇపుడు, జ్ఞానము ద్వివిధంబని, తత్స్వరూపమును జెప్పు చున్నారు:—

అస్తిబ్రహ్మేతిచే ద్వేదపరోక్షజ్ఞానమేవతత్,
అహంబ్రహ్మేతిచేద్వేద సాక్షాత్కారస్య ఉచ్యతే. 13

టీ. బ్రహ్మ = జగత్కారణ పరబ్రహ్మము, అస్తీతి కలదని, వేదచేత్ = ఎఱింగినయెడల, తత్ = అది, పరోక్షజ్ఞానమేవ = పరోక్షజ్ఞానమేయని, ఉచ్యతే = చెప్పబడుచున్నది, అహం బ్రహ్మేతి=నేను బ్రహ్మంబని, వేదచేత్ = ఎఱింగినయెడల, సః = అది, సాక్షాత్కారః, = ఆపరోక్షజ్ఞానమని, ఉచ్యతే= చెప్పబడుచున్నది.

తా. జగత్కారణ పరబ్రహ్మము గలదని, మహావాక్యార్థము వలన, ఆచార్యద్వారా ఎఱింగినయెడల, అది, పరోక్షజ్ఞానమనియం, ఆబ్రహ్మము నేనేయని యెఱింగినయెడల, అది అపరోక్షజ్ఞానమనియం జెప్పబడుననుట.

మఱియు, అనాదిగా నీసంసారమందు బుద్ధిపూర్వకముగా జేయబడిన పాపకర్మములనన్నిటిని, పరోక్షజ్ఞానము దహించుచున్నదనియం, అపరోక్ష జ్ఞానముచే, ఇకమీద జన్మములేదనియం, శ్రీవిద్యారణ్యగురుండు, శ్లో. పరోక్షం బ్రహ్మవిజ్ఞానం శాబ్దం దేశికపూర్వకమ్, బుద్ధిపూర్వకృతంపాప కృత్స్నంచండమాతివహ్నిపత్, అపరోక్షంబ్రహ్మజ్ఞానం శాబ్దం దేశికపూర్వకమ్, సంసారకారణాజ్ఞానతమసశ్చండభాస్కరః. అని చెప్పియున్నాడు.

అవ. ఇప్పుడు, పూర్వోక్తబ్రహ్మోపాసకునకు అపరోక్షజ్ఞానప్రాప్తియం తత్ఫలమునుం జెప్పుచున్నారు.

శ్రీ భగవాన్:—

శ్లో. యస్మిన్కాలే స్వమాత్మానం యోగీజానాతికేవలమ్,
తస్మాత్కాలాత్సమారభ్య జీవన్ముక్తోభవేదసౌ. 14

టీ. యస్మిన్కాలే = ఏకాలమందు, యోగీ = బ్రహ్మోపాసకుండు, కేవలం = అద్వితీయమండైనట్టియం, స్వం = తానైన, ఆత్మానం = కూటస్థ

స్వరూపమును, జానాతి = "ఇదినేనైతినని" యెఱుంగుచున్నాడో, తస్మా త్కాలాత్పూర్వమ్ = ఆకాలము మొదలుకొని, అసౌ = ఈబ్రహ్మోపాసకుండు, జీవన్ముక్తః = జీవించియుండే బంధవిముక్తుండు, భవేత్ = అగును.

తా. ఏకాలమందు, బ్రహ్మోపాసకుండు అద్వితీయమండైనట్టియు, (సజాతీయవిజాతీయ స్వగతభేదరహితుండైనట్టి) తానైన, కూటస్థస్వరూప మును, "ఇదినేనైతి"నని, యెఱుంగుచున్నాడో, ఆకాలము మొదలుకొని, ఈబ్రహ్మోపాసకుండు జీవన్ముక్తుండగుననుట.

ఈశ్లోకమునియొక్క, పూర్వార్ధమందు అపరోక్షజ్ఞానమును, ఉత్త రార్ధమందు జీవన్ముక్తిస్వరూపమును జెప్పబడెను. ఇట్లు చెప్పుటచేత, అజ్ఞానము ఆవరణము విక్షేపము పరోక్షజ్ఞానము అపరోక్షజ్ఞానము దుఃఖనివృత్తి ఆనంద ప్రాప్తులనెడు సప్తావస్థలు చెప్పినట్లాయెను. ఈ సప్తావస్థలను "ఆత్మానంచే ద్విజా నీయాదయమస్మీతిపూరుషః, కిమిచ్ఛన్ కస్యకామాయ శరీరమనుసంజ్వరేత్." అనెడి శ్రుతియందు శ్రీవిద్యారణ్యమునిసింహుండు వ్యాఖ్యానము జేసిన తెఱంగెఱింగించిన యెడల స్పష్టమగును. ప్ర. పూర్వోక్తశ్రుతికి ముఖ్య తాత్పర్యంబేమి? ఉ. పురుషుడు, వీడునేనైతినని, తానైన కూటస్థుడనెడు పరమాత్మను యెఱింగినయెడల, అప్పుడు నేనెవరు బిచ్చయించుదు, ఏభోక్త యొక్క ప్రీతికొరకు శరీరము తపించుచుండగా తపించునో, అని ఆక్షేపార్థ కము. అనగా అప్పుడు భోక్తృభోగ్యంబులనెడు మాయాకల్పితమైన ద్వైత ముదోచనుండన తపించడని తాత్పర్యము. ప్ర. పూర్వోక్త శ్రుతియందుని పురుషశబ్దమునకు అర్థంబేమి? ఉ. బుద్ధ్యాద్యవిద్యాకల్పన * అధిష్ఠాన భూతుడైన అసంగనిర్వికారకూటస్థుడే. భాష్యం. అన్యోన్యస్మిన్నన్యోన్యాత్మ కతామన్యోన్యధర్మాంశ్చాన్యస్య సర్వవ్యవహార భాగ్యవతి. అని భగవంతుండగు

* అధిష్ఠానము = ఆశ్రయము = ఆధారము.

భావ్యకారుండు సిద్ధాంతము జేసియున్న * అన్యోన్యాధ్యాసముచే, తనతో పారమార్థికసంబంధములేని బుద్ధియందు ప్రతిబింబించి, చిదాభాసనామమున వర్తింపుచు, జీవభ్రాంతిని పొందినవాడై పురుషుడనిచెప్పబడుచున్నాడు. ప్ర. ఇక్కడ, అధిష్ఠానుడైన కూటస్థునివిడచి, కేవలచిదాభాసునకే, పురుషశబ్దార్థము కెప్పుందగదా? ఉ. శుక్తికయందు భ్రమచే కల్పితమైన, రజతమువంటి భ్రమ స్వరూపుండు చిదాభాసుం డనబడును. మరియు, అధిష్ఠానములేని భ్రమయు, లోకమందెక్కడను గానము. కనుక, కూటస్థసహితుడైన చిదాభాసుడే మోక్ష స్వర్గాది సాధనానుష్ఠానములయందు అధికారియగుచున్నాడుగాని కేవల చిదాభాసుం డగుటలేదు. మరియు, కూటస్థులయొక్క ప్రతిబింబసహితభ్రమస్వరూప శరీరద్వయము నెప్పుడు, స్వస్వరూపముగా జీవుడు స్వీకరించుచున్నాడో, అప్పుడు నేను సంసారినని అభిమానింపుచున్నాడు. మరియు, దేహద్వయసహిత భ్రమరూపచిదాభాసుడు మిథ్యయని జ్ఞానముచేత తిరస్కరింపబడుటవలన కూటస్థరూపత్వము మాత్రమే జీవునిచే, నెప్పుడు స్వీకరింపబడునో, అప్పుడు నేను అసంగచిదాత్ముడనైతినని యొఱుంగుచున్నాడు. ప్ర. అయిలే, కూటస్థునకు జీవస్వరూపత్వ మంగీకరించినయెడల, ఆకూటస్థునియందు, "నేన"నెడి, ఆహంకృతిలేనపుడు, అసంగచిదాత్ముడనేనైతినని, యొఱుంగుట యుక్తమగునా? ఉ. అహంశబ్దార్థము ఒకటి ముఖ్యమనియు, మరియొండు అముఖ్యములనియు, త్రివిధంబైయున్నది. గనుక ముఖ్యవృత్తిచే నెఱుంగుటకు యుక్తముగాక పోయినను లక్షణావృత్తిచే నెఱుంగుటకు యుక్తమగును. ప్ర. అందు ముఖ్యార్థంబెయ్యది? ఉ. అన్యోన్యాధ్యాసముచేత, † స్వయంశబ్దార్థమైన కూటస్థుని యొక్కయం ‡ అహమనెడి చిదాభాసునియొక్క స్వరూపము ఏకత్వము

---

* అన్యోన్య అధ్యాసము = దానిస్వరూపధర్మములు దీనియందును, దీని స్వరూపధర్మములు దానియందును, ఆరోపించుట. † స్వయం = తాను. ‡ అహం = నేను.

పొందినది. ఈ ఏకత్వమే, పెక్కుమంది మూఢులచేత "నేనని" వ్యవహరింప బడుచున్నందున నిది ముఖ్యార్థంబగును. ప్ర. రెండైన అముఖ్యార్థములెవ్వి? ఉ. ఒకానొక విద్వాంసుడు, 'నేను వెళ్ళుచున్నాను.' అను మొదలగులోక వ్యవహారములందు, కూటస్థునికంటె చిదాభాసుని భిన్నపఱచి నేననుశబ్దమును చిదాభాసునకు జెప్పనిచ్చగింపుచున్నాడు. మఱియు అవిద్వాంసుడే, వేదాంతశ్రవణజనితజ్ఞానముచేత 'నేనసంగచిదాత్ముడ' ననెడి, వైదికవ్యవహార మందు, చిదాభాసునికంటె కూటస్థుని భిన్నపఱచి కేవల కూటస్థీయందే "నే"ననెడి శబ్దమును లక్షణావృత్తిచే నుంచుచున్నాడు. కనుక, ఇట్లు కూటస్థునకు, అహంప్రత్యయవిషయత్వము సంభవించుచున్నందున, లక్షణా వృత్తిచేత 'నే నసంగచిదాత్ముడ నైతి' ననితననుతాను ఎఱుంగవచ్చును. ప్ర. కూటస్థచిదాభాసులు, ప్రత్యేకముగా అహంశబ్దమునకు అముఖ్యార్థవంతు లని చెప్పంబడెను. అందు కూటస్థుడు, తన అజ్ఞాననివృత్తికొఱకు నే నసం గుడ నైతినని యెఱుంగునా? లేక, అట్లు చిదాభాసుం డెఱుంగునా? కూటస్థు డనినయెడల అసంగుడైన కూటస్థునకు జ్ఞానాజ్ఞానములు గూడవు. చిదాభాసు డనినయెడల, కూటస్థునికంటె అన్యుడగు చిదాభాసుడు, 'నేనసంగ కూటస్థుడ నైతి'నని ఎఱుంగుట యుక్తమగునా? ఉ. ఈ పక్షమంటైనను, అద్దమందు కల్పించబడిన ముఖప్రతిబింబమువలె కూటస్థునియందు చిదాభాసుడు కల్పించ బడినందున కూటస్థునికంటె అన్యముగా చిదాభాసుండు లేనేలేడు. మఱియు, చిదాభాసుండు మిథ్యాస్వరూపుడై యున్నాడు. కూటస్థుడో, సత్యమై క్షించుచున్నాడు. కనుక, ఈ చిదాభాసుడే 'నేనసంగకూటస్థుడ నైతి'నని తన సత్యస్వరూపమగు కూటస్థుని ఎఱుంగుట యుక్తమే. ప్ర. చిదా భాసుడు మిథ్యయైనయెడల "నేనసంగ కూటస్థుడ నైతి"నని అతనిచే సంపా దింపబడిన జ్ఞానమును మిథ్యగాదా యేమి? ఉ. కూటస్థునికంటె అన్యముగ ద్రోచునదియంతయు మిథ్యయగుట మతసమ్మతమే. ప్ర. చిదాభాసునిచే సంపాదింపబడిన జ్ఞానము మిథ్యయైనయెడల, అందుచే సంసారము, నివర్తింప

బమునా? ఉ. చిదాభాసుడు తనస్వరూప జ్ఞానముచేత, కూటస్థుండే అయినపుము, భ్రాంతికి పంసారు బొక్కడిది. మఱియం, ఇతనిచే సంపాదింపబడిన జ్ఞానము, కూటస్థవిషయమైనది యగుటవలన సత్యంబే యగుగాని మిథ్యగానేరదు. కనుక నేకారణమున, కూటస్థుడే చిదాభాసునకు నిజస్వరూపమో, ఆకారణమున, పురుషశబ్దముచే జెప్పదగిన కూటస్థ సహితుడైన చిదాభాసుము, మిథ్యాభూతుడైన తనకంటె కూటస్థుని విభజించి లక్షణావృత్తిచేత "నేను కూటస్థుడనైతి"నని యెఱుంగుటకు శక్యమగును. కట్లు, పూర్వోక్త శ్రుతియందుండు (పురుషః, అస్మి) అను రెండుపదములకు అర్థంబని తెలియవలెను. ప్ర. పూర్వోక్త శ్రుతియందుండు (అయం = వీము) అనుపదమునకు అభిప్రాయంబేమి? ఉ. లౌకికులందఱికిని సంశయవిపర్యయరహితముగా దేహమందు "తా"మని యెడి నిశ్చలబోధ యెట్టున్నదో, అట్టి నిశ్చయబోధ నీ * ప్రత్యగాత్మ విషయమై సంపాదింపదగిన దనియెడు అభిప్రాయముతో (అయం = వీము) అను పదము ప్రయోగింపబడి యున్నది. మఱియు, వరాహభగవంతుండును, ఇట్టి బోధయే మోక్షసాధకంబని, 3గ్ర. శ్లోకమందు జెప్పియున్నాడు. ప్ర. మీ మతమందు, ఆత్మ, స్వప్రకాశత్వముచే, సర్వదా అపరోక్షమైయుండగా జ్ఞానానంతరమందు అపరోక్షమనియు, తత్పూర్వము పరోక్షమనియుం చెప్పుటయుక్తమా? ఉ. యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ. అను శ్రుతిచొప్పున మామతమందు అట్లైనను, అట్టి ఆత్మయందు, దశమునియందు వలె పరోక్షాపరోక్షత్వములు గలవు. ప్ర. ఆ దృష్టాంతం బెట్టు? ఉ. భట్టాచార్యులయొక్క శిష్యులలో పదిమంది తమగురుకృత్యమునకై గ్రామాంతరమునకు బోదలచి మార్గమందుండెడు గంగానదిని సుఖముగ దాటిరిరి. అందు ముఖ్యుడైననాడు, తాముపదిమందియుం సుఖముగ జేరిరోలేదోయని, తనకంటె ఇతరులగు తొమ్మిదిమందిని లెక్కపెట్టి, గణనకర్తయగు తనను తాను భ్రాంతిచే మఱచిపోయెను. ఇదియే అజ్ఞానమనబడును. 1 మఱియు, దశ

---

* ప్రత్యగాత్మ = కూటస్థుము = పరమాత్మ.

ముడులేదు కనబడలేదని దెలిసి చెప్పెను. ఇది అజ్ఞానకార్యమగు ఆవరణద్వయ మనబడును. 2 మఱియుం, దశముడు గంగానది యందు మృతిబొందెనని పెద్ద యెలుగెత్తి యేడ్చెను. ఇది అజ్ఞానకార్యమగు విశేషవిక్షేప మనబడును. 3. మఱియుం, అట్లు దుఃఖించుచు ఆప్తునివలన దశముడు బ్రాపలేదనియుం ఊర్ధ్వ దనియుం విని, అప్పుడు దశముని స్వర్గాదిలోకముపలె పరోక్షముగా నెఱిం గెను ఇది, పరోక్షజ్ఞాన మనబడును. 4. మఱియుం, ఆప్తుడు లెక్కపెట్టి, వీవే దశముడవ వైతివని దెప్ప, తనను అపరోక్షముగా నెఱిం గెను. ఇది, అపరోక్ష జ్ఞానమనబడును. 5. వెనుక దుఃఖమును విడచి సంతసించెను, దుఃఖమును విడచుట దుఃఖనివృత్తి యనంబడును. 6. సంతసించుట తృప్తి, యనబడును. 7. ప్ర. ఈ దృష్టాంతమందుండు సప్తావస్థలు ఆత్మయందుండునా? ఉ. ఈ చిదాభాసుడు విషయసుఖ సంపాదనాదులయందు ఆసక్త చిత్తుడై శ్రుక్యర్థ విచారణకంటె పూర్వమందు తననిజరూపమగు స్వప్రకాశ చిద్రూపుడైన కూటస్థునియెఱుంగనే యెఱుంగ డనునది యెద్ది కలదో, అదియే అజ్ఞానమన బడును. 1. మఱియుం, * చిదాత్మవిషయమై ప్రసంగము గల్గినపుడు, కూట స్థుడు లేడనియుం, దోచలేదనియుం, ఇట్లు దెలిసి చెప్పుటయే, అజ్ఞానకార్యం బగు ఆవరణ ద్వయమనబడును. 2. మఱియుం, అటువలెనే, తాను దేహా ద్వయముతోగూడి "అహమే"నని భ్రమించి తనకర్తృత్వాదులను కూటస్థుని యందు ఆరోపించుటయే, విక్షేపమనంబరగు. 3. ఇట్లుండ, ఒకానొక పుణ్య కర్మ పరిపాకవిశేషముచే, ఆప్తునివలన బోధింపబడి కూటస్థుడొకడున్నాడని యెఱుంగుట పరోక్షజ్ఞాన మనబడును. 4. వెనుక, వేదాంత శ్రవణపరి పాక వశమున, ఆకూటస్థుడు నేనని యెఱుంగుట అపరోక్షజ్ఞాన మన బడును. 5. అసంగ కూటస్థాత్మ, నేనని యెఱింగిన పిమ్మట కర్తృత్వ భోక్తృత్వాది దుఃఖమును విడచుట, దుఃఖనివృత్తి యనంబడును.

---

* చిదాత్మ = కూటస్థుడు.

6. అటుపిమ్మట చేయదగిన కార్యంబంతయుం జేయబడెననియం, బొందదగిన్ ఫలంబంతయుం బొందబడెననియం, సంతసించుట, (తృప్తి=ఆనందప్రాప్తి) అనం బడును. 7 ప్ర. ఈ సప్తావస్థలును, కూటస్థునకు జెప్పినయెడల, కూటస్థ శబ్దార్థభంగమగాదా? ఉ. వా. సర్వంవాక్యం సావధారణమ్. అను న్యాయ్య మంచొప్పున నీ సప్తావస్థలును, చిదాభాసునకేగాని కూటస్థునికొకటియంలేదు. మఱియం నీ సప్తావస్థలలో మొదటివైన, అజ్ఞానావరణ విక్షేపము లనెడు, మూడవస్థలు బంధకారణములైయంన్నవి. దానివెనుకనుండు, పరోక్షజ్ఞాన, అపరోక్షజ్ఞాన దుఃఖనివృత్తి ఆనందప్రాప్తులనెడు, నాలుగవస్థలు, మోక్షకార ణములైయంన్నవి. ప్ర. అజ్ఞానస్వరూపంబెద్ది? ఉ. ఆత్మకర్తవ్య విచారణకంటె పూర్వము, అభావసహితమైనదియం, ఏమింగనని కూటస్థవ్యవహారమునకు కార ణమై, అనుభవింపబడుచున్నదెద్దియో, అదియే అజ్ఞానమనబడును. ప్ర. సరి, ఆవృతి స్వరూపతాత్కార్యంబెద్ది? ఉ. శాస్త్రోక్తపద్ధతినివిడచి, కేవల తర్కముచేత యోచించి కూటస్థుడు లేడనియం, దోచలేదనియం జెప్పెడి, కట్టి విపరీత వ్యవహారంబెద్దియో, అదియే, ఆవరణ కార్యమనబడును. ప్ర. సరి విక్షేపస్వరూపతాత్కార్యంబెద్ది? ఉ. స్థూలసూక్ష్మ శరీరద్వయసహిత చిదా భాసుడే విక్షేపమనబడును. ఇతనికిగల కర్తృత్వాదిదుఃఖమే సంసారబంధకం బనియం, విక్షేపకార్యమనియం జెప్పంబడును. ప్ర. అయితే, విక్షేపావస్థయం దుందు చిదాభాసునకు, తత్పూర్వమందుందు అజ్ఞానావరణావస్థలు జెప్పుట యుక్తమా? ఉ. అట్లైనను, కూటస్థుడు, నిర్వికారుడైనందున, అతనికి ఏ అవస్థయుం జెప్పందగదు. కనుక, ఆ అజ్ఞానావరణావస్థలును, చిదాభాసునకే యని దెలియవలెను. ప్ర. అజ్ఞానావరణమూలయందు, అవస్థావంతుడైన విక్షే పుడు లేనపుడు, అవి, చిదాభాసునకుంజెప్పట అన్యాయంబుగాదా? ఉ. అపుడు, విక్షేపుడులేకున్నను అవిక్షేప సంస్కారం బపుడున్నందున, ఆ అవ స్థలును చిదాభాసునకు జెప్పట విరుద్ధముగాదు. మఱియం నీ రెండవస్థలును

చిదాభాసునిచేతనే నేనజ్ఞుండననియం, కూటస్థుండులేడనియం, దోచలే దనియం, నిట్లు అనుభవింపబడుచున్నందున, చిదాభాసునకేయని దెలియ వలెను. ప్ర. అజ్ఞానంబెట్లు నివర్తించునో? ఉ. మొదట వేదాంతవాక్య ద్వారా, కూటస్థబ్రహ్మమున్నదని పరోక్షజ్ఞానమం సంపాదించుకొని, వెనుక, మహావాక్యార్థ విచారణముజేసి, ఆ కూటస్థుడు నీనని యెఱింగినయెడల అజ్ఞా నము నశింపగానే, ఆ యజ్ఞాన కార్యములను, ఆవరణములు రెండును నశిం చును. ప్ర. ఏ అంశమువలన నే యంశము నశించునో? ఉ. పరోక్షజ్ఞానము వలననే కూటస్థుడు లేడనియెడు ఆవరణమును, అపరోక్షజ్ఞానమువలన కూటస్థుడు దోచలేదనెడు ఆవరణము నశించును. ప్ర. అట్టి విజ్ఞానమునకు ఫలంబేమి? ఉ. కూటస్థవిజ్ఞానమువలన, పూర్వోక్త ఆవరణములు రెండును నశింపగా, జీవభ్రాంతి పోయినందున, కర్తృత్వాది ధర్మముగల సంసార మనెడు దుఃఖము నశించును. అటుపిమ్మట, మరల జీవభ్రాంతి యందజాండ నందునను, నిత్యముక్త స్వభావముగా ప్రకాశింపుచున్నందునను, నిరతిశయ సుఖరూపముగానుండవచ్చును. ప్ర. మహావాక్య విచారణమువలన అపరోక్ష జ్ఞానముదయించునా? ఉ. ఉదయించునని వాక్యవృత్తియందు, శ్రీ శంకరా చార్యులు తత్ప్రమమును జెప్పియండన్నారు. ప్ర. వారు చెప్పినక్రమంబెట్లు? ఉ. అహమనెడి జ్ఞానమునకును, అహమనెడి శబ్దమునకును, ఆధారముగా నే యంతఃకరణోపాధికమగుబోధ కలదో, అది, * త్వంపదవాచ్యార్థ మనియం, సర్వజ్ఞత్వాది లక్షణముగు, మాయోపాధిగల జగత్కారణ సచ్చిదా నంద స్వరూపబ్రహ్మము, తత్పదవాచ్యార్థమనియం, నీ రెండును ఒకవస్తువే యగుటనలన (జహదజహల్లక్షణను=ముఖ్యార్థమును విడచి విడువని లక్షణను) ఆశ్రయించి యీ రెండైన "తత్త్వం" పదార్థములయొక్క ఉపాధులను విడువ వలెననియం, ఇట్లువిడువగా బుద్ధ్యాదులకు సాక్షిత్వముగా స్ఫురింపుచున్న, యీ

---

* త్వంపదవాచ్యార్థము = (తత్ త్వమసి = అనినీవైతివి) అనెడి వాక్యమందును, నీవనెడి శబ్దముచే జెప్పదగిన యర్థము.

ప్రత్యగ్బోధయే, అద్వితీయానంద లక్షణ పరమాత్మయగుననియు, ఆట్టి లక్షణ పరమాత్మయే, యీ ప్రత్యగ్బోధయగుననియు, శ్లో. ఆలంబనకయాభాతి యోఽస్తత్ర్పత్యయశబ్దయోః అంతఃకరణ సంభిన్న బోధస్యక్ష్యం పదాభిధః. మాయోపాధిర్జగద్యోని నిస్సర్వజ్ఞత్వాదిలక్షణః పారోక్ష్యశబలస్యత్వాద్యా త్మక స్తత్పదాభిధః, ప్రత్యక్పరోక్షతైకస్య సద్వితీయత్వపూర్ణతా, విరుధ్యేతే యత స్తస్తాల్లక్షణా సంప్రవర్తతే, ప్రత్యగ్బోధోయ ఆభాతి సోఽద్వయా నంద లక్షణః అద్వయానందరూ పశ్చ ప్రత్యగ్బోధైకలక్షణః ఇత్యాదివాక్య ములచే జెప్పియున్నారు. కనుక, మహావాక్యార్థవిచారణమువలన (అహం బ్రహ్మాస్మి.) అనెడు ఆకారముగల అపరోక్షజ్ఞానముదయించును. ప్ర. స్వప్ర కాశరూపమగు † ప్రత్యగాత్మను బుద్ధివృత్తిచే దెలియంటకు శక్యమగునా? ఉ. శక్యమగును ప్ర. అదియెట్లు ఉ. ఘటమును జూచుటకు చిదాభాసబుద్ధి వృత్తులు రెండును కావలయును. అందు మొదట ప్రమాణభూతమైన బుద్ధి వృత్తిచేత, అజ్ఞానమునశించుచున్నది. వెనుక, చిదాభాసునిచే ఘటమున్నింప బడుచున్నది. ఇక్కడనో, అత్మబ్రహ్మములయొక్క యేకత్వము, అజ్ఞానము చేత ఆవరించబడియున్నది. కనుక, ఆట్టి అజ్ఞాననివృత్తికొఱకు, వేదాంత వాక్యములచే బుట్టిన (అహంబ్రహ్మాస్మి,) అనెడు ఆకారముగల బుద్ధివృత్తియే కావలయుంగాని, చిదాభాసుఁడొంబనిలేదు. ప్ర. అదియెట్లు? ఉ. చీకటిచేగప్పబడిన ఘటాదులను జూచుటకు నేత్రదీపములు రెండును అపేక్షింపబడును. దీపమును జూచుటకో, నేత్రమాత్రమే చాలును. ఇట్టువలెనే, ప్రత్యగాత్మను దెలియంటకు బుద్ధివృత్తిమాత్రమే చాలును. ప్ర. అట్టిబుద్ధివృత్తియందు చిదాభాసుండు స్వాభావికముగా నుండలేదా? ఉ. ఉన్నను, ఈచిదాభాసుడు ప్రత్యగ్బ్రహ్మముకంటె, భేదముగా దోచక, మధ్యాహ్న కాలమునందుండు సూర్యతేజస్సునందు దీపప్రభవలె నేకీభవించి యుండును. ప్ర. ఈ విషయమై ప్రమాణంబేమి? ఉ. శ్రు. నిర్వికల్ప మనంతంచ హేతు దృష్టాంత

† ప్రత్యగాత్మ = కూటస్థుడు = పరమాత్మ = బ్రహ్మము.

వర్జితం, అప్రమేయమనాదించ యజ్ జ్ఞాత్వాముచ్యతేఽఽధుః. అనెడి అమృత బిందూపనిషత్తు యందుండు, అప్రమేయ శబ్దముచేత (ఫలవ్యాప్తి=చిదాభాసవ్యాప్తి) లేదని చెప్పబడినది. మఱియు, "మనసైవేదమాప్తవ్యం" అనెడు కఠశ్రుతి యందు, మనస్సుచేతనే బ్రహ్మముపొందదగినదని చెప్పబడియున్నది. మఱియు, మహావాక్యార్థ విచారణద్వారా జ్ఞానోదయంబైనను, అట్టిజ్ఞానము దృఢమగు పర్యంతము వేదాంతశ్రవణాదులం జేయవలయునని, శ్రీశంకరాచార్యులే శ్లో. అహంబ్రహ్మేతి వాక్యార్థబోధో యావద్దృఢేభవేత్, శమాదిసహితస్తావదభ్యసేచ్ఛ్రవణాదికం, అనిచెప్పియుండ్రి. మఱియు, మంత్రజపమూర్తిధ్యానాదులయందుండు నిర్బంధమువలె వేదాంతార్థవిచారణమునందు నిర్బంధములేదు. ప్ర. మంత్రజపమూర్తి ధ్యానాదులయందు నిర్బంధమేమి? ఉ. గాయత్ర్యాది మహామంత్రజపము చేయనియెడల ప్రత్యవాయదోషము సంప్రాప్తంబగును. స్వరవర్ణవిపర్యయముగా చేసినయెడల శ్లో. సవాగ్వజ్రోయజమానం హింస్తియథేంద్రశత్రు స్స్వరతోపరాధాత్. అని చెప్పబడిన చొప్పున బవ్యానర్థము సంప్రాప్తంబగును. మూర్తిధ్యానమందు, ఇట్టిదోషము లేకున్నను ధ్యానించుట దుష్కరమై యుండును. కనుక, ఇట్టినిర్బంధములు బ్రహ్మవిచారణమందును, ప్రపంచమిథ్యాదర్శన జ్ఞానమందును లేవు. మరియు, బ్రహ్మజ్ఞానప్రాప్తిని ఇచ్ఛించువారలు వేదాంతశాస్త్రము కంటె, ఇతరములైన కావ్యతర్కవ్యాకరణాదిశాస్త్రములయందు విశేషప్రజ్ఞను సంపాదింప కూడదు. ఈపూర్వోక్త ప్రకారము బ్రహ్మసాక్షాత్కారమైన బుద్ధిగలవాడు, జగత్తు మిథ్యయని భావింపుచుండగా, అపుడుకోరదగినదియుం, కోరెడువాడును లేనందున, కారణంబగు * కామ్యము లేకపోవుచుండ దానికార్యంబగు † కామసానిమిత్తక దుఃఖము, చమురులేని దీపమువలెశమింపుచున్నదని, పూర్వోక్తశ్రుతి చెప్పుచున్నది. కామ్యములేనపుడు కామములేక

---

* కామ్యము = కోరదగినది. † కామసా = కోరిక=ఇచ్ఛ.

పోవునా? ఉ. ఐంద్రజాలికుఁడాయచే నిర్మితమైనగంధర్వ నగరమునుండెడి వస్తువును, ఇదిఐంద్రజాలిక మాయానిర్మితవస్తు వనిదెలిసినవానికి అవస్తువు నందు శ్రమమూలేకపోవుట మాత్ర మేగాక, ఇది, అబద్ధమని నవ్వుచు, దానిని విడచుటకు ఇచ్ఛయించుచున్నాడు. ఈప్రకారమే జ్ఞానియుఁ ప్రతీతిమాత్ర రమ్యములగు స్త్రీచందనపుష్పవస్త్రాదిభోగంబులందు, దోషదృష్టిచేత వానిని విడచుటకు ఇచ్ఛయించుచున్నాడు. ప్ర. ఆదోషదృష్టులెవ్వి? ఉ. ధనసంపాదనమందును, దానిపరిపాలన మందును, ధనినాశనమునందును, దుఃఖముగలుగుచున్నదనియుఁ, నుటీయుఁ, బోలునరములు, అస్థులు, మాంసనుయములైన స్తనాదులం గలమాంసపు బొమ్మలవంటి స్త్రీలవలన శుభంబు లేదనియుఁ, మటీయు, ఆస్త్రీలయందుండు, చర్మమాంసరక్తబాష్పనీరములను భిన్నపరచి జూచినయెడల భోగేచ్ఛ మోహమా గలుగదని యుంజెప్పెడి. శ్లో. అర్థానా మార్జనే దుఃఖ మర్జితే పరిపాలనే, నాశే దుఃఖం వ్యయే దుఃఖ మిధగర్థాన్ క్లేశ కారిణః, మాంస మూంచాలి కాయాస్థు యంత్ర మో లేగసజరే, స్నాయ్వ స్థిగ్రంథిశాలిన్యాః స్త్రీ మూఢవిమోహనం, శ్వభ్రాంసరక్త బాష్పాంబు పృథ క్కృతాత్వా విలోచనే, నమూలోకయ రమ్యంచే త్కింముధా పరిముహ్యాసి ఇత్యాదిశాస్త్రార్థవిమర్శంచేయుంచు, భోగంబుల నపేక్షింపదు. మటీయుఁ, ఆకలిచేత బాధింపబడువాడైనను ఎఱిగి విషమును భక్షింపనపుడు, వివేకమనెడు పాయసాన్నమూచేత నివర్తింపబడిన ఇచ్ఛయనెడు ఆకలిగలవాడు, ఇదివిషంబని యెఱింగియుఁ, విషయసుఖము లనెడివిషాంబులను భక్షింపనే భక్షింపడు. ప్ర. జ్ఞానికి, ప్రారబ్ధకర్మబలాంబహల్లనైనను భోగేచ్ఛ ఉదయింపదా? ఉ. ప్రారబ్ధకర్మ బలమువలన భోగేచ్ఛ గలిగినను, ప్రీతిపూర్వకముగా భోగములననుభవింపడుం. ప్ర. ఇది, మీకెట్లుదెలిసెనో? ఉ. లోకమందు కుటుంబసక్తులై శ్రద్ధావంతులైన పండితులు భోగముల ననుభవించుచుండియుఁ, ఇప్పటికిని, ప్రారబ్ధకర్మము క్షయింపలేదని సంశతంబును దుఃఖింపుచున్నారు. ప్ర. తత్త్వవేత్తలకు సంసార దుఃఖముండునా? ప్ర. ఈపైకెప్పినది సంసారమందు ఆసక్తిలేమియే =

(వైరాగ్యమే) గాని దుఃఖముగాదు. మఱియు, భ్రాంతిజ్ఞాననిమిత్తముగలది సంసారదుఃఖం బనబడును. ఈదుఃఖంబో, వివేకమూలము కనుక, సంసార దుఃఖమువంటిది గాదు. ప్ర. ఇది, వివేకమూలమని యెట్లు దెలిసెనో? ఉ. వివేకముచేత ప్రారబ్ధము క్షయింపలేదని దుఃఖింపుచు, అల్ప భోగము చేతనే తృప్తిబొందుచున్నాడు. మఱియు, వివేకములేనివానికి అనంత భోగములున్నను, వాడు తృప్తిసిబొందడు. కనుక, వివేకమువలన ప్రీతి పూర్వకమైన భోగకామంబులేమిచేత, ఆదుఃఖము వివేకమూలంబుగలదే యగును. ప్ర. వివేకికివలె, అవివేకికిని, భోగము చేతనే తృప్తిగలుగ చుండ, అపుడు, వివేకము అప్రయోజకంబేగదా? ఉ. వివేకములేని వానికి భోగము తృప్తిహేతువుగాదనియు, భోగముచేత కామము శమింప దనియు, మఱియు నేతిచేత అగ్నివలె భోగముచేత కామము వృద్ధిబొందు ననియు, ఇట్లు "నజాతు కామః కామానా ముపభోగేనైవశామ్యతి, హవిషా కృష్ణవర్త్మేవ భూయఏవాభివర్ధతే". ఇత్యాదిశ్రుతులు దెప్పుచున్నవి. మఱియు, వివేకమూలంబగు భోగమునకు, తృప్తిహేతుత్వము అనుభవసిద్ధంబైయున్నది. ప్ర. అదియెట్లు? ఉ. ఈభోగంబింతమాత్రమేయనియు, ఇది బహుప్రయాస సాధ్యమైనదని యును, ఇట్లు, అనుభవపూర్వముగలదియైనయెడల, ఆభోగము బుద్ధికి తృప్తిహేతువగుచున్నది. ప్ర. * తృష్ణకు, కారణంబగు భోగము వివేకముతో గూడినమాత్రముచేతనే, తృప్తిని గలుగజేయునెట్లు? ఉ. వీడుచోరుడనియెఱింగి, వానితోగూడ వర్తింపుచున్నపురుషునకు, ఆచోరుడు చోరుడుగాక, ఇతనితో మైత్రిని యెట్లు బొందుచున్నాడో, అటువలెనే వివేకముతో గూడిన భోగమును, తనకార్యంబగు తృష్ణనువిడచి, తృప్తినిగలుగజేయును. ప్ర. కామస్వభావముగల మనస్సునకు స్వల్పభోగముచేత తృప్తిగలుగునా? ఉ. ఉపాసనాయోగవైరాగ్య సమాధ్యభ్యాసములచేత వశ్యమైనమనస్సునకు, లీలానుభవమైన స్వల్పభోగంబెద్దిగలదో, అదియే, మహాభోగంబై తృప్తి

* తృష్ణ = పేరాస, ఇచ్ఛ.

యగుచున్నది. ప్ర. ఇందుకు దృష్టాంతముగలదా? ఉ. శత్రువులచేత బంధింపబడి విడువబడినరాజునకు, ఒక గ్రామంబిచ్చినయెడల, అంతమాత్రముచేతనే తృప్తినొందుచున్నాడు. మఱియు, శత్రువులచేత బంధింపబడక స్వేచ్ఛగానుండురాజునకు, ఒక రాష్ట్రమువచ్చినను అందుచే నతనికి తృప్తిలేదు. ప్ర. జ్ఞానికి, విషయదోషదర్శన లక్షణమైన ఇచ్ఛావిఘాతియగు వివేకముండగా ప్రారబ్ధకర్మవశమున, భోగేచ్ఛ ఉదయింపగలదా? ఉ. జ్ఞానికి, విషయదోషదర్శనలక్షణమైన వివేకమున్నను, ప్రారబ్ధకర్మము నానావిధంబైయున్నందున, అకర్మము ఇచ్ఛను పుట్టింపగలదు. ప్ర. ఆ, నానావిధంబెట్లు? ఉ. ఇచ్ఛా ప్రారబ్ధంబనియు, అనిచ్ఛాప్రారబ్ధంబనియు, పరేచ్ఛాప్రారబ్ధంబనియు ఇట్లు త్రివిధంబైయున్నది. ప్ర. అందు, ఇచ్ఛాప్రారబ్ధం బనునదియెద్ది? ఉ. అపథ్యముం జేసెడి రోగులును, చోరులును, రాజస్త్రీలయం దాసక్తిగలవారును, వీరలు తమకు గీడు సంభవించుననితెలిసియు, ప్రారబ్ధమువలన పైబడ్డినవానిని యిచ్ఛగించుచున్నారు. ప్ర. పైబడ్డిన అపథ్యాదిఇచ్ఛ, ప్రారబ్ధఫలంబని మీకెట్లు దెలిసెనో? ఉ. ముందురాబోయెడి కీడునిమిత్తమై ఇట్టిఇచ్ఛలు పుట్టుచున్నవి. మఱియు, దీనిని పరిహరించుటకు, ఈశ్వరుండైనను శక్తుడుగాడు. అందుచేత ఇది ప్రారబ్ధకర్మఫలంబేయని దెలియవలయు. మఱియు, ఈశ్వరుండే గీతలయందు ఇట్లు శ్లో. సదృశం చేష్టతే స్వస్యాః ప్రకృతేర్జ్ఞానవానపి. ప్రకృతిం యాంతి భూతాని నిగ్రహః కిం కరిష్యతి. అని చెప్పియున్నాడు. మఱియు, ఆవశ్యముగా, రాబోయెడి ప్రారబ్ధకర్మఫల దుఃఖాదులకు పరిహారంబున్నయెడల, అపుడు, నలరామయుధిష్ఠిరాదులు, దుఃఖితులుగారని శ్లో. అవశ్యంభావిభావానాం ప్రతీకారోభివేద్యది, తదాదుఃఖైర్న లిప్యేరన్నల రామయుధిష్ఠిరాః. అని ఇట్లు వాక్యాంతరమున్నది. కనుక, తీవ్రప్రారబ్ధమునకు పరిహారము లేదు. ప్ర. ప్రారబ్ధమును పరిహరింపజాలని ఈశ్వరునకు అనీశ్వరత్వప్రసంగముగాదా? ఏమి? ఉ. ప్రారబ్ధమవశ్యం బనుభవింపదగినదని ఈశ్వరుండే నిర్మించియున్నందున, అతనికి అసమర్థత్వము రాజాలదు.

ప్ర. సరి, అనిచ్ఛాప్రారబ్ధస్వరూపంబెట్టు? ఉ. ప్రారబ్ధకర్మముతో బంధింపబడిన నీవు, దేనినిజేయుంటకు ఇచ్ఛగించవో, దానినే, కర్తానుభవముండినయెడల అవివేకముచేత పరవశుడవై చేసెదవని శ్రీభగవంతుండు అర్జునునకు. శ్లో. స్వభావజేన కౌంతేయ నిబద్ధ స్స్వేన కర్మణా, కర్తుం నేచ్ఛసి యన్మోహా త్కరిష్య స్యవశోపి తత్. అనెడి శ్లోకంబు జెప్పియున్నాడు. ప్ర. సరి, పరేచ్ఛాప్రారబ్ధం బెద్ది? ఉ. పరదాక్షిణ్యయుక్తుడై వారికి ప్రీతికొఱకే, సుఖ దుఃఖముల ననుభవించుట పరేచ్ఛాప్రారబ్ధం బనబడును. కనుక, జ్ఞానికి విషయ దోషదర్శనలక్షణమైన వివేకమున్నను, ప్రారబ్ధకర వశమున గలిగెడు భోగేచ్ఛను, నివారించుటకు శక్యముగాదు. ప్ర. "కిమిచ్ఛన్" అనెడుశ్రుతి, జ్ఞానికిఇచ్ఛలేదనియెట్లు నిషేధించెను? ఉ. "కిమిచ్ఛన్" అనెడుశ్రుతి, జ్ఞానికి కర్మవశమున ఇచ్ఛయున్నను, ఇచ్ఛయింపబడెడి పదార్థములు మిథ్యాభూతము లని జ్ఞానముచేత బాధింపబడినందున, అగ్నిచేత వేయించబడిన, విత్తనము లెట్లు అంకురింపవో, అటువలెనే ఇచ్ఛలువ్యసనాదిఫలం బీజాలవని జెప్పినదే గాని, ఇచ్ఛను నిషేధింపలేదు. ప్ర. జ్ఞానికి, ఫలములేనపుడు ఇచ్ఛనంగీకరింప గూడదుగదా? ఉ. అగ్నిచేత వేయించబడిన విత్తనములు అంకురింపకపోయి నను, అపుడు భక్షించుటకెట్లు ఉపయోగించుచున్నవో, అట్లు జ్ఞానియొక్క యిచ్ఛయుం స్వల్పభోగము నిచ్చుచున్నదేగాని, బహువ్యసనమును గలుగజేయ జాలదు. కనుక, జ్ఞానికి నిచ్ఛవలన నిట్టిసలమున్నదే. ప్ర. జ్ఞానికి ప్రారబ్ధ కర్మమే, భోగద్వారా వ్యసనమును బుట్టింపదా? ఉ. ప్రారబ్ధకర్మము భోగ మునుమాత్రమే యిచ్చునుగాని, వ్యసనమును బుట్టింపజాలదు. ప్ర. దేనిచేత, వ్యసనముగలుగును? ఉ. భోగింపబడెడి పదార్థము సత్యమని భ్రమచేత దలచి నపుడు, ఆవిషయమందు వ్యసనముగలుగును. ప్ర. వ్యసనమునకు హేతువగు భ్రమ, యెద్ది? ఉ. నాకు, ఈశ్రేయస్సు ఎపుడుగలుగునో అనియు, నాకు ఈ దుఃఖంబెపుడు నివర్తించునో అనియుం, ఈ భోగము నశింపకుండు

గాక యనియం, ఈభోగము ఉత్తరోత్తరముగా వర్ధిల్లుగాక యనియం, ఈ భోగమువల్లనే, నేను కృతార్థుండననియం, దీనికెవరును విఘ్నము చేయగూడ దనియం, ఇట్టి రూపముగలదియే ప్రమాణము! దానివల్లనే, వ్యసనము గలుగును. ప్ర. యీ భ్రమ, నివర్తించుటకు ఉపాయుండేమి? ఉ. ఎద్ది కొనుటకు అయోగ్యమో, అద్ది కానేరాదనియం, ఎద్ది కొనుటకు యోగ్యమో, అద్ది కాకపోవనియెడు నిట్టి బోధవల్లనే పూర్వోక్త విభ్రమము నివర్తించును.

ప్ర. అయితే, జ్ఞాని అజ్ఞానులకు ప్రారబ్ధకర్మభోగము భేదము లేకపోవును ఒకనికి వ్యసనంబెట్లు? మఱియొకనికి వ్యసనము లేకపోవు టెట్లు? ఉ. ఇరువురకును ప్రారబ్ధకర్మభోగము సమంబైనను, అందు అజ్ఞాని భ్రాంతుడై పదార్థము సత్యమనిపలచి, తనకుశక్యముగాని పదార్థములను కోరుటవలన, వానికి బహువ్యసనము గలుగును. భ్రాంతుడుగాడజ్ఞానియో, భోగము మాయామయమని తెలిసి, అందు ఆసక్తి విడచి అనుభవించినను. అజ్ఞానివలెకోరనందున, అతనికి వ్యసనములేదు. ప్ర. జ్ఞాని, భోగము మాయామయమనిపలచినను, అపుడు, భోగము సుఖహేతువైనందున దాని యందు అతనికి ఆసక్తిలేకపోవు టెట్లు? ఉ. జ్ఞాని, స్వప్నావస్థను అనుభవించి వెనుక జాగరణను పొందినపుడు, ఈజాగరణము స్వప్నతుల్యమనియం, ఇంద్రజాలమువంటి *అచింత్య కల్పనాస్వరూపమనియం, చూచుచుండగానే నశింపుచున్నదనియం, ఇట్టు మిథ్యయనిపలచును, కర్మవశమున భోగానుభవముగలిగినను, దానియందు పూర్వము అజ్ఞానదశయందువలె, ఆసక్తుండక భోగించును. ప్ర. ప్రపంచము మిథ్యయనిబోధించెడు జ్ఞానమునకును, ప్రపంచపదార్థసత్యత్వమునాశ్రయించి వచ్చెడి భోగమునకును, పరస్పరవిరోధంబగుచుండగా అట్టిజ్ఞానమున్నపుడు, జ్ఞానికిభోగంబెట్లు సిద్ధించును? ఉ. జనులు ఇంద్రజాల కల్పితవస్తువులను, ఇనిమిథ్యయని తెలిసికొనియం, వినోదముకొఱకు, జూచుచుభోగింపు

* అచింత్యము = చింతింపదగనిది

చున్నారు. కనుక, [1] భోగ్యవస్తుమిథ్యాజ్ఞానమున్నను భోగము సిద్ధించును. అందుచేత, ప్రారబ్ధకర్మభోగమునకు ప్రపంచపదార్థ సత్యత్వముతో బనిలేదు. ప్ర. [2] విద్యాప్రారబ్ధకర్మములకైనను, పరస్పర విరోధములేదా ఏమి? ఉ. ప్రారబ్ధకర్మము భోగ్యపదార్థరూపజగత్తునకు సత్యత్వమునుసంపాదింపక, జీవునకు సుఖదుఃఖభోగముమాత్రమే యిచ్చుచున్నది. కనుక, ప్రారబ్ధకర్మము "జగత్తుమిథ్య" యని బోధించెడివిద్యకు విరోధి గాదు. ప్ర. భోగబలముచేతనే భోగ్యపదార్థమునకు సత్యత్వముసిద్ధింపదా? ఉ. భోగమాత్రముచేతనే భోగ్యపదార్థమునకు సత్యత్వము సిద్ధింపదు. ప్ర. మిథ్యాపదార్థములచేత భోగములుగుననుటయందు దృష్టాంతంజేమి? ఉ. స్వప్నకల్పిత మిథ్యావస్తువులచేతను, అప్పుడప్పుడు క్రొత్తక్రొత్తలగు సుఖదుఃఖాది భోగము లెట్లు కలుగుచున్నవో, ఆ ప్రకారమే అసత్యములగు జాగ్రద్వస్తువులచేతను భోగము గలుగుచున్నది. కనుక, ప్రారబ్ధకర్మంబైనను, ఆకర్మఫలంబగు భోగంబైనను విద్యకు విరోధులుకావు. ప్ర. ప్రారబ్ధకర్మమనకైనను విద్య, విరోధినికాదా? ఉ. శుక్తియందు, ఆరోపింపబడిన రజతత్వమును, ఇది రజతముగాదని రజత స్వరూప నాశనము జేసినట్లు, విద్య, దోచుచుండెడి భోగ్యవస్తువులయొక్క స్వరూపనాశనముం జేయకయే, భోగ్యమగు జగత్తు, మిథ్యాస్వరూపమని మాత్రమే బోధించుచున్నది. కనుక, ప్రారబ్ధకర్మమునకు, విద్యయుం విరోధి గాదు. ప్ర. విద్య, జగత్తు మిథ్యయని బోధించుటవలన, ఆప్రపంచ, జగద్వ్యవహార రూపమును నశింపదా? ఉ. జనులు ఆయింద్రజాలస్వరూప నాశనముం జేయ కయే, ఇది మిథ్యయని తేలియుట కానవచ్చుచున్నది. కనుక, భోగభోగ్య స్వరూప నాశనముం జేయకయే "జగత్తుమిథ్య" యనెడు విద్య, యుండ వచ్చును. ప్ర. "యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేనకంపశ్యేత్". ఇత్యాది

---

1 భోగ్యము = భుజింపదగినది = భుజింపదగినపదార్థము, 2 విద్యా = బోధ = బ్రహ్మజ్ఞానము.

శ్రుతులు, విద్యావస్థయందు, జగంబంతయు, ఈ విద్వాంసునియొక్క స్వరూపంబగుచున్నందున * ద్రష్ట † దర్శన ‡ దృశ్యంబనెడి ద్వైతము లేదని చెప్పవచ్చుండగా, భోగ్యభోగరూప జగమున్నపుడు, విద్య యెట్లుదయించు చును? ఉ. బ్రహ్మసూత్ర భాష్యకారులు పూర్వోక్త శ్రుతిని సుషుప్తిమోక్ష అవస్థలలో ఒకదానియందు అన్వయించ వలయునని, సూత్రం. స్వాప్యయసంపత్యోరన్యతరాపేక్ష మావిష్కృతంహి. అనెడి సూత్రమందు వ్యాఖ్యానము జేసియున్నారు. కనుక, విద్యనేక, జగత్స్వరూప నాశన ప్రసంగముకానేరదు. ప్ర. పూర్వోక్తశ్రుతిని సూత్రభాష్యకారులు జెప్పిన చొప్పున అంగీకరించనియెడల బాధకంబేమి? ఉ. యాజ్ఞవల్క్యాదులు ద్వైతమును జూచినయెడల, అపుడుచారికి, అద్వితీయ బ్రహ్మజ్ఞానముండదనం దున ఆచార్యత్వము సంభవింపదు. మరియు, వారు ద్వైతమును చూడని యెడల అపుడు బోధింపదగిన శిష్యాదులు లేనందున ఆచార్యవాక్యము శిష్యుని బోధించుటకొఱకు ప్రవర్తించదు. కనుక, విద్యాసంప్రదాయమును భేదించు ప్రసంగంబగును. ప్ర. యాజ్ఞవల్క్యాదులకు ఆచార్యత్వ దశయందు ద్వైతవ్యవహార మున్నందున అపుడు వారు విద్వాంసులైనను అపరోక్ష విద్వాంసులు గారనియు, నిర్వికల్పక సమాధియందో, ద్వైతవ్యవహారము లేనందున అపుడేవారికి అపరోక్షవిద్య యున్నదనియుం జెప్పందగదా? ఉ. నీవు, ద్వైతము లేనపుడే, విద్య యుండునని జెప్పినయెడల, సుషుప్తియందు ద్వైతము లేనందున అందునువిద్య, యుండవలయు. కనుక, ఇట్లు చెప్పుట అధికప్రసంగంబగును. సుషుప్తియందు ద్వైతవృష్టిలేకున్నను, అత్మగోచరజ్ఞానము లేనందున దానికి విద్యాభావముగూడునా? ఉ. సరి, వివేక

---

* ద్రష్ట = చూచెడివాడు, † దర్శనము = చూపు, ‡ దృశ్యము = చూడబడునది.

జ్ఞానమునకే, విద్యాభావమున్నదనియు, ద్వైత * విస్మృతికి విద్యాభావము లేదనియు దెలిసికొనుము. ప్ర. ద్వైత దృష్టిలేని ఆత్మజ్ఞానమునకే, విద్యాభావమున్నదనియు, ఈరెంటియందు, ఒక్కొకదానికి ప్రత్యేకముగ, విద్యాభావము లేదనియైనం జెప్పందగదా? ఉ. ద్వైతవిస్మృతికి విద్యాభాగము నంగీకరించినయెడల, జడపదార్థములైన ఘటాదులకును, $\frac{1}{2}$, అర్ధవిద్యాభాగముండవలయును. మఱియు, నీపక్షమున, నీసమాధియందు దోమలు మొదలైనవానిధ్వని, యుండుటవలన, నీకుగల ద్వైతవిస్మృతికంటె, ఘటాదులకుగల ద్వైతవిస్మృతి మిగుల దృఢమైయున్నది. కనుక, నీఅర్ధవిద్యాభాగము కంటె ఘటాదులవిద్యాభాగము అధికమైయుండవలయును. అందువలన, నీపక్షమునుంగూడదు. ప్ర. ఇకను, మీయిష్టప్రకారము ఆత్మజ్ఞానమునకే విద్యాభావంబనియు, ద్వైతవిస్మృతికి విద్యాభావము లేదనియుం జెప్పవలయు? ఉ. సరి. ఇట్లుజెప్పుట, శ్రుతికిని మాకును, సమ్మతమే. కనుక, సత్యముచెప్పి, దీర్ఘాయుష్మంతుండవై సుఖివగుము. ప్ర. ఆత్మవిషయమైనబుద్ధియే, విద్యయగు గనుక, అట్టివిద్య, దుష్టచిత్తమందు సంభవింపనందున, చిత్తదోషపరిహారముకొరకు, చిత్తవృత్తి నిరోధంబైనం జేయందగదా? ఉ. అది, మాయిష్టంబే గనుక, చిత్తమును సుఖముగ నిరోధించుకొనుము. ప్ర. ఇదిమాత్రము, మీకిష్టం బెందుచేతనో? ఉ. చిత్తదోషము నశింపగానే, దానిచేత అద్వితీయాత్మజ్ఞానముకొఱకు, అత్యావశ్యకమైన పూర్వోక్త జగన్మాయామయత్వము, జూడబడును. కనుక, చిత్తనిరోధముం జేసికొనుట మాకిష్టమే. ఈ పైజెప్పిన చొప్పున ప్రారబ్ధకర్మబలముచేత, జ్ఞాని యిచ్ఛయించినను, అజ్ఞానివలె యిచ్ఛయింపనందున, కిమిచ్ఛన్. అని, పూర్వోక్తశ్రుతి జెప్పుచున్నదని తెలియవలయును.

ప్ర. శ్రీపరమేశ్వరాంశ సంభూతులును, సర్వజ్ఞశిరోమణులునగు, శ్రీవిద్యారణ్యస్వాములు = (మాధవాచార్యులు) "కిమిచ్ఛన్" అనెడు యీ

---

* విస్మృతి = మఱిచుట.

శ్రుతిని యిట్లువ్యాఖ్యానము చేయుటకు గారణంబేమి? ఉ. శ్లో. రాగోలింగ మబోధస్య చిత్తవ్యాయామభూమిషు, కుతళ్కాద్వల తాతస్య యస్యాస్మిక్ కోటరే కరోక్. అనెడిశాస్త్రము జ్ఞానికి దృఢమైన † రాగముండగూడదని చెప్పుచున్నది. మఱియు, జ్ఞానికి దృఢముగాని (ఆభాసమైన) రాగము విశే షముగా నుండవచ్చునని శ్లో. శాస్త్రార్థస్య సమాప్తత్వాన్నుక్తి స్నాత్తావ కాపిలే, రాగాదయస్సంతుకామం నతద్భావోఒపరాధ్యతే. ఇత్యాదిశాస్త్రము జెప్పుచున్నది కనుక,దృఢరాగము జ్ఞానికిలేదనెడి అభిప్రాయముగ"కిమిచ్ఛ్" అనెడు పూర్వోక్తశ్రుతిని వ్యాఖ్యానము చేసియుంన్నందున నీశాస్త్రద్వయము అవిరోధముగా సార్థకంబాయెనని శ్రీవిద్యారణ్యగురుండే జెప్పియున్నాడు. ప్ర. సరి, "కస్యకామాయ" అనెడు శ్రుతియొక్క అభిప్రాయంబేమి? ఉ. జ్ఞానికి, జగన్మిథ్యాత్వబోధచేత, వాస్తవమైన కామ్యములే దనెడివిషయచేత, శ్రు. కిమిచ్ఛ్. అనిచెప్పిన చొప్పననే అత్మ, అసంగు డనెడిబోధచేత, ఆత్మకు వాస్తవమైన భోక్తృత్వములే దనెడివిషయచేత. శ్రు. కస్యకామాయ. అని జెప్పుచున్నది. ప్ర. అయితే, అసంగుడైనఆత్మకు భోక్తృత్వంబెక్కడిది? ఉ. భ్రాంతిచేత ఆత్మకు భోక్తృత్వము లోకప్రసిద్ధమైయున్నది. ఈభోక్తృ త్వమునే, శ్రు. నవా అరేపత్యుక్ కామాయసర్వం ప్రియం భవతి. అను వాక్యము మొదలుకొని. శ్రు. ఆత్మనస్తుకామాయ సర్వంప్రియంభవతి, అనెడి వాక్యపర్యంతము జెప్పిన, పతిభార్యాది ప్రపంచంబంతయు, ఆత్మకు భోగ సాధనమైయున్నది. ప్ర. కేవలకూటస్థునకు భోక్తృత్వముజెప్పెదమా? ఉ. కేవలకూటస్థుండు అసంగుడైనందున, అతనికి భోక్తృత్వము జెప్పుందగదు. ప్ర. కూటస్థుండు అసంగుడైనను అతనికి భోక్తృత్వము జెప్పినయెడల దోషంబేమి? ఉ. సుఖత్వదుఃఖత్వాభిమానలక్షణమైన వికారము భోగమనబడును. కనుక, నిది నిర్వికారుడైన కూటస్థునకు జెప్పుట ప్రమాణన్యాయవిరుద్ధమగును. ప్ర. కేవల చిదాభాసునకైనను భోక్తృత్వముజెప్పుదమా? ఉ. చిదాభాసుడు

† రాగము = ఇచ్ఛ.

వికారియగుబుద్ధికి అధీను డగుటవలన తనయందు వికార మున్నను, ఊకల్పించ బడిన చిదాభాసుడు తనకు ఆధారభూతుడైన కూటస్థుని విడిచియుండనందున కేవల చిదాభాసునకును భోక్తృత్వము చెప్పందగదు. ప్ర. భోక్తృత్వం బెవనికి? ఉ. ఇట్లు, కూటస్థ చిదాభాసులలో ఒక్కొకనికి ప్రత్యేకముగా భోక్తృత్వము గూడనందున (ఉభయాత్మకుడే = కూటస్థసహితుడైన చిదాభాసుడే,) వ్యవహారదశయందు భోక్త యని చెప్పబడునుగాని, పరమార్థమందు ఉభయాత్మకత్వమే సంభవింపనందున ఆత్మకు భోక్తృత్వము లేనేలేదు. ప్ర. అదియేమి? ఉ. జనకుడిచేత ఆత్మ యున నెవ్వం డని శ్రు. కతమ ఆత్మా ఇట్లు అడుగబడిన యాజ్ఞవల్క్యుడు ఆజనకుని బోధించుచు శ్రు. యోయం విజ్ఞానమయః ప్రాణేషు. ఇత్యాదివాక్యములచేత, బుద్ధ్యుపాధికుడైన, ఉభయాత్మకభోక్తను ప్రారంభించుకొని, యీబుద్ధ్యాదులన్నియు ఆత్మ గావని నిరాకరించుటచేత, బుద్ధ్యాదికల్పనమునకు అధిష్ఠానభూతుడైన (చిదాత్మా = కూటస్థుడు) అసంగుడని. శ్రు. అసంగోహ్యయం పురుషః. ఇట్లు శేషింపబడినట్లు, బృహదారణ్యకాదిశ్రుతులయందు వినబడుచున్నది. కనుక, ఇట్లు శ్రుతియంతర్దృష్టిచేత ఉభయాత్మకుడైన భోక్తకు మిథ్యాత్వమును; పారమార్థికుడైన అసంగకూటస్థునకు ఆభోక్తృత్వంబును సిద్ధమైయున్నది. ప్ర. ఈచెప్పిన చొప్పున భోక్తకు మిథ్యాత్వము సిద్ధించియుండగా, ఆభోక్తవిషయమై ప్రాణులకు సత్యత్వబుద్ధి యుండుటకు గారణం బేమి? ఉ. లోకప్రద్ధుడైన పూర్వోక్త ఉభయాత్మక భోక్త అవివేకముచేత, కూటస్థనిష్ఠమైన సత్యత్వమును తనయం దారోపించుకొని దానిద్వారా, తనయందుండు భోక్తృత్వము సత్య మని దెలిసి యెప్పటికిని భోగమును విడుచుటకు ఇచ్ఛగింపడు.

ప్ర. శ్రు. ఆత్మనస్తుకామాయ సర్వంప్రియంభవతి. ఇత్యాది వాక్యము పతిభార్యాది భోగ్యప్రపంచమునకు ఆత్మశేషత్వంబెట్లు చెప్పెను? ఉ. లోక ప్రసిద్ధుడైన ఉభయాత్మక భోక్త, తనకే భోగముకొఱకు పతిభార్యాది భోగసాధనమును ఇచ్ఛగించు చున్నాడని, భోగ్యమునకు భోక్తృశేషత్వము

చెప్పబడెనుగాని, కూటస్థాత్మశేషత్వము చెప్పబడలేదు ప్ర. ఎందు కొఱకట్లు చెప్పెను? ఉ. పతిభార్యాదిభోగప్రపంచంబంతయుం, భోక్త యగుకనకు, భోగసాధనమై యున్నందున, వానియందు ప్రీతిని విడిచి, భోక్తయగు తనయందే, ప్రీతినుంచుకొనవలె ననుటకైచెప్పెను. ప్ర. అట్లు భోక్తయగు తనయందే, ప్రీతి నుంచుకొనినందున ఫలం బేమి? ఉ. పతిభార్యాది భోగ్య పదార్థమువలన విరక్తిబుద్ధిగలవాడు, పూర్వము వానియందున్నప్రీతిని, భోక్త యగుతనయందుంచుకొని, తనను బెలియంటకొఱకు యిచ్చగించు చున్నాడు. ప్ర. ఇందుకు దృష్టాంతం బేమి? ఉ. పుష్పచందన స్త్రీవస్త్రసువ ర్ణాదులయందు పామరుండెట్లు ప్రీతిగలవాడగునో, మఱియుం, ప్రతివాదులను గెలుచుట కిచ్చయించు పురుషుడు కావ్యనాటక తర్క-వ్యాకరణాదుల నెట్లు అభ్యసించునో, మరియు, స్వర్గాదికామి యగువైదికుండు, శ్రద్ధాభక్తిపూర్వక ముగా, జపయజ్ఞఉపాసనాదుల నెట్లుజేయునో, మరియుం, అణిమాదిఅష్టై శ్వర్యలాభేచ్ఛగలయోగి, మహాయాసముచేత చిత్తైకాగ్ర్యము నెట్లుసంపా దించునో, అటువలెనే, ముముక్షువైనపీఠను పరమాత్మయైనతనను, దేహాదుల వలన విభజించిదెలియుట కిచ్ఛగించును. ప్ర. వారలు కావ్యాదులను సర్వదా అభ్యసించుటచేత గలిగెడు ఫలమువంటి ఫలము ముముక్షువున కెద్ది? ఉ. కావ్యాదుల నభ్యసించుట చేత వారలకు ఆహారావిషయములందు సమ ర్థత్వంబెట్లు కలుగుచున్నదో, అటువలెనే ముముక్షువునకును, సర్వదా ఆత్మ విచారణా అభ్యాసముచేత దేహాదులకంటె ఆత్మ అన్యుడనెడి భేదజ్ఞానము స్పష్టంబగును. ప్ర. అయితే, సాక్షియైన ఆత్మ దేహాదులకంటె అన్యుడనెడి వివేకమువలన ఫలం బేమి? ఉ. అన్వయవ్యతిరేకమువలన, లోకప్రసిద్ధభోక్త యొక్క పరమార్థస్వరూపవివేకముగలవానిచేత, జాగ్రత్స్వప్నసుషుప్త్యవ స్థలయందు అసంగత్వము సాక్షియందు నిశ్చయింపబడును. ప్ర. అన్వయ వ్యతిరేకములన నెవ్వి? ఉ. జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థయందు స్థూలసూక్ష్మ

ఆనందమునెడు యే త్రివిధభోగ్యమునాక్షిచేత జూడబడుచున్నదో (అనుభవింపబడుచున్నదో) ఆయాభోగ్యము, (దృశ్యము) ఆయాయవస్థలయందే యుండునుగాని యితరా వస్థలయందు లేదనుట వ్యతిరేక మనబడును. సాక్షి యెూ అంతట వర్తించుచున్నాడనుట అన్వయ మనబడును. ఈ ప్రకారమే, "సయత్తత్రకించిత్పశ్యత్యన న్యాగతస్తేనభవత్య సంగోహ్యాయంపురుషః, సవా వీషపేతస్మిన్ సంప్రసాదే రన్త్వా చరిత్వాదృష్ట్వైవ పుణ్యం చాపుణ్యంచ పునఃప్రతిన్యాయము ప్రతియోన్యాద్రవతి. ఇత్యాది శ్రుతులు, ఆత్మ యే అవస్థయందు పుణ్యాపాప ఫలములగు సుఖ దుఃఖములనెడి భోగ్యమును చూచుచున్నాడో, ఆభోగ్యమైన దృశ్యమును స్వీకరింపకయే స్వయముగా అవస్థాంతరమును బొందుచున్నాడని జెప్పుచున్నవి. మరియుం, నేసత్యజ్ఞానానంద లక్షణబ్రహ్మను, బుద్ధ్యాదులకు సాక్షిత్వముగా వర్తింపుచు జాగ్రదాది ప్రపంచమును ప్రకాశింప జేయుచున్నాడో, ఆబ్రహ్మంబే నేనైతి ననియుం బుద్ధిచిదాభాసములు నేను గా ననియుం, నెఱింగినవాడు సర్వబంధములచేత విడువబడుచున్నాడని "జాగ్రత్స్వప్నసుషుప్త్యా ప్రపంచంయత్పకాశతే, తద్బ్రహ్మమితి జ్ఞాత్వాసర్వబంధైఃప్రముచ్యతే"ఇత్యాది శ్రుతులుచెప్పుచున్నవి. మఱియుం, జాగ్రదాద్యవస్థలయందు ఆత్మయొకడే యెఱుంగదగినవాడనియుం, ఇట్టివివేకజ్ఞానముచేత అవస్థాత్రయముకంటె భిన్నముచేయబడిన ఆత్మకు, పునర్జన్మము లేదనియుం, ఇట్లు "ఏకఏవాత్మామంతవ్యోజాగ్రత్స్వప్నసుషుప్తిషు స్థానత్రయవ్యతీతస్య పునర్జన్మనవిద్యతే." ఇత్యాది శ్రుతులు చెప్పుచున్నవి. మఱియుం, జాగ్రత్స్వప్న సుషుప్తు లనెడి యే అవస్థలు గలవో, ఆయావస్థల యందును క్రమముగ, స్థూలసూక్ష్మ ఆనందరూపమైన యే భోగ్యములగలదో, మఱియుం, వానియందు విశ్వతైజసప్రాజ్ఞరూపుడైన యే భోక్తగలడో, మఱియుం, వానియందు ఆయాసుఖదుఃఖాద్యనుభవరూపమైన యే భోగము గలదో, వీనియన్నిటికంటె, విలక్షణుడై చిన్మాత్రస్వరూపుడై, సాక్షియైన యే సదాశివుడుగలడో, ఆశివుడు నేనని యెఱుంగవలెనని, ఇట్లు, "త్రిషుధామ

సుయదోష్యం భోక్తాభోగశ్చ యద్భవేత్, తేభ్యోవిలక్షణస్సాక్షీ చిన్మాత్రో
హం సదాశివః" ఇత్యాది శ్రుతులు చెప్పుచున్నవి. ప్ర. ఇట్టివివేకముచేత ఆత్మ
అసంగు డని నిశ్చయింపబడుచుండగా భోక్తృత్వం బెవనికి? విజ్ఞానమయ
శబ్దముచేత చెప్పబడెడికూటస్థసహితుడైన యేచిదాభాసుడుగలడో,అతడు వి
శిష్టుడైనందున ఆతనికేవ్యవహారమందుభోక్తృత్వంబని తెలియవలెను, మఱియం
ఈ చిదాభాసుడు, "జీవేశావాభాసేనకరోతి" అనెడి శ్రుతిచొప్పునను
ద్రష్టృదృశ్యతయ మధ్యవర్తిగా అనుభవింపబడుచున్నందునను, ఇంద్రజాల
మువంటి జగత్తునందు అంతర్భూతు డైయున్నందునను, మాకు గల అనుభవమ
ననుమిథ్యారూపు డైయుండున్నాడు. మఱియు, సుషుప్తిమూర్ఛా సమాధుల
యందు, జగద్విలయమువలె ఈ చిదాభాసునియొక్క విలయమును సాక్షిచేత
అనుభవింపబడుచున్నది. కనుక నిదియంతయం, ఇప్పుడు ఈచిదాభాసుడు
గురుశాస్త్రానుభవముద్వారా, తెలిసి, మాయికుడైనతనను మాటిమాటికి కూటస్థుని
కంటె, విభజించియెఱుంగుచున్నాడు. ప్ర. ఎఱింగిన నెఱుంగనిండు అందు 1
చేతనేమి? ఉ. వ్యాప్తి నిచ్చయించువాడు భూశయనముచేయబడిన వాడైవివా
హాముసెట్టుకోరడో,ఆటువలెనే, ఈచిదాభాసుడు కూటస్థునివలన విభజింపబడిన
తనను మాయికునిగా యెఱింగి తనకు నాశనముగలుగునని నిశ్చయించుకొని,
పిమ్మట భోగము నపేక్షింపడు. మఱియు, ఈ చిదాభాసుడు, తాను మాయికు
డనితెలిసికొని పూర్వము అజ్ఞానదశయందువలె, నేను భోక్తనని వ్యవహరించు
టకు లజ్జనొందుచున్నాడు. ప్రజ్ఞానోదయంబైన పిమ్మట ప్రారబ్ధకర్మ సమాప్తి
పర్యంతము ఈచిదాభాసునకు వ్యవహారంబెట్లు? ఉ. కోయబడిన ముక్కు
గలవానివలె ఈ చిదాభాసుడు సిగ్గుగలవాడై, యిప్పటికిని కర్మము క్షయింప
లేదని దుఃఖింపుచు, ప్రారబ్ధమును అనుభవించుచున్నాడు. కనుక, నిట్లు,
జ్ఞానానంతరమందు ఈచిదాభాసుడు మాయికుడైనందునతానుభోక్తనని వ్యవహా
రించుకొనుటకు లజ్జనొందుచుండగా, ఈ, తనభోక్తృత్వమును అసంగుడైన
సాక్షియగు కూటస్థాత్మయందు ఆరోపించుననెడిది, వృథాకథ యనెదు అభి

ప్రాయమునో, "కస్యకామాయ" అనెడి శ్రుతి, భోక్తను నిరాటంకముగా నిరాకరింపుచున్నదని దెలియవలెను.

ప్ర. పరమార్థకుందు భోక్తలేనందున ఫలంబేమి? ఉ. మాయికుడైన భోక్త, పరమార్థమును లేనందున జ్ఞానికి శరీర *జ్వరదుఃఖము లేదు. ప్ర. ఆశరీరజ్వరదుఃఖము లెవ్వి? ఉ. స్థూలము సూక్ష్మము కారణము అనియిట్లు శరీరములుమూడుగలవు. అందు స్థూలదేహమందు వాతపైత్యశ్లేష్మజన్యములైన అనేకకోటి వ్యాధులును దుర్బంధిత్వకురూపత్వదౌర్భాగ్యాదులును కలవు. లింగదేహమందును, కామక్రోధలోభమోహమదమాత్సర్య ఈర్ష్యాదంభదర్ప అసూయావిమర్షణములును, శాంతిదాంతి శ్రద్ధాభక్త్యాది సుగుణములును గలవు. ఈద్వివిధగుణములును, క్రమముగ ప్రాప్తి అప్రాప్తులచేత పురుషుని బాధించుచున్నవి కనుక, జ్వరసమానములై యున్నవి. కారణదేహరూపమగు సుషుప్తియందు తాను, పరుడు అనెడిజ్ఞానము లేదనియు, అజ్ఞానముచేతనట్లప్రాయత్వము కల్గియున్నదనియు, మఱుపినమందువచ్చెడి దుఃఖములకు కారణమైన బాసనలగల్గియున్నదనియు, ఇట్లు, శిష్యుడైనయింద్రునిచేత గురువైనప్రజాపతి యెదుట విజ్ఞాపించుకొనబడినట్లు ఛాందోగ్యశ్రుతియందు, శ్రు. నాయమంఖల్వయమేవం సంప్రత్యాత్మానంజానాత్యయమహమస్మీతినో ఏవేమానిభూతాని వినాశమేవాపీతోభవతి, నాహమత్ర భోగ్యం పశ్యామి. అని వినబడుచున్నది. కనుక, ఇదియం జ్వరసామ్యమైయున్నది. మఱియు, నూలులేకయే వస్త్రం బెట్టుండదో, వెంట్రుకలులేకమే కంబళి యెట్టుండదో, మృత్తికలేకయే ఘటం బెట్టుండదో, అట్టువలెనే జ్వరములేని దేహం బెక్కడనుండదు. కనుక, దేహమూలయందు జ్వరములుండుట స్వాభావికంబై యున్నది. ప్రకాశైకస్వభావుడైన చిదాభాసునియందు (స్వతః) శరీరత్రయగతజ్వరసంబంధ మొకటి చక్కా, అన్యమైన జ్వరం బెద్దియుం లేదు. ప్ర. అయిన నేమి? ఉ. చిదాభాసుని యందే యెప్పుడైన జ్వరము లేకపోయిన, సాక్షియైన కూటస్థునియందు

---

* జ్వరము = వ్యాధివలన కలిగినతాపము.

జ్వరము లే దని చెప్పవలసినపనిలేదు. ప్ర. (దుఃఖింపుచున్నాను) అనెడి అనుభవమునకు గతి యేమి? ఉ. చిదాభాసుడు తనతోకూడియుండు శరీరత్రయమందు కూటస్థ నిత్యసత్యత్వము నుంచుకొని, ఆజ్వరవంతమైన శరీరత్రయము తనకు వాస్తవరూప మని భ్రాంతిచేత దలంచుచు కుటుంబివలె దుఃఖించుచున్నాడు. ప్ర. అదృష్టాంతం బెట్లు? ఉ. భార్యాపుత్రాదులు తపించుచుండగా తాను తపించినట్లు కుటుంబి యెట్లభిమానించుచున్నాడో, అటువలెనే చిదాభాసుండును పూర్వోక్త ప్రకారము అభిమానించుచున్నాడు. ప్ర. ఇట్టి చిదాభాసునకు జ్వరము లేకపోవ్రటెట్లు? ఉ. ఈచిదాభాసుడు, కూటస్థని తనకు శరీరములను, విభజించి తెలిసికొని పూర్వోక్త భ్రాంతిని విడిచి, తాను ఆభాసుడనెడి జ్ఞానముచేత తనయందును ఆదరణముంజేసికొననివాడై, తనసిజరూపమగు జ్వరాది రహితమైన సాక్షిని సర్వదా చింతించుచున్నపుడు శరీరసంబంధ జ్వరములను తనయం దారోపించుకొనను దున దుఃఖించకపోవ్రట మాత్రమేగాక, రజ్వాదిస్థలమందు సర్పాదిభ్రాంతి చేత దుఃఖించినపురుషుడు, సర్పాది భ్రాంతిపోయినతోడనే, పూర్వము నేను, భ్రమచేత వ్యర్థముగా దుఃఖించితి నని తలంచినట్లు తలంచుచున్నాడు. మఱియు, లోకమున పరులమీద దోషయుక్తములైన లేనిపోని మాటలం జెప్పినవాడు తనదోషప్రాయశ్చిత్తసిద్ధికొఱకు వారలను క్షమింపు డని మాటి మాటికి నెట్లు వేడుకొనుచున్నవాడో, అట్లే, యీచిదాభాసుండును అసంగుడైన సాక్షియందు నిదివరకు తాను ఆరోపించిన కర్తృత్వభోక్తృత్వాది లక్షణదోషమునకు, ప్రాయశ్చిత్తసిద్ధికొఱకు సాక్షిని క్షమింపు డని మాటిమాటికి వేడుకొనుచున్నవానివలె శరణాగతుడగుచున్నాడు. మఱియు, లోకమందు పాపకారియగు పురుషుడు, తనపాపమును పోగొట్టుకొనుటకై విహితమైన స్నానదానజపాదిరూపమగు ప్రాయశ్చిత్తము నెట్లు మాటిమాటికి ఆచరించుకొనునో, అటువలెనే, యీచిదాభాసుడును, బహుకాలముగా సాక్షియందు ఆరోపించిన సంసారాది దోషపరిహారముకొఱకు సదాసాక్షిపరాయణుం డగు

చున్నాడు. మఱియం, ఉపస్థకుక్షిని యగుచేశ్య, యెఱిగినవానియెడుట వికా సమూలయందు నెట్లు సిగ్గుపడునో, అటువలెనే, జ్ఞానోదయంబైన పిమ్మట, యా చిదాభాసుడు తనప్రఖ్యాతిని పూర్వమువలె జెప్పుకొనుటయందు సిగ్గుపడు చున్నాడు. మఱియం, లోకమందు బ్రాహ్మణుడు తెలియక మ్లేచ్ఛయంక్తుడై యెరుక తెలిసి, ప్రాయశ్చిత్తమువలన దోషముపోగొట్టుకొని మరల మ్లేచ్ఛ యంక్తుం డెట్లుకాడో, అటువలెనే, యీ చిదాభాసుడు దేహత్రయమువలన భిన్నముగా తనను విభజించియెఱిగి, మరల నెప్పటికిని ఆదేహత్రయము, నే నని అభిమానింపడు. ప్ర. చిదాభాసుడు సాక్షిని అనుసరించుటవలన తన అపరాధనివృత్తిమాత్రఫలంబేగాని, మఱియొక ప్రయోజనము లేదుగదా? ఉ. యావరాజ్యమం దుండు రాజపుత్రుడు సామ్రాజ్యవాంఛచేత రాజునాశ్ర యించి ప్రజారంజనాదిగుణవంతుడైన రాజే, యెట్లగుచున్నాడో, అటు వలెనే, చిదాభాసుడు సాక్షిని ఆశ్రయించి బ్రహ్మమే అగుచున్నాడు, కనుక, సాక్షి నాశ్రయించుటవలన మహాప్రయోజన మున్నది. ప్ర. యంవరాజునకు రాజానుసరణముచేత సామ్రాజ్యఫలము సిద్ధించినట్లు చిదాభాసునకు సాక్షి నాశ్రయించుటచేత సిద్ధించెడి ఫలం బెద్ది? ఉ. "సయోహావైతత్పరమం బ్రహ్మ వేద బ్రహ్మైవభవతి, నాస్యాబ్రహ్మవిత్కులే భవతి తరతి శోకం తరతి పాప్మా నం గుహాగ్రంథిభ్యోవిముక్తోఽమృతో భవతి" ఇత్యాది శ్రుతిప్రమాణమువిని బ్రహ్మభావాదిఫలము తనకుసిద్ధించు నని సాక్షిని ఆశ్రయించుచున్నాడు. ప్ర. బ్రహ్మజ్ఞానముచేత బ్రహ్మభావప్రాప్తి కలిగినపుడు చిదాభాసత్వమే నశింపు చుండగా తన వినాశముకొఱకెవ్వడైనం బ్రయత్నించునా? ఉ. లోకమందు దేవత్వకామములగు మనుష్యులు, భృగ్వగ్నిప్రయాగగంగాదులయందు జొచ్చి, తమవినాశముకొఱ కెట్లు ప్రవర్తించెదరో, అటువలెనే, యీ చిదాభాసునకు బ్రహ్మస్వరూపముగానుండెడి అధికఫలమున్నందున తన నాశనమంగీకరించి బ్రహ్మజ్ఞానమందు ప్రవర్తించుట ఘటించును. ప్ర. బ్రహ్మజ్ఞానముచేత చిదా భాసత్వమే నశించినపుడు, బ్రహ్మజ్ఞానులకు ప్రారబ్ధకర్మఫలభోగపర్యంతము

జీవత్వవ్యవహారం బెట్లు? ఉ. దేవత్వకామముచేత అగ్నిప్రయోగాదులయందు ప్రవేశించు పురుషుడు తనదేహము నశించుపర్యంతము నరవ్యవహారయోగ్యత్వమునెట్లు విడువడో, అటువలెనే, యీచిదాభాసుడును ప్రారబ్ధకర్మక్షయపర్యంతము చిదాభాసత్వ వ్యవహారమును విడువడు.

ప్ర. జ్ఞానముచేత కర్తృత్వభోక్తృత్వాదిభ్రమకు గారణంబగు అజ్ఞానము నశించినపిమ్మట మరలభోగమును, నేను మర్త్యుండ ననెడి విపరీతవ్యవహారమును ఎట్లు గలుగును? ఉ. సర్పభ్రాంతి నశించి రజ్జుజ్ఞానమువచ్చినను, భ్రాంతికార్యములగు దేహాకంపాదులు కించిత్కాలంబుండి పెనుక నశించును. మరల మందాంధకారముగల్గినపుడు, ఆరజ్జువు సర్పమువలెనే తోచును. ఈ ప్రకారమే, ప్రారబ్ధకర్మభోగమును జ్ఞానోదయమైనపిమ్మట కించిత్కాలమండి పెనుక నశించునుగాని, అపుడే నశింపదు. మఱియు, కర్మభోగకాలమందు నేను మర్త్యుండననియంం దోచవచ్చును. ప్ర. మరల, మర్త్యత్వబుద్ధి యందయించిన యెడల, దానిచేత తత్త్వజ్ఞానము నశింపబడదా? ఉ. ఒకానొకపుడు నేను మర్త్యుండననెడి ఇట్టివిపరీతజ్ఞానోదయంబైనను, దానిచేత ఆగమప్రమాణజన్యమైన తత్త్వజ్ఞానము నశింపబడదు. మఱియు, ఇది, యథార్థవస్తుజ్ఞానముచేత భ్రాంతిజ్ఞాననివృత్తిరూపమైనదేగాని, జీవన్ముక్తి ప్రతము నియమముగా అనుష్ఠించుటకాదు. కనుక,రసనేవియగు పురుషుడు తుద్బాధను పోగొట్టుకొనుటకై ఒకదినమందే మాటిమాటికి నెట్టు భక్షించుచున్నాడో, అటువలెనే యెప్పుడెప్పుడు దేహేంద్రియాదులయందు అధ్యాసముకలుగునో, అప్పుడప్పుడు మాటిమాటికి తత్త్వజ్ఞానాభ్యాసముం జేయంచున్నందున, ఒకానొకపుడు నేను మర్త్యుండననెడి బుద్ధికలిగినను, మరలతత్త్వజ్ఞానాంతరముచేత భ్రాంతిజ్ఞానమే బాధింపబడును. ప్ర. రజ్జుసర్పదృష్టాంతమందువలె ప్రకృతదృష్టాంతమందు (దశముడవు నీవైతివి) అనెడి వాక్యవిచారజన్యజ్ఞానముచేత భ్రమనివర్తింపబడుచుండగా, పెనుకనుండుదానికార్యంబెద్ది? ఉ. నేనే దశముడనననెడి జ్ఞానోదయంబగుచుండగా, (శిరస్తాడన పూర్వకముగాగల = నెత్తికొట్టుకొనుటంగల)

దుఃఖమే నివర్తించునుగాని, అట్లు కొట్టుకొనుటవలన కలిగిన శిరోవ్రణము అప్పుడే నశించక కొంతకాలమునకు నశించును. ప్ర. తత్త్వజ్ఞానముకలిగిన పిమ్మటకూడ సంసారమున్నయెడల అపుడు జీవన్ముక్తికి పురుషార్థత్వంబెట్లు? ఉ. దశముడుచావలేవనెడి లాభముచే గలిగిన సంతోషము శిరోవ్రణదుఃఖమునై ఎట్లునుఱుగుపఱిచునో, అటువలెనే తత్త్వజ్ఞానముచే గలిగిన ముక్తిలాభము ప్రారబ్ధసుఖమును మఱుగుపఱిచుచున్నది. కనుక, జీవన్ముక్తికి పురుషార్థత్వమున్న దేను. ప్ర. జ్ఞానముచే నివర్తింపదగని ప్రారబ్ధకర్మఫలమునకు నివృత్తి యెట్లు? ఉ. దశమునియొక్క శిరోవ్రణము ఔషధముచేత యొకమాసమునకు నివర్తించినట్లు ప్రారబ్ధకర్మఫలము భోగము చేతనే కొంతకాలమునకు నివర్తించును. ఈ పైజెప్పినచొప్పున "కిమిచ్ఛన్ కస్యకామాయ శరీరమనుసంధ్వరేత్" అనెడి పూర్వోక్తస్మృతియొక్క యంతరార్థముచేత చిదాభాసునియొక్క దుఃఖనివృత్తియనెడి (షష్ఠీఅవస్థ) వ్యాఖ్యానము చేయబడెను. ఇకను చిదాభాసునియొక్క (తృప్తి) అనెడు సప్తమీ అవస్థను, వ్యాఖ్యానముఁ జేసెదము. స్త్రీచందనాది విషయములవల్ల కలిగిన (తృప్తి) మఱియొక విషయసుఖేచ్ఛను పుట్టించుచున్నందున అది (సాంకుశము) అనబడును. అపరోక్షజ్ఞానమువల్ల కలిగినతృప్తియో, మఱియొకసుఖేచ్ఛను పుట్టించనందున ఇది (నిరంకుశము) అనిచెప్పబడును. విద్వాంసుడు ఇట్టి తృప్తి గల్గియున్నందున, తన కృతకృత్యతచేతను ప్రాప్తప్రాప్యతచేతను చెప్పబోయెడి ప్రకారము ఆనందించుచున్నాడు. ప్ర. అందు కృతకృత్యత యనునది యెద్ది? ఉ. తత్త్వజ్ఞానోదయమునకంటె పూర్వము ఈ విద్వాంసునకు ఇహలోకమందు సిద్ధప్రాప్తి అనిష్టనివృత్తులకొఱకు కృషివాణిజ్యాదులును, స్వర్గాదిసిద్ధికొఱకు యజ్ఞ ఉపాసనాదులును మోక్షసాధన జ్ఞానసిద్ధికొఱకు వేదాంత శ్రవణాదులును, ఎవ్వియెవ్వి చేయదగియుండెనో, అవియన్నియు ఎపుడు సాంసారిక ఫలేచ్ఛ లేనంటినను, బ్రహ్మానందసాక్షాత్కారమైనందునను, చేయబడినట్లాయెను. కనుక, (ఇతఃపరము) అనుష్ఠించదగినది లేనందున, నిదియే (కృతకృత్యత) అనంబడును.

మఱియు, విద్వాంసుడు, ఈ తన కృతకృత్యతను ప్రతియోగిఅనుసంధానపూర్వకముగా చెప్పబోయెడి ప్రకారమున దలంచుచు తత్ఫలభూతంబైన తృప్తిఁజెందుచున్నాడు. ప్ర. అట్లు తలంచి తృప్తిఁజెందు విధంబెట్లు? ఉ. అజ్ఞులు పుత్రాద్యపేక్షచేత దుఃఖితులైనను, పరమానంద పూర్ణుండగునేను, ఏ యిచ్ఛచేతను దుఃఖితుండగాను. ప్ర. అట్లు ఐహిక సుఖార్థులకంటె నీకు విలక్షణత్వమున్నను, ఆముష్మిక సుఖార్థులకంటె విలక్షణత్వము లేదుగదా? ఉ. స్వర్గలోక బ్రహ్మలోకాద్యపేక్ష గలవారలు, కర్మోపాసనలం జేసినను, సర్వలోక స్వరూపుండ నగునేను వానిం జేయను. ప్ర. నీకు స్వప్రయోజనము కొఱకు ప్రవృత్తి లేకపోయినను, పరప్రయోజనముకొఱకైనను ప్రవృత్తి లేదాయేమి? ఉ. అధికారులైనవారలు వేదశాస్త్రాధ్యయనమలం జేయింతురు. నేనో, అక్రియత్వముచే నిర్వికారుండ నైనందున ఆ యధికారము నాకు లేదు. ప్ర. నీవు స్వదేహరక్షణముకొఱకు భిక్షాహరణాదులను, పరలోక సిద్ధికొఱకు స్నానాదులం జేయఁచుండగా, నీకు అక్రియత్వం బెట్లు? ఉ. నాయందు సిద్ధాభిక్షాస్నాన శౌచాదులను అన్యులు కల్పించుచున్నారుగాని, మద్దృష్టిపథమున అవి నాకులేవు. కనుక, అందుచేత నాకు బాధకములేదు. ప్ర. అన్యకల్పనముచేత నీకు బాధకము లేకపోవు టెట్లు? ఉ. అన్యులపల్ల ఆరోపింపబడిన అగ్నిచేత, గుఁడ్డాపుఁడ్డాది పొద కెట్లు దహింపబడవో, అట్లు నాయందు అన్యులచే ఆరోపింపబడిన సంసారధర్మములను నేను బొందను. ప్ర. నీవు, ఇతరఫలేచ్ఛ లేనందున కర్మములంజేయకున్నను, తత్త్వసాక్షాత్కారముకొఱకు వేదాంతశ్రవణాదులనైనం జేయవా? ఉ. తత్త్వమును దెలియనం దున సంశయించువారలు వేదాంతార్థ శ్రవణమననములం జేయుందురు. నేను తత్త్వము కెఱింగినందున శ్రవణమననములం జేయను. ప్ర. నీవు తత్త్వము కెఱింగినవాడ వగుట్చే శ్రవణమననములం జేయకున్నను, విపర్యయమును పోగొట్టుకొనుటకు నిదిధ్యాసమునైనం జేయవా? ఉ. దేహమందు ఆత్మబుద్ధిలక్షణమైన (విపర్యయమును) నే నెప్పటికిని భజింపనందున (అహం

బ్రహ్మాస్మి) అనెడి నిదిధ్యాసరూపమైన ధ్యానముతో నాకు బ్రయోజనము లేదు. ప్ర. నీకు విపర్యయము లేనపుడు (నేను మనుష్యుండను) అనెడి వ్యవహారం బెట్లు ఘటించును? ఉ. (నేను మనుష్యుండ ననెడి వ్యవహారము) అనాదిగా అభ్యసింపబడిన విపర్యయ వాసనవలన కల్పింపబడుచున్నది. ప్ర. అట్టి మనుష్యవ్యవహార నివృత్తిసిద్ధికొఱకైనను, నీవు ధ్యానమును సంపాదింపవా? ఉ. పూర్వవాసనవలన కల్పింపబడిన యీమనుష్యవ్యవహారము ప్రారబ్ధకర్మక్షయమువలన క్షయించుచేగాని, కర్మము క్షయించనపుడు ధ్యానసహస్రము వల్లనైనను క్షయింపదు. ప్ర. ప్రారబ్ధకర్మ నిమిత్తకమైన పూర్వోక్త వ్యవహారాబాహుళ్యతకొఱకైనను, ధ్యానమును జేయవా? ఉ. అట్టి వ్యవహారము నాకు ఆబాధకంబైనందున ధ్యానముతో ప్రయోజనం బేమి? ప్ర. నీవు విక్షేపపరిహారముకొఱకు సమాధినైనం జేసికొనవా? ఉ. నాకు విక్షేపము లేనందున సమాధితో బ్రయోజనములేదు. మరియు, విక్షేపసమాధులు వికారియైనమనస్సునకేగాని, నిర్వికారుండనగు నాకు లేవు. కనుక, సమాధి అధికారము నాకు లేదు. ప్ర. అట్లైనను, నీవు సమాధిఫలమైన అనుభవమునైనను సంపాదించుకొనవా? ఉ. ఆసమాధిఫలమైన బ్రహ్మానుభవము నాస్వరూపమైనందున నాకంటె అన్యమైన అనుభవం బెక్కడిది? కనుక, నేను చేయదగినదంతయు జేయబడెను. పొందదగినదంతయుం బొందబడెను. ప్ర. నీకు, (సర్వత్ర) కర్తృత్వముడేసపుడు, అనియతవృత్తిత్వము సంభవింపదా యేమి! ఉ. అకర్తనగునాకు ప్రారబ్ధకర్మవశమున లౌకికవ్యవహారమైనను, శాస్త్రీయ వ్యవహారమైనను, మఱియొక విధమైన దెద్దివచ్చినను రానిమ్ము. కర్మము నతిక్రమించి ప్రవర్తింపను. మఱియు, నేను కృతకృత్యుండనైనను, మఱియొక జనకుడైన లోకానుగ్రహ వాంఛచేత శాస్త్రీయమార్గమునుండే ప్రవర్తింతును. ప్ర. నీవు శాస్త్రీయమార్గమందు ప్రవర్తించిన యెడల, తదభిమాన యుక్తమైన వికారము నీకు సంభవింపదా? ఉ. దేహము, దేవార్చన స్నానశౌచ భిక్షాదులయందు ప్రవర్తించును. వక్క, ప్రణవమును వేదాంతశాస్త్రమును

జపపఠనమూలం జేయుము. బుద్ధి, విష్ణుధ్యానముం జేయుము. లేక, బ్రహ్మానంద మంటైను లయించును. ఈ విషయమున నేను సాక్షినై చేయువాడను చేయించువాడనుగాక యున్నాను. ప్ర. అట్లైనయెడల, కర్మకిని నీకును, కల నామము సంభవించుగదా? ఉ. కర్మయు, నేనును, ప్రాక్పశ్చిమ సముద్రముల వలె విభిన్నవిషయవంతుల మైనందున కలహాము సంభవింపదు. ప్ర. ఆ విభిన్న విషయత్వం బెట్లు? ఉ. కర్మకి, దేహాద్యాగ్బద్ధులయందు నిర్బంధమేగాని, సాక్షి యందు లేదు. జ్ఞానికి (సాక్షిఅలేపత్వమందు) నిర్బంధమేగాని (ఇతరత్ర) లేదు. ఇట్లు ఇరువురును విభిన్న విషయవంతులై యుండిరను, అన్యోన్య వృత్తాంతములం దెలియనేరక, (చెవిటివాండ్రవలె) ఏ జ్ఞానికర్మలు కల హించు కొనెదరో, వారు, విద్వాంసులచేత పరిహసింప బడుదురు. ప్ర. అట్లు పరిహసింప బడుటకు కారణం బేమి? ఉ. ఏసాక్షిని కర్మ యొఱుంగడో, ఆ సాక్షికి బ్రహ్మత్వము జ్ఞానియెఱింగెను. అందుచే కర్మకి లోపమేమి? మఱియు, జ్ఞానిచే మాయికము లని విడునబడిన దేహాద్యాగ్బద్ధులచేత కర్మ ప్రవర్తించు చున్నాడు. అందుచే జ్ఞానికైను లోప మేమి? కనుక, వారిరువురును నిర్విషయ కలహాకారు లైనందున విద్వాంసులచేత పరిహసింప బడుదురు. ప్ర. జ్ఞానికి ప్రయోజనశూన్యం బగుటపలన కర్మములయందు ప్రవృత్తి కూడదుగదా? ఉ. సరి, ఆ ప్రయోజన శూన్యత్వము నివృత్తి యందును, సమంబయ్యెయున్నది. కనుక, నివృత్తియుండగూడదు. ప్ర. అయితే, నివృత్తికి బోధ హేతుత్వముకల్గియుండగా, దానివలన ప్రయోజనము లేదని చెప్పవచ్చునా? ఉ. సరి, ఆబోధహేతుత్వమనెడి ప్రయోజనము విద్వత్సభాగమ వేదాంత శాస్త్రార్థవిచార ద్వారా, ప్రవృత్తికంగలదేను. ప్ర. (బుద్ధునకు = బోధగలవానికి) (పునఃబోధతోపనిలేనపుడు, ప్రవృత్తివలన ప్రయోజనం బేమి? ఉ. సరి, బుద్ధునకు (పునఃబోధతోపనలేనపుడు, దానికిహేతువగు నివృత్తివల్లను, ప్రయోజనము లేదు. ప్ర. ఒకానొకపుడు పుట్టినబోధకు స్థిరత్వ ముకొఱకైనను, నివృత్తి, యంపయోగింపదా? ఉ. స్థిరత్వమా (బాధక అభా

వమును) అపేక్షించునేగాని యితరసాధనమును నపేక్షించదు. కనుక, వేదాంత వాక్యప్రమాణజన్యజ్ఞానమునకు బలవంతమైన యితరప్రమాణముచేత బాధ లేనందున, ఆబోధ స్థిరముగానే యుండును. కనుక, అట్టిస్థిరత్వము కొఱకు సాధకానంతరము అనుష్ఠింపదగినది కాదు. ప్ర. ఇతరప్రమాణముచే బాధింప బడకున్నను, అవిద్యచేతనైనను, దానికార్యంబగు కర్తృత్వాది అధ్యాసముచే నైనను, బాధింపబడదా? ఉ. బోధచేత పూర్వమే అవిద్యయును, దానికార్యం బగు అధ్యాసయును బాధింపబడినందున, అవి, బోధనుబాధించుటకుదగవు. ప్ర. బోధచేత అవిద్యబాధింపబడినను, దానికార్యమగు దేహాదిఅధ్యాసము బాధింప బడమిచే దోచుచున్నందున, దానిచేనైనను బోధ, బాధింపబడదా యేమి? ఉ. జీవించియున్న యెలుక, పిల్లిని చంపనపుడు, చచ్చినయెలుక పిల్లిని ఎట్లు చంపజాలదో, ఆప్రకారమే, ఉపాదానకారణమైనఅవిద్య నశింపబడినపుడు, దానికార్యమునశింపబడినదేయైనందున అదియు బోధను బాధింపందగనే దగదు. మఱియు, సమర్థుడైనవాడు పాశుపతాస్త్రముచే గొట్టబడియుం డావని యెడల, అట్టివాడు శల్యగర్భితములైన వస్తువులచేత జచ్చెననుట యందు ప్రమాణంబెట్లు లేదో, అటువలెనే, చిత్రములైన (స్వకార్యములగు) ప్రమాతృత్వకర్తృత్వభోక్తృత్వాదులచేత వృద్ధిబొందుచున్న అవిద్యతోడి (మొదట) (బోధయనెడుసమ్రాట్టు) యుద్ధముజేసి, ఆఅవిద్యను జయించెను. అట్టి బోధస మ్రాట్టు, ఇపుడు అభ్యాసపాటవము చేత సుదృఢమైయుండున్నది. ఇట్లున్నపుడు కారణ మగు అవిద్యలేని = (నిర్మూలమగు) అధ్యాసముచేత బోధ, బాధింప బడదు. కనుక, బోధసమ్రాట్టుచే జంపబడిన అజ్ఞాన తత్కార్యముల నెడి శవములున్నను, వానిచేత బోధసమ్రాట్టునకు భీతిలేక పోవుట మాత్రమేగాక, కీర్తియుండంగలదు. ప్ర. సరి, ఇట్లు చెప్పుటచేత ప్రకృతమందు లాభ మేమి? ఉ. ఏపురుషుడు అవిద్యాతత్కార్య ఘాతకమైన (అతిశూరత్వముగల) బ్రహ్మైక్యబోధ యనెడు (సమ్రాట్టుతోటి) ఎప్పటికిని విడువకుండునో, ఆపురుషునకు దేహాదినిష్ఠమైన ప్రవృత్తిచేనైనను, నివృత్తిచేనైనను, ఇష్ట

మనిష్టములేదు. ప్ర. జ్ఞానికిపలె అజ్ఞానికిని, కర్మములయందు ప్రవృత్తితోటిపని లేదుగదా? ఉ. బోధలేనివాడు, స్నానదానజపతపాదులయందు ప్రవృత్తిం గల్గియుండవలె. ప్ర. విద్వాంసుడు, అట్టికర్మల మధ్యనున్న యెడల అపు డతడు చేయదగిన కార్యంబేమి? ఉ. అట్టికర్మల మధ్యను విద్వాంసు డుండినపుడు, వారియిష్టప్రకారము దేహవాగ్బుద్ధులచేత స్నానదాన జపతపాదిసర్వక్రియలం జేయించుండునుగాని, ఆకర్మలను నివారింపడు. ప్ర. అయితే, యీ విద్వాంసుడు, తత్త్వబోధేచ్ఛగలవారి మధ్యనున్నపుడు చేయదగిన కార్యంబేమి? ఉ. ఈ విద్వాంసుడు ముముక్షు జనమధ్యమున నున్నపుడు, ఆముముక్షువులకు తత్త్వజ్ఞానోత్పత్తిసిద్ధింపజాలక, సర్వకర్మములను దూషించుచు, తానును కర్మములం ద్యజించును. ప్ర. అతడు అట్లు చేయుంటకు కారణం బేమి? ఉ. పాలుత్రాగెడు శిశువుయొక్క యిష్టప్రకారము, వాని తండ్రి యెట్లు ప్రవర్తించునో అటువలెనే, విద్వాంసుడును, అజ్ఞానులయందు పరమకృపాళు వైనందున వారియిష్టప్రకారమే ప్రవర్తించును. ప్ర. అదృష్టాంతం బెట్లు? ఉ. తండ్రి, శిశువుయొక్క పాదములచేత తన్నబడినను, దుఃఖకోపములం జేసికొనకుండుట మాత్రమేగాక, ఆబాలుని ఎట్లులాలించునో, ఆప్రకారమే విద్వాంసుడు అజ్ఞులచే నిందింపబడినను, స్తుతింపబడినను, మరల వారలందాను నిందించుచున్నవాడును, స్తుతించుచున్నవాడునుంగాక, వారలకు తత్త్వబోధ యెట్లు కలుగునో, అట్లు ఆచరించుచుండును. ప్ర. అతను అట్లు ఆచరించుటకు కారణం బేమి? ఉ. ఈలోకమందు విద్వాంసునియొక్క, యే ఆచరణమునే అజ్ఞాని తత్త్వమును పొందగలడో, ఆ ఆచరణము విద్వాంసునిచేత అవశ్యము చేయదగినది. ప్ర. అతను, అటువలెనే యితరకార్యములం జేయడా? ఉ. ఈలోకమందు విద్వాంసులకు అజ్ఞునిబోధించుటకంటె, చేయదగిన మఱి యొకకార్యములేదు. కనుక, ఇతను అజ్ఞులయిష్టప్రకారము ప్రవర్తించుచు వారలకు బోధగలిగెడి యుపాయము వెదకుచుండును. ఈపై జెప్పినజ్ఞాన విద్వాంసుడు తనకృతకృత్యత్వతచేతను, ప్రాప్తప్రాప్యతచేతను, తృప్తుడై చెప్పు

బోయెడి ప్రకారము తలంచుచున్నాడు. ప్ర. అది యెట్లు? ఉ. దేశకాలా
ద్యనవచ్ఛిన్నమైన నా నిజరూపమగు కూటస్థుని నేనెఱిగినందున నేను
ధన్యుండ ధన్యుండననియం, నా కిపుడు బ్రహ్మానందము స్పష్టముగా స్ఫురించు
చున్నందున నేనుధన్యుండధన్యుండననియం, నాకిపుడు సంసారదుఃఖము దోచ
నందున నేనే ధన్యుండ ధన్యుండననియం, నిదిపరకు నాకు గల అజ్ఞానంబెక్క
డనో పలాయితంబైనందున నేనే ధన్యుండ ధన్యుండ ననియం, నేను చేయ
దగినది కొంచెమైనను లేనందున నేనే ధన్యుండననియం, నేనిపుడు పొందవగిన
సర్వమును పొందినందున నేనే ధన్యుండ ధన్యుండ ననియం, నాతృప్తికి సము
మైనతృప్తి, లోకమందెక్కడను లేనందున నేనే ధన్యుండ ధన్యుండ ననియం,
మాటిమాటికి నేనేధన్యుండ ధన్యుండననియం,(పునఃపునః)నేనేధన్యుండధన్యుండ
ననియం, ఆహా, మాపుణ్యము దృఢముగా ఫలించినది ఫలించినదనియం, ఆహా,
యీ పుణ్యసంపదవలన మేమే మే మనియం, ఆహా, మాయద్వైతశాస్త్రమే
శాస్త్రమనియం, ఆహా, మాగురువే గురువనియం, ఆహా, బ్రహ్మాద్యమే విద్య
యనియం, ఆహా, మాసుఖమే సుఖ మనియం, ఇట్లు ఆనందించుచున్నాడు.
ధన్యుడనగా కృతార్థుడు. ఈ గ్రంథమందు నెక్కడెక్కడ నేయే విషయ
ములు మాచేజెప్పబడినవో, అవియన్నియం, శాస్త్రములయందు చెప్పబడిన
వేయని తెలియవలెను.

అవ. ఇపుడు, బ్రహ్మానద్యమే మోక్షహేతు వని జెప్పుచున్నారు.

అహంబ్రహ్మేతినియతం మోక్షహేతుర్మహాత్మనామ్,
తస్మాద్దేహాత్మతాం హిత్వా బ్రహ్మాస్మీతి వినిశ్చిను. 113

టీ. మహాత్మనాం = పెద్దలకు, అహంబ్రహ్మేతి = నేను బ్రహ్మమనెడి,
నియతం = నిశ్చయము, మోక్షహేతుః = ముక్తికికారణమైనది, తస్మాత్ =
అందువలన, దేహాత్మతాం=శరీరమే నే ననెడి స్వభావమును, హిత్వా=విడచి,
బ్రహ్మాస్మీతి = నేను బ్రహ్మమైతి ననని, వినిశ్చిను = నిశ్చయించుకొనుము.

తా. మహాత్ములకు నేను బ్రహ్మ మనెడి స్థిరబుద్ధి, మోక్షకారణమై యున్నది. కనుక, నీవు దేహమే నే ననెడి స్వభావమును విడిచి బ్రహ్మంబైతి నని నిశ్చయించుకొనుమనుట.

అవ. ఇపుడు, పురుషప్రయత్నసాధ్యములైన బంధమోక్షకారణము లం జెప్పుచున్నారు.

ద్వేపదే బంధమోక్షాభ్యాం నిర్మమేతి మమేతిచ,
మమేతి బధ్యతే జంతుః నిర్మమేతి విముచ్యతే. ౬౬

టీ. బంధమోక్షాభ్యాం = బంధమోక్షములకొఱకు, మమేతి = నా సంబంధియని జెప్పెడి పదంబొకటియం, నిర్మమేతి = నాసంబంధికాదనిచెప్పు పదంబొకటియం, ద్వేపదే = ఈ రెండుపదములును కారణములగుచున్నవి. దేనికెద్ది కారణంబనినం జెప్పుచున్నారు. జంతుః = ప్రాణి, మమేతి = నాసంబంధియని, బధ్యతే = బంధింపబడుచున్నది, నిర్మమేతి = నాసంబంధికాదని, విముచ్యతే = బంధమువలన విడువబడుచున్నది.

తా. నాదియని, చెప్పబడెడి పదంబొకటియం, నాదికాదనిచెప్పు పదంబొకటియం, ఈ రెండుపదములును, బంధమోక్షకారణము లగుచున్నవి. అందు, ప్రాణి, నాదియనెడు భ్రమరూపదృఢాభిమానమువలన బంధింపబడుచున్నదనియం, నాది యని దృఢముగా అభిమానించనిచో (ప్రపంచము మిథ్య యని దెలియంటచేత) సంసారబంధవిముక్తిని పొందుచున్నదనియం అభిప్రాయము.

అవ. కనుక, నీవు సర్వసంకల్పములను విడువు మని జెప్పుచున్నారు.

బాహ్యాచింతా నకర్తవ్యా తథైవాంతరచింతకా,
సర్వచింతాం సముత్సృజ్య స్వస్థోభవసదాబుధో. ౬౭

టీ. బుధో = ఓయిబుధుమహర్షీ, బాహ్యాచింతా = (భార్యా పుత్ర గృహక్షేత్రాది విషయమైన బాహ్యవిషయము చింతనము, కర్తవ్యా =

చేయదగినది, న=కాదు, ఆంతరచింతకాఅనావనెడి ఆంతరచింతనములును, తథైవ = ఆప్రకారమే, అనగా చేయదగినదికాదనుట. సర్వచింతాం = సకలవిధచింతనమును. సమూత్సృజ్య = లెస్సగా విడచి, సదా = ఎల్లప్పుడును, స్వస్థః = స్వస్థుడవు, భవ = అగుము.

తా. ఓయి బుభువహ్నీ, భార్యాపుత్రగృహక్షేత్రాదిరూపమైన యిదియనెడు, భావ్యవిషయచింతనమును, అహమనెడి ఆంతరచింతనమును చేయదగినదికాదు. కనుక, నీవు సర్వచింతలను నిశ్శేషముగావిడచి స్వస్థుడవగుమనుట.

అవ. ఋభుడు, సర్వజగమునకు సంకల్పమేకారణమని చెప్పుచున్నారు.—

సంకల్పమాత్రకలనేన జగత్సమగ్రం
సంకల్పమాత్రకలనేన జగద్విలాసః,
సంకల్పమాత్రమిదముత్సృజ నిర్వికల్ప
మాశ్రిత్య మామకపదం హృది భావయస్వ. ౬౮

టీ. సంకల్పమాత్రకలనేన = మనస్సంకల్పమాత్ర సంబంధముచేత, జగత్సమగ్రం = ఫలసహితప్రపంచంబంతయుం కనబడుచున్నది, సంకల్పమాత్రకలనేన = మనస్సంకల్పమాత్రసంబంధముచేత, జగద్విలాసః=ప్రపంచచమత్కారము చూడబడుచున్నది, ఇదం = ఈ, సంకల్పమాత్ర = సంకల్పమాత్రమగు మనస్సును, ఉత్సృజ = విడువుము, నిర్వికల్పం = అమనస్కత్వమును, ఆశ్రిత్య = ఆశ్రయించి, మామకపదం = వైష్ణవపదమును (పరమపదమును, పరమాత్మస్వరూపంబనుట) హృది = బుద్ధియందు, భావయస్వ = భావించుకొనుము.

తా. మనోమాత్రసంబంధముచేత ఈజగంబంతయుం గనంబడుచున్నది. మఱియుం, మనోమాత్రసంబంధముచేతనే యీప్రపంచచమత్కారము చూడబడుచున్నది. కనుక (చాకలి మురికిచేత మురికిని బోగొట్టినట్లు) సంకల్ప

మాత్రమగు మనస్సును మనస్సుచేతనే విడచి అమనస్కత్వమున్ శ్రయించి వైష్ణవపరమపదమును బుద్ధియందు స్మరింపుమని అభిప్రాయము.

అవ. ఇపుడు పరమాత్మయగు వరాహభగవంతునియొక్క (తన యొక్క) స్మరణకీర్తనాదులచేత జీవితకాలమును గడపుమని చెప్పుచున్నారు.-

మచ్చింతనం మత్కథన మన్యోన్యం మత్ప్రభాషణం,
మదేకపరమోభూత్వా కాలన్నయ మహామతే. ౬౯

టీ. హేమహామతే=ఓయిమహామేధావియగు బుభుమహర్షీ! మచ్చింతనం=పరమేశ్వరుండనగునన్ను చింతించుట, మత్కథనం=విష్ణువగునన్ను జెప్పుకొనుట, అన్యోన్యం = గురుశిష్యసంవాదద్వారా, మత్ప్రభాషణం=పరమాత్మయగు నన్నుగురించి సంభాషించుకొనుచును, ఏవం = ఈ ప్రకారము, మదేకపరమః=పరమాత్మయగునేనే ముఖ్యస్వరూపము గలవాడవు, భూత్వా=అయి, కాలం = జీవితకాలమును, నయ = గడపుము.

తా. ఓయిమహామేధావియగు బుభుమహర్షీ! పరమేశ్వరుండనగునన్ను చింతించుచును, నన్ను జెప్పుకొనుచును, గురుశిష్యసంవాదద్వారా పరమాత్మయగు నన్నుగురించి సంభాషించుకొనుచును, ఇట్లు, నేనే ముఖ్యస్వరూపము గలవాడవై ప్రారబ్ధకర్మఫలభోగకాలమును గడపుమని యభిప్రాయము.

అవ. బాహ్యవ్యవహారమున్నపుడు పరమేశ్వరుండవగునిన్ను దృఢముగా పూర్వోక్తప్రకారము చింతించుచు కాలముగడపుటకు అశక్యమని శంకింపగా, జెప్పుచున్నారు.

చిదిహాస్తీతి చిన్మాత్ర మిదం చిన్మయమేవచ,
చిత్త్వం చిదహమేతేచ లోకాశ్చితి భావయ. ౭౦

టీ. చిత్ = బ్రహ్మము, ఇహ = ఇక్కడ, అస్తీతి = ఉన్నదనియు, ఇదం = ఈ ఘటపటాదిపదార్థము, చిన్మాత్రం=బ్రహ్మమే యనియు, చిన్మయమేవచ=బ్రహ్మమయమే యనియు, చిత్త్వం=బ్రహ్మమయంబే ననియు చిదహం=

బ్రహ్మాభేనేతనియం, ఏతేశ్లోకాశ్చ = ఈశ్లోకములును, చిదితి = బ్రహ్మాభేనని, భావయ = స్మరింపుము.

తా. చిత్తే యిక్కడ నున్నదనియం, ఈఘటపటాదికార్యవికారంబు తయం చిన్మాత్రంబేయనియం, చిన్మయమేననియం, చిత్తేనివనియం, చిత్తేనే ననియం, ఈశ్లోకములును చిత్తేయనియం స్మరింపుము. ఇట్లు స్మరింపుచు రాగా అభ్యాసదార్ఢ్యముచేత నామరూపములుదోచక తత్కారణంబగు బ్రహ్మము భవముకలుగుననియం, ఇదియే బ్రహ్మాభ్యాసంబనియం, అభిప్రాయము.

అవ. అట్టి బ్రహ్మాభ్యాసముగలవాడు చేయదగినకార్యము జెప్పుచున్నారు:—

చిదాత్మైకత్వవిజ్ఞానా త్పుణ్యాకర్మఫలేష్వపి,
రాగన్నిరాగతాన్నీత్వా నిర్లేపో భవ సర్వదా. 20

టీ. చిదాత్మైకత్వవిజ్ఞానాత్ = బ్రహ్మాత్మైక్యజ్ఞానమువలన, పుణ్యాకర్మఫలేష్వపి = పుణ్యాకర్మఫలములయందును, రాగం = ఆసక్తిని, నీరాగతాం = నిరాసక్తినిగా, నీత్వా = జేసి, సర్వదా, ఎల్లపుడును, నిర్లేపః = పుణ్యపాపకర్మఫలదోషములచే నంటబడనివాడవు, భవ = అగుము.

తా. జీవబ్రహ్మైక్యజ్ఞానమువలన పుణ్యాకర్మఫలములయందును నిరాసక్తుడవై పుణ్యపాపకర్మ ఫలములచే స్పృశింపబడని వాడవగుమనుట.

అవ. బ్రహ్మాభ్యాసకాలమందుపరోక్షజ్ఞానంబేయైనందున, అది, ధర్మాధర్మలక్షణముగల కర్మములచేత బాధింపబడు గాబోలునని శంకింపగా జెప్పుచున్నారు:—

అజ్ఞానజన్యకర్త్రాదికారకోత్పన్నకర్మణా,
శ్రుత్యుత్పన్నాత్మవిజ్ఞానప్రదీపో బాధ్యతే కథమ్. 21

టీ. అజ్ఞానజన్యకర్త్రాదికారకోత్పన్నకర్మణా - అజ్ఞానజన్య = భ్రాంతియనెడు యే అవిద్యాంధకారముగలదో దానివలన బుట్టిన, కర్త్రాదికారక=వి

కర్తృకరణ కారకములుగలవో వానివలన, ఉత్పన్న = పుట్టిన, కర్మణా = క్రియారూపమైన కర్మముచేత, శ్రుత్యుత్పన్నాత్మవిజ్ఞానప్రదీపః-శ్రుతి = వేదాంత ప్రబలప్రమాణమువలన, ఉత్పన్న=పుట్టిన, ఆత్మ=బ్రహ్మము యొక్క, విజ్ఞాన=విజ్ఞానమనెడి, ప్రదీపః=దేదీప్యమానదీపము, కథం=ఎట్లు, బాధ్యతే = బాధింపబడును, అనగా బాధింపబడదనుట.

తా. భ్రాంతియనెడు నే అజ్ఞానాంధకారముగలదో దానివలన బుట్టిన యే కర్తృకరణక్రియాకారకములు గలవో, వానివలన బుట్టిన క్రియాభూత మైనకర్మముచేత వేదాంతప్రబల ప్రమాణమువలన బుట్టిన ఆత్మజ్ఞాన మనెడి దేదీప్యమానదీపము బాధింపబడదనుట.

అవ. ఇపుడు, ప్రపంచమనెడిఅనాత్మభావమును పరిత్యజించి చిన్మాత్ర పరుండవగుమని చెప్పుచున్నారు:—

అనాత్మతాం పరిత్యజ్య నిర్వికారో జగత్స్థితౌ,
ఏకనిష్ఠతయాంతస్థ సంవిన్మాత్రపరోభవ. 23

టీ. జగత్స్థితౌ = ప్రపంచస్థితివిషయమై, అనాత్మతాం=ఆత్మకాదనెడి స్వభావమును, పరిత్యజ్య = విడిచి, నిర్వికారః = వికారములేనివాడవై, ఏక నిష్ఠతయా = అద్వితీయబ్రహ్మనిష్ఠచేత, (నిర్బీజనిర్వికల్పక సమాధిచేత) అం తస్థసంవిన్మాత్రపరః - అంతస్థ = ప్రపంచాతీతమం దుండెడి, సంవిన్మాత్రపరః = చిన్మాత్రపరుడవు, భవ = అగుము.

తా. ప్రపంచ విషయమైన అనాత్మభావమును విడచి నేను మనుష్యుండ ననెడి లోకవ్యవహారవికారములేనివాడవై, నిర్బీజనిర్వికల్పకసమాధిచేతను దేహేంద్రియాది ప్రపంచాతీతమం దుండెడి చిన్మాత్రస్వరూపము గలవాడవగు మనుట.

అవ. ఇపుడు, జీవేశ్వరులు కల్పితులని దృష్టాంత పూర్వకముగా చెప్పుచున్నారు:—

ఘటాకాశమఠాకాశౌ మహాకాశే ప్రతిష్ఠితౌ,

ఏవం యుక్తా చిదాకాశే జీవేశా పరికల్పితా. 24

టీ. మహాకాశే = పరిచ్ఛిన్నములేని పరిపూర్ణాకాశమందు, ఘటాకాశ మఠాకాశా = ఘటాకాశమఠాకాశములు, ప్రతిష్ఠితా = స్థాపింపబడినవి, ఏవం = ఈప్రకారము, చిదాకాశే = చిదాకాశ స్వరూపుండనగు, మాయా యందు, జీవేశా = జీవేశ్వరులు, పరికల్పితా = కల్పింపబడిరి.

తా. పరిపూర్ణమైన మహాకాశమందు ఘటమఠకుపాధులంగల ఘటాకాశమఠాకాశములు స్థాపింపబడినట్లు చిదాకాశస్వరూపుండనగు మాయందు. అచింత్యరచనాశక్తియంతమైన మాయచేత అవిద్యోపాధికుడైన జీవుడును మాయోపాధికుడైన ఈశ్వరుండును కల్పింపబడిరనుట.

అవ. ఇపుడు, జీవేశ్వరప్రతీతికి కారణము మాయాశబ్దమునకు వ్యుత్పత్తి పూర్వకముగా అర్థము జెప్పుచున్నారు:—

యాచప్రాగాత్మనో మే మా తథాంతేచ తిరస్కృతా,
బ్రహ్మవాదిభిరుద్గీతా సా మాయేతి వివేకతః. 25

టీ. ఆత్మనః = పరమాత్మయగు, మే = నాకు, ప్రాక్ = పూర్వము, యా = ఎద్ది, మా=లేదో, తథా = ఆప్రకారమే, అంతేచ=అంతమందును, (యా = ఎద్ది) తిరస్కృతా=బాధింపబడునో (లేక పోవునో) సా = అది, మాయేతి = మాయయని బ్రహ్మ వాదిభిః = వసిష్ఠాది అద్వైత బ్రహ్మవాదుల చేత, వివేకతః = వివేకమువలన, ఉద్గీతా = చెప్పబడెను.

తా. పరమాత్మనగు నాకు, ఎద్ది, పూర్వమందును లేక, అంత్యమందును బాధింపబడుటవలన లేకపోవుచు మధ్యకాలమం దున్నట్లు తోచుచున్నదో, అద్ది, మాయ యని వసిష్ఠాది అద్వైతుల చేత వివేకమువలన జెప్పంబడెనని భావింపుమనుట.

అవ. ప్రళయకాలమందు మాయాతత్కార్యములు లేనందున జీవేశ్వర వ్యవహారము లేదనియం, ఆత్మయొక్కడే యుండునని యుం జెప్పుచున్నారు.

మాయాతత్కార్యవిలయే నేశ్వరత్వం నజీవతా,
తతశ్శుద్ధచిదేవాహం వ్యోమవన్నిరుపాధికః. 21

టీ. మాయాతత్కార్యవిలయే = మాయయుం దానికార్యములగు స్థూల సూక్ష్మాదిప్రపంచమును లయింపుచుండగా, నేశ్వరత్వం = ఈశ్వరభావము లేదు, నజీవతా = జీవభావమును లేదు, తతః = అందువలన, వ్యోమవత్ = మహాకాశమువలె, నిరుపాధికః = ఉపాధిలేనట్టి, శుద్ధచిదేవాహం = పరిశుద్ధ చిద్రూపుండనగునేనే (భవామి) ఉంటున్నాను.

తా. ప్రళయకాలమందు మాయాతత్కార్యములు లయింపుచుండగా జీవేశ్వరత్వములు లేవు. కనుక, మహాకాశమువలె నిరుపాధికుండనగు నేనే యుండుచున్నానని భావింపుమనుట.

ప్ర. సృష్టికి పూర్వమందు జీవేశ్వరులు లేసివిధంబెట్లు? ఉ. అంతఃకరణోపాధికుడై, దేహాభిమానియై సుఖదుఃఖములను అనుభవించువాడు జీవుడనబడును. మాయోపాధికుడై ఆజీవులను నియమించువాడు ఈశ్వరుండనబడును. కనుక, అపుడు మాయాతత్కార్యములులేనందున జీవేశ్వరులనులేరు.

ప్ర. సృష్టికి పూర్వమందు మాయయైనను లేదా? ఉ. మాయయనగా చిచ్ఛక్తి యనంబడును. మఱియు, కార్యముద్వారా, యిక్కడ యీశక్తి యున్నదని గ్రహింపందగును. కనుక, తనకార్యమును జేయనిశక్తి, యున్నట్లు, అంగీకరింపబడదు. మఱియు, గోడయందు లిఖింపబడిన చిత్తరువునకును, దానిశక్తిని జీవితకాలము ఏకమైయుండుగాని, భిన్నముగ నుండదు. అటువలెనే, కార్యమగుప్రపంచము లేనపుడు, దానికారణంబగుశక్తి, యున్నట్లు అంగీకరింపంబడదు. కనుకనే, సృష్టికి పూర్వమందు బ్రహ్మం బొకటిదక్క, తదితరమైన మాయాతత్కార్యంబుల నెద్దియైనను లేదనీ "సదేవసోమ్యేదమగ్ర ఆసీత్, ఏకమే

వాస్వితీయం" ఇత్యాదిశ్రుతులుచెప్పుచున్నవి ప్ర. మాయారహితమైన, కేవల అరూపబ్రహ్మమునకు రూపము కలుగుటయంచు ప్రమాణంబేమి ? ఉ. "సభూమింవిశ్వతోవృత్వా వ్యాత్యతిష్ఠద్దశాంగులం" "ఏకారావర్తిచతథాహి స్థితిమాహ" అనెడి శ్రుతిసూత్రకారవాక్యములు చెప్పుచున్నవి. ఇట్లు, శ్రుతి యుక్తులవలన యోచించగా, బ్రహ్మమందుండు మాయాశక్తి నిశ్శేషముగా క్షయించి బహుకాలమునకు మరల పూర్వమువలెనే యైనదగుచు సాత్త్వికాది రూపమున పరిణమించినపుడు మరల పూర్వమువలెనే ఆ సూజీవులును ఈశ్వరుండును ఆయాకర్మఫలసాధనంబగు, ఆయాప్రపంచమును కలుగుచున్నట్లు తెలియవచ్చుచున్నది.

అవ. ఈ అర్థంబునే శ్రీవరాహభగవానులు చెప్పుచున్నారు.—

జీవేశ్వరాదిరూపేణ చేతనాచేతనాత్మకమ్,
సర్వం జగదిదం జాతం మత్త ఏవోక్తలక్షణాత్. 22

ఉక్తలక్షణాత్ = పూర్వము చెప్పబడిన పరిశుద్ధచిత్తునగు, మత్తఏవ = నాపల్లనే, జీవేశ్వరాదిరూపేణ = జీవేశ్వరాదిరూపముగా, చేతనా చేతనాత్మకం = జంగమస్థావరరూపముగు, సర్వం=సకలమైన, ఇదంజగత్ = ఈప్రపంచము, జాతం=పుట్టినది.

తా. ముందు చెప్పబడిన పరబ్రహ్మంబగునాపల్లనే, జీవేశ్వరాది రూపముగా చేతనాచేతనమగునదియైన యీజగమంతయును, కలిగెనను టు.

అవ. ఆజీవేశ్వరులలో నెవనియెవనిచేత యేయే సృష్టికలిగినదియంచు చెప్పుచున్నారు.

ఈక్షణాదిప్రవేశాంతా సృష్టి రీశేన కల్పితా,
జాగ్రదాదివిమోక్షాంత స్సంసారో జీవ [1]కర్తృకః. 23

---

1 కల్పితః.

టీ. ఈక్షణాదిప్రవేశాంతా = వీక్షణము మొదలుకొని ప్రవేశాంత పర్యంతము గలసృష్టి, ఈశేన=మాయోపాధికుడైన యీశ్వరునిచేత, కల్పితా= కల్పించబడెను, జాగ్రదాది విమోక్షాంతః = జాగ్రదవస్థ మొదలుకొని విమోక్షావస్థాంతమువరకుగల, సంసారః = సంసారము, జీవకర్తృకః = జీవకర్తృత్వముగలది, (అనగా జీవనిర్మితంబనుట.) (భవతి = అగుచున్నది.)

తా. బ్రహ్మమందుండునదియు, సత్త్వరజస్తమో గుణస్వరూపమైనదియు, జగత్కారణభూతమైన ప్రకృతి యనెడుపూర్వోక్తశక్తిగలదుగదా? అది మఱియు, విశుద్ధసత్త్వప్రధానమనియు, మలినసత్త్వప్రధానమనియు, తమఃప్రధానమనియు, ఇట్లు త్రివిధంబైయున్నది. అందు, విశుద్ధసత్త్వప్రధానము మాయయనియు, మలినసత్త్వప్రధానము అవిద్యయనియుం జెప్పబడును. మాయాఽవిద్యలయందు ప్రతిబింబించిన బ్రహ్మచైతన్యమేయీశ్వరుండనియు, జీవుడనియుం జెప్పబడును. అందు నీశ్వరుండు "తదైక్షత బహుస్యాం ప్రజాయాయ" ఇత్యాదిశ్రుతిచొప్పున, తమోగుణప్రధానమైన మాయను వీక్షించి ఆకాశాదిజగమంపుట్టించి దానిని పంచీకరణముజేసి అందు తాను ప్రవేశించెను పర్యంతముగలది యీశ్వరసృష్టి యనంబరగు. మఱియు, జాగ్రదవస్థ మొదలుకొనివిమోక్షాంతముగల సంసారమందుజీవునకు అభిమానముండుటవలన జీవసృష్టియనంబరగు. ఆజాగ్రదాదులు శ్రు. "సవీషమాయా పరిమోహితాత్మా శరీరమాస్థాయకరోతిసర్వం, స్త్రీఅన్నపానాది విచిత్రభోగైః సవీవజాగ్రత్పరితృప్తిమేతి, స్వప్నేపి జీవస్సుఖదుఃఖభోక్తా స్వమాయయా కల్పితవిశ్వలోకే, సుషుప్తికాలే సకలే విలీనే తమోభిభూతస్సుఖరూపమేతి, పునశ్చజాన్తాంతర కర్మయోగాత్ సవీవజీవస్స్వపితి ప్రబుద్ధః, పురత్రయే క్రీడతి యశ్చజీవస్తత స్తుజాతం సకలం విచిత్రం, జాగ్రత్స్వప్న సుషుప్త్యాది ప్రపంచం యత్పాకాశతే, తద్బ్రహ్మాహ మితిజ్ఞాత్వా సర్వబంధైః ప్రముచ్యతే. అని యిట్లు వినబడుచున్నవి. ప్ర. ఆనందమయమైన యీశ్వరునివలన ప్రపంచంబు పుట్టినవిధము 8ర) వశ్లోకమందు జెప్పెదమనిన అర్థంబేమి? ఉ. ఆనంద

మయమైన యీశ్వరుండు పూర్వోక్తప్రకారము వీడించి, (సుషుప్తి, స్వప్నమైనట్లు) హిరణ్యగర్భుడనెడి యీశ్వరుండాయెను. ప్ర. ఈహిరణ్యగర్భస్వరూపంబెద్ది? ఉ. ఈహిరణ్యగర్భుడు (వస్త్రమందు నూలువలె) జగత్తునందు కూడియయున్నందున (సూత్రాత్మ) అనియం జెప్పబడును. మఱియు, నితను, సర్వలింగశరీరోపాధికులగు జీవులయొక్క, సమష్టిస్వరూపుడై యున్నాడు. అందుకు కారణంబేమి? ఉ. సర్వవ్యష్టి లింగశరీరములయందును, నేనని అభిమానింపుచున్నందున సమష్టిరూపుడని చెప్పబడును, మఱియు నితను, ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తియుంతుడై యున్నాడు. ప్ర. ఈ హిరణ్యగర్భావస్థయందు, జగత్తు తోచెడివిధంబెట్లు? ఉ. ప్రాతఃకాలమందైనను, సాయంకాలమందైనను, చీకటియందు లోకంబెట్లుతోచునో, అటువలెనే, యీ హిరణ్యగర్భావస్థయందు జగత్తు అస్పష్టముగా దోచుచున్నది. మఱియు, గంజితో బూయబడిన, (ఘట్టితవస్త్రము) మసిమొదలైన ఆకారవిశేషములచేత (లాంఛితవస్త్రము) ఎట్లగునో, అటువలెనే, మాయయగు నీశ్వరునియొక్క స్వరూపము అపంచీకృతభూతకార్యములచేత (లింగశరీరము) లాంఛితమగుచున్నది. మఱియు, సస్యమైనను శాకవర్గమైనను కోమలముగా (సర్వత్ర) అంకురించినవై యెట్లుండునో, అటువలెనే, హిరణ్యగర్భావస్థయందు జగదంకురము పేలవమైయుండును. ప్ర. సరి, (విరాట్) స్వరూపంబెద్ది? ఉ. సూర్యోదయానంతరమెండచేత ప్రకాశింపజేయబడిన లోకంబెట్లుండునో, మరియు, వర్ణములచే నిండింపబడిన (రంజితవస్త్రంబెట్లుండునో) మరియు, సస్యమైనను శాకవర్గమైనను, ఫలితకాలమం దెట్లుండునో, అటువలెనే, పంచీకృత భూత కార్యోపాధికుడైన (విరాట్టుయొక్కశరీరము) విశ్వరూపముగా స్పష్టమై తోచుచున్నది. ప్ర. అటయిన (విరాట్) అనెడి యీశ్వరుండుండుటయందు ప్రమాణంబేమి? ఉ. శ్రీగీతాశాస్త్రమందుండు విశ్వరూపాధ్యాయమును, పురుషసూక్తమును ప్రమాణములై యున్నవి. విశ్వరూపాధ్యాయాదులయందు విరాట్టునుగురించి చెప్పిన యభిప్రాయంబేమి? ఉ. బ్రహ్మాదిస్తంబపర్యంతము

గల చేతన అచేతన రూపంబంతయు, విరాట్టుయొక్క స్వరూపమని చెప్పుచున్నవి. ప్ర. అట్లు చెప్పుటచేత కలిగెడు ఫలం బేమి? ఉ. అంతర్యామి హిరణ్యగర్భవిరాట్ బ్రహ్మవిష్ణురుద్ర ఇంద్ర అగ్నిహోత్రాది దేవతలును, విఘ్న భైరవ మైరాళమారికాయక్షరాక్షసాదిభూతగణములును, బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రాదిమనుష్యులును, గోఅశ్వమృగపక్ష్యాదులును, అశ్వత్థ * వట† చూతాదివృక్షములును, యవవ్రీహితృణాములును, జలపాషాణ మృత్తికాకాష్ఠ ‡ వాస్యాకుద్దాలకాదులును, ఇత్యాది ప్రపంచబంతయు, నీశ్వరస్వరూపమనియు, వానివానిని పూజించువారలకు అవియవి ఫలము లిచ్చెడివగునని యు, ఇట్లు శ్రీవిద్యారణ్యమునీశ్వరుండు శ్లో. ఈశసూత్ర విరాడ్వ్యోమ్నో విష్ణుశక్రేంద్రవహ్నయః, విఘ్నభైరవమైరాళమారికాయక్ష రాక్షసాః, విప్రక్షత్రియవిట్శూద్రా గవాశ్వమృగపక్షిణః, అశ్వత్థవట చూతాద్యా యవవ్రీహితృణాదయః, జలపాషాణమృత్కాష్ఠా వాస్యాకుద్దాల కాదయః, ఈశ్వరాస్సర్వఏవైతే పూజితాఃఫలదాయినః. అనిచెప్పియున్నాడు. ప్ర. వీనిని పూజించువారలకు, ఇవి ఫలంబిచ్చుటయందు ప్రమాణం బేమి? ఉ. "తంయథాయథోపాసతే తథైవభవంభవతి" ఇత్యాదిశ్రుతులు ప్రమాణములై యున్నవి. ప్ర. సర్వము, నీశ్వరస్వరూపంబైనయెడల పూజించువారలకు ఫలభేదంబెట్లు? ఉ. పూజ్యపూజనములయొక్క సాత్వికాదిగుణభేదముచేత ఫల భేదము కలుగును. ప్ర. సాంసాత్వికఫలసిద్ధి, యీశ్వరోపాసనమువల్ల కల్గినను, ముక్తి యెట్లు సిద్ధించును? ఉ. అద్వితీయబ్రహ్మతత్త్వమందు చేతనాచేతన రూపమైన యీజగం బంతయు "త్రయమేత త్సుషుప్తం స్వప్నమాయా మాత్రం" అనెడి శ్రుతిచొప్పున స్వప్నతుల్యమైయున్నది. కనుక, తనజాగర ణము లేకయే తన స్వప్నమెట్లు నివర్తించదో, అట్లు, బ్రహ్మతత్త్వజ్ఞానము లేకయే అజ్ఞానకల్పితమైన సంసారము నివర్తించదు. ప్ర. బ్రహ్మముకంటె,

---

* వట = మట్టి † చూత = మామిడి ‡ వాస్యాకుద్దాలకాదులు = ఊలి గుద్దలి మొదలైన పనిముట్లు.

అభిన్నులైన యీశ్వరజీవులు జగత్తులోనుండుటెట్లు? ఉ. ఆనందమయవిజ్ఞాన మయకోశములు ఈశ్వరజీవు లనబడును. వీ రిరువురును, మాయచేత కల్పించ బడిరి. కనుక, వీరు జగత్తులో నుండువారలే యగుదురు. ప్ర. బ్రహ్మమే, పారమార్థికం బైనపుడు, జీవేశ్వరులవిషయమై వాదులకుకలహించేమి? ఉ. వాదు లందఱును శ్రుతిసిద్ధశుద్ధాద్వైతజ్ఞానశూన్యు లైనందున మాయకులగు జీవేశ్వరుల విషయమై వ్యర్థముగా కలహింపుకొనుచున్నారు. కనుక, ముముక్షువులు జీవేశ్వరవాదములయందు బుద్ధినుంచందగదు. ప్ర. కారణకుగు కూటస్థబ్రహ్మ తత్త్వమును దెలియుటకొఱకు, కార్యములగు ఆ జీవేశ్వరులను పూర్వపక్ష ముగానైనను విచారింపందగదా? ఉ. సరి, అట్లైనయెడల ఆ జీవేశ్వరులే వకతత్త్వమని దలంచక, విచారింపుము. ప్ర. నీవు అద్వైతశాస్త్రములదుపలెనే, సాంఖ్య యోగశాస్త్రములయందును, తత్త్వంపదార్థములైన యీశ్వరజీవులు, అసంగచిద్రూపులనియును, పరిశుద్ధులనియుం జెప్పియుండగా, ఆ మతములకు పూర్వపక్షత్వంబెట్లు? ఉ. జీవేశ్వరులకు వాస్తవభేదమున్నదని సాంఖ్యయోగ మతస్థులు అంగీకరించిరి. మా సిద్ధాంతమందో, తత్త్వంపదార్థములైన రెంటికిని నేకత్వమేగాని భేదములేదు. కనుక, ఆత్మభేదమును, జగత్సత్యత్వమును ఈశ్వరుం డన్యుండనెడి యీభేదత్రయమును విడచినయెడల అపుడు సాంఖ్య యోగమతములు వేదాంతసమ్మతము లగును. మఱియుం, జలాకాశమేఘాకాశ ములు జలమేఘములకు అధీనము లైయున్నవి. వానికి ఆధారములగు ఘటా కాశ మహాకాశములు సునిర్మలములైయున్నవి. ఈ ప్రకారమే, యీశ్వర జీవులైన ఆనందమయవిజ్ఞానమయకోశములు మాయాబుద్ధులకు వశములై యున్నవి. మఱియుం, ఘటాకాశమహాకాశములకు నామమాత్రభేదంబేగాని వాస్తవమున భేదంబెట్లులేదో, అటువలెనే, కూటస్థబ్రహ్మములకును నామ మాత్రభేదంబేగాని వాస్తవభేదములేదు. కనుక, సృష్టికి పూర్వము ఏ అద్వైత బ్రహ్మతత్త్వము శ్రుతులయందు వినబడుచున్నదో, అదియే, యిపుడును సికమీదను సత్యమై శేషింపుచున్నది. ఇట్లుండగా మాయచేత అందఱును

వ్యర్థముగా భ్రమించియంన్నారు. ప్ర. అయితే, ప్రపంచము మాయామయ్యు మనియం, తత్త్వము అద్వైతమనియం జెప్పెడివారును, సంసారవంతులై యయ్యన్నపుడు, తత్త్వజ్ఞానముతో ప్రయోజనం బేమి? ఉ. అద్వైతశాస్త్ర జ్ఞులలో గొందఱికి కర్మవశమున లోకవ్యవహార మున్నను, పూర్వము అజ్ఞాన దశయందువలె భ్రాంతియండదు. కనుక, శాస్త్రజ్ఞానముతో మహాప్రయో జనము గలదు. మఱియం, మాయయనెడి కామధేనువు, జీవేశ్వరులనెడిరెండు దూడలవలన యథేష్టముగా ద్వైతమును పిండినది. కనుక, తత్త్వము, అద్వై తమేగాని ద్వైతము కానేరదు. అందువలన మోక్షాపేక్షగలవాడ నైతివేని మా సిద్ధాంతము దెలిసికొని అనుష్ఠించుకొనుము ప్ర. మీసిద్ధాంతం బేమి? ఉ. వైరాగ్యబోధఉపరతు లనెడియీమూడును ముముక్షువుచేత సంపాదించుకొన దగినవి. ప్ర. అందు వైరాగ్యమునకు హేతుస్వరూప కార్యములెవ్వి? ఉ. విషయములయందు దోషదర్శనము వైరాగ్య హేతువనబడును. భోగములను విడచుట వైరాగ్య స్వరూప మనబడును. మరల భోగేచ్ఛ యంతయింపవి, వైరాగ్యకార్య మనబడును. ప్ర. సరి, బోధకు హేతుస్వరూపకార్యము లెవ్వి? ఉ. "ఆత్మావారే ద్రష్టవ్యోశ్రోతవ్యో మంతవ్యోనిదిధ్యాసితవ్యః" అనెడి శ్రుతిచొప్పున వేదాంతార్థశ్రవణమననదిధ్యాసములు బోధకు హేతువన బడును. కూటస్థము అహంకారాదులకంటె అన్య డనెడిభేదజ్ఞానము బోధకు స్వరూప మనబడును. మరల దేహాద్రియాదులయందు నేననేడి అహంకృతి (అన్యోన్యాధ్యాసము) ఉదయింపవి, బోధయొక్క కార్య మనబడును. ప్ర. సరి, ఉపరతికి హేతుస్వరూపకార్యములెవ్వి ? ఉ. యమనియమఆసనప్రాణా యామప్రత్యాహారధ్యానధారణసమాధు లనెడిఅష్టాంగములు ఉపరతికి హేతు వనబడును. చిత్తవృత్తినిరోధలక్షణము గలయోగము ఉపరతికి స్వరూప మనబడును. సర్వవ్యవహారసంక్షయము ఉపరతియొక్క కార్యమన బడును. ప్ర. మోక్షప్రాప్తికి సీమాడును సమప్రాధాన్యములై యండవలెనా? ఉ. "తమేవం విదిత్వాఽతిమృత్యు మేతి, నాన్యఃపంథా విద్యతేయనాయ"

ఇత్యాది శ్రుతులచొప్పున బోధయొక్కటియే. సాక్షాత్తుగా మోక్షప్రదమై యున్నందున, ఇదియే ముఖ్యమైనది. ఇతరములైన వైరాగ్య ఉపరతులు రెండును, "బ్రాహ్మణో నిర్వేదమాయాన్నాస్త్యకృతః కృతేనతద్విజ్ఞానార్థం సగురుమేవాభిగచ్ఛేత్, శాంతోదాంత ఉపరత స్తితిక్షు స్సమాహితో భూత్వాత్మన్యేవాత్మా నం పశ్యేత్" ఇత్యాదిశ్రుతిచొప్పున బోధకు సహాయములై యుండును. మఱియు, నీ వైరాగ్యబోధ ఉపరతులు మూడును, అత్యంతపక్వములై యొకపురుషునియం దున్నయెడల అనేకజన్మముల యందు పరమేశ్వర సమర్పణముగా సంపాదింపబడిన పుణ్యకర్మపుంజపరిపాకరూప మగు మహోత్తర తపోఫలంబని దెలియవలెను. మఱియు, ప్రతిబంధకపాపాను సారముగా, నొకానొకపురుషునియందు నొకానొకకాలమందు ఆమూటి యందు నొకానొకటికి ప్రతిబంధము కలుగును. మరియు, అపుడును బోధకు ప్రతిబంధముకలిగి, వైరాగ్యఉపరతులుపూర్ణమై యున్నను, వానికి మోక్షములేదు. ప్ర. అపుడు వైరాగ్యాదులను సంపాదించుట నిష్ఫలంబే గదా? ఉ. వైరాగ్యాదులు, తపస్సుగనుక, శ్లో. ప్రాప్యపుణ్యకృతాం లోకాను షిత్వా శాశ్వతీస్సమాః, శుచీనా శ్రీమతాం గేహేయోగభ్రష్టోభిజాయతే అనెడి గీతావాక్యమువలన పుణ్యలోకప్రాప్తి కలుగును. మఱియు, బోధ పూర్ణముగానుండి వైరాగ్యఉపరతులులేకున్నను వానికి మోక్షము సిద్ధించును, అయినను, దేహారంభపర్యంతము జీవన్ముక్తి సుఖము లభింపదు. ప్ర. అయితే, వైరాగ్యబోధ ఉపరతులకు అవధి యెద్ది? ఉ. బ్రహ్మలోకమును తృణీకరించెడి బుద్ధి కలుగుటయే వైరాగ్యమునకు అవధియగును. దేహారంభమందు అత్మ బుద్ధివలె, పరమాత్మ నేననెడి దార్ఢ్యబుద్ధియే బోధకు అవధియగును. సుషుప్తి యందువలె జాగ్రత్తయందును సర్వప్రపంచమును స్మరింపకుండుట, ఉపరతికి అవధి యగును. కనుక, ముముక్షువు లైనవారలు ప్రారబ్ధకర్మవశమున లోకవ్యవహారవంతులై యున్నను బోధవలన సిద్ధించెడిముక్తి, అందఱికి నేకమైయున్నందున భేదింపందగదు. ప్ర. అవాఙ్మానసగోచరుం

డగు పరమాత్మయొక్క విచారణము కొంత కాలముచేసి విజ్ఞానప్రాప్తి కలుగని యెడల దుర్లభంబనివిడచి నిష్ప్రయోజనముం బొందుటకంటె నీశ్వరవిషయ కర్మోపాసనాదులం జేసినొని పుణ్యోత్కర్షంబువలన పుణ్యశరీరములంబొందుట యత్యంబుగాదా? ఉ. ఒకనిమిషమైనను పరమాత్మ (బ్రహ్మ) విచారణము దు మనస్సునుంచిన వానికి గంగాసేతుయమునాది సమస్తపుణ్యతీర్థ స్నానఫలము గలుగుననియం, మఱియం, సద్బ్రాహ్మణులకొఱకు భూమండల మంతయుం దానము జేసిన ఫలము గలుగుననియం, మఱియం, పితృదేవతలును బ్రహ్మ విష్ణుమహేశ్వరాది దేవగణము లన్నియం సంతర్పితములగుననియం, మఱియం, గాయత్ర్యాదిమహామంత్ర సహస్రకోటిజపఫలము గలుగుననియం, మఱియం, అత్యుగ్రములైన కృచ్ఛ్రచాంద్రాయణాదిక్లేశఫలము కలుగుననియం, శ్లో. స్నాతం తేన సమస్తతీర్థనిచయే దత్తా మహీమండలా, విప్రేభ్యో పితృదేవతా స్సురగణా స్సర్వే సుసంతర్పితాః, జప్తా మంత్రసహస్రకోటిరమునా తప్తంచ తీవ్రంతపో, యస్యబ్రహ్మవిచారణేక్షణమపి ప్రాప్నోతి వైధ్యంమనుః. ఇట్లు వెద్దలుచెప్పుదురు. కనుక నీశ్వరోపాసనాఫలముకంటె, అద్వైతశాస్త్ర విచారణ మంతు మహత్ఫలము మున్నందున బుద్ధిమంతులైనవారలు వేదాంతశాస్త్ర విచారణమే చేయదగినది. ప్ర. ఆహా, నాకు, మీఅద్వైతశాస్త్రము బహు మధురమైయంన్నట్లు దోచుచున్నదిగదా? ఉ. పాషండులై శైవవైష్ణవుల మనెడి పృథానామము లుంచుకొని ప్రాకృతప్రవర్తకులైన మూఢులందక్క నీవంటి వివేకికి మాఅద్వైతశాస్త్రము మధురంబగుట యరుదా? ఇట్లు మఱి కొంతకాలము విచారించిచెవేని అమృతముగా నుండును. ప్ర. శివకేశవులలో ఆధిక్యం బెవనికి? ఉ. నన్నైనను; బ్రహ్మదేవునైనను విష్ణుని కంటె తన్యముగా నెవరు జూతురో, మఱియం, మాయువ్వరకు భేదంబెవరుకల్పింతురో, వారలు మహానరకములం బొందుదురనియం, భూతాకాశాద్యాకోషమును జెందుము

రనియు, ఇట్లు భవిష్యత్పురాణమందు, శ్లో. విష్ణోరన్యంతు పశ్యంతి యే మాం బ్రహ్మాణమేవచ, కుతర్కమతయో మూఢాః పచ్యంతే నరకేష్వధః, యేచ మూఢా దురాత్మానో భిన్నం పశ్యంతి మాం హరేః, బ్రహ్మాణంచతథాతేషాం భూణహత్యాసమంభ్వఘమ్. అని శ్రీమహేశ్వరుండు చెప్పియుండుటయు.

మఱియు, సర్వజగత్తునకు నీవే ఆదిమధ్యాంతంబులనియు, నీవల్లనే సర్వము పుట్టెననియు, నీయందే సర్వము లయించుచున్నదనియు, నేను నీవే యనియు, నీవు నేనేయనియు, మునయిరువురకు శబ్దములచేనైనను, అర్థములచేనైనను, భేదము లేదనియు, లోకమందు నీకుగల అనంతనామములెన్నో గలవో, అవియన్నియు నా నామములే యనియు నీవిషయమై యోచింపపని లేదనియు, నిన్ను ఉపాసించినవాడు నన్ను ఉపాసించినవాడే యగుననియు నిన్నుద్వేషించిన వాడు నన్ను ద్వేషించిన వాడే యగుననియు నిట్లు కైలాస యాత్రయందు శ్రీవిష్ణువేమనితో శ్రీమహేశ్వరుండు శ్లో. ఆదిస్త్వం సర్వ భావానాం మధ్యమంతస్తథా భవాన్, త్వత్తస్సర్వమభూద్విశ్వంత్వయిసర్వం ప్రలీయతే, అహంభ్వంసర్వగోదేవ త్వమేవాహం జనార్దన, ఆవయో రంతరం నాస్తి శబ్దైరర్థై ర్జగత్పతే, నామాని తవగోవింద యానిలోకే మహాంతిచ, తాన్యేవమమనామాని నాత్రకార్యావిచారణా, త్వదుపాసాజగన్నాథ సైవాస్తుమమగోపతే, యశ్చ త్వాంద్వేష్టితేగోప సమాంద్వేష్టినసంశయః, త్వద్విష్ణ రోయతోదేవ అహంభూతపతిస్తథా, నతదస్తి విభోదేవ యత్తే విరహితం క్వచిత్, యదాసీద్వర్థతేయచ్చ యచ్చ భావిజగత్పతే, సర్వంత్వందేశదేవేశ వినాకించిత్త్వయాసహ. అని చెప్పియుండుటయు. మరియు నీప్రకారమే, శ్రీమహేశ్వరునితో శ్రీవిష్ణువేవుండు చెప్పినట్లు శ్రీవిష్ణుపురాణమందు శ్లో. భవానహంచసర్వాత్మన్నేకమేనహి కారణం, జగతోస్యజగత్యర్థే భేదనా వాంవ్యవస్థితౌ, త్వయాయదభియందత్తం తద్దత్తమఖిలంమయా, మత్తో విభిన్నమాత్మానం ద్రష్టుర్నార్హసిశంకర, యోహంసత్వంజగచ్చేదం సదేవాసు రమానుషం, అవిద్యామోహితాత్మానఃపురుషాభిన్నదర్శినః అని వినబడుచున్నది.

కనుక, శివకేశవులకు లేశమైనను భేదముచెప్పందగదు. ప్ర. శైవవైష్ణవ భాగవతాది మతస్థులైన కొందఱు పరస్పరముగా శాస్త్రములవలె కలహించుకొనుటకు కారణంబేమి? ఉ. మాయికులగు జీవేశ్వరులవిషయమై వాదులు కలహించుకొనుటకు కారణంబెద్దియో, అదియే కారణంబగును. మఱియం, అంతర్యామిఅంశమువలన రుద్రుండును, హిరణ్యగర్భాంశమువలన విష్ణుండును, విరాడంశమువలన బ్రహ్మదేవుండును కలిగిరని తెలిసికొనుము. ప్ర. పూర్వోక్త శ్లోకమందు శ్రీవరాహభగవంతుండు ఈశ్వరజీవసృష్టులం దెలిపెనుగదా? అందు జీవసృష్టియుండుట ప్రమాణంబేమి? ఉ. సప్తాన్నబ్రాహ్మణమునందు, జీవసృష్టి వినబడుచున్నది. ప్ర. అదియెట్లు? ఉ. జీవుడు తనజ్ఞానకర్మములచేత సప్తాన్నములను సృష్టించుకొని, అందు నొకటియగు వ్రీహ్యాదికమును మర్త్యాన్నముగాను, మఱియొండగు దర్శపూర్ణమాస్యమును దేవాన్నములుగాను, మఱియొకటియగు క్షీరమును పశ్వన్నముగాను, మరిమూడైన మనోవాక్ప్రాణములను ఆత్మార్థముగాను, వినియోగించుకొనినట్లు ప్ర. "యత్సప్తాన్నాని మేధయా తపసా జనయత్పితా, ఏకమస్య సాధారణం ద్వేదేవా నభాజయత్ త్రీణ్యాత్మన్నేఽకురుత పశుభ్యఏకంప్రాయచ్ఛత్, ఏకమస్యసాధారణమితీద మేవాస్య తత్సాధారణమన్నం యదిదమద్యతే" ఇత్యాదివాక్యము మొదలుకొని శ్రు. "అయమాత్మా వాఙ్మయో మనోమయః" అను వాక్యపర్యంతముగల అర్థముచేత జీవసృష్టి వినబడుచున్నది. ప్ర. ఈసప్తాన్నములును ఈశ్వరసృష్టియం అంతర్భూతములై యుండగా, వానికి జీవనిర్మితత్వంబెట్లు? ఉ. ఈసప్తాన్న స్వరూపము ఈశ్వరనిర్మితంబైనను, భోగ్యత్వాకారమును జీవుడు తనవిహిత ప్రతిషిద్ధములైన జ్ఞానకర్మములచేత నిర్మించుకొనెను. కనుక, జీవసృష్టియనం బరగు. ప్ర. విహితప్రతిషిద్ధజ్ఞానకర్మములనన్వి? ఉ. దేవతాదిధ్యానము విహితజ్ఞానమనియం, పరస్త్రీధ్యానాదికము, ప్రతిషిద్ధజ్ఞానమని కొందఱు చెప్పబడును. యజ్ఞాదిరూపము విహితకర్మమనియం, హింసాదిరూపము ప్రతిషిద్ధకర్మమని

యుం జెప్పబడును. ప్ర. ఇట్లు చెప్పుటచేత ఫలంబేమి? ఉ. తండ్రివలన ఇట్టిన స్త్రీ, అల్లునకు ఎట్లు * భోగ్యమాయెనో, అట్లు జగత్తు ఈశ్వర కార్యముగానును జీవభోగ్యముగాను, ఇట్లు మిశ్రమముగానున్నది. మఱియుం, మాయావృత్తి స్వరూపముగల యాశ్వరసంకల్పము సృష్టిసాధనముగాను, మనోవృత్తిస్వరూపముగల జీవసంకల్పము భోగసాధనముగానున్నది. ప్ర. ఈశ్వరసృష్టికంటె అన్యమైన భోగ్యత్వాకారమే లేనపుడు, అందు జీవునిచే సృష్టింపబడినదెద్ది? ఉ. ఒకవిషయమందే బహువిధభోగము కనబడుచున్నందున దానిప్రయోజకంబగు భోగాకార భేదము కలదని గ్రహింపవలెను. ప్ర. సరి, భోగభేద మున్నయెడల భోగ్యభేదము కల్పించవలెను. భోగభేదంబే లేనపుడు భోగ్యభేదంబెక్కడిది? ఉ. ఒకమణియందు ఆపేక్షగల యిద్దరుపురుషులలో ఆమణిలభించుటవలన నొకడు సంతోషించుచున్నాడు మఱియొకడు ఆమణి లభింపమిచేత క్రోధమందుచున్నాడు. ఆమణివిషయమై విరక్తుడైన మరియొకడు దానిలాభాలాభ నిమిత్తములైన సంతోషక్రోధములం బొందక చూచుచున్నాడు. కనుక, భోగభేదము కనబడుచున్నందున లేదని చెప్పందగదు. ప్ర. భోగభేదమునకు, కారణములైన జీవనిష్ఠితములగు ఆ భోగ్యత్వ ఆకారభేదములెవ్వి? ఉ. ఆమణియందుండు ప్రియత్వాప్రియత్వ ఉపేక్ష్యత్వ లక్షణములుగల ఆకారభేదములు జీవులచేత సృష్టింపబడినవి. ఈమాటియందును సాధారణముగనుండెడి యేమణిరూపము గలదో, అది యాశ్వరనిర్మితంబని తెలియవలెను. మఱియుం నొకతెయగును నాకి, మగడు మామ మొదలైన భేదబుద్ధిచేత భార్యయుం, కోడలును, వదినెయుం, తల్లియుం, ఇట్లనేకవిధములుగా ఆయాఅపేక్షవలన భేదింపబడుచున్నదిగాని, స్వరూపమువల్ల భేదింపబడలేదు. ప్ర. స్త్రీవిషయములైన భార్య, కోడలు, మొదలగు జ్ఞానములు భిన్నములైతోచుచున్నను, తద్విషయభూతమైన స్త్రీస్వరూపమందు భేదము కనబడనపుడు, అయాభేదబుద్ధిచేత, ఆస్త్రీ, భేదింపబడుటెట్లు?

* భోగ్యము = భోగింపదగినపదార్థము - అనుభవింపదగినపదార్థము.

ఉ. ఆస్థి, మాంసమయి యనియం, మనోమయి యనియం, నిట్లు ద్వివిధంబై యయున్నది. కనుక, మాంసమయి భేదింపబడకున్నను మనోమయి భేదింపబడు చున్నది. మఱియం, *జ్ఞేయభేదము లేకయే జ్ఞానభేదము సంభవింపదు. కనుక, జ్ఞేయ ఆకారభేదమును అవశ్యమంగీకరింపదగియండును. ప్ర. భ్రాంతిస్వప్న మనోరాజ్యస్థలయందు బాహ్యావిషయము లేనందున,అపుడు మనోమయత్వ మగుగాని, ప్రత్యక్షాదిప్రమాణముచేత ప్రమేయమునకు మనోమయత్వము గూడునా? ఉ. ప్రత్యక్షప్రమాణమందు బాహ్యావిషయముండుటసరి. ప్రమాణ మందువిషయాకృతియో, దానిప్రమేయముతోడ సంబంధమువలన కలుగునుం ప్ర. ఇట్టివరైనను జెప్పియున్నారా?ఉ. శ్రీభాష్యవార్తికకారులు చెప్పియుం న్నారు. ప్ర. వారు చెప్పిన తెఱంగెట్లు? ఉ. అధిష్ఠానసస్థితబుద్ధిస్థ చిదాభాస రూపమగు (ప్రమాతవలన), ఆభాససహితఅంతఃకరణవృత్తిరూపమైన (ప్రమాణము) ఉత్పత్తియగుచున్నదనియం, ఆప్రమాణమైన (వృత్తిరూపము) ప్రమేయమైన (ఘటాదిరూపమును) పొందుచున్నదనియం, మఱియం, ఆ ప్రమాణము ప్రమేయముతో సంబద్ధమగుచు ప్రమేయముయొక్క ఆకారము వఱి ఆకారముగలది యగుచున్నదనియఁ, ఇట్లు శ్లో. మాతుర్మానాభినిష్పత్తి ర్నిష్పన్నంమేయమేతితత్, మేయాభిసంగతంతచ్చ మేయాభత్వం ప్రపద్యతే. అని చెప్పియుంచ్చారు. ప్ర. సరి, యిట్లుచెప్పుటచేత ఫలంబేమి? ఉ. ఘటము, మృణ్మయమనియఁ, మనోమయమనియం నిట్లు ద్వివిధంబై యయున్నది. అందు మృణ్మయఘటము మనోవృత్తిరూపమైన (ప్రమాణముచేత) ప్రకాశింపబడు చున్నది. మనోమయఘటమో, సాక్షిచేత ప్రకాశింపబడుచున్నది. ప్ర. మీరుచెప్పిన యీశ్వర జీవసృష్ట ద్వైతమునఁ; అందు జీవునకు బంధకారి, యెద్ది? ఉ. జీవసృష్టియైన మానసప్రపంచమున్న ఆయా సుఖదుఃఖము లున్నవి. మానసప్రపంచము లేనపుడో ఆయా సుఖదుఃఖములులేవు. కనుక, జీవసృష్టియైన మానసప్రపంచమే బంధకారి యగుటవలన యిదియే విడువదగి

---

* జ్ఞేయము = ఎరుంగదగినపదార్థము.

నది. ప్ర. ఈ చెప్పినఅర్థము బాహ్యావిషయముగాదా? ఉ. స్వప్నస్థ ళత్యాది కాలమందు అనుకూలప్రతికూలమైన స్త్రీ వ్యాఘ్రాదులు వాస్తవముగా సమీపమందు లేకున్నను, నరుడు, ఆయాసుఖదుఃఖ సంయుక్తు డగుచున్నాడు. సుషుప్తిమూర్ఛా సమాధులయందు అనుకూలప్రతికూలములగు స్త్రీవ్యాఘ్రాదులు వాస్తవముగా సమీపమందున్నను, నరుడు, ఆయాసుఖదుఃఖయుక్తుడగుటలేదు. కనుక, పై చెప్పినయర్థము బాహ్యావిషయంబని చెప్పందగదు. మఱియు, దూరదేశమందుండు తనపుత్రుడు సుఖియైయుండున్నను, స్వగృహమందుండు తండ్రి, వంచకునియొక్క (నీపుత్రుడు మృతుడయ్యెనని) అసత్యవాక్యమువిని, దానిచేత తనపుత్రుని మృతునిగా కల్పించుకొని పెద్ద ఎలుగెత్తియేడ్చుచున్నాడు. మఱియు, దూరదేశమందు తనపుత్రుడు మృతుడైనను, ఆవృత్తాంతమును గృహమందుండు తండ్రి వినినియెడల, దుఃఖించడు. కనుక, సమస్తదోషములకును, మానసప్రపంచమే బంధకారియగుచున్నది. ప్ర. మానసద్వైతమే బంధకారియైనయెడల, అదిమనోనిరోధలక్షణమైనయోగము చేత నివర్తించుటవలన యోగమునేఅభ్యసింపవలయుంగాని, బ్రహ్మజ్ఞానముతో ప్రయోజనంబేమి? ఉ. మనోనిరోధలక్షణమైన యోగముచేత మానసద్వైతశాంతి, తత్కాలమందే యగుగాని, ఊర్ధ్వకాలమందు కానేరదు. మఱియు, బ్రహ్మజ్ఞానముచేతనే మానసద్వైతము నిశ్శేషముగా క్షయించునని "జ్ఞాత్వా దేవంముచ్యతే సర్వపాశైర్జ్ఞాత్వా శివంశాంతిమత్యంతమేతి, యదా చర్మవదా కాశం వేష్టయిష్యంతిమానవాః, తదా దేవమవిజ్ఞాయ దుఃఖస్యాంతో భవిష్యతి" ఇత్యాదిశ్రుతులు చెప్పుచున్నవి. ప్ర. బాహ్యప్రపంచమైన యీశ్వరసృష్టి, నివారింపబడకయే అద్వయబ్రహ్మజ్ఞానోదయం బగునా? ఉ. ఆ యీశ్వర సృష్టిని మిథ్యాత్వజ్ఞానముచేత పారమార్థికమైన అద్వయబ్రహ్మమును బోధించుటకు అద్వైతులకు శక్యమై యున్నది కనుక, బ్రహ్మజ్ఞానోదయంబగును. ప్ర. ఈశ్వరసృష్టికి మిథ్యాత్వజ్ఞానముచేత అద్వయబ్రహ్మమును బోధించుటకంటె, ఆ యీశ్వరసృష్టిని నిశ్శేషముగా నివారించి బోధించుట శ్రేష్ఠమా

గాదా? ఉ. నీకు విరోధియగు నీశ్వరసృష్టి, ప్రళయకాలమందు లేకున్నను, గురుశాస్త్రాదిసాధనములేమిచేత అద్వయబ్రహ్మమును దెలియుటకు అశక్యమగుట వలన నీశ్వరసృష్టిని నివారింపజేయుట అప్రయోజకంబగును. ప్ర. ఈశ్వరద్వైతం బున్నపుడు అద్వైతబ్రహ్మజ్ఞానం బెట్లుసిద్ధించును? ఉ. ఈశ్వరద్వైతం బున్నను అదిమిథ్యయని అద్వయబ్రహ్మమును బోధించుటకు, మాకు శక్యమైయున్నది. కనుక నీశ్వరసృష్టి, మనకు అబాధకముగాను గురుశాస్త్రాదిరూపమున జ్ఞానసాధనముగానున్నది. కట్లుండగా దానియందు నీకుద్వేషం బెందుకు? ప్ర. జీవసృష్టియైన మానసప్రపంచము ఎన్ని విధములు? ఉ. శాస్త్రీయమనీయం, అశాస్త్రీయ మనీయం, కట్లు ద్వివిధంబైయున్నది. అందు శాస్త్రీయము బ్రహ్మతత్త్వమును దెలిసికొనుపర్యంతమూ గ్రహింపదగినది. ప్ర. శాస్త్రీయమైన మానసప్రపంచం బెద్ది? ఉ. ప్రత్యగ్రూప కరబ్రహ్మమయొక్క విచారణ మనెడి యే వేదాంత శ్రవణమనననిదిధ్యాసనంబుగలదో, అది, శాస్త్రీయ మానసజగం బనబడును. ఇదియం.బ్రహ్మతత్త్వము నెఱింగిన పిమ్మట విడువదగినది యని, (శ్రుతి,) అజ్ఞాపించుచున్నది. ప్ర. సరి, అశాస్త్రీయమానస ప్రపంచం బెద్ది? ఉ. ఇది. తీవ్రమనీయం, మందమనీయం నిట్లు ద్వివిధం బైయున్నది. అందు కామక్రోధాదికము తీవ్రమనీయం, మనోరాజ్యము మందమనీయం బేపస్పంబడును. మరియం, బ్రహ్మతత్త్వబోధకంబె పూర్వమే బోధనిష్ఠులకు నీ ద్వివిధమానసప్రపంచమును నివారించుకొనదగినది. కనుకనే సాధనచతుష్టయ సంపత్తిని విధించెడి శ్రుతియందు (శాంతఃసమాహితః) అనెడి రెండుపదములవలన శాంతిసమాధులు వినంబడుచున్నవి. ప్ర. ఈకామక్రోధాదులనువిడచుటకు ఉపాయంబేమి? ఉ. అయావిషయములయందు దోషదృష్టిలక్షణాభ్యాసమును జేసిన యెడల కామక్రోధాదులు నివర్తించును. ప్ర. కామక్రోధాదిరూపమైన మానసప్రపంచము బహుఅనర్థహేతువగుటచేత దానినివిడచిన, మనోరాజ్యమును గ్రహించియెడల దోషంబేమి? ఉ. ఎడతెగనివిషయచింతనము మనోరాజ్య మనబడును. అట్లు చింతించువానికి అవిషయములయందు సంగము

కలుగునని యయం, సంగమువలన కామముగలుగునని యయం, కామమువలన క్రోధాది గలుగునని యయం నిట్లు పరంపరముగా మనోరాజ్యము అనర్థహేతువగునని శ్రీగీతాశాస్త్రమందు భగవంతుండు శ్లో. ధ్యాయతో విషయాన్ పుంస స్సంగస్తేషూపజాయతే, సంగాత్సంజాయతే కామ: కామాత్క్రోధోభి జాయతే. అని చెప్పియుండినాడు. కనుక నిదియం బ్రహ్మబోధకు పూర్వపీ ఠికమువదగినది. ప్ర. ఈ మనోరాజ్యమునకు పరిహారోపాయం బేమి? ఉ. మనోరాజ్యము నిర్వికల్పకసమాధిచేత జయించుటకు శక్యమగును. అనిర్వికల్పక సమాధి, సవికల్పక సమాధిచేత సంపాదించుకొనవచ్చును. ప్ర. అష్టాంగయోగయం క్తునకు నిర్వికల్పకసమాధి లభించును. అదిలేనివానికి గతి యేమి? ఉ. కామక్రోధాదికములేని బ్రహ్మజ్ఞానాపేక్షగల పురుషుడు విజన ప్రదేశమందుండి నాభిప్రదేశమును ఊర్ధ్వమునకు లేవనెత్తి, షడ్దాదశ మాత్రయుక్తమగునట్లు ప్రణవము నుచ్చరించుచు మనోరాజ్యమును జయింప వచ్చును. ప్ర. అట్లు మనోరాజ్యము జయించుబడుటవలన ప్రయోజనం బేమి? ఉ. మూగవాడు సర్వవ్యవహార సంభాషణరహితుడై యెట్లుండునో, అటు వలెనే మనోరాజ్యము జయింపబడుచుండగా మనస్సు, వృత్తిశూన్యమై యయంచును. ప్ర. ఊడిన నేమి? ఉ. అట్టివృత్తిశూన్యమైన మనస్సునకే పరమ పురుషార్థత్వం బనియం, మఱియం, శ్రు. "నేహనానాస్తికించన" అనెడి శ్రుతి చొప్పున అద్వితీయబ్రహ్మముకంటె అన్యమైన నానారూపదృశ్యప్రపంచము లేదనెడి జ్ఞానముచేత మనస్సునకు దృశ్యనివారణమనెడి సంపదగల్గినయెడల, అపుడే నిరతిశయమోక్షసుఖము పొందబడెనని తెలియవలెననియం, మఱియం, అద్వైతశాస్త్రము గురుశిష్యాది సంవాదద్వారా, చిరకాలము విచారింపబడుచు కామాది వాసనారహితమైన మనస్సునకంటె అధికమైన పురుషార్థము లేదని నిశ్చయింపబడెనని యం, నిట్లు శ్రీవసిష్ఠుండు శ్రీరామునికొఱకు బహువిధము లుగా జ్ఞానవాసిష్ఠమందు శ్లో. దృశ్యం నాస్తీతి బోధేన మనసోదృశ్యమార్జనమ్, సంపన్నం చేత్తదుత్పన్నా పరానిర్వాణనిర్వృతి:. విచారితమలంశాస్త్రం చిర

ముద్గాహితం మిథః, సంత్యక్తవాసనా స్నోనాదృతే నాస్త్యుత్తమం పదం. ఇత్యాదివాక్యములచేత జెప్పియుండ్నాడు. ప్ర. అట్టివృత్తిశూన్యమైన మనస్సు ప్రారబ్ధకర్మబలముచేత విక్షేపమగలదియైనయెడల దానికి పరిహారోపాయం బేమి? ఉ. ఒకానొకప్పుడు భోగప్రదమైన ప్రారబ్ధకర్మముచేత బుద్ధి, విక్షేపమగలదియైనయెడల, అప్పుడే మఱల అభ్యాసదార్ఢ్యముపలన సమాహిత మగును. మఱియుఁ, నేను బ్రహ్మమును యెఱుంగుదును యెఱుంగను అనెడి వ్యవహారద్వయమును విడిచి కేవలరూపముగా నెవ్వడుండునో, వాడు, బ్రహ్మమేగాని బ్రహ్మవేత్తగాడని యిట్లు వేదాంతపారగులైన వసిష్ఠాది మహర్షులు శ్లో. దర్శనాదర్శనేహిత్వా స్వయంకేవలరూపతః, యస్తిష్ఠలిసతు బ్రహ్మ బ్రహ్మన బ్రహ్మవిన్నాయమ్. అని, జ్ఞానవాసిష్ఠాది శాస్త్రములయందు జెప్పియుండ్నారు. కనుక, జీవసృష్టియైన మానసప్రపంచమును విడచుటపలన జీవన్ముక్తియొక్క పరాకాష్ఠ బొందబడుచున్నందున ముముక్షువులైన వారలు మానసప్రపంచమును స్వప్రయత్నముచేత విడువవలయును.

అవ. ఇప్పుడు, శ్రీవరాహభగవానులు జీవేశ్వరులవిషయమై భ్రాంతులైన వాదులం దెలుపుచున్నారు.—

తృణార్చకాదియోగాంతా ఈశ్వరే భ్రాంతిమాశ్రితాః,
లోకాయతాదిసాంఖ్యాంతా జీవేవిభ్రాంతిమాశ్రితాః. 28

టీ. తృణార్చకాదియోగాంతాః = తృణార్చకులు మొదలుకొని యోగ మతస్థుల పర్యంతము గలవాదులు, ఈశ్వరే = ఈశ్వరవిషయమై, భ్రాంతిం= భ్రమను, ఆశ్రితాః, ఆశ్రయించిరి. అనగా భ్రమించిరనుట. లోకాయతాది సాంఖ్యాంతాః = లోకాయతులు మొదలుకొని సాంఖ్యమతస్థులపర్యంతము గలవాదులు, జీవే = జీవవిషయమై, విభ్రాంతిం = విభ్రమమును, ఆశ్రితాః= ఆశ్రయించిరి = అనగా విభ్రమించిరనుట.

తా. దర్శయనెడుగడ్డిని ఈశ్వరత్వబుద్ధిచే పూజించువారగు (తృణార్చకులు) మొదలుకొని పతంజలి మొదలైన యోగమతస్థుల పర్యంతము

గలవాతలు ఈశ్వరవిషయమై భ్రమించియుండ్నారనియు, మఱియు, లోకాయత చార్వాకాది మతస్థులు మొదలుకొని కపిలాదిసాంఖ్యమతస్థుల పర్యంతముగల వారలు జీవవిషయమై విభ్రమించిరనియు అభిప్రాయము. ఈవాదుల విప్రతిపత్తివిషయములు ప్రీకయందు దెలిపియుండ్నారము.

అవ. అవాదులు భ్రమించిరని దెప్పవలసిన కారణం బేమియనినం దెప్పచున్నాడు.—

అద్వితీయబ్రహ్మతత్త్వం నజానంతి యదా తదా,
భ్రాంతా ఏవాఖిలా స్తేషాం క్వము క్తిఃక్వేహావాసుఖమ్వా౦

టీ. యదా = ఎప్పుడు, అద్వితీయబ్రహ్మతత్త్వం = అద్వయబ్రహ్మస్వరూపమును, నజానంతి = ఎఱుంగరో, తదా = అప్పుడే, అఖిలాః = అందఱును, భ్రాంతాఏవ = భ్రాంతినిబొందినవారలే, తేషాం = అట్టిబ్రహ్మవిద్యావిహీనులకు, ముక్తిః = మోక్షము, క్వ = ఎక్కడిది, అనగా లేదనుట, ఇహ = ఇక్కడ, సుఖంవా = సౌఖ్యమైనను, క్వ = ఎక్కడిది, అనగా లేదనుట.

తా. అద్వితీయబ్రహ్మస్వరూపమును వాదులెవ్వరు నెఱుంగనందున వారలందఱును భ్రమించినవారలే యగుదురు. కనుక, అట్టివారలకు కైవల్యమైనను ఇక్కడ సౌఖ్యమైనను లేదనుట.

అవ. కనుక, మాయికములగు జీవేశ్వరవాదములయందు ముముక్షులు బుద్ధినుంచదగ దనియు, శ్రుత్యర్థవిచారణముచేత బ్రహ్మతత్త్వముం దెలియవలె ననియుం దెప్పచున్నారు.—

తస్మాన్ముముక్షుభి ర్నైవ మతి ర్జీవేశవాదయోః,
కార్యా కింతు బ్రహ్మతత్త్వం నిశ్చలేన విచార్యతామ్. ౮౧

టీ. తస్మాత్ = అందువలన, ముముక్షుభిః = మోక్షాపేక్షగల వారిచేతను, జీవేశవాదయోః=జీవేశ్వరవాదములయందు, మతిః=బుద్ధి, నకార్యా=

చేయదగినదికాదు = అనగా నుంచదగదనుట, కింతు = మఱియేమనగా, నిశ్చలేన = చాంచల్యరహితమైన చిత్తముచేత, బ్రహ్మాతత్త్వం = బ్రహ్మస్వరూపము, విచార్యతాం = విచారింపబడుగాక, అనగా బ్రహ్మాతత్త్వమును విచారింపవలెననుట.

తా. అద్వైతులకంటె అన్యులగు భిన్నవాదులకు కైవల్యములేనందున పూర్వోక్త జీవేశ్వరవాదములయందు మోక్షాపేక్షగలవాడు బుద్ధిపూర్వక, శ్రుత్యర్థమును ఆచార్యద్వారా విచారించి అఖండసచ్చిదానంద లక్షణపరబ్రహ్మమును నిశ్చలముగా నెఱుంగవలెనని అభిప్రాయము.

అవ. పూర్వోక్త విపరీతవాదులకు బ్రహ్మవిద్యలేకున్నను, ఇతరవిద్యా ప్రావీణ్యమున్నందున ఉత్తమాధమభావసౌఖ్యం బుండునని శంకింపగా, అట్టి సౌఖ్యము ముముక్షువులచేత అనాదరింపబడునని అభిప్రాయముతో దృష్టాంత పూర్వకముగా జెప్పుచున్నారు.—

ఉత్తమాధమభావశ్చేత్తేషాం స్యాదస్తి స్తుతేనకిం,
స్వప్నస్థరాజ్యభిక్షాభ్యాం నబుద్ధస్స్పృశ్యతేఖలు. ౮౫

టీ. తేషాం = పూర్వోక్తవిపరీతవాదులకు, ఉత్తమాధమభావః=ఆధిక్య అల్పత్వస్వభావము, స్యాచ్చేత్ = అగునంటివేని, అస్తు = అగుగాక, తేన = అందుచేతను, కిం = ప్రయోజనమేమి? అనగా ప్రయోజనము లేదనుట, ఇందుకు దృష్టాంతము చెప్పుచున్నారు. స్వప్నస్థరాజ్యభిక్షాభ్యాం = స్వప్నస్థ = స్వప్నమందుండెడి, రాజ్యభిక్షాభ్యాం = రాజ్యపరిపాలన భిక్షాటనాదులచేత బుద్ధః = జాగ్రత్తచెందినవాడు, నస్పృశ్యతేఖలు = స్పృశింపబడడుగదా.

తా. పూర్వోక్తద్వైతవాదులకు, ఇతరవిద్యాప్రావీణ్యనిమిత్తక ఉత్తమాధమభావ సుఖమున్నదంటివేని, స్వప్నావస్థయందు కలిగెడు రాజ్యపరిపాలన భిక్షాటనాదులచేత జాగ్రదవస్థయం దుండువాడు ఎట్లు స్పృశింపబడడో, అటువలెనే బ్రహ్మమందు స్వప్నతుల్యముగా నుండెడి జీవేశ్వరాది ప్రపంచద్వారా వచ్చెడి సుఖము నిమ్నమోజకంబని అభిప్రాయము.

అవ. ఇపుడు, జాగ్రదాది అవస్థాత్రయము ఆత్మకు లేదని చింతింపు చున్నమని మూడుశ్లోకములచేత చెప్పుచున్నారు.—

బుద్ధేః పూర్ణవికాసోఽయం జాగరః పరికీర్త్యతే,
వికారాదివిహీనత్వా జ్జాగరో మే నవిద్యతే. 13

టీ. బుద్ధేః = బుద్ధియొక్క, పూర్ణవికాసః = సంపూర్ణవికారమైన, అయం = ఈలోకవ్యవహారము, జాగరః = జాగరమని, పరికీర్త్యతే = చెప్పబడుచున్నది. వికారాదివిహీనత్వాత్ = వికారాదులు లేనందువలన, మే = నాకు, జాగరః = జాగరము, నవిద్యతే = లేదు.

తా. బుద్ధియొక్క సంపూర్ణవికారరూపమైన యీలోకవ్యవహారము జాగ్రదవస్థయని చెప్పంబడును. నేను నిర్వికారుడను. కనుక, నాకు జాగ్రదవస్థ లేదని స్మరింపుమనుట.

సూక్ష్మనాడిషు సంచారో బుద్ధేస్స్వప్నః ప్రజాయతే,
సంచారధర్మరహితే మయి స్వాపో నవిద్యతే. 14

టీ. సూక్ష్మనాడిషు = సూక్ష్మనాడులయందు, బుద్ధేః = బుద్ధియొక్క, సంచారః = చలనధర్మము, స్వప్నః = స్వప్నముగా, ప్రజాయతే = పుట్టుచున్నది, అగుచున్నదనుట. సంచారధర్మరహితే=చలనస్వభావములేని, మయి= నాయందు, స్వాపః = స్వప్నము, నవిద్యతే = లేదు.

తా. బుద్ధి, సూక్ష్మనాడులయందు సంచరించుటయే, స్వప్నావస్థయని చెప్పంబడుము. సంచరించెడి స్వభావములేని కూటస్థస్వరూపుండనగు నాయందు స్వప్నము లేదని స్మరింపుమనుట.

అజ్ఞానే బుద్ధివిలయే నిద్రాసాభణ్యతే బుధైః,
విలీనాజ్ఞానతత్కార్యే మయి నిద్రా కథంభవేత్. 15

టీ. అజ్ఞానే = అవిద్యాలక్షణమందు, బుద్ధివిలయేసతి = బుద్ధికి విలయము కలుగుచుండగా, సా = అది, నిద్రా = నిద్రయని, బుధైః = బుధి

తులచేత, భణ్యతే = చెప్పబడుచున్నది. విలీనాజ్ఞానతత్కార్యే = లయింపబడిన అజ్ఞానతత్కార్యములుగల, మయి=పరమాత్మయగు నాయందు, నిద్రా=నిద్ర, కథం = ఎట్లు, భవేత్ = అగును. (అనగా ఉండదనుట.)

తా. అజ్ఞానమందు బుద్ధిలయింపుచుండగా అది నిద్రయనంబడును. ఆయజ్ఞానతత్కార్యవిలయమునకు ఆధారుండనగు నాయందు నిద్రలేదని స్మరింపుమనుట.

అవ. ఇపుడు, పూర్వోక్తనిద్రారూపమైన సుషుప్తియందు మహాసుఖ మున్నదియని చెప్పుచున్నారు.—

సుషుప్తికాలే సకలే విలీనేతమసావృతః,
స్వరూపం మహదానందం భుఙ్క్తే విశ్వావివర్జితమ్. ౮౬

టీ. సుషుప్తికాలే = నిద్రాకాలమందు, సకలే = సమస్తయింద్రియములును, విలీనేసతి = లయింపుచుండగా, తమసా = అజ్ఞానమనెడి అంధకారము చేతను, ఆవృతస్సన్ = కప్పబడినవాడై, విశ్వావివర్జితం = ప్రపంచవిషయరహితమైనదియు, స్వరూపం = తనస్వరూపంబగునదియు, మహత్ = నిరతిశయమైనదియునగు, ఆనందం = సుఖమును, భుఙ్క్తే = అనుభవించుచున్నాడు.

తా. సుషుప్తియందు సకలేంద్రియంబులు లయించుచుండగా పురుషుడు అవిద్యాంధకారముచేత కప్పబడినవాడై, విషయజన్యముగాని స్వస్వరూపమైన బ్రహ్మానందమును అనుభవింపుచున్నాడనుట.

అవ. ఇపుడు, పూర్వోక్తప్రకారము అవస్థాత్రయవిలక్షణసాక్షీయగు పరమాత్మను విభజించి యెఱింగినవానిని స్తుతింపుచున్నారు.—

అవిశేషేణ సర్వంతు యఃపశ్యతి చిదన్వయాత్,
సవీవసాక్షాద్విజ్ఞానీ సశివస్సహరిర్విధిః. ౮౭

టీ. యః = ఎవడు, సర్వంతు = సర్వప్రపంచమును, చిదన్వయాత్ = బ్రహ్మసమన్వయమువలన, అవిశేషేణ = అన్యమునకానిదానినిగాను, పశ్యతి =

చూచుచున్నాడో, సఏవ = వాడే, హాఖాత్ = ప్రత్యక్షముగా, విజ్ఞాసీ = అనుభవజ్ఞానవంతుడును, సఏవ = వాడే, శివః = మహేశ్వరుండును, సఏవ = వాడే, హరిః = విష్ణుదేవుండును, సఏవ = వాడే, విధిః = బ్రహ్మదేవుండును, (భవతి = అగుచున్నాడు.)

తా. కార్యమగుఘటము తత్కారణంబగు మృత్తికకంటె అన్యముగ లేదని జూచుటయే అన్వయమనబడును. ఇటువలెనే అత్తకంటె, అన్యంబుగా ప్రపంచము లేదని యెవడు తెలిసికొనుచున్నాడో వాడే విజ్ఞానియు, వాడే త్రిమూర్తిస్వరూపుండని అభిప్రాయము.

అవ. ఇపుడు, భ్రమరూపమైన మాయాకల్పిత ప్రపంచమే సంసార సముద్రంబని చెప్పుచున్నారు.—

దీర్ఘస్వప్నమిదం యత్త ద్దీర్ఘంవా చిత్తవిభ్రమమ్,
దీర్ఘంవాపి మనోరాజ్యం సంసారందుఃఖసాగరమ్. ౮౮

టీ. ఇదం = ఈ, దీర్ఘస్వప్నం = ఎడతెగని స్వప్నతుల్యమైన లోక వ్యవహారము, యత్తత్ = ఎద్దిగలదో అదియు, దీర్ఘం = ఎడతెగని, చిత్త విభ్రమంవా = మనోభ్రాంతియైనను, (యత్తత్ = ఎద్దికలదో అదియు.) దీర్ఘం వాపి = ఎడతెగని, మనోరాజ్యం = అధికమైన మనోచింతనంబెద్దిగలదో అదియు, దుఃఖసాగరం = దుఃఖసముద్రమైన, సంసారం = సంసారమునుగా, (విద్ధి = తెలిసికొనుము.)

తా. దీర్ఘస్వప్నతుల్యమైన యీలోకవ్యవహారంబెద్దికలదో యదియు, దీర్ఘచిత్తభ్రమంబైనను ఎద్దికలదో యదియు, అధిక మనోవ్యాపారంబెద్దికలదో అదియు, మహాదుఃఖసంసారసముద్రమునుగా తెలిసికొనుమనుట.

అవ. ఇపుడు, మూడవస్థలయందును బ్రహ్మంబొకటియే నిర్వికారముగా ఉన్నదని చెప్పుచున్నారు.—

సుప్తేరుత్థాయసుప్త్యంతం బ్రహ్మైకంప్రవిచింత్యతామ్,

ఆవిద్యకంచ నిఖిలం వికారం ప్రవిలాప్యతామ్. ౮౯

టీ. సుప్తేః = సుషుప్తినుండి, ఉత్థాయ = లేచి, సుప్త్యంతం = సుషుప్తియొక్క పర్యంతము, ఏకం = ఒకటియగు, బ్రహ్మ = బ్రహ్మమా, ప్రవిచింత్యతాం = చింతింపబడుగాక, అనగా బ్రహ్మమును చింతించవలెనుట, ఆవిద్యకం = అవిద్యాకార్యమగు, నిఖిలం = సమస్తమైన, వికారం = జాగ్ర త్స్వప్నాదిప్రపంచము, ప్రవిలాప్యతాం = మిథ్యయని బాధింపబడుగాక, అనగా ప్రపంచమును మిథ్యయని బాధింపవలెనను టు.

తా. నిద్రనుండిలేచి నిద్రయొక్క అంతమువరకు సాక్షీరూపంబున, బ్రహ్మంబొక్కటియే యయున్నదనియు, ఒకఅవస్థయందుండు వికార వ్యవహార రూపమైన ప్రపంచము మరియొకఅవస్థయందులేదు, కనుక మిథ్యయనియు, నిట్లు చింతించుకొనుమనుట.

అవ. పూర్వోక్తప్రకారము నిరంతరము చింతించుటవలన కలిగెడు ఫలంబు చెప్పుచున్నారు.—

ఆరోపితస్య జగతః ప్రవిలాపనేన
చిత్తం యదాత్మకతయా పరికల్పితన్నః,
శత్రూన్నిహత్య గురుషట్కగణాన్నిపాతాత్
గంధద్విపో భవతి కేవలయుద్వితీయః. ౯౦

టీ. ఆరోపితస్య = కల్పింపబడిన, జగతః = ప్రపంచమును, ప్రవిలాప నేన = మిథ్యయని బాధించుటచేతను, నః = మనయొక్క, చిత్తం=మనస్సు, శత్రూన్ = శత్రువులైన, గురుషట్కగణాన్ -గురు=గొప్పదగు, షట్కగణాన్ = షడ్వర్గములను, నిహత్య = చంపి, యదాత్మకతయా = యత్స్వరూపముతో, పరికల్పితంసత్ = కల్పింపబడినదగుచు, నిపాతాత్ = పడిపోవుటవలన, కేవలయుద్వితీయః = మిక్కిలియసదృశమగు, గంధద్విపః = మదపుటేనుగు వలెనే, భవతి = అగుచున్నది.

తా. కల్పించబడిన జాగ్రత్స్వప్నాదిప్రపంచమును మిథ్యయని బాధించుటచేత మనచిత్తమూ శత్రువులగు అరిషడ్వర్గములనుచంపి, మత్స్వరూపముగా కల్పింపబడిన దగుచు, పడిపోవుటవలన మిగుల నసదృశమగు (మదపుటేనుఁగు వలెనే) యగుచున్నదియనుట.

అవ. అట్టిచిత్తముగల విద్వాంసుండు తలంచెడివిధమును జెప్పుచున్నాడు.—

అద్యాస్తమేతు వపు రాశశితారమాస్తాం
కస్తావతాపి మమచిద్వపుషో విశేషః,
కుంభే వినశ్యతి చిరం సమవస్థితేవా
కుంభాంబరస్య నహికోపి విశేషలేశః. ౯౧

టీ. వపుః = శరీరము, అద్య = ఇపుడు, అస్తం = నాశమును, ఏతు = పొందుగాక, ఆశశితారం = చంద్రనక్షత్రములుండు పర్యంతమూ, అస్తాం = ఉండుగాక, తావతాపి = అంతమాత్రముచేతను, చిద్వపుషః = చిద్రూపుండగు, మమ = నాకు కోవిశేషః = లాభమేమి, అనగా నెవ్విధమైన లాభమును లేదనుట. ఇందుకు దృష్టాంతముం జెప్పుచున్నారు. కుంభే = ఘటము, వినశ్యతి సతివా = నాశమును బొందుచున్నదియైనను, చిరం = బహుకాలమూ, సమవస్థితేవా = ఉంటున్నదియైనను, కుంభాంబరస్య = ఘటాకాశమునకు, కోపి = ఏమియు, విశేషలేశః = లాభలేశమూ, నహి = లేదుగదా.

తా. ఘటము నష్టమైనను చిరకాలముండినను, అందుచేత ఆ ఘటమందుండు ఆకాశమునకు లాభనష్టము లెట్లులేవో, అటువలెనే, యీ పాంచభౌతిక దేహము ఇపుడేనష్టమైనను, చంద్రనక్షత్రములుండు పర్యంత ముండినను, అందుచేత చిద్రూపుండగునాకు, లాభనష్టములులేవని తలంచుచున్నాడనుట

అవ. ఇపుడు, రెండుశ్లోకములచేత బ్రహ్మవేత్తకు దేహాభిమానము లేదని దృష్టాంతపూర్వకముగా జెప్పుచున్నారు:—

అహినిర్ల్వయనీ సర్పసిర్మోకో జీవవర్జితః,

వల్మీకేపతితస్తిష్ఠేత్తం సర్పో నాభిమన్యతే. ౯౭

టీ. జీవవర్జితః = ప్రాణములేనట్టియు, సర్పనిర్మోకః = సర్పముచలన విముచబడిన, అహినిర్ల్వయనీ = కుఱుసము, వల్మీకే = పుట్టయందు, పతితః = పడ వ్రేయబడినదై, తిష్ఠేత్ = ఉండును, సర్పః = ఆకుఱుసమును విడచినసర్పము, తం = ఆకుఱుసమును, నాభిమన్యతే = నేననిఅభిమానించుచున్నది కాదు.

తా. సర్పముచే విడువబడిన జీవములేనట్టికుఱుసము పుట్టయందు పడి యుండగా, ఆకుఱుసమును, విడచిన సర్పము అపుడు, పూర్వమువలె తన స్వరూపముగా అభిమానించదనుట.

అవ. ఈ దృష్టాంతసిద్ధమైన అర్థమును దార్ష్టాంతికమందు దెలుపు చున్నారు:—

ఏవం స్థూలంచ సూక్ష్మంచ శరీర న్నాభిమన్యతే,
పృథక్కృతశరీరత్వా దయంబ్రహ్మావిదుత్తమః. ౯౩

టీ. ఏవం = ఈప్రకారము, అయం = ఈ, ఉత్తమః = శ్రేష్ఠుండగు, బ్రహ్మవిత్ = బ్రహ్మవేత్త, పృథక్కృతశరీరత్వాత్ = భిన్నముగా జేయ బడిన శరీరముగలవాడగుటవలన, స్థూలంచసూక్ష్మంచ = స్థూలసూక్ష్మములనెడు, శరీరం = దేహద్వయమునుగూర్చి, నాభిమన్యతే = అభిమానించడు.

తా. ఈప్రకారమే ఉత్తముడగు పూర్వోక్తబ్రహ్మవేత్త, స్థూలసూక్ష్మ దేహములను తనకంటె భిన్నపరచినవాడైనందున ఆ దేహద్వయమునుగూర్చి పూర్వమువలె నేనని అభిమానింపడనుట.

అవ. ఇపుడు, మాయామయమగు దేహము త్రివిధముచేత నిశ్శేషముగా నశించుచున్నదని చెప్పుచున్నారు:—

శాస్త్రేణ నశ్యేత్పరమార్థదృష్టిః
కార్యక్షమా నశ్యతి చాపరోక్షాత్,

ప్రారబ్ధనాశాత్ప్రతిభాననాశః
ఏవంత్రిధా నశ్యతి చాత్మమాయా. ౯౪

టీ. శాస్త్రేణ = వేదాంతశాస్త్రముచేత, పరోక్షజ్ఞానముచేతను, పరమార్థదృష్టిః = దేహమే అస్మయనెడుబుద్ధి, నశ్యేత్ = నశించును, ఆపరోక్షజ్ఞానాత్ = అపరోక్షజ్ఞానమువలన, కార్యక్షమా = దేహము ప్రయోజనకారియనెడుబుద్ధి, నశ్యతి = నశింపుచున్నది, ప్రారబ్ధనాశాత్ = ప్రారబ్ధకర్మక్షయమువలన, ప్రతిభాననాశః = దేహప్రతీతి వినాశనము, (భవతి = అగుచున్నది) ఏవం = ఈప్రకారము, త్రిధా = త్రివిధముగాను, ఆత్మమాయా = చిచ్ఛక్తి, (అవిద్యా) నశ్యతి = నశించుచున్నది.

తా. అద్వైతశాస్త్రజన్యమైన పరోక్షజ్ఞానమువలన దేహమే పరమార్థమనెడు నిశ్చయము నశించును. బ్రహ్మసాక్షాత్కారరూపమైన అపరోక్షజ్ఞానమువలన దేహము ప్రయోజనకారియనెడు బుద్ధి నశించును. ప్రారబ్ధకర్మక్షయమువలన దేహప్రతీతి నశించును. కనుక, ఇట్లు త్రివిధముగా మాయాశక్తి నశించుచున్నదనుట.

అవ. ఇపుడు, ముఖ్యమైన అభిప్రాయమును సంక్షేపముగా జెప్పుచున్నారు:—

బ్రహ్మత్వేఽయోజితే స్వస్మిన్ జీవభావోనుగచ్ఛతి,
అద్వైతే బోధితే తత్త్వే వాసనావినివర్తతే. ౯౫

టీ. స్వస్మిన్ = తాను, బ్రహ్మత్వే = బ్రహ్మభావమందు, అయోజితే సతి = ఆయుక్తుండగుచుండగా, జీవభావః = జీవస్వభావము, అనుగచ్ఛతి = వచ్చుచున్నది, అద్వైతే = ద్వైతములేని, తత్త్వే = బ్రహ్మస్వరూపమందు, బోధితేసతి = బోధింపబడుచుండగా, వాసనా = జీవస్ఫురణము, వినివర్తతే = నివర్తింపుచున్నది.

తా. తాను, బ్రహ్మతాదాత్మ్యమును బొందనివాడగుచుండగా తనకు, జీవభ్రాంతి కలుగుచున్నది. తాను, అద్వైతబ్రహ్మతత్త్వమందు బోధింప

అదుచుండగా, తనకు గల జీవభ్రాంతివదలి బ్రహ్మత్వమం బొందుచున్నా డనుట.

అవ. ఇపుడు, త్రివిధకర్మక్షయమువలన మాయ, నిశ్శేషముగా నళించు చున్నదని మరల చెప్పుచున్నారు.—

సంచితాగామినామంతే హ్యజ్ఞానవ్యత్యయక్షతిః,
ప్రారబ్ధాంతే దేహహాని ర్ధాయేత్థం ఖీయతేఖిలా. ౬౬

టీ. సంచితాగామినాం = సంచితఆగామికర్మములకు, అంతేసతి = నాశము కలుగుచుండగా, అజ్ఞానవ్యత్యయక్షతిః = అవిద్యాలక్షణవిపరీత వ్యవహారము యొక్కనాశనము (భవతి=అగుచున్నది, ప్రారబ్ధాంతేసతి=ప్రారబ్ధ కర్మక్షయమగుచుండగా, దేహహానిః = శరీరనాశనము, (భవతి=అగుచున్నది) ఇత్థం = ఈప్రకారము, అఖిలా = సకలమైన, మాయా, = అవిద్యాలక్ష ణము, ఖీయతే = క్షయింపుచున్నది.

తా. అనాదిగా నీ సంసారమందు సంపాదింపబడిన పుణ్యపాపకర్మ సంఘమూ సంచిత మనబడును. ఈజన్మమందు చేయబడెడికర్మము ఆగామియన బడును. ఈదేహము కలుగుటకు నిమిత్తమై యీ దేహసంయుక్తకర్మము ప్రారబ్ధమనబడును. అందు, జ్ఞానముచేత సంచిత ఆగామికర్మములు నళించుచుం డగా అజ్ఞాన విపరీతవ్యవహారము నళించుచున్నదనియు, ప్రారబ్ధకర్మము నళిం పబడుచుండగా దేహము నళించుచున్నదనియు, ఇట్లు అజ్ఞాన స్వరూపమైన మాయయంతయు, క్షయింపుచున్నదనుట.

అవ. ఈపూర్వోక్తప్రకారము అవిద్యాతత్కార్య కర్మపరిత్యాగియైన సన్యాసి, పరమహంసయగుచున్నాడని చెప్పుచున్నారు:—

సర్వకర్మక్షయేతస్య విశ్వమాయానివృత్తితః,
ప్రణష్టాఖిలదే హోయ మరూపం బ్రహ్మయాతితత్. ౬౭

టీ. తస్య = వానియొక్క, సర్వకర్మక్షయేసతి=సకలకర్మలక్షయింపు చుండగా, విశ్వమాయానివృత్తితః = మాయాతత్కార్యంబులన్నియు నివర్తిం

చుటవలన, ప్రణష్టాఖిలదేహాః - ప్రణష్ట = నశింపజేయబడిన, అఖిల = సకల మైన, దేహాః=శరీరములగల, అనగా దేహత్రయములేని, అయం = ఈసన్న్యాసి, అరూపం = రూపములేని, సగుణనిర్గుణవిలక్షణమైన (నిష్ప)తియోగికమనెడు,) తద్బ)హ్మ=ఆబ్రహ్మమును, యాతి = పొందుచున్నాడు.

తా. వాని సర్వకర్మంబులకు నాశము కలుగుచుండగా అవిద్యాతద్వ్యాపారకార్యము లన్నియు నివర్తింపబడుటవలన, దేహత్రయములేని యీ సన్న్యాసి, మోక్షాతీతావస్థానంబగు నిష్ప)తియోగికబ్రహ్మమును పొందుచున్నాడని అభిప్రాయము.

అవ. ఇపుడు, సర్వజగత్తు, బ్రహ్మస్వరూపమేయని రెండుశ్లోకములచే దృష్టాంత పూర్వకముగా జెప్పుచున్నారు:—

అస్తీత్యుక్తే జగత్సర్వం సద్రూపం బ్రహ్మ తద్భవేత్,
భాతీత్యుక్తే జగత్సర్వం భానం బ్రహ్మైవ కేవలమ్. ౯౮

టీ. సర్వం = సమస్తమైన, జగత్ = ప్రపంచము, అస్తీతి = ఉన్నదని, ఉక్తే సతి = చెప్పబడుచుండగా, తత్ = ఉన్నది యనెడు అసచ్ఛబ్దార్థము, సద్రూపం = సల్లక్షణస్వరూపముగల, బ్రహ్మ = బ్రహ్మమే, భవేత్ = అగును, సర్వం జగత్ = సకలప్రపంచము, భాతీతి = ప్రకాశింపుచున్నదని, ఉక్తేసతి=చెప్పబడుచుండగా, భానం = ఆప్రకాశలక్షణశబ్దార్థంబు, కేవలం బ్రహ్మైవ = కేవలబ్రహ్మమే.

తా. సర్వప్రపంచము ఉన్నదియని చెప్పబడుచుండగా, (ఉన్నది యనెడు = సచ్ఛబ్దార్థంబు) సద్రూపంబగు బ్రహ్మమే యగును. సర్వప్రపంచము ప్రకాశింపుచున్నదని చెప్పబడుచుండగా, ఆప్రకాశలక్షణశబ్దార్థంబు, పరంజ్యోతిస్స్వరూపమగు కేవలబ్రహ్మమే యగుననుట.

మరుభూమౌ జలం సర్వం మరుభూమాత్రమేవ తత్,
జగత్త్రయమిదం సర్వం చిన్మాత్రం స్వవిచారతః. ౯౯

టీ. మరుభూమా = నిర్జలప్రదేశమందు, జలం సర్వం = కనబడెడి యందకమంతయు, తన్మరుభూమాత్రమేవ = ఆనిర్జలప్రదేశమూమాత్రమే, (భవతి = అగుచున్నది) (తథా = ఆప్రకారమే) స్వవిచారతః = తనవిచారణమువలన, ఇదం = ఈ, సర్వం = సకలమైన, జగత్త్రయం=లోకత్రయము, చిన్మాత్రం = బ్రహ్మమాత్రమే, (భవతి = అగుచున్నది.)

తా. నిర్జలప్రదేశమందు భ్రాంతివలన కనబడెడు సర్వజలంబును స్వవిచారణంబువలన ఆనిర్జలప్రదేశమూమాత్రమే యెట్లగుచున్నదో, అటువలెనే బ్రహ్మమందు భ్రాంతివలన దోచెడు సర్వజగంబులును తన విచారణము వలన బ్రహ్మమాత్రమే యగుననుట.

అవ. ఇపుడు, మాయాకార్యంబులగు జీవేశ్వరాదిజగద్భ్రాంతిని విడచి నేను బ్రహ్మంబైతి ననిచింతింపుమని ఆజ్ఞాపించుచున్నారు:—

అజ్ఞానమేవ నకుతోజగతః ప్రసంగః
జీవేశదేశికవికల్పకథాతిదూరే,
ఏకాంతకేవలచిదేకరసస్వభావం
బ్రహ్మైవకేవలమహం పరిపూర్ణమస్మి. ౧౦౦

టీ. జీవేశదేశికవికల్పకథాతిదూరే = జీవేశ్వరగురువు లనెడికల్పనాకథనంబు బహుదూరమం దుండుచుండగా, అజ్ఞానమేవ=అజ్ఞానమే, న=లేకు, జగతఃప్రసంగః = ప్రపంచవ్యవహారము, కుతః = ఎక్కడిది, అనగాలేనే లేదనుట. ఏకాంత కేవలచిదేకరసస్వభావం-ఏకాంత = నిరతిశయము, కేవల= జాత్యాదివిహీనము, చిత్ = బోధ, ఏక = అద్వితీయము, రస=అమృతము, ఇవియే, స్వభావం = స్వరూపముగా గలదియు, పరిపూర్ణం = అఖండమైన, కేవలంబ్రహ్మైవ = కేవలమైన బ్రహ్మమే, అస్మి = అయితిని (ఇతిభావయ = ఇట్టనిస్మరింపుము.)

తా. జీవేశ్వరగురువు లనెడి భ్రాంతి కల్పనాకథనము లేకపోవు చుండగా, అజ్ఞానమే లేనపుడు జగద్వ్యవహారం బెక్కడిది? కనుక, నిరతిశయ

కేవల బోధ అద్వితీయ అమృతస్వభావంబైన పరిపూర్ణమగు కేవలపరబ్రహ్మమే నేనైతినని స్మరింపుమనుట.

ప్ర. గురుశాస్త్రాదిద్వైతం బంతయు అసత్య మైనయెడల, తద్ద్వారా, సత్యంబగు బ్రహ్మజ్ఞానం బెట్లువచ్చును? ఉ. అసత్యమగు స్వప్నమునకు సత్యఫలంబు కలుగు నని శ్రుతి చెప్పుచున్నది. మఱియం, అసత్యమైన రేఖారూపములచేత సత్యమగు అకారాది అక్షరజ్ఞానం బెట్లువచ్చుచున్నదో, అటువలెనే, అసత్యమగు గురుశాస్త్రాదిద్వైతంబువలన సత్యమగు బ్రహ్మవిద్యా రావచ్చును. ప్ర. అసత్యమైన గురుశాస్త్రములవలన కలిగెడు జ్ఞానంబువలన సంసారము నివర్తింపబడునా? ఉ. స్వప్నవ్యాఘ్రభయమునచేత నిద్ర యెట్లు నివర్తింపబడుచున్నదో, అటువలెనే ఇట్టిబోధచేతనే సంసారము నివర్తింపబడుచున్నది. ప్ర. ఆబోధస్వరూపం బెద్ది? ఉ. "సదేవసోమ్యేదమగ్ర ఆసీత్, ఏకమేవాద్వితీయం, విజ్ఞానమానందం బ్రహ్మ, పూర్ణమదఃపూర్ణం" ఇత్యాది శ్రుతుల చొప్పున, సృష్టికి పూర్వమందు స్వగతాదిభేదశూన్యమైన పరమానందస్వరూపమగు నే పరమాత్మగలడో, అతను "మాయాంతు ప్రకృతిం విద్యాన్మాయినంతు మహేశ్వరమ్" ఇత్యాదిశ్రుతిచొప్పున, తనయం దుండెడి శక్తిచేత, శ్రు. "తదాత్మానగ్ంస్వయమకురుత సచ్చత్యచ్చాభవత్" ఇత్యాది శ్రుతిచొప్పున, తానే జగదాకారమునుపొంది "తత్సృష్ట్వాతదేవానుప్రావిశత్, అనేన జీవేనాత్మనానుప్రవిశ్య" ఇత్యాదిశ్రుతిచొప్పున జీవరూపముగా ప్రవేశించినవాడాయెను. ప్ర. పరమాత్మ యొకడే సర్వశరీరములయందు ప్రవేశించినయెడల, పూజ్యపూజకాదిభావము చేత ఉత్తమాధమభావముగాదోచుట విరుద్ధంబుగాదా? ఉ. ఈ పూజ్యపూజకాదిరూపమైన ఉత్తమాధమభావంబు శరీరోపాధినిమిత్తకమైనదేగాని, స్వాభావికంబుగాదు. కనుక, విష్ణ్వాది ఉత్తమదేహస్థితుడై పూజ్యుండును, మర్త్యాది అధమదేహస్థితుడై పూజకుండునై యున్నాడు. ఇట్లుండి అనేకజన్మములయందు అనుష్ఠించబడినకర్మములను బ్రహ్మసమర్పణరూపముగా భజించుటవలన బ్రహ్మస్వరూపుండగు తనను విచా

రించుకొనుటకై వేదాంతశ్రవణాదులంజేయ నిచ్చపుట్టును. అట్టి విచారజన్య జ్ఞానముచేత తనయొక్క అద్వయానందాదికమును ఆచ్ఛాదించినమాయ, నివర్తింపబడుచుండగా, అద్వయానందస్వరూపపరమాత్మయగు తానే శేషింపుచున్నాడు. ప్ర. "తద్బ్రహ్మా మితిజ్ఞాత్వా సర్వబంధైః ప్రముచ్యతే" ఇత్యాదిశ్రుతులచేత బంధనివృత్తిలక్షణమైన మోక్షము జ్ఞానఫలం బనిచెప్పబడియుండగా, పరమాత్మయగు తానే శేషింపుచున్నాడనుట విరుద్ధంబుగాదా? ఉ. అద్వితీయబ్రహ్మమందు వాస్తవములైన బంధమోక్షములను నిరూపించుటకు అశక్యమైనందున, సంసారదుఃఖిత్వాదిభ్రమయే, బంధంబనియుం, ఆభ్రమ నివర్తింపబడుటవలన స్వస్వరూపముగానుండుటయే మోక్షంబనియుం దెలియవలెను. మరియుం, విచారణములేమిచే కల్పింపబడిన బంధము విచారణముచే నివర్తింపబడుచున్నది. కనుక, బ్రహ్మసాక్షాత్కారపర్యంతము జీవపరమాత్మలను సర్వదా విచారింపవలెను. ప్ర. ఆటయిన, అందుజీవు డెవడు? ఉ. వ్యవహారంబున| దేహాదులయందు (అహమని) అభిమానింపుచు చిదాభాససంయుక్తమైనయే అహంకారము, గదో, అదియే, కర్తృత్వాదిధర్మసంయుక్తజీవు డనబడును. ప్ర. అకర్తయగు జీవునకు కరణంబెద్ది? ఉ. కామాదివృత్తినిగల అంతఃకరణభాగమైనమనస్సు, కరణమనబడును. ప్ర. ఆకరణమునకు, క్రియ యెద్ది? ఉ. క్రమముగా బుట్టెడి ఆంతరబాహ్యవృత్తులు దానిక్రియ లనబడును. ప్ర. ఆంతరబాహ్య వృత్తిరూపమైన, ఆక్రియాస్వరూపంబెద్ది? ఉ. (అహం=నేను) అనెడు ఆంతర్ముఖవృత్తి, కర్తను విషయీకరించును. ఇదం (= ఇది) అనెడు బహిర్ముఖవృత్తి దేహాముకంటె వెలుపలనుండెడి వస్తువును విషయీకరించును. ప్ర. మనస్సుచేతనే సర్వవ్యవహారము సిద్ధించినపుడు, చక్షురాదీంద్రియములతో బ్రయోజనంబేమి? ఉ. మనస్సుచేత బాహ్యవస్తువు (ఇది) అని సామాన్యముగా గ్రహింపబడునేగాని, దానిధర్మములగు శబ్దస్పర్శరూపరసగంధాదులు గ్రహింపబడలేదు. కనుక, వానిని గ్రహించుటకు ఆయా యింద్రియంబులుపయోగించును. ప్ర. సరి, పరమాత్మస్వరూపంబెద్ది? ఉ. పూర్వోక్త

కర్తలను, క్రియను, తద్విలక్షణములైన యింద్రియగ్రాహ్యములగు శబ్దాది విషయములను, ఒకేసారి యెవడు ప్రకాశింపజేయుంచున్నాడో, ఆతడు వేదాంతశాస్త్రమందు సాక్షి అని చెప్పబడును. ప్ర. ఒకేసారి సర్వమును, సాక్షి ప్రకాశింపజేయుంటెట్లు? ఉ. నేను రూపమును జూచుచున్నాను అనెడి, ద్రష్టృదర్శనదృశ్యలక్షణము త్రిపుటియనంబడును. ఈత్రిపుటిని, అవికారముగా, (నాట్యశాలయందుండు దీపమువలె) నేక యత్నముచేక ప్రకాశింపజేయంచున్నాడు. ప్ర. ఆదృష్టాంతంబెట్లు? ఉ. నాట్యశాలయందుండుదీపము వృద్ధ్యాదివికారములులేనిదై ప్రభువును, సభ్యులను, నర్తకిని, ప్రకాశింపజేయంచు, ఆప్రభువు మొదలైనవారులేకున్నను, స్వయముగా నెట్లు ప్రకాశింపుచున్నదో, అటువలెనే, దేహమందుండెడి సాక్షి వృద్ధ్యాదివికారములేకయే అహంకారమును, బుద్ధిని, విషయములను ప్రకాశింపజేయంచు, సుషుప్త్యాదులయందు అవిలేకున్నను, స్వయముగా ప్రకాశింపుచున్నాడు. ప్ర. ప్రకాశస్వభావముగలబుద్ధికే, అహంకారాది సర్వవస్తువులను ప్రకాశింపజేయంశక్తియంన్నపుడు, తదన్యమైన సాక్షికల్పనముతోబ్రయోజనంబేమి? ఉ. బుద్ధి వికారియైయుండునది, జాడ్యస్వరూపముగలది. కనుక దానికి స్వతః స్మరణశక్తిలేదు. అందువలన తదన్యమైన సర్వమును ప్రకాశింపజేసెడి సాక్షిని గ్రహింపవలెను. అట్లు నిరంతరము జ్ఞప్తిరూపముగా ప్రకాశింపుచున్న కూటస్థుడనెడి సాక్షియుండెనుబుద్ధి, ఆ కూటస్థునిచేక ప్రకాశింపబడుచున్నదే యగుచు, ఇది ఘటము ఇదిపటము అను మొదలైన జ్ఞానాకారముగా నృత్యముచేయుంచు, వికారమును పొందుచున్నది. ప్ర. అహంకారాదులకు ప్రభుతుల్యత్వం బెట్లు? ఉ. విషయభోగ సాకల్యవైకల అభిమానయుక్తమైన సంతోషదుఃఖములంగల అహంకారమునకు, నృత్యాభ్యభిమానియగు ప్రభువుతోటి తుల్యత్వము కల్గియుంన్నది. విషయములు సమీపమందు వర్తింపుచున్నను, అట్టి అభిమానము లేనందున విషయములకు సభ్యపురుషతుల్యత్వము కల్గియుంన్నది. నానావిధనిక్రియను బుద్ధికి, నర్తకీతుల్య

త్వము కల్గియున్నది. ఇంద్రియములకు బుద్ధివికారములతో అనుకూలవ్యాపారము లున్నందున, తాళములు మొదలైనవాని ధరించినవారితో తుల్యత్వము కల్గియున్నది. వీనియన్నిటిని ప్రకాశింపజేయుంచున్నందున సాక్షికి (కూటస్థునకు) దీపతుల్యత్వము కల్గియున్నది. ఇటీయం, దీపము తనప్రదేశమందుండి గమనాగమనాది వికారశూన్యమైనదై తనదగ్గరనుండు పదార్థముల నన్నిటిని ఎట్లు ప్రకాశింపజేయునో, అట్లువలెనే, సాక్షి స్థిరస్థాయియై, బాహ్యాంతరములను ప్రకాశింపజేయుంచున్నాడు. ప్ర. "అపూర్వమనపరమనంతరమ బాహ్యం" ఇత్యాదిశ్రుతులు, ఆత్మకు, పూర్వము పరము అంతరము బాహ్యము మొదలైనవి లేవని చెప్పుచుండగా, సాక్షి, బాహ్యాంతరములను ప్రకాశింపజేయుంచున్నాడని చెప్పవచ్చునా? ఉ. నిన్ను బోధించుటకొఱకు దేహము నుద్దేశించి బాహ్యాంతరములని జెప్పితిమేగాని, యీవిభాగము సాక్షి యందు జెప్పలేదు. కనుక, అట్లుచెప్పవచ్చును. ప్ర. నేను ఘటమును జూచుచున్నాను అనెడి స్థలమందు,(నేనని)లోగా, అహంకారమునకు సాక్షిగా మొదట ప్రకాశింపుచున్నవానికి, వెనుక (ఘటమును జూచుచున్నాను) అని, యిట్లు ఘటాకారవృత్తిస్ఫురణరూపముగా బాహ్యాగమనము అనుభవసిద్ధమైనపుడు, నిర్వికారియైనసాక్షి, స్థిరస్థాయియై బాహ్యాంతరములను ప్రకాశింపజేయుంచున్నాడని చెప్పవచ్చునా? ఉ. సాక్షిచేత ప్రకాశింపబడుసదియై, దేహమునకు లోగా నుండెడిదియంనగు బుద్ధి, రూపాదిగ్రహణము కొఱకు చక్షురాదీంద్రియద్వారా, మాటిమాటికి బాహ్యమునకు పోవుచుండగా, ఆ బుద్ధియం దుండెడి చాంచల్యము దానిని ప్రకాశింపజేసెడి సాక్షి యందు వ్యర్థముగా ఆరోపించబడుచున్నది. కనుక, సాక్షికి చాంచల్యము వాస్తవముకాదు. ప్ర. ప్రకాశింపబడుదాని చాంచల్యము ప్రకాశింపజేయుం దానియందు కనబడెడి విషయమై దృష్టాంతముగలదా? ఉ. గవాక్షద్వారా గృహములోగాబడిన స్వల్పమైనయెండ, అచలముగానేయుండును. ఆయెండ యందు పురుషునిచేత హస్తము (ఇటు ఆటు) చలింపబడుచుండగా, ఆయెండ

చలింపబడకయే, చలింపబడుదానివలె నెట్లుతోచుచున్నదో, అటువలెనే, బాహ్యాంతరములయందు సంచరించెడి బుద్ధియొక్కచాంచల్యము నిజస్థానస్థితు డైన సాక్షియందు దోచుచున్నది. ప్ర. నిజస్థానస్థితు డనుటచేత ఆనిజస్థానము బాహ్యాదిదేశమా ఏమి? ఉ. బాహ్యాంతరదేశములు బుద్ధినేశము లగుటవలన అవి సాక్షికి నిజస్థానముగాదు. ప్ర. సాక్షి యండెడిదేశంబెద్ది? ఉ. బుద్ధీం ద్రియాదులయొక్క వ్యవహారము నిశ్శేష సంశాంతియగుచుండగా నెక్కడ స్వప్రకాశముగలదో, అక్కడనే సాక్షియండెడిదేశమని తెలియవలెను. ప్ర. సర్వవ్యవహారసంశాంతియగుచుండగా దేశమే లభింపబడనపుడు అక్కడ సాక్షియండుటెట్లు. ఉ. దేశాదికల్పనాధిష్ఠానుడైన సాక్షికి తనకంటె అన్యమైన దేశాపేక్ష లేదు. కనుక, (అదేశభాక్) అయియేయండున్నాడు. ప్ర. దేశాదులు లేనపుడు శాస్త్రమందు సర్వగతుడనియం, సర్వసాక్షియనియండెప్పుట విరుద్ధముకాదా యేమి? ఉ. సర్వదేశ ప్రక్ష్ప్తిచేతనే సర్వగతుడనిచెప్పుంబడు చున్నాడు. ప్ర. అసర్వగతత్వము స్వాభావికంబని చెప్పుందగదా? ఉ. (స్వతః) అద్వితీయండగుటవల్లను, అసంగుడగుటవల్లను, అట్లుచెప్పుందగదు. మఱియం, బాహ్యాంతరసర్వము లనెడు ఏ దేశములను బుద్ధికల్పించెనో, ఆయా దేశగతుడు సాక్షి యగుచున్నాడు గాని, వాస్తవమునకు సర్వగతత్వమువలెనే సర్వసాక్షిత్వంబును లేదు. ఆప్రకారమే వస్తువులయందును యోచించవలెను. ప్ర. ఆప్రకారమే వస్తువులయందు యోచించుటెట్లు? ఉ. బుద్ధిచేత నేయే రూపాదులు కల్పించబడెనో, ఆయావానిని ప్రకాశింపజేయంచు, వానికి వానికి సాక్షియైయున్నాడని యోచించవలెను. ప్ర. అయిన, సాక్షికి నిజ రూపం బెద్ది? ఉ. సాక్షి (స్వతః) అవాఙ్మానసగోచరు డైయున్నాడు. ప్ర. సాక్షి, అవాఙ్మానసగోచరుండైన యెడల, ముముక్షువైన నాచేత నెట్లు గ్రహింపబడును? ఉ. అతడు నీచేత గ్రహింపబడమి, మాకు సమ్మతమే. ప్ర. పూర్వము మీరు ఆత్మవిచారణమువలన మాయ నశింపబడుచుండగా, పర మాత్మ శేషింపుచున్నాడని చెప్పినయర్థంబు వ్యర్థంబెగదా? ఉ. స్వాత్మకంటె

అన్యముగ దోచెడి ద్వైతవ్యవహారము సంశాంతింజెందుచుండగా, స్వాత్మయే సత్యమై శేషింపుచున్నాడుగాని, గ్రహింపబడుటలేదు. ప్ర. ఈపైజెప్పిన న్యాయంబుచొప్పున ద్వైతవ్యవహారసంశాంతివలన (స్వాత్మ = తనస్వరూపము) శేషింపుచున్నను, అపరమాత్మయొక్క అపరోక్షసిద్ధికొఱకు కించిత్పరిమాణమైనను అపేక్షింపంబడదా? ఉ. అపరమాత్మ, స్వప్రకాశస్వరూపుడై (స్వతః) స్ఫురించుచున్నందున, అక్కడ ప్రమాణాపేక్షలేదు. ప్ర. ఆత్మకు స్వప్రకాశత్వముచేత (స్వతః) స్ఫురణముండుచుండగా, ప్రమాణాపేక్షలే దనెడివ్యుత్పత్తిసిద్ధికొఱకైనను, ప్రమాణము అపేక్షింపందగదా? ఉ. అట్టి వ్యుత్పత్తిని అపేక్షించితివేని, ఆవిషయమై శ్రుతియే ప్రమాణమైయున్నది. కనుక, గురుముఖమువలన శ్రుతిని పఠించుకొనుము. ప్ర. ఈ పైజెప్పినప్రకారము ఉత్తమాధికారికి ఆత్మానుభవోపాయము చెప్పంబడెను. మందాధికారికి గతియేమి? ఉ. బుద్ధీంద్రియాది సర్వవ్యవహారమును త్యజించుటకు అశక్తుడ వైతివేని, బుద్ధినిగురించి శరణాగతుండవగుము. ప్ర. అట్లు బుద్ధిని శరణించొచ్చుటచేత ఫలంబేమి? ఉ. బుద్ధిచేతబాహ్యాంతరంబెద్ది యెద్ది కల్పించబడెనో, దానిదానికి సాక్షియై తదధీను డైనపరమాత్మ, ఆప్రకారమే అనుభవింపంబడును.

అవ. ఇపుడు, చంద్రవర్ణనముచేత బోధనుస్తుతింపుచున్నారు.—

బోధచంద్రమసిపూర్ణవిగ్రహేమోహరాహుముషితాత్మతేజసి,
స్నానదానయజనాదికా క్రియా మోచనావధివృథైవ తిష్ఠతే.

టీ. పూర్ణవిగ్రహే = పరిపూర్ణస్వరూపముగల, బోధచంద్రమసి = బోధయనెడుచంద్రుము, మోహరాహుముషితాత్మతేజసి - మోహరాహు = అవిద్యయనెడు రాహువుచేత, ముషిత = దొంగిలింపబడిన, ఆత్మతేజసిసతి = ఆత్మతేజస్సుగలవా డగుచుండగా, స్నానదానయజనాదికా = స్నానదానయజ్ఞము మొదలైన, క్రియా=కర్మము, మోచనావధి = విడచుపర్యంతము, వృథైవ = వ్యర్థముగానే, తిష్ఠతే = ఉంటున్నది.

తా. పూర్ణస్వరూపముగల బోధయనెడు చంద్రుడు, అవిద్యయనెడి రాహువుచేత దొంగిలించబడిన నిజతేజము గలవాడగుచుండగా, స్నానదాన పితృయజ్ఞాదిక్రియ, ఆ అనిష్ట యనెడిరాహువు విడచుపర్యంతము వ్యర్థము గానే ఉంటున్నదనుట.

అవ ఇప్పుడు, ఆచార్యానుగ్రహము లేనివానికి బ్రహ్మనిష్ఠ లభింపదని చెప్పుచున్నారు.—

దుర్లభో విషయత్యాగో దుర్లభం తత్త్వదర్శనమ్,
దుర్లభా సహజావస్థా సద్గురోఃకరుణాంవినా. ౧౦౨

టీ. సద్గురోఃకరుణాంవినా = కృపనువిడచి, విషయత్యాగః = స్త్రీచందనశబ్ద స్పర్శాదివిషయసుఖత్యాగము, దుర్లభః = అసాధ్యమైనది, తత్త్వదర్శనం = బ్రహ్మదర్శనము, దుర్లభం=అసాధ్యమైనది, సహజావస్థా = స్వభావమగు బ్రహ్మనిష్ఠ, దుర్లభా = అసాధ్యమైనది.

తా. సద్గురుమూర్తి కరుణలేనియెడల, విషయత్యాగమును, బ్రహ్మదర్శనమును, బ్రహ్మనిష్ఠయు, దుర్లభములగును. సద్గురుకరుణయున్నయెడల, అవియన్నియం సులభము లగునని యభిప్రాయము.

అవ. గురుకటాక్షమువలన బ్రహ్మనిష్ఠ కలిగినయెడల, తద్ద్వారా తద్రూపంబగు మోక్షమునకు అనిత్యప్రసంగంబగునని శంకింపగా, రజతత్వ భ్రాంతిపోయినతోడనే శుక్తిజ్ఞానము స్వయముగా నెట్లు కలుగుచున్నదో, అట్లు ఆచార్యునివలన అవిద్యాకార్యమగు అధ్యాసము పోయినతోడనే, బ్రహ్మనిష్ఠ స్వయముగానే కలుగుచున్నదిగాని, సాధనాంతరముచే గలుగుటలేదనెడి యభిప్రాయముతో చెప్పుచున్నారు.

ఉత్పన్నశక్తిబోధస్య త్యక్తనిశ్శేషకర్మణిః,
యోగినస్సహజావస్థా స్వయమేవహి జాయతే. ౧౦౩

టీ. ఉత్పన్నశక్తిబోధస్య = ఉదయించు సామర్థ్యముగల బోధను గల్గినట్టియు, త్యక్తనిశ్శేషకర్మణిః - త్యక్త = విడువబడిన, నిశ్శేష = శేషము

లేని, కర్మణిః = కర్మములంగల, అనగా సర్వకర్మసన్యాసియనుట, యోగినః= యోగికి, సహజా = స్వభావంబగు, అవస్థా = బ్రహ్మనిష్ఠ, స్వయమేవ = తనంతటతానే, జాయతేహి = కలుగుచున్నదే.

తా. జ్ఞానోదయ సామర్థ్యముగలిగినట్టియు, సర్వకర్మ సన్యాసియగు యోగికి, సహజంబగు బ్రహ్మనిష్ఠ స్వయముగానే కలుగుచున్నదిగాని, సాధనాంతరముచేత కలుగుటలేదని యభిప్రాయము.

అవ. మనస్సును నిరోధించుట దుర్లభంబని శంకింపగా జెప్పుచున్నారు.

రసస్య మనసశ్చైవ చంచలత్వం స్వభావతః,
రసబంధోమనోబంధః కిన్ను సిద్ధ్యతి భూతలే. ౧౦౪

టీ. రసస్య = పాదరసమునకును, మనసశ్చైవ=మనస్సునకును, స్వభావతఏవ = సహజముగానే, చంచలత్వం = చలనస్వభావము, (అస్తి=కలదు) భూతలే - లోకమందు, రసబంధః = రసబంధము, సిద్ధ్యతిచేత్ = సిద్ధించుచున్నపుడు, మనోబంధః = మనోబంధము, కిన్ను = ఎంత (అనగా సులభముగా సిద్ధించుననుట.)

తా. పాదరసమునకును మనస్సునకును సహజముగానే చంచలత్వమున్నది. లోకమందు రసము బంధింపబడుచుండగా మనోబంధము సిద్ధించదాయేమి? అనగా సిద్ధించు ననిఅభిప్రాయము.

అవ. ఇపుడు, పాదరససాదృశ్యముచేత మనోమాహాత్మ్యమును జెప్పుచున్నారు.—

మూర్ఛితో హరతి వ్యాధిం మృతో జీవయతి స్వయం,
బద్ధః ఖేచరతాం ధత్తే బ్రహ్మత్వం రసచేతసి. ౧౦౫

టీ. ఆరసమనెడిమనస్సు, మూర్ఛితస్సన్ = మూర్ఛనుపొందినదగుచు, వ్యాధిం=రోగమును, హరతి = హరించుచున్నది, స్వయం = తాను, మృతః= మృతమై, జీవయతి=పురుషుని జీవింపజేయించుచున్నది, బద్ధః=బంధింపబడినచో,

ఖేచరతాం=ఆకాశగమనత్వమును. ధత్తే=ధరించుచున్నది, (అతః=ఈహేతువు వలన) రసచేతసి = రసమనెడి మనస్సునందు, బ్రహ్మహత్యం = బ్రహ్మహత్యమును, (అస్తి = కలదు.)

తా. పాదరసము, స్వగుణరాహిత్యముగలదై వ్యాధినివారించుచున్నది. మనస్సు మూర్ఖాదులచేత మాధ్యమము పొందినదై వ్యాధిని హరించుచున్నది. రసము మృతమై (అనగా పుటములచేత శుద్ధినిపొందినదై) తనను భక్షించిన పురుషుని చిరకాలము జీవింపజేయించున్నది. మనస్సు, మృతమై (అనగా నిరోధసమాధ్యభ్యాసాదులచేత బ్రహ్మమందు లీనమై) తనపురుషుని అమృతునిగా జేయించున్నది. మఱియు, రసమనస్సులు బంధింపబడినవై ఆకాశగమనంజేయించున్నవి. కనుక, మనస్సునందు బ్రహ్మహత్యం బున్నదియని యభిప్రాయము. ఈ చెప్పబడిన రసమాహాత్మ్యము రసరత్నాకర మనెడిగ్రంథమందు జెప్పబడియున్నది.

అవ. శ్రీవరాహభగవానులవిషయమై మూఢులగు శంకను పరిహరించుటకొఱకు శిష్యుడైన బ్రహ్మదేవుండు, శ్రీగురుమూర్తియగు దక్షిణామూర్తిస్వామివారిని బ్రశ్నించుచున్నాడు.—

బ్రహ్మ:—

గురునాథ వరాహస్య విష్ణ్వంశస్యాపి మత్పితుః,
నికృష్టదేహవత్త్వేన నమస్యే బ్రహ్మనిష్ఠతామ్. ౧౦౬

టీ. హేగురునాథ = ఓదక్షిణామూర్తిస్వామీ, మత్పితుః=నాతండ్రియైన, విష్ణ్వంశస్యాపి = విష్ణువయొక్కఅంశసంభూతుండైనను, వరాహస్య= వరాహమూర్తికి, నికృష్టదేహవత్త్వేన = జాత్యాచారహీనదేహము కల్గియుండుటచేత, బ్రహ్మనిష్ఠతాం = పరబ్రహ్మనిష్ఠను, నమస్యే = కలంచుచున్నవాడనుకాను.

తా. ఓ దక్షిణామూర్తిస్వామీ, వరాహమూర్తి, నాతండ్రియగు

విష్ణువుయొక్క అంశసంభూతుండైనను, అతను, జాత్యాచారహీనదేహాము గల వాడగుటవలన అతనికి బ్రహ్మనిష్ఠ ఉండునని తలంచనని బ్రహ్మదేవుని ప్రశ్నము.

అవ. ఇట్లు బ్రహ్మదేవుండడుగగా, మూర్ఖులకుగల అట్టిశంకను పరిహరించుటకొఱకు సర్వలోకగురుండగు శ్రీదక్షిణామూర్తిస్వామి చెప్పుచున్నాడు.

శ్రీ గురుమూర్తిః—

శ్రీమాన్మురరిపు ర్బ్రహ్మ వరాహాకారభాసురః,
స్వస్యాఖండచిదాత్మత్వ మాహ తత్తే బ్రవీమ్యహమ్.౧౦౭

టీ. హేబ్రహ్మన్ = ఓయిబ్రహ్మదేవుడా, శ్రీమాన్ = శ్రియఃపతియైనట్టియు, మురరిపుః = మురారియైనట్టియు, వరాహాకారభాసురః = వరాహరూపివలెబ్రకాశింపుచున్న విష్ణుదేవుడు, స్వస్య=తనకు, అఖండచిదాత్మత్వం - అఖండ = దేశకాలవస్తుపరిచ్ఛేదంబులేని, చిదాత్మత్వం = బ్రహ్మస్వరూపతను, ఆహ = చెప్పెను, తత్ = ఆచెప్పినఅభిప్రాయమును, అహం = నేను, తే = నీకొఱకు, బ్రవీమి = చెప్పెదను.

తా. ఓయి బ్రహ్మదేవుడా! శ్రియఃపతియైన విష్ణుదేవుండు వరాహాకారముతో బ్రకాశింపుచు తనకు త్రివిధపరిచ్ఛేదరహితమైన బ్రహ్మత్వమును జెప్పెను. కనుక, నీవు అట్లు శంకింపందగదు. ఆచెప్పిన అభిప్రాయమును ఇపుడు నే నీకు జెప్పెద ననుట.

అవ. ఇపుడు, నాలుగు శ్లోకములచేత శ్రీవరాహభగవంతుండు తనకుగల బ్రహ్మత్వవిషయమై జెప్పిన తెఱం గెఱింగింపుచున్నారు.—

శ్రీ భగవాన్:—

నహి నానాస్వరూపం స్యా దేకం వస్తు కదాచన,
తస్మాదఖండవేవాస్తి యన్మదన్యన్నకించన. ౧౦౮

టీ. ఏకంవస్తు = ఒకవస్తువు, (అద్వితీయబ్రహ్మవస్తువనుట) కదాచన = ఎప్పటికిని, నానాస్వరూపం = అనేకవిధంబులుగలది, నస్యాద్ధి = కాదుగదా,

యన్మత్ = యేవిష్ణువనెడు పరబ్రహ్మంబగు నాకంటె, అన్యత్ =ఇతరమైనది, కించన = కొంచెమైనను, న = లేదో, తస్మాత్ = అందువలన, అఖండవీవ = పరిపూర్ణుడనే, అస్మి = అయితిని.

తా. ఒకవస్తువు అనేకవిధంబులుగలది యెప్పటికిని కాదు. కనుక నే విష్ణువనెడు పరబ్రహ్మంబగు నాకంటె, ఇతరమైనది కొంచెమైనను లేదో, అందువలన నేను పరిపూర్ణుడనే యైతినినుట.

అవ. కనుకను:—

దృశ్యతే శ్రూయతే యద్య ద్బ్రహ్మణోన్యన్న తద్భవేత్,
నిత్యశుద్ధవిముక్తైక మఖండానంద మద్వయమ్. ౧౦౯

టీ. బ్రహ్మణః = బ్రహ్మముకంటె, అన్యత్ = ఇతరమైనది, యత్ = ఎద్ది, దృశ్యతే = చూడబడుచున్నదో, యత్ = ఎద్ది, శ్రూయతే = వినబడుచున్నదో, తత్ = అది, నభవేత్ = లేదు, నిత్యశుద్ధవిముక్తైకం = సత్యశుద్ధముక్తమేక మైనదియు, అఖండానందం = పరిపూర్ణనిరతిశయసుఖస్వరూపమైనదియు, అద్వయం = ద్వైతములేనిదియంనగు (అహమేవ భవామి = బ్రహ్మమగునేనే యుండుచున్నాను.)

తా. బ్రహ్మముకంటె నితరమైనదెద్దిచూడబడుచున్నదో, యెద్ది వినబడుచున్నదో, అదిలేదు. కనుక, (సర్వదా) నిత్యశుద్ధబుద్ధముక్త నిష్కల నిష్క్రియ శాంతమైన నేనే యుండుచున్నాననుట.

అవ. పరమేశ్వరుండవగు నీవొకడవే, సర్వదేహములయందును శ్రోత్రజ్ఞ రూపముగా నున్నయెడల, ఆయాశ్రోత్రధర్మములైన సంసార దుఃఖంబులచేనంటబడెదవుగదా? అని శంకింపగా లేదని దృష్టాంతపూర్వకముగా జెప్పుచున్నారు.—

ఆనందరూపోఽహ మఖండబోధః
పరాత్పరోఽహం ఘనచిత్ప్రకాశః,

మేఘా యథా వ్యోమ నచస్పృశంతి
సంసారదుఃఖాని నమాం స్పృశంతి. ౧౧౦

టీ. అహం = నేను, ఆనందరూపః = ఆనందస్వరూపుడను, (అహం= నేను) అఖండబోధః = పరిపూర్ణబోధగలవాడను, అహం=నేను, పరాత్పరః= హిరణ్యగర్భునికంటె పరుడను, ఘనచిత్ప్రకాశః = ప్రజ్ఞానఘనప్రకాశ స్వరూపుడను, మేఘాః = మేఘములు, వ్యోమ = ఆకాశమును, ఏప్రకారము, నస్పృశంతి = అంటవో, తథా = ఆప్రకారము, సంసారదుఃఖాని = క్షేత్రధర్మములైన సంసారదుఃఖములు, మాం=క్షేత్రజ్ఞుండనగుననన్ను, నస్పృశంతి = అంటవు.

తా. నేను ఆనందస్వరూపుడను, అఖండబోధగలవాడను, హిరణ్యగర్భాదులకంటె బరుడను, ఘనచిత్ప్రకాశుండను. ఇట్టి నేను, సర్వదేహముల యందు క్షేత్రజ్ఞరూపమున వర్తింపుచున్నను, మేఘములు ఆకాశమును అంట నట్లు అయ్యా క్షేత్రధర్మములైన సంసారదుఃఖములు క్షేత్రజ్ఞుడైననన్ను అంట వని యభిప్రాయము.

సర్వం సుఖం విద్ధి సుదుఃఖనాశా
త్సర్వంచ సద్రూప మసత్యనాశాత్,
చిద్రూపమేవ ప్రతిభానయుక్తం
తస్మాదఖండం మమ రూపమేతత్. ౧౧౧

టీ. సుదుఃఖనాశాత్ = నిశ్శేషముగా ప్రపంచవిషయ దుఃఖనాశం బగుటవలన, సర్వం = సకలప్రపంచమును, సుఖం = ఆనందరూపముగా, విద్ధి= తెలిసికొనుము, అసత్యనాశాత్ = ప్రపంచము అసత్యమనెడి బుద్ధి, నశించుట వలన, సర్వంచ = సమస్తప్రపంచమును, సద్రూపం = సత్యమగు బ్రహ్మ స్వరూపముగా, విద్ధి = తెలిసికొనుము, ప్రతిభానయుక్తం = చిత్సంయుక్తమైన ప్రపంచము, చిద్రూపమేవ = చిద్రూపమే, తస్మాత్ = అందువలన,

ఏతత్ = ఈ ప్రపంచంబంతయుం, మమ = నాయొక్క, అఖండం = పరిపూర్ణ మైన, రూపం=స్వరూపముగా, (విద్ధి = తెలిసికొనుము.)

తా. నిశ్శేషముగా ప్రపంచమనెడి దుఃఖములు నశించుటవలన సర్వ ప్రపంచమును ఆనందరూపముగాను, ప్రపంచమనెడి అసత్యబుద్ధి నశించుట వలన సర్వప్రపంచమును సత్యమగు బ్రహ్మముగాను తెలిసికొనుము. మృత్తిక యందు దోచెడు ఘటంబంతయుం, మృత్తికాస్వరూపం బెటులనో, అటువలెనే, బ్రహ్మమందుదోచెడు ప్రపంచంబంతయుం బ్రహ్మమేయగును. కనుక నీ ప్రపంచంబంతయుం అఖండమగు మత్స్వరూపముగా దెలిసికొనుమని యభిప్రాయము.

అవ. ఇట్లు, ప్రపంచవ్యవహారంబంతయుం కల్లయనియుం, జ్ఞానికి సర్వము బ్రహ్మమయమై తోచుననియుం జెప్పుచున్నారు.—

నహిజని ర్మరణం గమాగమా నచమలం విమలంచ వేదనం,
చిన్మయంహిసకలంవిరాజతేస్ఫుటతరంపరమస్యతు యోగినః.

టీ. జనిః = పుట్టుకయుం, మరణం = చావును, గమాగమా = పోక రాకలును, నహి = లేదుగదా, మలం = పాపమును, విమలం=పుణ్యమును, వేదనం = దుఃఖమును, న=లేదు, అస్యయోగినః = ఈ బ్రహ్మజ్ఞానికి, చిన్మయం= బ్రహ్మమయమగు, సకలం = సమస్తమును, స్ఫుటతరం = అతిస్ఫుటముగాను, పరం = బ్రహ్మముగా, విరాజతే = ప్రకాశింపుచున్నది.

తా. జననమరణగమన ఆగమనపుణ్యపాపసుఃఖాదులన్నియుం, పర మార్థమందు లేవు. ఈ సర్వమును బ్రహ్మవేత్తకు బ్రహ్మస్వరూపముగా దోచు ననుట. పరమార్థమందు నీ పైజెప్పిన దంతయుం లేదనెడి అభిప్రాయమును శ్రీ గీతాశాస్త్రమందు శ్రీభగవంతుండు శ్లో. నకర్తృత్వం నకర్మాణి లోకస్యసృజతి ప్రభుః, నకర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే, నాదత్తే కస్యచిత్పాపం నచైవ సుకృతం విభుః, అజ్ఞానేనావృతం జ్ఞానం తేనముహ్యంతి జంతవః. అని చెప్పియుంన్నాడు.

అవ. ఇపుడు, మూడుశ్లోకములచేత శివస్వరూపమగు పరమపదము నే నని మానసము నాశ్రయింపుమని సెలవిచ్చుచున్నారు.—

జన్మమృత్యుసుఖదుఃఖవర్జితం జాతినీతికులగోత్రదూరగం,
చిద్వివర్తజగతోస్యకారణంతత్సదాహమితిమానమాశ్రయ.

టీ. జన్మమృత్యు సుఖదుఃఖవర్జితం = జననమరణ సుఖదుఃఖములు లేని దియం, జాతినీతికులగోత్రదూరగం - జాతినీతికులగోత్ర=జాతినీతికులగోత్ర ములచేత, దూరగం = దూరమును పొందినదియం, అనగా జాతినీతికులగోత్ర ములు లేనిదనుట. అస్య = ఈ, చిద్వివర్తజగతిః = బ్రహ్మమునందు వివర్త వాదరూపమున వర్తించెడి జగత్తునకు, కారణం = హేతువగునదియం, యత్స దం = ఏపరమపదముగలదో, తత్ = అది, సదా = ఎల్లపుడును, అహమితి = నేనని, మానం = మానమును, ఆశ్రయ = ఆశ్రయింపుము.

తా. జన్మమృత్యుసుఖదుఃఖములు లేనిదియం, జాతినీతికులగోత్రములు లేనిదియం, చిత్తుయందు వివర్తవాదరూపమున వర్తించెడి యీజగమునకు కారణమగు నే పరమపదముగలదో, అది (సర్వదా) నేనని మానము నాశ్ర యింపుమనుట.

ప్ర. సరి, వివర్తవాద మనశెద్ది? ఉ. కార్యముయొక్క స్థితిలయములకు ఆధారమైనది (ఉపాదానకారణము) అనబడును. ఇది, ఆరంభమనియం, పరి ణామమనియం, వివర్తమనియం, ఇట్లు త్రివిధంబైయున్నది. అందు, అరంభ వాదము తార్కికమతమైయున్నది. వీరలు, కార్యాపేక్షచేత అన్యకారణము వల్లను కారణాపేక్షచేత అన్యకార్యముయొక్క, యుత్పత్తినిచెప్పిరి. ప్ర. ఇందుకు, దృష్టాంతంబేమి? ఉ. నూలుపలన పటోత్పత్తియగుటయే పైబెప్పిన యర్థంబగు ప్ర. ఇట్లు, వారుబెప్పటకు కారణమేమి? ఉ. వస్తువులనుమార్చుట చేత, ఇట్లు ఉత్పత్తి కనబడుచున్నందున బెప్పిరి. ప్ర. సరి, పరిణామవాద స్వరూపంబేమి? ఉ. ఒకవస్తువునకు పూర్వావస్థాత్యాగపూర్వకముగా మఱి

యొక అవస్థ సంప్రాప్తమై, మరల పూర్వావస్థను పొందమి, పరిణామ మనబడును. ప్ర. సరి, ఇందుకు దృష్టాంతంబేమి? ఉ. పాలు పెరుగగు టయే పరిణామ మనంబరగు. ఈ ఆరంభపరిణామంబులు అవయవముగల వస్తువునందే సంభవించునుగాని, నిరవయవవస్తువగు బ్రహ్మమందు సంభవింపవు. కనుక నివి రెండును, వేదాంతమందు అంగీకరింపంబడవు ప్ర. సరి, వివర్త వాదస్వరూపం బెద్ది? ఉ. ఒకవస్తువు పూర్వావస్థను విడువకయే, మరియొక అవస్థను పొందినదానివలె దోచుట వివర్త మనబడును. ప్ర. ఇందుకు దృష్టాం తం బేమి? ఉ. భ్రాంతిచేత, రజ్జ్వాదులయందు సర్పత్వాదులు దోచుట వివర్త మనబడును. ప్ర. ఈ రజ్జ్వాది దృష్టాంతము అవయవసహితవస్తువిషయమైన పుడు. ఇది నిరవయవమైన బ్రహ్మమం దెట్లుసిద్ధించును? ఉ. నిరవయవములగు ఆకాశాదులయందు భ్రాంతిచేత తలమలినాదులు ఆరోపింపబడుచున్నవి. కనుక, నిరవయవమైన బ్రహ్మ మందు జగత్తు, ఆపబడి వివరోపింత్వాదతుల్య ముగా వర్తింపుచున్నదని వేదాంతమందు అంగీకరింపదగియున్నది. ప్ర. అద్వి తీయమైన బ్రహ్మ మనెడిఆనందమందు జగత్కల్పనాహేతువు లేనపుడు, ఆజగత్తు కల్పించబడెనని అంగీకరింపందగునా? ఉ. ఐంద్రజాలికనిష్ఠమైన (మణిమంత్రాదిరూపమగు) శక్తికి, గంధర్వ నగరాదికల్పకత్వం బెట్టున్నదో, అటువలెనే, బ్రహ్మనెడు ఆనందమందు జగత్తును మాయాశక్తి కల్పించినది. ప్ర. అద్వితీయమైన బ్రహ్మమనెడు ఆనందముకంటె అన్యమైన మాయాశక్తిని అంగీకరించినయెడల, అద్వైతభంగంబుకాదా? ఉ. అగ్నియందుండు నుష్ణ శక్తి, తేజోరూపమైన అగ్నికంటె భేదంబుగా కనబడుటలేదు. మఱియు, మణిమంత్రాదులవలన ఆయుష్ణశక్తికి ప్రతిబంధము కనబడుచున్నందున, అగ్ని స్వరూపముకంటె అభేదంబనియం జెప్పందగదు. ఈ ప్రకారమే బ్రహ్మ మనెడు ఆనందమందుండు మాయాశక్తి, సత్తు అనియైనను, అసత్తు అని యైనను, జెప్పుటకు అశక్యమై జ్ఞానముచే నివర్తింపబడుచున్నందున, భ్రాంతి రూపమైన యిట్టిదానికి వస్తుత్వంబు సిద్ధింపదు. అందుచేత, అద్వైతహానిలేదు.

కనుక, బ్రహ్మ మనెడుఅఖండానందమహాసముద్రమునందు నీటిఱుగ్గలచందం బున జగత్తు వివర్తమైయున్నది. అందువలన శ్రు. "ఆనందాద్ధ్యేవఖల్విమాని భూతాని జాయంతే" ఇత్యాదిశ్రుతిచొప్పున, జగత్కారణమైన ఆనందము కంటె జగత్తు అన్యముగా లేదని తెలియవలెను.

సత్యచిద్ఘనమఖండమద్వయం సర్వదృశ్యరహితంనిరామయమ్,
యత్పదంవిమలమక్షరంశివం తత్సదాహమితిమానమాశ్రయ.

టీ. సత్యచిద్ఘనం = సత్యప్రజ్ఞానఘనరూపమైనట్టియు, అఖండం = పరిపూర్ణమైనట్టియు, అద్వయం=రెండవది లేనట్టియు, సర్వదృశ్యరహితం = సకలప్రపంచము లేనట్టియు, నిరామయం=ఉపద్రవము లేనట్టియు. విమలం= పరిశుద్ధమైనట్టియు, అక్షరం = నాశములేనట్టియు, శివం = శివస్వరూపమైనట్టియు (శోభాయమానము) మంగళస్వరూపంబనుట, యత్పదం=యే పరమపదమొకలదో, (అనగా పరమాత్మ స్వరూపంబనుట) తత్ = ఆది, సదా = ఎల్లప్రొద్దును, అహమితి = నేనని, మానం = మానమును, ఆశ్రయ = ఆశ్రయింపుము, (అనగా పొందు మనుట)

తా. సత్యజ్ఞానానంద నిత్యశుద్ధబుద్ధముక్త నిష్కళ నిర్గుణసర్వోపద్రవ రహిత మైన శివస్వరూపమగు పూర్వోక్త పరమపదము (పరమాత్మతత్త్వము) నేనని మానము నాశ్రయింపుమను.ట.

పూర్ణమద్వయమఖండచేతనం విశ్వభేదకలనాదివర్జితమ్,
అద్వితీయపరసంవిదంశకం తత్సదాహమితిమానమాశ్రయ.

టీ. పూర్ణం=త్రివిధకృతపరిచ్ఛేదము లేనట్టియు, అద్వయం = సజాతీయాదిభేదము లేనట్టియు, అఖండచేతనం = పరిపూర్ణచైతన్యస్వరూపం బైనట్టియు, విశ్వభేదకలనాదివర్జితం = ప్రపంచభేదసంబంధాదులు లేనట్టియు, అద్వితీయపరసంవిదంశకం = అద్వితీయపరచిన్మాత్రస్వరూపు బైనట్టి, తత్ = ఆపరమపదము, అహమితి = నేనని, మానం = మానమును, ఆశ్రయ = ఆశ్రయింపుము.

తా. పరిపూర్ణచైతన్యస్వరూపంబు గలదియగు, ప్రపంచభేదకల్పనాది సంబంధము లేని ఆపరమపదము నేనని, నానము శాస్త్రయుంపుమనుట.

అవ. ఇపుడు సచ్ఛబ్దమునకు లక్షణపూర్వకమైన అర్థంబు చెప్పుచున్నారు:—

కేనాప్యబాధితత్వేన త్రికాలే ప్యేకరూపతః,
విద్యమానత్వమస్త్యేతత్సద్రూపత్వం సదా మమ ౧౧౬

టీ. కేనాపి = ఏహేతువుచేతను, బాధితత్వేన = బాధింపబడమిచే, త్రికాలేపి = భూతభవిష్యద్వర్తమానము లనెడుమూడుకాలములయందును, ఏకరూపతః = ఏకరూపముగా, విద్యమానత్వం = ఉండుట, యత్ = ఎద్ది, అస్తి = కలదో, ఏతత్ = ఇది, సదా = ఎల్లప్పటికిని, మమ = నాయొక్క, సద్రూపత్వం = సద్రూపలక్షణమని (విద్ధి = తెలిసికొనుము.)

తా. దేనిచేతను బాధింపబడక, భూతభవిష్యద్వర్తమానము లనెడు మూడుకాలములయందును ఏకరూపముగా నుండుట, నాయొక్క సద్రూపము సత్యలక్షణము అని తెలిసికొనుమనుట.

అవ. ఇపుడు, సుషుప్తియందుండు సుఖమే, నాయొక్క ఆనందలక్షణమని చెప్పుచున్నారు:—

నిరుపాధికనిత్యం యత్సుప్తౌ సర్వసుఖాత్పరం,
సుఖరూపత్వమస్త్యేతదానందత్వం సదా మమ. ౧౧౭

టీ. సుప్తౌ = సుషుప్తియందు, నిరుపాధికం = ఉపాధి లేనట్టియును, నిత్యం = శాశ్వతమైనట్టియును, సర్వసుఖాత్ = సర్వవిషయసుఖములకంటె, పరం = శ్రేష్ఠమైనట్టి, సుఖరూపత్వం = సౌఖ్యరూపము, యత్ = ఎద్ది, అస్తి = కలదో, ఏతత్ = ఇది, సదా = ఎల్లప్పటికిని, మమ = నాయొక్క, ఆనందత్వం = ఆనందస్వభావలక్షణమని (విద్ధి = తెలిసికొనుము.)

శా. సుషుప్తియందు, నిరుపాధికనిత్యమైయుండెడు నీ మహాసుఖంబు గలదో, అదియే, నా ఆనందస్వరూపలక్షణం బనితెలిసికొను మనుట.

ప్ర. సుషుప్తియందు పరమసుఖం బున్నదా? ఉ. సుషుప్తియందు బ్రహ్మానందం బున్నదియని అనేకదృష్టాంతపూర్వకముగా "సయథాశకునిసూత్రేణ ప్రతిబద్ధోదిశందిశం పతిత్వాన్యత్రాయతనమలబ్ధ్వా బంధనమేవోపశ్రయతే, ఏవమేవఖలు సోమ్యతన్మనో దిశందిశంపతిత్వాఽన్యత్రాయతనమలబ్ధ్వా ప్రాణమేవోపశ్రయతే ప్రాణబంధనంహి సోమ్యమనః" ఇత్యాది శ్రుతులు చెప్పుచున్నవి. మఱియు, అంధుడైనను అక్కడ అంధుడుకాడనియు, విద్ధుడైనను అక్కడ విద్ధుడుకా డనియు, తాపము గలవాడైనను, అక్కడ తాపముగలవాడుకా డనియు, ఇట్లనేకవిధములుగాను సుప్తియందు బ్రహ్మానందమున్నది యని శ్రు. "తస్తాద్వాఏతంసేతుం తీర్త్వాంఽధస్సన్నన్ధోభవతి విద్ధస్సన్న విద్ధోభవత్యుపతాపీ సన్ననుపతాపీ భవతి, తద్యద్యపీదం భగవన్శరీర మంధం భవత్యనంధస్సభవతి" ఇత్యాదిశ్రుతులు ఘోషించుచున్నవి.

అవ. ఇపుడు, కేవలమందాధికారికి, మూడుశ్లోకములచేత పరమాత్మయగు (తానైన) వరాహభగవంతునియొక్క చరణముల ధ్యానపూజాదికములచేత సంసారబంధంబు పాయంచున్నదని దృష్టాంతపూర్వకముగా జెప్పుచున్నారు:—

దినకరకిరణైర్హి శార్వరం తమో
నిబిడతరం రుడితి ప్రణాశమేతి,
ఘనతరభవకారణం తమో య
ద్ధరిదినకృత్ప్రిభయా నచాంతరేణ. ౧౧౮

టీ. దినకరకిరణైః = సూర్యకిరణములచేత, శార్వరం = రాత్రిసంబంధమైన, నిబిడతరం = మిగులదట్టమగు, తమః = చీకటి, రుడితి = శీఘ్రముగా, (యథా = ఏప్రకారము,) ప్రణాశం = నిశ్శేషనాశమును, ఏతి = పొందు

చున్నదో, (తథా = ఆప్రకారమే) ఘనతరభవకారణం = మిగులగొప్పది యగు సంసారహేతువైన, యత్తమః = ఏఅజ్ఞానాంధకారంబుగలదో, (తత్ = అని) హరిదినకృత్ప్రభయా - హరిదినకృత్ = (హరియనెడు = పరమాత్మ యనెడు) సూర్యునియొక్క, ప్రభయా = భక్తి స్నేహజ్ఞానవైరాగ్యమనెడు ప్రకాశముచేతను, (ప్రణాశ మేతి=నాశమును పొందుచున్నది,) అంతరేణ= ఇతరసాధనముచేత, న = నశింపదు.

తా. సూర్యకిరణములచేత మిగుల దట్టముగుచీకటి యెట్లు నశింపు చున్నదో, అటువలెనే,సంసారకారణమగు అజ్ఞానాంధకారము (హరియనెడు= పరమాత్మయనెడు) సూర్యునియొక్క, భక్తిస్నేహ జ్ఞానవైరాగ్యములనెడు ప్రభచేతనే నశించునుగాని, యితరసాధనముచే నశింపదనుట.

అవ. ఇదియంనుంగాక:—

మమ చరణస్మరణేన పూజయాచ
స్వకతమసః పరిముచ్యతే హి జంతుః,
నహిమరణప్రభవప్రణాశహేతుః
మమ చరణస్మరణాదృతేస్తికించిత్. ౧౧౯

టీ. మమ = నాయొక్క, చరణస్మరణేన = పాదములనుస్మరించుట చేతను, పూజయాచ = పూజించుటచేతను, స్వకతమసః = స్వకీయమగు అజ్ఞా నాంధకారమునుండి, జంతుః = ప్రాణి, పరిముచ్యతేహి = విడువబడుచున్నది. (హి = ఈఅర్థంబులోకప్రసిద్ధంబనుట) మమ = నాయొక్క, చరణస్మర ణాత్ = పాదములను స్మరించుటవలన, ఋతే = తప్ప, మరణప్రభవప్రణాశ హేతుః = జననమరణలక్షణసంసార వినాశకారణము, కించిత్ = కొంచె మైనను, నాస్తిహి = లేదుగదా.

తా. నాపాదకమలములను స్మరించుటచేతను, పూజించుటచేతను, జంతువు తన అజ్ఞానాంధకారబంధమునుండి విడువబడుచున్నది. నాపాద

కమలస్మరణ మొకటిదక్క, జననమరణలక్షణసంసారనాశనహేతువు మరి యొకటి లేదనుట.

ప్ర. శ్రీవరాహభగవంతునియొక్క పాదకమలధ్యానంబుచేత నేము క్తి సిద్ధించునెడల, అపుడు వేదాంతవిచారజన్యమగు బ్రహ్మవిద్య నిష్ఫలంబేగదా? ఉ. మా వరాహభగవంతుని పాదకమలధ్యానంబువల్లనే చిత్తశుద్ధికల్గి, తద్ద్వారా వేదాంతవిచారబుద్ధియం, తద్ద్వారా బ్రహ్మవిద్యయం, తద్ద్వారా మోక్షప్రాప్తియంను సిద్ధించును. కనుక, నిష్ఫలంబుగాదు. ప్ర. మీ వరాహభగవంతుని ధ్యానించువిధం బెట్లు? ఉ. విష్ణువగు వరాహభగవంతునియొక్క నామమే ,నాకు జీవనమనియం, నాకు మఱియొకగతి లేదనియంజెప్పెడి, శ్లో. హరేర్నామైవ నామైవ నామైవ మమజీవనమ్, కలౌ నాస్త్యేవ నాస్త్యేవ నాస్త్యేవ గతిరన్యథా. అను పురాణమాచొప్పున స్మరించవలెను. మఱియం, సంసారమనెడి మహాసర్పముచేత కఱువబడి నష్టచేష్టలం గలనానికి కృష్ణ అనెడు మహామంత్రమే ఔషధమని, శ్లో. సంసారసర్పసందష్టనష్ట చేష్టైకభేషజమ్, కృష్ణేతివైష్ణవంమంత్రం శ్రుత్వామ్క్తోభవేన్నరః. ఇట్లు చెప్పబడియన్నది. మఱియం, సర్వశాస్త్రములను క్రోడీకరించి మాటిమాటికి విచారించగా, నారాయణు డొకడే ధ్యానింపదగినవాడుగా నిశ్చయింపబడుచున్నాడని, భగవంతుండగు వేదవ్యాసుండు మహాభారతాంతమందు, శ్లో. ఆలోడ్య సర్వశాస్త్రాణి విచార్యచ పునఃపునః, ఇదమేకం సునిష్పన్నం ధ్యేయో నారాయణస్సదా. అనిచెప్పియంన్నాడు. మఱియం. నారాయణ అనెడు మంగళనామము ఎవనివాక్కునం దుండునో వానింటి, నారాయణుడు గోవ్ర-దాగిదూడను అనుసరించినట్లు అనుసరించియంచుండునని, యిట్లు కైలాసయాత్రయందు శ్రీమహేశ్వరుండును శ్లో. నారాయణేతి యస్యాస్తే వదనే నామమంగళం, నారాయణ స్తమన్వేతి వత్సం గౌరివ వత్సలా. అని చెప్పియంన్నాడు. మఱియం, విష్ణుండు కానివాడు విష్ణుని కీర్తింపగూడదనియం, విష్ణుండుగానివాడు విష్ణుని అర్చింపగూడదనియం, విష్ణుండుకానివాడు విష్ణుని

స్మరించగూడదనియం, విష్ణుండుగానివాడు విష్ణునిపొందడనియం, విష్ణునామము లన్నియం పరబ్రహ్మనామములేయనియం, ఇట్లు మహాభారతమందు కర్మకాండ ములో శ్లో. నావిష్ణుః కీర్తయే ద్విష్ణుం నావిష్ణు ర్విష్ణు మర్చయేత్, నావిష్ణుస్సం స్మరేద్విష్ణుం నావిష్ణుర్విష్ణుమాప్నుయాత్, సర్వాన్యేతానినామాని పరస్య బ్రహ్మణోనఘ; ఏవమేతాని నామాని దేవదేవస్య కీర్తయేత్. అని చెప్పబడి యంన్నది. కనుక, ధ్యానింపబడెడి నారాయణుడు తానే యనిదలచి, పూర్వోక్త ధ్యానపూజాదికమును చేయవలెను. ఈప్రకారమే, విష్ణుపురాణ మందు జనార్దనుడైన హరి నేనేయనియం, ఆహరికంటె అన్యమైన కారణ కార్యసంఘం బెద్దియం లేదనియం నిట్టిమనస్సుగలవానికి మరల సంసారద్వంద్వ దుఃఖములు కలుగవనియం, శ్లో. అహం హరి స్సర్వమిదం జనార్దనో నాన్యత్తతః కారణకార్యజాతమ్, ఈదృజ్ఞనోయస్యనతస్యభూయో భవోద్భ వాద్వంద్వగదా భవంతి. అని చెప్పబడియంన్నది. మఱియం, మావరాహభగ వంతుని మాహాత్మ్యము వరాహపురాణమందు చెప్పబడి యంన్నది.

ఆదరేణ యథాస్తౌతి ధనవంతం ధనేచ్ఛయా,
తథాచేద్విశ్వకర్తారం కోనముచ్యేత బంధనాత్. ౧౩౦

టీ. నరః = నరుడు ధనవంతం = ధనికుని, ధనేచ్ఛయా = ధనా పేక్షచేత, యథా = ఏప్రకారము, ఆదరేణ = ఆదరణముతో, స్తౌతి = స్తుతించుచున్నాడో, తథా = ఆప్రకారము, విశ్వకర్తారం = సర్వజగత్కర్త యగు (మాం=పరమేశ్వరుండనగు నన్ను) స్తౌతిచేత్ = స్తుతించినయెడల, బంధనాత్ = సంసారబంధమునుండి, కోనముచ్యేత = ఎవడు విడుపబడడు? అనగా అందఱును విడువబడుదురనుట.

తా. లోకమందు నరుడు ధనాపేక్షచేత ధనవంతుని (నీవు ఇంద్ర డవు చంద్రుడవు అని) యెట్లు స్తుతించుచున్నాడో, ఆప్రకారము పరమేశ్వర

పరమగురుండనగునన్ను స్తుతించెనేని, వాడెవడైనను సంసారబంధమునుండి విడువబడునను టు.

అవ. ఇపుడు, ప్రత్యగాత్మయగు నాయొక్క సన్నిధిమాత్రముచేతనే దేహేంద్రియాదిసర్వప్రపంచమును ఆయాకార్యవర్గమందు ప్రవర్తింపుచున్నదని దృష్టాంతపూర్వకముగా జెప్పుచున్నారు:—

ఆదిత్యసన్నిధా లోక శ్చేష్టతే స్వయమేవతు,
తథారుత్సన్నిధావేవ చేష్టతే సకలం జగత్. ౧౩౧

టీ. ఆదిత్యసన్నిధా = సూర్యసమీపమందు, లోకః=జనము, స్వయమేవతు = స్వయముగానే, (యథా=ఏప్రకారము) చేష్టతే = సకలవ్యాపారములంజేయించుచున్నదో, తథా = ఆప్రకారము, మత్సన్నిధావేవ = ప్రత్యగాత్మనగు నాసమీపమందే, సకలం = సమస్తమైన, జగత్ = దేహేంద్రియాది ప్రపంచము, చేష్టతే = తనతన వ్యాపారములం జేయించున్నది.

తా. జనులు, సూర్యునియొక్క సమీపమందు సకలవ్యాపారముల నెట్లు చేయించున్నారో, అటువలెనే ప్రత్యగాత్మయైన నాసన్నిధియందే దేహేంద్రియాది సర్వప్రపంచము తనతన కార్యవర్గమందు ప్రవర్తింపుచున్నదనుట.

అవ. ప్రపంచము వస్తువైనయెడల అద్వైతహానియగునని శంకింపగా, దృష్టాంత పూర్వకముగా ప్రపంచము కల్పితమేగాని వస్తువుకాదని జెప్పుచున్నారు:—

శుక్తికాయాం యథాకారం కల్పితం మాయయా తథా,
మహదాదిజగన్మాయామయం మయ్యేవ కల్పితమ్. ౧౩౨

టీ. శుక్తికాయాం = ముత్యపుచిప్పయందు, తారం = వెండి, మాయయా = భ్రాంతిచేతను, యథా = ఏప్రకారము, కల్పితం = కల్పించబడెనో, తథా = ఆప్రకారము, మయ్యేవ = పరమాత్మయగునాయందే: మాయామయం = అవిద్యాలక్షణవికారమగు, మహదాదిజగత్ = మహత్తత్త్వము మొదలుగాగల ప్రపంచము, కల్పితం = కల్పించబడెను.

తా. ముత్యపుచిప్పయందు భ్రాంతిచేత వెండి యెట్లుకల్పించబడునో, అటువలెనే, ప్రత్యగాత్మ (=పరమాత్మ) అగునాయందు మహత్తత్త్వము (=అహంకారము) మొదలుగాగల ప్రపంచంబంతయు కల్పించబడెననుట.

అవ. ఆయాదేహాములు జాత్యాదులచే నానావిధములైయుండుటంజేసి, అందుండు నీవును నానావిధముగా నున్నందున వికారిత్వముచేత వానివలె నీకును అనిత్యప్రసంగంబగునని శంకింపగా, నేను ప్రత్యగాత్మరూపంబున సర్వదేహాములయందును ఆకాశంబువలె అవికారినై యున్నానని యభిప్రాయముతో చెప్పుచున్నారు:—

చండాలదేహా పశ్వాదౌ స్థావరే బ్రహ్మవిగ్రహే,
అన్యేషు తారతమ్యేన స్థితేషు నతథాస్మ్యహమ్. ౧౨౩

టీ. బ్రహ్మవిగ్రహే = బ్రాహ్మణశరీరంబును, చండాలదేహా=చండాల శరీరంబును, పశ్వాదౌ = పశుపక్ష్యమృగాదిశరీరంబును, స్థావరే = వృక్షాదికంబును, అన్యేషు = ఇతరములైన మరికొన్నిదేహాములును, తారతమ్యేన=హీనాధికస్వభావముగా, స్థితేషుసత్స్వపి = ఉంటున్నవైనను, అహం = ప్రత్యగాత్మనైననేను, తథా = ఆప్రకారము, నాస్మి = భేదముగానుంటున్నవాడంగాను.

తా. బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రచండాల పశుపక్ష్యమృగవృక్షపర్వతశిలాకాష్ఠాదులు, సాత్త్వికాదిభేదముచేత జాత్యాదులవలన హీనాధికభావంబులంగల్గియున్నను, అందు నేను ప్రత్యగాత్మరూపంబున ఆకాశంబుచందంబున సర్వాంతరుడనై సర్వసాక్షినై సర్వవిలక్షణుడనై సర్వదోష

అయం క్తుండవై అభేదముగా నున్నానుగాని, ఆయాశరీర స్వభావమునుబట్టి భేదముగానుండుటలేదని యభిప్రాయము. ఈప్రకారమే శ్రీభగవద్గీతయందు శ్లో. విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని, శునిచైవ శ్వపాకేచ పండితా స్సమదర్శినః. అని చెప్పబడియున్నది.

అవ. ఈచెప్పినచొప్పున బ్రహ్మవిద్యచేత దేహేంద్రియాది జగత్తు మిథ్యయని బాధింపబడినను, మరల అప్పుడప్పుడు అధ్యాసరూపమైన దేహేంద్రియాదిజగత్తు తోచవచ్చునాయని శంకింపగా, తోచుచున్నను ఆజగత్తు లేనే లేదని స్మరింపుమని దృష్టాంతపూర్వకముగా జెప్పుచున్నాడు:—

వినష్టదిగ్భ్రమస్యాపి యథాపూర్వం విభాతి దిక్,
తథావిజ్ఞానవిధ్వస్తం జగన్నే భాతి తన్మహి. ౧౩౮

టీ. వినష్ట దిగ్భ్రమస్యాపి = వదలిన దిగ్భ్రమము గలవానికిని, యథాపూర్వం=పూర్వమువలెనే, దిక్ = దిక్కు, విభాతి = తోచుచున్నది. తథా= ఆప్రకారమే, విజ్ఞానవిధ్వస్తం = బ్రహ్మవిజ్ఞానముచే బాధింపబడిన, జగత్ = ప్రపంచము, మే = నాకు, భాతి = తోచుచున్నది, తత్ = ఆప్రపంచము, మహి=లేనిదే.

తా. సూర్యాదిప్రకాశములవలన దిగ్భ్రమువదలినవానికిని, మతియొక సమయంబున మరల దిగ్భ్రమం బెట్టుదోచుచున్నదో అటువలెనే, బ్రహ్మజ్ఞానముచే బాధింపబడిన దేహేంద్రియాది ప్రపంచంబులేనిదైనను ప్రారబ్ధకర్మఫలభోగకాలమందు అధ్యాసరూపముగా దోచును. అట్లైనను అది నాకు లేదని దలంపుచుండుమని అభిప్రాయము.

అవ. ఆతలంచువిధం బెట్టి దనిశంకింపగా రెండుశ్లోకములచే జెప్పుచున్నారు:—

నదేహో నేంద్రియప్రాణో నమనోబుద్ధ్యహంకృతిః,
నచిత్తం నైవమాయాచ నచవోమ్యాదికం జగత్. ౧౩౯

నకర్తా నైవభోక్తాచ నచభోజయితాతథా,
కేవలం చిత్సదానందం బ్రహ్మైవాహం జనార్దనః. ౧౩౬

టీ. అహం = నేను, దేహః = దేహము, న = కాను, ఇంద్రియ ప్రాణాః = ఇంద్రియప్రాణములు, న = కాను, మనోబుద్ధ్యహంకృతిః = మనో బుద్ధి ఆహంకారములు, న = కాను, చిత్తం = చిత్తంబును, న = కాను, మాయాచ = మాయయం, నైవ = కానేకాను, వ్యోమాదికం = ఆకాశము మొదలైన, జగచ్చ = ప్రపంచంబును, న = కాను, కర్తా = కర్మములంజేయు వాడను, న = కాను, భోక్తాచ = అనుభవించువాడను, నైవ = కానేకాను, తథా = ఆప్రకారమే, భోజయితాచ = అనుభవింపజేయువాడను, న=కాను, కేవలం = సజాతీయాదివిభేదరహితమైన, చిత్సదానందం = సత్యజ్ఞానానంద స్వరూపంబగు, జనార్దనః = విష్ణువనెడు, బ్రహ్మైవ = పరబ్రహ్మంబే (అహమితిభావయ = నేననిభావింపుము.)

తా. నేను దేహముకాను, ఇంద్రియప్రాణంబులుకాను, మనోబుద్ధి చిత్తాహంకారంబులు కాను, అధ్యాసకారణంబగు అవిద్యాలక్షణమైన మాయయుంకాను, ఆకాశాది జగత్తుకాను. కర్మయుంగాను, భోక్తయుంగాను, భోగింప జేయువాడనుంగాను, కేవలసత్యజ్ఞానానంద స్వరూపంబగు విష్ణువనెడు పరబ్రహ్మమే నేనని తలంచుచుండుమని అభిప్రాయము.

అవ. పూర్వోక్తప్రకారము ఆత్మ పరబ్రహ్మంబే యైనయెడల అట్టి ఆత్మకు సంసారిత్వంబెట్లుకలిగెనని శంకింపగా, ఆత్మకు సంసారిత్వంబు పార మార్థికము గాదని దృష్టాంతపూర్వకముగా జెప్పుచున్నారుః—

జలస్య చాంచల్యాదేవ చంచలత్వం యథారవేః,
తథాహంకారసంబంధాదేవ సంసార ఆత్మనః. ౧౩౭

టీ. జలస్య = ఉదకమయొక్క, చాంచల్యాదేవ = చంచలస్వభావ ముండుటనే, రవేః = ఉదకమందు ప్రతిబింబరూపుడైన సూర్యునకు, యథా =

ఏప్రకారము, చంచలత్వం = చంచలస్వభావము (అస్తి = కలదో) తథా = ఆప్రకారము, అహంకారసంబంధాదేవ=అహంకార సంబంధమున్నచే, ఆత్మనః ఆత్మకు, సంసారః = సంసారము (అస్తి = కలదు.)

తా. జలమునయొక్క, చాంచల్యమువలన ఆజలమందు ప్రతిబింబించు యుండు సూర్యునకు చంచలత్వంబు కల్గినట్లున్నను, అది పారమార్థికమందు సూర్యునకెట్లులేదో, అటువలెనే, అహంకారమందు ప్రతిబింబించియున్న ఆత్మకు సంసారిత్వము కల్గినట్లున్నను, అది పరమార్థమందు ఆత్మకులేదని యభిప్రాయము.

అవ. ఆత్మకు, అహంకార సంబంధమువలన కలిగిన సంసారము అనాదియైయున్నపుడు, అది పరమార్థమందు లేనివిధం బెట్లనిశంకింపగా, అహంకారమందుండు చిదాభాసుడు భ్రాంతికాలమందు, నేను, సంసారినని అభిమానించినను, ఒకానొకప్పుడు బోధింపబడి తననిజరూపమగు కూటస్థుని ఎఱుంగుటవలన అహంకారము నిశ్శేషముగా క్షయించును. కనుక, అహంకారమే పారమార్థికముకానపుడు తన్నిమిత్తకమైన సంసారంబును ఆత్మకు పారమార్థికముకాదనెడి యభిప్రాయముతో శిష్యునకు నమ్మకము కలుగునట్లు చెప్పుచున్నారు:—

చిత్తమూలంహి సంసార స్తత్ర్పయత్నేన శోధయేత్,
హంత చిత్తమహత్తాయాం నైషా విశ్వస్తతా తవ. 113

టీ. సంసారః = సంసారము, చిత్తమూలం చిత్తమే కారణముగాగలది (భవతి=అగుచున్నది)హి = ఇదిలోకప్రసిద్ధంబనుట. అనగా, సుషుప్త్యాదులయందు చిత్తములేమిచే సంసారంబును లేదనుట. (అతః=ఆహేతువుచేత) తత్ = ఆచిత్తమును, ప్రయత్నేన=సమాధ్యభ్యాసవైరాగ్యాదిలక్షణమైన ప్రయత్నముచేత, శోధయేత్ = రజస్తమో వృత్తిరాహిత్యరూపనిష్కాగ్ర్యముతో కూడినట్లు చేయవలెను, హంత = అయ్యయ్యో, చిత్తమహత్తాయాం =

చిత్త మనెడిపెనుభూతమందు, ఏషా = ఈ, విశ్వస్తతా = నమ్మకము, తవ = నీకు, కా=ఏమి, అనగా నెక్కడిదనుట.

తా. సంసారము చిత్తమూలకము. కనుక, ఆచిత్తమును సమాధి వైరాగ్యాది అభ్యాసముచేత రాజసతామసవృత్తిశూన్యమగునట్లు ఏకాగ్ర మొనర్చియవలయును. అట్లు చేయగా, అది ఆత్మయందు శమించునపుడు భోగ భోగ్యమనెడి సర్వజగద్రూపసంసారము కల్లయగును. ఇట్లగుచుండగా, అయ్యయ్యో, చిత్తమనెడు పెనుభూతమందు నీసంసార విశ్వాసము నీకెక్కడిది? అనగా విడువుమనుట.

అవ. ఇపుడు, సంసారవైరాగ్యమును పుట్టించుటకొఱకు రెండుశ్లోకము లచే జెప్పుచున్నారు:—

క్వధనాని మహీపానాం బ్రహ్మణః క్వజగంతివా,
ప్రాక్తనాని ప్రయాతాని గతాస్సర్గపరంపరాః. ౧౨౯

టీ. మహీపానాం = ఇక్ష్వాకుమాంధాత్రాది మహారాజులయొక్క, ధనాని=ధనంబులు, క్వ = ఎక్కడను, బ్రహ్మణః = బ్రహ్మదేవునియొక్క, జగంతివా = సృష్టినిమిత్తకములైన పదునాలుగు లోకములైనను, క్వ=ఎక్కడను? ప్రాక్తనాని = పురాతనములగు నవియన్నియు, ప్రయాతాని=గతించినవి, సర్గపరంపరాః = బ్రహ్మసృష్టి పరంపరలును, గతాః = గతించినవి.

తా. ఇక్ష్వాకుమాంధాత్రాదిమహారాజధనంబులైనను బ్రహ్మదేవజగంబులైనను ఇప్పుడెక్కడ? (అనగా లేవనుట) పురాతనములగు ధనంబులన్నియు గతించినవి. బ్రహ్మసృష్టి పరంపరలును గతించినవియనుట.

కోటయో బ్రహ్మణాం యాతా భూపా నష్టాః పరాగవత్,
తథాథాన్యాత్మాభిమానోపి విదుషోప్యాసురత్వతః. ౧౩౦

టీ. బ్రహ్మణాం = బ్రహ్మదేవులయొక్క, కోటయః = కోటిసంఖ్యాకంబులు, యాతాః గతించినవి, భూపాః = ఇక్ష్వాకుమాంధాత్రాదిమహా

రాజులు, పరాగవత్ = ధూళివలె, నష్టాః = గతించిరి, తథా=ఆప్రకారము, విదుషోపి = విద్వాంసునకును, ఆసురత్వతః=రాక్షసభావంబువలన, అధ్యాత్మాభిమానోపి = దేహాభిమానంబును, గతః = నష్టమాయెను, అనగా, బ్రహ్మాదికిని ఇది వరకు అనేక దేహములు కలిగినటులైనను.

తా. ఇదివరకు, అనేకకోటిసంఖ్యలంగల బ్రహ్మరుద్రాదులును, మనుఇక్ష్వాకు మాంధాత్రాదిసార్వభౌములును గతించిరి. ఇపుడు విద్వాంసుడవైన నీకు ఇదివరకు రాక్షసస్వభావమైన - (దేహాభిమానము) అనేకంబు నశించెను. అనగా, నీకును ఇదివరకు అనేకజన్మంబులు కలిగి నశించెననుట. రక్తమాంసభక్షణము గల్లు సారాయము మొదలైనవానినిత్రాగుట, లోకమందు రాక్షసకృత్యము లనబడుటకనుక, మాంసరక్తమయమగు దేహమందు ఆత్మత్వబుద్ధియే రాక్షసస్వభావమని తెలియవలెను.

అవ. పూర్వమువలెనే విద్వాంసునకు, రాక్షసస్వభావమైన దేహాభిమాన మున్నయెడల దోషంబేమియనినం జెప్పుచున్నారు:—

విదుషోప్యాసురశ్చేత్స్యాన్నిష్ఫలంతత్త్వదర్శనమ్,
తద్విద్వానాసురంభావంసర్వథైవపరిత్యజేత్. ౧౩౧

టీ. విదుషోపి = విద్వాంసునకును, ఆసురః = రాక్షసభావమగు (దేహమందు ఆత్మాభిమానము) స్యాచ్చేత్ = ఉండినయెడల, తత్త్వదర్శనం=బ్రహ్మవిషయమైన బుద్ధి, నిష్ఫలం = వ్యర్థమైనది, తత్=అందువలన, విద్వాన్ = విద్వాంసుడైనవాడు, ఆసురం=ఆసురసంబంధమైన, భావం = స్వభావమును, సర్వథైవ = సర్వవిధముల చేతను, పరిత్యజేత్ = విడువవలెను.

తా. విద్వాంసునకు రాక్షసభావమైన దేహాభిమానమున్నయెడల తత్త్వదర్శనము నిష్ఫలమైనది. కనుక, విద్వాంసుడైనవాడు ఆరాక్షసకృత్యమును సర్వవిధముల చేతను విడువవలెననుట.

అవ. విద్వాంసునకును, ప్రారబ్ధకర్మబలమునలన రాగాదులు కలుగునని అంగీకరింపబడియెఁన్నపుడు, తద్ద్వారా, దేహమందాత్మబుద్ధి కలుగుచుండగా దానిని విడచుటకు శక్యముగాదని శంకింప, జెప్పుచున్నారుఃఁ—

ఉత్పద్యమానా రాగాద్యా వివేకజ్ఞానవహ్నినా,
యదాతదైవ దహ్యంతే కుతస్తేషాం ప్రరోహణమ్. ౧౩౩

టీ. యదా = ఎపుడు, రాగాద్యాః = రాగాదులు, ఉత్పద్యమానాఃఁ= పుట్టుచున్నవో, తదైవ = అపుడే, వివేక జ్ఞానవహ్నినా = ఆత్మవిభజనలక్షణమైన జ్ఞానాగ్నిచేత, దహ్యంతే = దహింపబడుచున్నవి. తేషాం = ఆ యుపయించిన రాగాదులకు, ప్రరోహణం = అంకురము, కుతఃఁ = ఎక్కడిది, అనగా లేనే లేదనుట.

తా. విద్వాంసులలోఁ కొందఱికి, ప్రారబ్ధకర్మ బాహుళ్యమువలన రాగాదులు కలిగినను, అవి, అపుడే జ్ఞానాగ్నిచేత దహింపబడుటవలన, ఆ రాగాదులు అంకురింప జాలవు. కనుక, తద్ద్వారా, దేహాభిమానము కలుగదుఁ అనగా, కర్మబలమువలన భోగేచ్ఛ కలిగినపుడెల్లను, వివేక జ్ఞానాభ్యాసముఁ చేయుంచుండవలెనని యభిప్రాయము.

అవ. ఇపుడు, తనకుగల దేహాభిమాన రాగాదులను విడచుటవల్లనే, సర్వశాస్త్రార్థమైన పరమపురుషార్థము సిద్ధించుచున్న దనెడు నభిప్రాయముతోఁ దృష్టాంతపూర్వకముగ జెప్పుచు, శాస్త్రార్థసమాప్తిఁ జేయుంచున్నారుఃఁ—

యథాసునిపుణస్సమ్యక్పరదోషేషణే రతఃఁ,
తథాచేన్నిపుణ స్స్వేషు కోనముచ్యేత బంధనాత్. ౧౩౩

టీ సునిపుణఃఁ = మంచినేర్పరి, పరదోషేషణే = ఇతరులయందుగల దోషములం జూచుటయందు, యథా = ఏప్రకారము, సమ్యక్ = లెస్సగాను, రతఃఁ = ఆసక్తుండగునో, తథా = ఆప్రకారము, స్వేషు = తనదేహాభిమాన రాగాదిదోషములయందు, నిపుణశ్చేత్ = నేర్పరియైనయెడల, బంధనాత్ =

సంసారబంధమునుండి, కః = ఎవడు, ముచ్యేత = విడువబడడు, అనగా అందఱు విడువబడుదురనుట.

తా. లోకమందు మంచిచేర్పరి, పరులయందుగల దోషముల నెట్లు గణించునో, అటువలెనే, తనదోషములగు దేహాభిమానరాగాదులను గణించు కొనినయెడల, వాడెవడైనను సంసార బంధమునుండి విడువబడుననుట. ఇట్లు చెప్పుటచేత సర్వశాస్త్రార్థంబంతయుం నింతమాత్రమేయని దెలియ వచ్చుచున్నది. మఱియుం, గ్రంథాంత్యమందు బంధనివృత్తి ఫలముచెప్పుటచేత నీ శాస్త్రము సర్వదుఃఖసంశాంతిపూర్వకమైన మంగళప్రదమై యున్నట్లు తెలియవచ్చుచున్నది.

ఇతి శ్రీ గురుజ్ఞానవాసిష్ఠే తత్త్వసారాయణే జ్ఞానకాండస్య
ప్రథమపాదే ఏకాదశద్వాదశ త్రయోదశాధ్యాయగతం వరా
హోపనిషదర్థకం శ్రీయజ్ఞవరాహభగవద్గీతాఖ్యం శాస్త్రం
సర్వం సమాప్తమ్.

గద్య ఇది, శ్రీపరమేశ్వరగురుచరణలబ్ధ బ్రహ్మవిద్యావిరాజిత కాశ్యపసగోత్ర
పవిత్ర మంత్రివంశపయఃపారావారసంపూర్ణసుధాకర బుధవినుత
చరిత్ర లక్ష్మణామాత్యపుత్ర పిచ్చమాంబాగర్భశుక్తిజనితముక్తాఫల
లక్ష్మీనారాయణామాత్య ప్రణీతంబైన టీకాతాత్పర్యసహిత
శ్రీయజ్ఞవరాహభగవద్గీతాశాస్త్రము,
సర్వము సంపూర్ణము.

శ్లో. వారాహేశ్వరగీతాయాః టీకాతాత్పర్యబోధినీ,
నారాయణాఖ్యవిదుషా కృష్ణపాదసమర్పితా.
శ్రీకృష్ణః ప్రీయతాం
ఓంతత్సత్ శ్రీకృష్ణార్పణమస్తు.

పరిశిష్టము

బ్రహ్మ:—

"సత్యం జ్ఞానమనన్తం" చేత్యేవ మేకం హి శంకర,
ప్రోచ్యతే జ్ఞానమత్రైవం సతి తద్ద్వివిధం కథమ్. ౧

బ్రహ్మ ప్రశ్నించుచున్నాడు:—

టీ. హేశంకర = ఓశంకరా! సత్యం = సత్యస్వరూపము, అనన్తం = నాశములేనిదియంనైన, జ్ఞానం = జ్ఞానమేపరబ్రహ్మము ఇతి=అని, ఏవం = ఇవ్విధముగ, అత్ర = ఈవేదాంత శాస్త్రమునందు, జ్ఞానం = జ్ఞానము, ఏకం= ఒక్కటిగ, ప్రోచ్యతేహి = చెప్పబడుచున్నది గదా! ఏవంసతి=ఇట్లు జ్ఞానము ఏభాగవిహీనముగ నుండగా, తత్ = ఆది, కథం = ఎట్లు, ద్వివిధం = రెండు విధములుగ కాగలదు.

తా. ఓ శంకరా! సత్యము ననంతమునగు జ్ఞానము వేదాంతశాస్త్రమునం దొక్కటిగ జెప్పబడియుండగా దానిని రెండువిధములుగ జెప్పుటయెట్లు?

ద్వైవిధ్యం యది సత్యం స్యా త్త్రైవిధ్యం చ తథా భవేత్,
చాతుర్విధ్యం తతో నైకవిధి తైత్యనవస్థితిః. ౨

టీ. ద్వైవిధ్యం = జ్ఞానము రెండువిధములగుట, సత్యం = సత్యముగా, స్యాద్యది = అయినయెడల, త్రైవిధ్యంచ = జ్ఞానము మూడువిధములుగ నుండుటయం, తథా=అట్లే (అనగాసత్యముగనే,) భవేత్ = కావచ్చును. చాతుర్విధ్యం= నాల్గువిధము లగుటయం, భవేత్ = కావచ్చును. తతః = అట్లు పెక్కువిధము లగుటవలన, ఏకవిధతా = ఒక్కవిధముగ నుండుట, న ఇతి = లేదని, అనవస్థితిః = (జ్ఞానము నాల్గువిధములయినందు వలన నైదువిధములు, ఐదువిధము

లుగ నుండుటవలన నాఱువిధములని జ్ఞానవిభాగమునకు) విశ్రాంతిలేకయుండుట సంభవించును.

తా. జ్ఞానము ద్వివిధమగుట సత్యమైనచో, త్రివిధముగనుండుటయుం సత్యము కాదగినది. త్రివిధముగ నుండుట సత్యమయినచో, చతుర్విధముగ నుండుటయుం సత్యము కావగినది. ఇట్లు పూర్వపూర్వవిభాగము లుత్తరోత్తర విభాగములకు హేతువు లగుటజేసి జ్ఞానవిభాగము నిరవధికము కావలసి వచ్చును.

నైకస్య చ వికారిత్వం స్పష్టం మాయామయత్వతః,
తథాజ్ఞానస్య నైకత్వే వికారిత్వం స్వతోభవేత్. 3

టీ. మాయామయత్వతః = అవిద్యాస్వరూపముగ నుండుటవలన, నైకస్యచ = అనేకత్వముతోగూడిన కార్యవర్గమునకు, వికారిత్వం = కారణమునకు వికారముగ నుండుట, స్పష్టం = ప్రత్యక్షప్రమాణవేద్యమై యున్నది. జ్ఞానస్య = జ్ఞానమునకు, తథా=అవ్విధముగ, నైకత్వే=అనేకత్వముజెప్పినచో, వికారిత్వం = కారణవికారముగ నుండుట యనుధర్మము, స్వతః = స్వభావమే చేతనే, భవేత్ = కావలయును.

తా. మాయాస్వరూప మయినజగత్తు అనేకరూపయుక్తము. కాన నేయది కారణవికారముగ జూడబడుచున్నది. పూర్వశ్లోకమునందు జెప్పిన ప్రకారము జ్ఞానమున కనేకత్వ మేర్పడినచో, దానికిని కారణవికారిత్వ రూపధర్మము సహజముగనే యేర్పడగలదు.

వికారాత్మకబోధేన నిర్వికారాత్మరూపిణి,
ముక్తి స్సాధ్యే త్యయుక్తం తన్నజ్ఞానం ముక్తిసాధనమ్. 4

టీ. నిర్వికారాత్మరూపిణి, నిర్వికార=వికారశూన్యమగు, ఆత్మరూపిణి= ఆత్మయను పదార్థమునందు, వికారాత్మకబోధేన = వికారస్వరూపముగల జ్ఞానముచే, ముక్తిః = మోక్షము, సాధ్యాఇతి = సాధింపవలసియుండునని,

అసూక్తా = (అట్లు సాధించుట) యుక్తముగాదు. తత్ = అందువలన, జ్ఞానం = (వికారరూపమగు) జ్ఞానము, ముక్తిసాధనమ్ = మోక్షసాధనము, న=కాజాలదు.

తా. కారణవికారమగు జ్ఞానముచే నిర్వికారమగు నాత్మయందు ముక్తి సంభవింపదు. కాన వికారరూపమగు జ్ఞానము మోక్షమునకు సాధనము కాదు.

మాయయా కల్పితత్వే నా నిత్యత్వాద్బన్ధ మోక్షయోఃి,
దధ్యాదివద్వికార్యత్వా దుక్తం తదితిచేద్విభో. ౫౫

టీ. హేవిభో = ఓ వ్యాపకా! బంధమోక్షయోఃి = సంసారమోక్షము లకు, మాయయా = అవిద్యచే, కల్పితత్వేన = కల్పింపబడుటవలన, అనిత్యత్వాత్ = ఉత్పత్తివినాశము లుండుటవలన, దధ్యాదివత్ = పెరుగు మున్నగు వానివలె, వికార్యత్వాత్ = వికారమునొంద నర్హతగల్గియుండుటవలన, తత్ = అది, యుక్త మితిచేత్ = యుక్తమనిచెప్పినయెడల,

తా. బంధమోక్షము లవిద్యచే కల్పింపబడుటవలన నవి యనిత్యములై పెరుగు మున్నగువానివలె వికారము బొంద నర్హములైనవి. కాన పూర్వోక్తమగు జ్ఞానమునకు మోక్షసాధనత్వము యుక్తమునిచో;

అనిత్యమోక్షసిద్ధ్యైకః ప్రయతేతాత్ర సాధకః,
ఫలం వా మోక్షశాస్త్రాణాం ప్రవృత్తేః కిం వద ప్రభో. ౫౬

టీ. హేప్రభో = ఓ జగత్పరిపాలకా! అత్ర = ఈప్రపంచమున, అనిత్యమోక్షసిద్ధ్యై = అశాశ్వతమగు మోక్షమును సాధించుటకొఱకు, కఃి = ఏ, సాధకఃి = సాధనపరుడు, ప్రయతేత=ప్రయత్నముగావించును? మోక్ష శాస్త్రాణాం = మోక్షమును బ్రతిపాదించు వేదాంతశాస్త్రములయొక్క, ప్రవృత్తేఃి = ఏర్పడుటకు, ఫలం = ప్రయోజనము, కిం=ఏమి? వద=చెప్పుము

తా. ఓ జగత్పాలకా! అనిత్యమగు మోక్షము బడయంట కేసాధకు డీప్రపంచమున ప్రయత్నించగలడు? మఱియం మోక్షములగూర్చి ప్రతి పాదించుశాస్త్రము లేర్పడినందుకు ప్రయోజన మేమియయ్యన్నది? వివరించుమం

తస్మా న్మోక్షస్య నిత్యత్వనిర్ణాయత్వాదికం త్వయా,
నిరూపణీయం సర్వత్ర లోకక్షేమాయ శంకర. 2

టీ. హేశంకర = ప్రపంచములకు మంగళముల నొసంగు మహే శ్వరా! తస్మాత్ = అకారణముచలన, త్వయా = నీచే, లోకక్షేమాయ = జగత్కల్యాణమునకై, సర్వత్ర = అన్నియెడల, మోక్షస్య = మోక్షమునకు, నిత్యత్వ నిర్ణాయత్వాదికం = నిత్యత్వమును, మాయారహితత్వము మున్నగు వానిని, నిరూపణీయం = నిరూపింపదగియయున్నది.

తా. ఓశంకరా! లోకక్షేమముకొఱకు నీవు మోక్షమును నిత్యమైన దానినిగను, మాయాశూన్యమైనదానినిగను మఱియం నింకను నిట్టియంశము లను నిరూపింపవలయంను.

మోక్షస్య సాధనీభూత మాత్మజ్ఞానం చ సర్వథా,
ఏకమేవేతి సర్వత్ర సుసాధ్యం హి తవాఖిలమ్. ర

టీ. మోక్షస్య = మోక్షమునకు, సాధనీభూతం = సాధనమైన, ఆత్మ జ్ఞానం = ఆత్మజ్ఞానము, సర్వథాచ = అన్నివిధములలోను, సర్వత్ర=అంతట, ఏకమేవ = ఒక్కటియే, ఇతి = అని, తవ = నీకు, అఖిలమ్ = అన్యూనముగ, సుసాధ్యం హి=సుఖముగ సాధింపదగినదేగదా!

తా. మోక్షమునకు సాధనమయిన యాత్మజ్ఞాన మెవ్విధముగనైనను నెచ్చటనైన నొక్కటియే యని సాధించుట నీకు శక్యమైనదేగదా!

శ్రీగురుమూర్తిః—

బ్రహ్మ కిమేవం త్వం బ్రూషే శ్రుత్యర్థానాం యయాన్యథా,
వక్తుం కిం శక్యతే యుక్త్యా శాస్త్రీ మేపి యచ్ఛ్రుతిః. ౯

శ్రీ గురుమూర్తి చెప్పుచున్నాడు:—

టీ. బ్రహ్మన్ = బ్రహ్మదేవా! త్వం = నీవు, ఏవం = ఇట్లు, కిం = ఎందుకు, బ్రూషే = పలుకుచున్నావు. మయా = నాచే, యుక్త్యా = యుక్తితో, శ్రుత్యర్థానాం = వేదార్థములకు, అన్యథా = మఱియొకవిధమగు నర్థము, వక్తుం = చెప్పుటకు, శక్యతేకిం = సాధ్యమగునాయేమి? యత్ = ఎందుకనగా! శ్రుతిః = వేదము, మేఽపి = నాకును, కాసిత్రీ = శాసకమయినది.

తా. బ్రహ్మదేవా! నీవేల యిట్లు పలుకుచున్నావు! నేను వేదార్థములను మఱియొక విధముగ నెట్లు చెప్పగలను? నాకును ప్రతిప్రభువువలె శాసించుననిపైై యున్నది. కాన నేను శ్రుత్యర్థముల ననుసరించియె వర్తింప వలసినవాడను.

న నిరోధో న చోత్పత్తిః న బద్ధో న చ సాధకః,
న ముముక్షు ర్నవై ముక్త ఇత్యేషా పరమార్థతా. ౧౦

టీ. నిరోధః = అవరోధము, న = లేదు, ఉత్పత్తిశ్చ = పుట్టుకయును, న = లేదు, బద్ధః = (సంసారముచే) కట్టబడినవాడు, న = లేడు, సాధకశ్చ = సాధనగావించువాడును, న = లేడు, ముముక్షుః = మోక్షముగోరినవాడు, న = లేడు, ముక్తః = మోక్షమునుబొందినవాడు, నవై = లేడు, ఇతి = ఇట్లు, ఏషా = ఇవి లేకయుండుట యనునది, పరమార్థతా = వస్తుస్థితి.

తా. పదార్థములకు నిరోధములేదు. ఉత్పత్తియులేదు. బద్ధుడు లేడు. సాధకుడు లేడు. మోక్షమును గోరినవాడు లేడు. మోక్షము బడసినవాడును లేడు. కాన నిట్టిని లేకయుండుటయే వాస్తవస్థితి.

మాయామాత్రే బంధమోక్షౌ నస్తస్మాన్మాత్మని వస్తుతః,
అతస్తౌ మాయయామాత్రౌ బంధమోక్షౌ నచాత్మని. ౧౧

టీ. బంధమోక్షౌ = సంసారమోక్షములు రెండును, మాయామాత్రే = మాయచే గల్పింపబడినవి. మాత్మని = తనయందు, వస్తుతః = వాస్తవముగా,

నస్తః = ఉండుటలేదు. అతః = అందువలన, మాయయా = మాయచే, కల్పౌ = సిద్ధములయిన, తౌ = ముందుజెప్పబడిన, బంధమోక్షౌ = సంసార మోక్షములు, ఆత్మని = ఆత్మయందు, నచ = లేవు.

తా. బంధమోక్షములు రెండును మాయచే కల్పింపబడినవి గాన వాస్తవస్థితిలో నాత్మ కారెండును లేవు.

ఇత్యేవం శ్రుతిభిః ప్రోక్తం బహ్వీభి రహమన్యథా,
న వక్తుం సర్వథా శక్తో విస్పష్టత్వా చ్చతుర్ముఖ. ౧౨

టీ. హేచతుర్ముఖ = ఓబ్రహ్మదేవుడా! ఇత్యేవం = ఇవ్విధముగా, బహ్వీభిః = పెక్కులగు, శ్రుతిభిః = వేదములచే, ప్రోక్తం = చక్కగా జెప్ప బడినది. విస్పష్టత్వాత్ = స్ఫుటముగ నున్నందువలన, అహం = నేను, అన్యథా = మఱియొకవిధముగా, వక్తుం = చెప్పుటకు, సర్వథా = అన్నివిధములలోను, నశక్తః = సమర్థుడనుకాను.

తా. ఓ బ్రహ్మదేవా! ఇట్లు పెక్కుశ్రుతులచే జక్కగ జెప్పబడియున్నది. ఇది చాల స్పష్టముగ దెలియుచున్నది. దీనిని మఱియొకవిధముగ మార్పుజేసి చెప్పుటకు నే నెవ్విధముగను సమర్థుడను కాజాలను.

అనిత్యతాయాం మోక్షస్య ప్రయతేత న సాధకః,
న శంక్యమితి యల్లోకే దృశ్యతేఽన్యత్ర యత్నవాన్. ౧౩

టీ. మోక్షస్య = మోక్షమునకు, అనిత్యతాయాం = అనిత్యత్వము జెప్పినపక్షమున, సాధకః=మోక్షమును సాధన గావించువాడు, నప్రయతేత= మోక్షమును సాధించుటకు ప్రయత్నింపడు, ఇతి = అని, నశంక్యం = శంకింప రాదు. యత్ =ఎందువలననగా, లోకే = లోకమునందు, అన్యత్ర = అనిత్యమగువస్తువునందు, యత్నవాన్ = ప్రయత్నము గలవాడు; దృశ్యతే=చూడబడుచున్నాడు.

తా. మోక్ష మనిత్యమైనచో సాధకు డెవ్వడును దానికై ప్రయత్నింపడని శంకింపరాదు. లోకమునం దనిత్యములయిన యితరవిషయముల

లందు జను లెవ్విధముగ ప్రయత్నములు గావించుచున్నారో, అవ్విధము గనే మోక్షముకొఱకును ప్రయత్నింపగలరు.

భోగేష్వనిత్యతాం జ్ఞాత్వా పరత్రాంతం సజ్జతే యథా,
బుభుక్షురేవం సజ్జేత ముముక్షుర్ముక్తిహేతుషు. ౧౪

టీ. బుభుక్షుః = భోగములను కోరినవాడు, భోగేషు = సుఖాదిభోగములయందు, అనిత్యతాం = నశ్వరత్వమును, జ్ఞాత్వాఽపి = తెలిసికొనియుం, యథా = ఎట్లు, అత్యంతం=మిక్కిలి, సజ్జతే=ఆసక్తుడగుచున్నాడో, ఏవం = ఇట్లు, ముముక్షుః = మోక్షముగోరినవాడు, ముక్తిహేతుషు = ముక్తికి కారణములగు వానియందు, సజ్జేత = ఆసక్తుడు కావచ్చును.

తా. భోగము నభిలషించువా డాభోగము లనిత్యములని తెలిసి కొనియుం వానియం దెక్కువగ సక్తు డైనట్లు మోక్షమును గోరినవాడు మోక్షమునకు కారణములగు విషయములయందు నాసక్తుడు కాగలడు. కాన నది యనిత్య మయినను లోపము లేదు.

శ్రుత్యంతరైశ్చ మోక్షస్య నిత్యత్వాదికమిష్యతే,
తానాశ్రిత్య చ విశ్వాసస్తస్యాం భవితు మర్హతి. ౧౫

టీ. శ్రుత్యంతరైశ్చ = ఇతరములగు వేదములచే, మోక్షస్య=మోక్షమునకు, నిత్యత్వాదికం = నిత్యముగ నుండుట మున్నగునది, ఇష్యతే=అభిలషింపబడుచున్నది, తాని = ఆట్టి శ్రుత్యంతరములను, ఆశ్రిత్య = ప్రమాణముగ నాశ్రయించి, తస్యాం = మోక్షనిత్యతయందు, విశ్వాస = నమ్మకము, భవితుం = ఏర్పడుటకు, అర్హతి = తగియున్నది.

తా. ఇతరవేదములచేతను మోక్షమునకు నిత్యత్వము మున్నగుధర్మములు చెప్పబడియున్నవి. వానినిబట్టియం, మోక్షముయొక్క నిత్యతయందు విశ్వాసముబడయుంట తగినది.

మోక్షస్యాపి చ సాధ్యస్య విధత్వే శ్రుతీరితే,
కిము వక్తవ్యమన్యస్య సాధనస్య మహామతే. ౧౬

టీ. మహామతే = గొప్పబుద్ధిమంతుడా! సాధ్యస్య = ఫలమైన, మోక్ష స్యాపిచ = మోక్షమునకును, విధత్వే = పెక్కువిధములుగ నుండుట యనునది, శ్రుతీరితేసతి = వేదములచే జెప్పబడినది కాగా; అన్యస్య = మఱియొకటియగు, సాధనస్య = మోక్షసాధనమొయొక్క విషయమునకు, వక్తవ్యం = చెప్పవలసినది, కిము = ఏమియున్నది!

తా. ఓమహాబుద్ధిమంతుడా! శ్రుతులు ఫలమైన మోక్షమున కే పెక్కు ప్రకారములను జెప్పుచున్నప్పుడు; దాని సాధనములనుగూర్చి పెక్కు ప్రకారములను జెప్పగలదను నంశమును జెప్పవలసిన పనిలేదు. ఫలమున కే నియతమగు స్వరూప మెప్పుడు లేదో, ఇక దానిసాధనములకు నియతమగు స్వరూప మెట్లుండును. కాన సాధనములును పెక్కువిధములుగ నుండక తప్పవు.

తస్మా జ్జ్ఞానస్య నైకత్వం యుజ్యతే నాత్ర దూషణమ్,
వృత్తిజ్ఞానం యథాభిన్నం స్వరూపజ్ఞానమేవ చ. ౧౭

టీ. తస్మాత్ = ఆకారణమువలన, జ్ఞానస్య=జ్ఞానమునకు, నైకత్వం = అనేకత్వము, అత్ర = ఇచ్చట, దూషణం = దోషావహముగనుండ, నయుజ్యతే = తగదు, వృత్తిజ్ఞానం = ఇంద్రియవృత్తులచే నేర్పడు జ్ఞానము, స్వరూపజ్ఞానమేవచ = ఆత్మస్వరూప జ్ఞానమును, యథా = ఏప్రకారమో, (ఉత్తరశ్లోకమున జెప్పబడిన ప్రకారము) భిన్నం = పరస్పరము భిన్నమై యున్నది.

తా. పూర్వోక్తహేతువులవలన జ్ఞాన మనేకమగుట దూషణముగాదు ఇంద్రియవృత్తి జ్ఞానమాత్మస్వరూప విజ్ఞానమునకంటెను భిన్నమైనది. కాన నిట్లు జ్ఞానములలోనే సాధ్యసాధనభావముబట్టి పరస్పరభేద మేర్పడినదిగాన జ్ఞానమున కనేకత్వము దూషణముగాదు.

వృత్తిజ్ఞానైకసాధ్యస్య మోక్షస్యానందరూపిణః,
స్వరూపజ్ఞానరూపస్య భిన్నత్వం చ తథేష్యతే. ౯౮

టీ. వృత్తిజ్ఞానైకసాధ్యస్య=ఇంద్రియవృత్తి జ్ఞానముచేతనే సాధింప వగినట్టిదియు, స్వరూపజ్ఞానరూపస్య = ఆత్మస్వరూపజ్ఞానరూపమగు, ఆనంద రూపిణః = ఆనందస్వరూపముగల, మోక్షస్య=మోక్షమునకు, భిన్నత్వం చ= భేదమును, తథా = ఆ ప్రకారముగనే, అనగా కార్యకారణ భావముబట్టియే, ఇష్యతే = అంగీకరింప బడుచున్నది.

తా. మోక్షము ఇంద్రియవృత్తి జ్ఞానములచే సాధ్యము. అది ఆనంద స్వరూపము విజ్ఞానస్వరూపము నైయున్నది. కాన నది వృత్తిజ్ఞానమునకంటె భిన్నమైనది.

జ్ఞానం సప్రతిబంధం యత్పరోక్ష మితి కథ్యతే,
యత్తు నిష్ప్రతిబంధం స్యా దపరోక్షం తదీర్యతే. ౯౯

టీ. యత్ = ఏ, జ్ఞానం = జ్ఞానము, సప్రతిబంధం = ప్రతిబంధ ముతోగూడి యున్నదో, (తత్=అది) పరోక్షమితి=పరోక్షమని (ఇంద్రియ ములకు దూరమైనదని), కథ్యతే = చెప్పబడుచున్నది. యత్తు=ఏ జ్ఞానమైతే, నిష్ప్రతిబంధం = ప్రతిబంధములేక, స్యాత్ = ఉండునో, తత్ = అది, అపరోక్షం = పరోక్షముకానిది; లేక, ప్రత్యక్షముగ, ఈర్యతే = చెప్ప బడుచున్నది.

తా. ప్రతిబంధముతో గూడిన జ్ఞానము పరోక్షమనియు, ప్రతిబం ధము లేనిజ్ఞానము అపరోక్షమనియు చెప్పబడుచున్నవి. ప్రతిబంధమనగా అడ్డు.

క్రమాన్ముముక్షూర్మందశ్చ లోకే స్యా దధికారవాక్,
సదోష్య ముముక్షురనోష్యోఽస్తి పురుషశ్చోత్తమో విధే. ౧౦

టీ. విధే = బ్రహ్మదేవుడా! లోకే = లోకమునందు, క్రమాత్ = క్రమముగా, ముముక్షుః = మోక్షముగోరిన, మందశ్చ = మందుడగుసాధ

కుదు, అధికారవాక్ = (మోక్షమునందు) అధికారముగలవాడుగ, స్యాత్ = అగును. సద్యః = వెంటనే, ముముక్షుః = మోక్షమునుగోరిన, అన్య = మందునికంటె భిన్నుడైన, ఉత్తమః = శ్రేష్ఠుడగు, పురుషః = అధికారిపురుషుడు, అస్తి = కలడు.

తా. క్రమముగ మోక్షము గోరినవాడు మందాధికారియనియు, వెంటనే మోక్షముగోరినవాడు ఉత్తమాధికారియనియు మోక్షమున కధికారులు రెండువిధములుగ నున్నారు.

ఏవం సతి కథం సాధ్యం, సాధనం, సాధకశ్చ వా,
ఏకమిత్య ప్రమాణోక్తి రవధారయితుం క్షమా. ౫౧

టీ. ఏవంసతి = ఇట్లు అధికారులలోనే భేదముండగా, సాధ్యం = ఫలము, సాధనం = ఆఫలముయొక్క సాధనము, సాధకశ్చవా = ఉపాసకుడు గాని, ఏకమితి = ఒకటియనుట, కథం = ఎట్లు తగును? (కాన నావచనము) అప్రమాణోక్తిః = ప్రమాణముకానిమాట యని, అవధారయితుం = నిశ్చయించుటకు, క్షమా = తగియుండదు.

తా. వెనుకటిశ్లోకమున చెప్పబడినప్రకారము మందుడని, ఉత్తముడని యధికారి రెండువిధములైయుండగా; సాధ్యసాధనసాధకుల కైక్యము చెప్పుట యప్రమాణమని చెప్పదగియుండదు.

తస్మాదద్వైతవాదఃస్యాత్ మందబుద్ధిప్రరోచనః,
భేదవాదస్తు సర్వేషా ముత్తమానాంచ శంకర(ః)?. ౫౨

టీ. తస్మాత్ = (పూర్వోక్తవిషయములయందు) భేదముండుటవలన, అద్వైతవాదః = భేదము లేదనువాదము, మందబుద్ధిప్రరోచనః = మందబుద్ధిగలవారికి, ప్రరోచనః = ఇష్టమైనదిగ, స్యాత్ = అగును. భేదవాదస్తు = భేదవాదమో; ఉత్తమానాం సర్వేషాం = ఉత్తములగువారికందఱికి, శంకరః = సుఖమునిచ్చునదిగ, స్యాత్ = అగును.

తా॥ సాధ్యసాధనసాధకులలో భేదముండుటవలన భేదవాదమే ప్రశస్తమైనది. అది యుత్తమాధికారుల కనుసరణీయము. అభేదవాదము మందబుద్ధులను నొప్పింపజేయునది. కాన నది యనుసరణీయముకాదు.

నచాఽయం భేదవాదస్తే భయం తజ్జనయేద్ధ్రువమ్,
విజాతీయసజాతీయపదార్థాఽవిషయత్వతః. ౨౩

టీ॥ విజాతీయసజాతీయపదార్థాఽవిషయత్వతః-విజాతీయ = విరుద్ధమైనజాతినిగల్గినవియు, సజాతీయ = సమానమగుజాతినిగల్గినవియునగు, పదార్థ = వస్తువులను, అవిషయత్వతః = విషయముగజేసికొనకపోవుటవలన, అయం = ఈ, భేదవాదః = ద్వైతవాదము, భయం = భీతిని, తే = నీకు, నజనయేత్ = కల్గింపదు, ఖత్ = అది, ధ్రువం = నిశ్చయము.

తా॥ భేదవాదము విభిన్నములును, అభిన్నములును నగుపదార్థములను, విషయీకరించుకొనకపోవుటవలన నెట్టిభీతిని—సాంసారికత్వభీతిని కల్గింపదు. అది నిశ్చయము.

అవోచం బహుశః పూర్వముపపత్తిం హి తే విధే,
అభేదస్యచ భేదస్య తత్సర్వం త్వం విచింతయ. ౨౪

టీ॥ హే విధే = ఓ బ్రహ్మదేవుడా! అభేదస్య = అభేదమునకు—అద్వైతమునకు, భేదస్యచ = భేదమునకు-ద్వైతమునకును, ఉపపత్తిం = యుక్తిని, బహుశః = పెక్కుమాఱులు, పూర్వం = ముందు, తే = నీకు, అవోచమ్ హి=చెప్పియుంటిని గదా. తత్సర్వం=దానినంతయును, త్వం=నీవు, విచింతయ = మననము గావింపుము.

తా॥ ఓబ్రహ్మదేవా! భేదాఽభేదములకు సంబంధించినయుపపత్తిని (యనగా హేతువులతో నుపపాదనమును) పలుమాఱు నీకు జెప్పియుంటిని. దానినంతయు నిప్పుడు స్మరింపుము.

అథాఽపి హరిణా ప్రోక్తం బుధవే యద్బ్రవీమి తే,
శృణుష్వ సావధానేన చేతసా పద్మసంభవ!. 34

టీ. హే పద్మసంభవ = ఓ బ్రహ్మా! అథాఽపి = అయినను, బుధవే = బుధుమహర్షికొఱకు, హరిణా = విష్ణువుచే, యత్ = ఏది, ప్రోక్తం = చెప్పబడినదో, (తత్ = దానిని,) తే = నీకొఱకు, బ్రవీమి = చెప్పుచున్నాను. సావధానేన = జాగరూకతతోగూడిన, చేతసా = మనస్సుచే, శృణుష్వ = వినుము.

తా. ఓ బ్రహ్మదేవా! అయినను విష్ణువు బుధుమహర్షికొఱకు ఉపదేశించిన విషయమును నీ కుపదేశించుచున్నాను. జాగరూకతగల్గినమనస్సుచే దానిని వినుము.

శ్లోకానుక్రమణిక

అ	
శ్లోకము.	పుట.
అజ్ఞస్యదుఃఖౌఘమయం	81
అజ్ఞాన జన్యకర్త్రాది	147
అజ్ఞానమేవనకుతో జగతః	178
అజ్ఞానాంధతమోరూపం	30
అజ్ఞానే బుద్ధివిలయే	169
అతఃప్రపంచానుభవ స్సదానహి	87
అతివర్ణాశ్రమం రూపంసచ్చిదానంద	6
అథకింప్రోక్తవాన్ స్వామిన్	90
అద్యాస్తమేతు వపురాశశి	173
అద్వితీయం బ్రహ్మతత్త్వం	167
అనంతే చిద్ఘనానందే	82
అనాత్మతాం పరిత్యజ్య	148
అవిశేషేణసర్వంతు	170
అశనాచ పిపాసాచ	23
అస్తిబ్రహ్మేతిచేద్వేద	110
అస్తీత్యుక్తే జగత్సర్వం	177
అహమేవసుఖం నాన్యత్	27
అహంబ్రహ్మేతి నియతం	143
అహిరివ జనయోగంసర్వదా	108
అహిసిర్ణయినీ సర్పనిర్మోక	173

శ్లోకము.	పుట.
ఆ	
ఆదర్శేన యథాస్తోతి	199
ఆదిత్యసన్నిధౌ లోకశ్చేష్టతే	200
ఆనందరూపోహామఖండబోధః	189
ఆరోపితస్య జగతః	172
ఆహత్యతత్త్వ జాతానాం	22
ఆహత్యతత్త్వ జాతానాం	24
ఇ-ఈ	
ఇదం సత్యమిదం సత్యం	108
ఈషణాదిప్రపేశాంతా	151
ఉ-ఋ.ఏ	
ఉత్తమాధమభావశ్చేత్తేషాం	168
ఉత్పద్యమానా రాగాద్యా	207
ఉత్పన్నశక్తిబోధస్య	185
ఉపసమాపేయోవాసో	109
ఋభుర్నామ మహాయోగీ	2
ఏతేషడగ్రయోవిశ్వ	23
ఏతైస్తత్త్వస్సకుం	21
ఏవంజితేంద్రియోభూత్వా	5
ఏవంస్థూలంచ సూక్ష్మంచ	174

శ్లోకము.	పుట.
క-గ-ఘ	
కర్మేంద్రియాణి పంచైవ	12
కేనాప్యబాధితత్వేన	195
కోటయోబ్రహ్మణాంయాతా	205
క్వధనానిమహాపానా	205
గురునాథ పరాహాస్య	187
ఘటాకాశ మఠాకాశో	148
చ-జ	
చండాలదేహా పశ్వాదా	201
చతుర్వింశతి తత్త్వాని	12
చిత్తమూఢాహి సంసారః	204
చిదాత్మైకత్వ విజ్ఞానాత్	147
చిదిహాస్తీతి చిన్మాత్ర	146
చిన్మాత్రం సర్వగం నిత్యం	81
జన్మమృత్యు సుఖదుఃఖవర్జితం	192
జలస్య చాంచల్యాదేవ	203
జీవేశ్వరాది రూపేణ	151
త.ద-న	
తద్బ్రహ్మానందమద్వంద్వ	81
తస్మాన్నమాఖ్యభిర్నైవ	167
తృణార్చకాదియోగాంతా	166
తేషాంక్రమా త్ప్రవక్ష్యామి	12
త్రిధామసాక్షిణం తస్య	45
త్వంవాహమస్మిభగవో	92
త్వక్చ రక్తం మాంసమేదో	23
దిగ్వాతార్కప్రచేతోశ్వి	24
దినకరకిరణైర్హి శార్వరం	196

శ్లోకము.	పుట.
దీర్ఘస్వప్న మిదంయత్	171
దుర్లభం ప్రాప్య మానుష్యం	5
దుర్లభో విషయత్యాగో	185
దృశ్యతే శ్రూయతే యద్యత్	189
దేహత్రయం స్థూలసూక్ష్మ	22
దేహాత్మజ్ఞాన పర్యంతం	33
ద్వేపదే బంధమోక్షాభ్యాం	144
నకర్తానైవభోక్తాచ	203
నదేవో నేంద్రియప్రాణో	202
నప్రకాశోహా మిత్యుక్తి	29
నమోమహ్యం పరేశాయ	92
నహిజనిర్మరణం గమాగమా	191
నహినానా స్వరూపంస్యాత్	188
నిత్యానిత్యవివేకశ్చ	4
నిరుపాధికనిత్యం యత్సుప్తా	195
ప-బ-భ-మ	
పరప్రేమా స్పదతయా	28
పరమార్థైక విజ్ఞానం	86
పూర్ణమద్వయ మఖండచేతనం	194
ప్రజ్ఞానమేవ తద్బ్రహ్మ	46
ప్రారబ్ధాగామ్యాజ్ఞితాని	24
బాహ్యాచింతా నకర్తవ్యా	144
బుద్ధేఃపూర్ణవికాసోయం	169
బోధచంద్రమసి పూర్ణవిగ్రహే	184
బ్రహ్మత్వేయోడితే స్వస్మిన్	175
బ్రహ్మవిజ్ఞాన సంపన్నః	85

శ్లోకము.	పుట.
భాసయూనమిదం సర్వం	32
మచ్చింతనం మత్కథన	146
మత్స్వరూప పరిజ్ఞానాత్కర్మ	85
మనోబుద్ధి రహంకారశ్చిత్తం	12
మమచరణస్మరణేనపూజయాచ	197
మయభూమా జలంసర్వం	177
మూయూతత్కార్యవిలయే	150
మూర్ఛితోహరతి వ్యాధిం	186
య-ర-వ	
యత్సమో విద్యతేనాత్ర	1
యథాపునశ్చ ప్రోవాచ	90
యథాసునిపుణస్మ్యక్	207
యన్మయా పూరితంవిశ్వం	93
యస్మిన్కాలే స్వమాత్మానం	110
యావచ్ప్రాగాత్మనో మే మా	140
యేషణ్ణవతి తత్త్వజ్ఞా	26
రసస్యమనసశ్చైవ	186
వరిష్ఠాం బ్రహ్మవిద్యాం త్వం	2
వారాహరూపిణం మాం యే	25
విదుషో ప్యాసుకశ్చేత్	206
వినష్టదిగ్భ్రమస్యాపి	202
విష్ణుఃకమలపత్రాక్షః	1
శ-ష-స	
శాస్త్రేణ నశ్యేత్పరమా	174
శుక్తికాయాం యథాతారం	200

శ్లోకము.	పుట.
శ్రీమాన్ పురరిపుర్బ్రహ్మన్	188
షడ్భావవికృతిశ్చాపి	22
స	
సంకల్పమాత్ర కలనేన	145
సంకల్పోధ్యవసాయశ్చా	24
సంచితాగామినామంతే	176
సత్యచిద్ఘన మఖండమద్వయం	194
సత్యజ్ఞానానంద పూర్వలక్షణా	34
సధీర స్సతువిజ్ఞేయుః సవివ	86
సర్వంసుఖం విద్ధిసుదుఃఖనాశా	190
సర్వకర్మ క్షయేతస్య	176
సర్వగం సచ్చిదాత్మానం	45
సర్వభూతాంతరస్థాయ	92
సర్వసంగని వృత్తాత్మా	93
సర్వసాక్షిణ మాత్మానం	32
సుప్తేరుత్థాయసుప్త్యంతం	171
సుషుప్తికాలేసకలే	170
సూక్ష్మనాడిషు సంచారో	169
స్వపూర్ణాత్మాతిరేకేణ	30
స్వయంభాత న్నిరాధారం	20
స్వవర్ణాశ్రమధర్మేణ తపసా	3
సస్వరూపంచ చిన్మాత్రం	83
స్వస్వరూపం స్వయంభుత్వే	84
స్వస్వరూపాను సంధానా	91
స్వాత్మనోఽన్యతయాఃభూతం	84

పరిష్టోకసూచీ

శ్లోకము.	పుట.	శ్లోకము.	పుట.
అథాపిహారిణాప్రోక్తం	219	నచాయం భేదవాదస్తే	219
అనిత్యతాయాం మోక్షస్య	214	ననిరోధో నచోత్పత్తిః	213
అనిత్యమోక్షసిద్ధ్యై కః	211	నైకస్యచ వికారిత్వం	210
అవోచం బహుశః	219	భోగేష్వనిత్యతాంజ్ఞాత్వా	215
ఇత్యేవంశ్రుతిభిఃప్రోక్తం	214	బ్రహ్మన్కిమేవంక్వంబూ)షే	212
ఏవంసతి కథంసాధ్యం	218	మాయయా కల్పితత్వేన	211
క్రమాన్ముక్తుర్మందశ్చ	217	మాయాక్లప్తౌ మోక్షబంధౌ	213
జ్ఞానం సంప్రతిబంధం	217	మోక్షస్య సాధనీభూత	212
తస్మాజ్జ్ఞానస్య నైకత్వం	216	మోక్షస్యాపిచ సాధ్యస్య	216
తస్మాదద్వైతవాదఃస్యాత్	218	వికారాత్మకబోధేన	212
తస్మాన్మోక్షస్య నిత్యత్వ	212	వృత్తిజ్ఞానైక సాధ్యస్య	217
ద్వైవిధ్యంయదిసత్యం	209	శ్రుత్యంతరైశ్చ మోక్షస్య	215
		సత్యంజ్ఞాన మనన్తంచేత్యేవ	209

చిన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1951.

BC7

LiBA105B803

వేదాంత గ్రంథములు

		ప్రతి 1-కి రూ.	అ
భగవద్గీతలు, మూలము, చిన్నసైజు	...	0	10
,, ఆంధ్రతాత్పర్యసహితము, కాలికోబైండు	...	2	0
,, బ్రౌను పేపరు	...	1	4
,, శ్రీహంగండి వేంకటరావుగారి సైద్ధాంతమతానుసార మైనవివరణము	...	1	0
,, శ్రీరామచంద్రసరస్వతీకృత ఆంధ్ర టీకాతాత్పర్యసహితము		6	0
,, ఆనిబిసెంటుగారి ఇంగ్లీషుతెర్జుమా	...	0	12
భగవద్గీతాసారసంకీర్తన	....	0	4
భగవద్గీతారత్నములు	...	0	4
శ్రీభగవద్గీతాకందార్థదర్పణము	...	1	4
శంకరగీతాభాష్యము, (సంస్కృతము)	...	2	8
ఉత్తరగీతా, సటీక, చిన్నసైజు	...	1	0
బుద్ధగీత, తాత్పర్యసహితము, చిన్నసైజు	...	1	0
వివేకగీతా సటీకా ,,	...	1	4
రామగీతా ,, ,,	...	0	8
అష్టావక్రసంహిత, శ్లోక తాత్పర్య ఆంధ్రసద్యసహితము	...	1	0
అష్టావక్రగీత, సాంధ్రతాత్పర్యము	(అచ్చుకుచున్నది)		
దేవీగీత ,,		,,	
గణేశగీత ,,		,,	
అవధూతగీత ,,		,,	

BHAGAVADGEETA with Sankara's
Comments Translated into English
by Pandit A. Mahadeva Sastri ... 8 0

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎన్ఫీల్డ్ రోడ్, చెన్నపట్టణం.

మువమ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	LIBA105B203
పుస్తకం పేరు	యజ్ఞవరాహభగవద్గీత
తారీఖు	19 July 2024
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	233
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO CHIBCS
లేని పేజీలు	NO
తయారు చేసినది	PRAGATHI
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	